సంపుటము VI
నెం· 1

15 సెప్టెంబరు, 1992,
మంగళవారము,
(శక సం· 1914,
భాద్రము 24·)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక

| | | పేజీ నెం· |
|---|---|---|
| 1· | ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు· | 1 |
| 2· | నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు· | 34 |
| 3· | సంతాప ప్రతిపాదన: ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ బి· వెంకటేశ్వర శర్మ మృతిపట్ల సంతాపము· | 46 |
| 4· | వివరణ నిమిత్తం కోరిన అంశములు | |
| | (1) సారాయి నిషేధం గురించి· | 47 |
| | (2) చిట్టివలస జౌళిమిల్లు మూతపడుట గురించి· | 53 |
| | (3) సారాయి నిషేధం గురించి· | 55 |
| 5· | సభా కార్యక్రమము· | 64 |

(మిగతా 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది·

1993·

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : | శ్రీ ఎ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ కె. ప్రభాకరరావు |
| | : | శ్రీ సి. హెచ్. హరరామజోగయ్య |
| | : | శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ |
| | : | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : | శ్రీ మహమ్మద్ రజబ్ అలీ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ. వి. జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీమతి ఎం. వి. ఎస్. జయలక్ష్మి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ జి. రంగారెడ్డి |
| | : | శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎ. డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ టి. ఎస్. రామచంద్రరావు |
| | : | శ్రీ ఎ. వెంకటావు |
| | : | శ్రీ ఎస్. స్టెలాస్ |
| | : | శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| | : | శ్రీ బి. సుబ్బారావు |
| | : | శ్రీ హెచ్. మణిభూషణాచారి |
| | : | కుమారి డి. ఇందిరాదేవి |
| | : | శ్రీ ఎస్. డి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ ఎమ్. హెచ్. కేశవరావు |

పేజి


6. 1992-93 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్లకొరకు అభ్యర్థన:

అభ్యర్థన నెం. XXXI – వ్యవసాయం

అభ్యర్థన నెం. XXXIV – అడవులు

అభ్యర్థన నెం. XXXV – సహకారం

అభ్యర్థన నెం. XXXII – పశుసంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి

అభ్యర్థన నెం. XLVIII – పౌరసరఫరాల నిర్వహణ

అభ్యర్థన నెం. XXXIII – మత్స్యగారములు – (ప్రతిపాదింపబడినవి)

7. లఘుచర్చ : తెలంగాణాలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ. .. 9

8. ప్రకటన. .. 10

9. లఘుచర్చ : తెలంగాణాలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ. .. 10

10. ప్రకటన : శాసనసభ్యులు శ్రీ ఎ. నరేంద్ర, శ్రీ బద్దం బాల్‌రెడ్డిగార్ల అరెస్టు, విడుదల గురించి. .. 11

11. సభా కార్యక్రమము. .. 11

12. లఘుచర్చ : తెలంగాణాలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ. .. 114

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : | శ్రీ ఎ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ కె. ప్రభాకరరావు |
| | : | శ్రీ సి.హెచ్. హరరామజోగయ్య |
| | : | శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ |
| | : | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : | శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ జి. రంగారెడ్డి |
| | : | శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ టి.ఎస్. రామచంద్రరావు |
| | : | శ్రీ ఎ. వెంకట్రావు |
| | : | శ్రీ ఎస్. స్టైలాస్ |
| | : | శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| | : | శ్రీ టి. సుబ్బారావు |
| | : | శ్రీ హెచ్. మణిభూషణాచారి |
| | : | కుమారి డి. ఇందిరాదేవి |
| | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : శ్రీ ి. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ కె. ప్రభాకరరావు |
| | : శ్రీ సిహెచ్. హరరామజోగయ్య |
| | : శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ |
| | : శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : శ్రీ మహమ్మద్ రజబ్ అలీ |
| ార్యదర్శి | : శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| ఉప కార్యదర్శులు | : శ్రీ జి. రంగారెడ్డి |
| | : శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి |
| | : శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| సహాయ కార్యదర్శులు | : శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| | : శ్రీ టి.ఎస్. రామచంద్రరావు |
| | : శ్రీ ఎ. వెంకటారావు |
| | : శ్రీ ఎస్. స్టైలాస్ |
| | : శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| | : శ్రీ బి. సుబ్బారావు |
| | : శ్రీ హెచ్. మణిభూషణాచారి |
| | : కుమారి ఓ. ఇందిరాదేవి |
| | : శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టరు | : శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |

పేజీ నెం·

(2) 1992, ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీల (సవరణ) బిల్లు - (ప్రవేశపెట్టబడినది) .. 372

8· 1992–93 సం·నకు బడ్జెటు గ్రాంట్లకొరకు అభ్యర్థన: .. 372

అభ్యర్థన నెం· XL - గ్రామీణ, లఘు పరిశ్రమలు ..
అభ్యర్థన నెం· XXIII - కార్మిక, ఉపాధి కల్పన ..
అభ్యర్థన నెం· XLI - పరిశ్రమలు ..
అభ్యర్థన నెం· XLIII - గనులు, ఖనిజములు ..
- (ప్రతిపాదింపబడినవి)

9· ప్రభుత్వ బిల్లులు : ..

(1) 1992, ఆంధ్రప్రదేశ్ న్యాయస్థానములు రుసుములు మరియు దావాల మదింపు (సవరణ) బిల్లు· - (ఆమోదింపబడినవి) .. 387

(2) 1992, ఆంధ్రప్రదేశ్ ప్రజాపరిషత్తుల, జిల్లా పరిషత్తుల, జిల్లా ప్రణాళిక మరియు అభివృద్ధి సమీక్షా మండలుల (సవరణ) బిల్లు· - (ఆమోదింపబడినది) .. 396

(3) 1992, జవహర్‌లాల్‌నెహ్రూ సాంకేతిక విద్యాలయం (సవరణ) బిల్లు - (ఆమోదింపబడినది) . 418

(4) 1992, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (రెండవ సవరణ) బిల్లు - (ఆమోదింపబడినది) .. 439

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

### (ఏడవ సమావేశము : పదిహేడవ రోజు)

---

మంగళవారం, 15 సెప్టెంబరు, 1992.

---

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**విశాఖపట్టణం జిల్లాలో ఎస్.టి.లకై ఉద్దేశించిన డ్రైవర్ల పదవుల ఖాళీలు**

151–

*6877–శ్రీ బూరగడ్డ వేదవ్యాస్ (మల్లేశ్వరం):– రవాణా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విశాఖపట్టణం జిల్లాలో ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.లో ఎస్.టి. అభ్యర్థులకై ఉద్దేశించిన 500 డ్రైవర్ల పదవులు ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఇంతవరకూ ఎన్ని పదవులను భర్తీచేశారు;

(ఇ) అభ్యర్థులను ఎంపికచేయుటకు అవలంభించిన నిర్ణయ ప్రమాణాలెవ్వి?

రవాణా శాఖమంత్రి (శ్రీ వి. సాంబశివరాజు):– (అ) (ఆ) కాదండీ. 1–7–1992 తేదీనాటికి విశాఖపట్టణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో షెడ్యూలు తెగల అభ్యర్థులకు ఉద్దేశించిన 57 డ్రయివరు పదవులు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. 500 డ్రయివర్ల పదవులు కాదు. భర్తీకాకుండా చాలాకాలంగా నిలిచివున్న ఖాళీలలో నియామకం చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

(ఇ) షెడ్యులు తెగల అభ్యర్థులకు ఉద్దేశించిన డ్రయివర్ల ఉద్యోగాలకు అభ్యర్థులను వార్తాపత్రికలలో ప్రకటనల ద్వారా ఉపాధికల్పన కేంద్రం నుండి, టి.డి.ఏ. నుండి పేర్లను కోరిన మీదట ఎంపికచేయడం జరుగుతున్నది. వాస్తవంగా కనీస ఎత్తు 163 సెం.మీ. ఉండాల్సి ఉండగా, షెడ్యూలు తెగల అభ్యర్థులకు 157.5 సెం.మీ.గా నిర్దేశించడమయింది. ఈ అభ్యర్థులకు లైసెన్సు చెల్లుబడి గడువు కాలాన్ని 3 సంవత్సరాల నుండి 2 సంవత్సరాలకు సడలించడమయింది. చాలినంత మంది షెడ్యూలు తెగలకు చెందిన

---

*An asterisk before the name indicates confirmation by the Member.

అభ్యర్థులు లభించనందున ఈ ఉద్యోగాల కోసం వచ్చే అభ్యర్థులను సంస్థ ఎంపికచేసి, దరిమిలా ఆ పదవులలో విలీనం చేసుకొనే ఉద్దేశంతో ఎల్.ఎం.వి. లైసెన్సువారికి భారీ వాహనాల డ్రయివింగులో శిక్షణ ఇవ్వడం కూడా ప్రారంభించింది.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):– అధ్యక్షా, ఎస్.టి. పోస్టులు వేకెంటు ఉండి తగు కాండిడేట్సు లేని కారణంగా ఎల్.ఎం.వి. లైసెన్సు వాళ్లకు ట్రెనింగు ఇస్తున్నా మన్నారు. రాష్ట్రం మొత్తం మీద ఎన్ని ఎస్.టి. పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంతకు ముందు డ్రైవర్సుగా ఎల్.ఎం.వి. లైసెన్సు హోల్డర్సును ఎంపికచేసి ట్రైనింగ్ ఇస్తున్నారు. క్వశ్చన్‌లో లేకపోయినా రాష్ట్ర వ్యాప్తంగా ఎస్.సి. ఖాళీలు ఎన్ని ఉన్నాయి? అభ్యర్థులు లేకపోతే ఎల్.ఎం.వి. లైసెన్సు ఉన్నవాళ్లకు రిలాక్సేషన్ యిచ్చి ట్రెనింగు యిచ్చి తీసుకొంటారా?

శ్రీ పి. సాంబశివరాజు:– అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా 348 ఖాళీలు ఉన్నాయి. విశాఖపట్టణం ఐ.టి.డి.ఎ. ద్వారా రాయడం జరిగింది. విశాఖపట్టణం ఐ.టి.డి.ఎ. పాడేరు రాయడం జరిగింది. దానికి 51 మంది అభ్యర్థులను పంపిస్తున్నారు. ఎంపికచేసి భర్తీచేయడం జరుగుతుంది. ఎస్.సి. వాళ్ల గురించి వేరే ట్రైనింగు 245 మందికి ప్రస్తుతం ట్రైనింగు యిస్తున్నాము. వాళ్లకు ఐ.టి.డి.ఎ. వాళ్లు జీతం 500 రూపాయలు ప్రతి నెల ఇవ్వడం జరుగుతుంది. డ్రైవరు పోస్టులు గాని, కండక్టరు పోస్టులు గాని బ్యాక్‌లాగ్ ఏమీ లేదు.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):– ఎస్.టి. అభ్యర్థుల ఎంపికలో ఆదివాసుల్లో కోయలు, గోండులు వగైరా ఉన్నారో వాళ్లు వదిలిపెట్టి బయటకు రారు. చాలా భయపడు తున్నారు. అటువంటి వాళ్లకు ఇన్‌సెంటివ్ కల్పించడం ప్రత్యేక ప్రోత్సాహం ద్వారా వాళ్లను పరిశీలించి పైకి తీసుకువస్తారా? దాని విషయంలో ఇన్‌సెంటివ్స్ ఇతర ప్రోత్సాహకాలు ఏమైనా ఉన్నాయా?

శ్రీ పి. సాంబశివరాజు:– అధ్యక్షా, వారిని ఎంపిక చేయడం ఐ.టి.డి.ఎ. పరిధిలో ఉన్న హెడ్ క్వార్టర్సులో ఎంపిక చేయడం జరుగుతుంది. పట్టణాలకు తీసుకువచ్చి వారిని ఎంపికచేయడం జరగడంలేదు. ఉదాహరణకు విశాఖపట్టణం జిల్లాలో పాడేరులో చేస్తున్నాము విజయనగరం జిల్లాలో పార్వతీపురంలో చేస్తున్నాము. అలాగే వారికి సదుపాయం ఉన్న స్థలాలో ఎంపికచేయడం జరుగుతుంది. అది కూడా ఐ.టి.డి.ఎ. ట్రైనింగ్ ప్రోగ్రాం క్రింద ఒక్కొక్క ఆయనకు 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. సంవత్సరం ట్రైనింగు అయిన తరువాత పూర్తి వేతనం మీద ఆర్.టి.సి.లో నియమించడం జరుగుతుంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భోన్గిర్):– అధ్యక్షా, డ్రైవర్సు, కండక్టర్సు కాకుండా మెకానికల్ పోస్టులు ఉంటాయి డిపోలలో ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులు చాలామంది క్వాలిఫై లేకుండా ఐ.టి.ఐ. కాని మినిమమ్ క్వాలిఫికేషన్ లేక కొన్ని ఖాళీగా ఉండే పరిస్థితి ఉంది. అందుకని రాష్ట్రంలోని డిపోలలో మెకానిక్‌లు కాని మిగతా పోస్టులు ఎన్ని ఖాళీ ఉన్నాయి. ఐ.టి.ఐ. అభ్యర్థులను తీసుకోడానికి ఆర్.టి.సి. ద్వారా మెకానిక్‌ల కోసం ఎస్.సి , ఎస్.టి. అబ్బాయిల కోసం ట్రెనింగు ఇవ్వడానికై సదుపాయం కల్పిస్తున్నారా? అదేవిధంగా స్టయిఫండు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా?

శ్రీ పి· సాంబశివరాజు:– అధ్యక్షా, ఈ ప్రశ్న కేవలం డ్రైవర్సు గురించి వేశారు· అయినప్పటికి ఎప్పుడైతే బ్యాక్‌లాగ్ వేకెన్సీలు ఉన్నాయో వాళ్లకు ట్రైనింగు ప్రోగ్రాము పెట్టి అందులో ఇవ్వడం జరుగుతుంది· ఎస్·టి·లు ఇంకా 9 బ్యాక్‌లాగ్ ఉన్నాయి· ఎస్·సి·లు 4 బ్యాక్‌లాగ్ ఉన్నాయి· కొద్ది రోజుల్లో భర్తీ చేస్తామని మనవిచేస్తున్నాను·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, డ్రైవర్సుకు ఎట్లాగు అయితే ట్రైనింగు ఇస్తున్నారో· అదేవిధంగా మెకానిక్ పోస్టులు కాని హెల్పర్ పోస్టులు కాని వాటి కోసం స్పెషల్‌గా ఎస్·సి·, ఎస్·టి· అభ్యర్థులకు ఆర్·టి·సి· ద్వారా ఏదైనా ట్రేడ్ కావడానికి ట్రైనింగు యిప్పించి ప్రభుత్వం స్వయిపందు యిస్తారా? ఇవ్వకుండా ఉంటే ఇవ్వడానికి ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదన ఉందా?

శ్రీ పి· సాంబశివరాజు:– అధ్యక్షా, ఇప్పుడు డైరక్టుగా ట్రైనింగు ఇవ్వడం ప్రశ్న ఉత్పన్నం కాదు· ఇప్పుడు ఐ·టి·ఐ· కావాలి· దానికి నిబంధనలు ఉన్నాయి· 10వ తరగతి పాస్‌కావాలి· ఐ·టి·ఐ· పాస్ అయి ఉన్నవాళ్లను తీసుకోడానికి ఎట్టి అభ్యంతరము లేదు· ఇక్కడ తర్ఫీదు ఇవ్వడం అంటే అది జరిగేపనికాదు·

శ్రీ బి· వేదవ్యాస్:– అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని ఎస్·టి· పోస్టులు ఖాళీగా ఉన్నాయి? ఎప్పటిలోగా భర్తీచేస్తారు?

శ్రీ పి· సాంబశివరాజు:– అధ్యక్షా, ఇందాక ప్రశ్న వేసినప్పుడు వారు లేరు· 348 పోస్టులు వేకెంటుగా ఉన్నాయి·

శ్రీ కుంజా బొజ్జి (భద్రాచలం):– అధ్యక్షా, ఐ·టి·డి·ఎ· ద్వారా చాలా మంది ట్రైనింగు పొందినటువంటి వాళ్లు ఉన్నారు· డ్రైవర్సుకు ట్రైనింగు ఎట్లాగ ఇస్తున్నారో ఇంకా డీసెల్ మెకానిక్‌లు గాని ఎలక్ట్రిషియన్స్ కాని అనేకం ఉన్నారు· వారిని ఆర్·టి·సి· లోకి తీసుకువచ్చి, వాళ్లకు తెలియడంలేదు· వాళ్లకు ఏదో ఒక సాకుపెట్టి వాళ్ల అందరిని వెనుకకు పంపించివేస్తున్నారు· చాలామంది ఇంటర్వ్యూకు వెళ్లి తిరిగి వచ్చినటువంటి వాళ్లు ఉన్నారు· వారికి శిక్షణ యిచ్చి తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా?

శ్రీ పి· సాంబశివరాజు:– అధ్యక్షా, గౌరవనీయులైన శాసనసభ్యులు డ్రైవర్సు లిస్టు మాకు పంపిస్తే తప్పకుండా తీసుకోవడం జరుగుతుంది· రిలాక్సేషన్ ఇవ్వడం జరిగింది· పొడవు 5·4 అంగుళాల నుంచి 5·2 అంగుళాలకు· 3 సంవత్సరాల నుంచి 2 సంవత్సరాలకు తగ్గించడం జరిగింది· వారి దగ్గర ఏమైనా అభ్యర్థులు ఉంటే తప్పకుండా తీసుకోవడం జరుగుతుంది·

శ్రీ వై· రామకృష్ణుడు (తుని):– అధ్యక్షా, 348 పోస్టులు ఎస్·టి·లకు సంబంధించినవి ఖాళీగా ఉన్నాయి అన్నారు· అయితే ఇట్లాగే ఎలిజిబుల్ అభ్యర్థులు లేరని మంత్రిగారు చెబుతున్నారు· ఎన్ని సంవత్సరాలకు క్యారీఫార్వర్డు చేస్తారు? సర్టెన్ పిరియడ్ ఏమైనా ఉందా· ఆ పిరియడ్ దాటిన తరువాత ఒ·సి· పోస్టులుగా కన్వర్టుచేసి భర్తీచేస్తారా?

శ్రీ పి· సాంబశివరాజు:– అధ్యక్షా, ఒ·సి· పోస్టులుగా మార్చే ప్రశ్నలేదు· 1988లో లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ పెట్టడం జరిగింది· 89, 91 మరియు 92 సంవత్సరాలలో

రిక్రూట్‌మెంటు పెట్టినప్పుడు కొంత రిలాక్సేషన్ ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం ఎస్.సి.లు 1624 మందిని ఎస్.టి.లకు 760 మందిని తీసుకోవడం జరిగింది. కనుక మరి ఇప్పుడు లిమిటెడ్ రిక్రూట్‌మెంటు పెట్టి వారిని రిక్రూట్ చేయడం జరుగుతుంది తప్ప ఇంకో కాటగిరికి మార్చే ప్రశ్నలేదు.

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):– అధ్యక్షా, రాష్ట్రంలో ఎస్.సి., ఎస్.టి.లకు 234 జి.ఓ. ఉన్నమాట వాస్తవమేనా? ఉన్నట్లయితే ఇంత జాప్యం ఎందుకు జరుగుతుంది. మహిళలకు 30 శాతం అన్నారు. మరి ఈ జి.ఓ. ప్రకారంగా ఒకవేళ భర్తీచేస్తారా అని మీ ద్వారా అడుగుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎస్.సి., ఎస్.టి.లకు చెప్పారు కాని మహిళలకు రిజర్వేషన్ ఉందా?

శ్రీ పి. సాంబశివరాజు:– అధ్యక్షా, ఆర్.టి.సి.లో లేవు.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:– అధ్యక్షా, 30 శాతం మహిళలకు రిజర్వేషన్ ఉంది. మహిళలకు ప్రత్యేకించి బస్సులు నడపాలని నేను అడుగుతున్నాను. మహిళలకు బస్సులులేని కారణంగా రాత్రిపూట చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రత్యేకించి కట్ జర్నీలు అలాగే చిన్నచిన్న గ్రామాలకు మహిళలకు బస్సులు వేయవలసిందిగా మహిళా కండక్టర్సు, మహిళా డ్రైవర్సును ఏర్పాటు చేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారని అడుగుతున్నాను.

శ్రీ పి. సాంబశివరాజు:– అధ్యక్షా, ఆలోచిస్తాము.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, ఆర్.టి.సి.లో ఒక రిజల్యూషన్ ఉంది. మహిళా కండక్టర్సును తీసుకోవాలనే కాని ఇంతవరకు అటువంటిది ప్రారంభించడం జరగ లేదు. భవిష్యత్తులో అయినా తీసుకొంటారా? మంత్రిగారు ఆ పాయింట్‌కు క్లారిఫికేషన్ చెప్పండి.

శ్రీ పి. సాంబశివరాజు:– అధ్యక్షా, పరిశీలిస్తాము.

8.40 ఉ. శ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం):– అధ్యక్షా, ఎస్.టి. పోస్టులు చాలా ఖాళీగా ఉన్నమాట వాస్తవం. అయినప్పటికీ డ్రయివరు పోస్టులకు ఎత్తు 5 అడుగుల 4 అంగుళాలు ఉండాలని నిబంధన పెట్టారు. ఎస్.టి. పోస్టులు ఇన్ని ఖాళీగా ఉన్నప్పుడు వారికి ఎగ్జంప్షను ఇవ్వాలని మనవిచేస్తున్నాను. మా దగ్గర చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. క్యాండిడేట్సు కూడా చాలామంది ఉన్నారు.

శ్రీ పి. సాంబశివరాజు:– 5 అడుగుల 4 అంగుళాల నుంచి 5 అడుగుల 2 అంగుళాలకు తగ్గించడం జరిగింది. ఇంకా తగ్గిస్తే వచ్చే ఇబ్బందులు మీకు తెలియనివి కావు. డ్రయివరు సీటులో కూర్చున్నప్పుడు ఎత్తుగా లేకపోతే ఎదురుగా వచ్చే బండికాని దారి కాని కనిపించవు. అందువల్ల 5 అడుగుల 2 అంగుళాల కన్నా తగ్గించే ప్రశ్నలేదు. అది ఇంకా తగ్గించడంవల్ల చాలా ఇబ్బందులు ఉన్నాయని మనవిచేస్తున్నాను.

శ్రీ పి· పెంచలయ్య (సూళ్లూరుపేట):– ఎన్నో సంవత్సరాలుగా పెరిగిపోయి ఉన్న ఈ బ్యాక్‌లాగ్ వెకెన్సీలు ఫిలప్ చేయడం కోసం ఈ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత జి·ఓ· 234 ఇష్యూ చేసారు· లిమిటెడ్ రిక్రూట్‌మెంటు కోసం అని· ఈ జి·ఓ· ఇష్యూ చేసిన తరువాత ఎన్ని పోస్టులు ఫిలప్ చేసారు?

శ్రీ పి·సాంబశివరాజు:– అధ్యక్షా, నేను ఇందాక మనవిచేసాను· ఈ జి·ఓ· వచ్చిన తరువాత 1624 ఎస్·సి· డ్రయివరు పోస్టులు ఫిలప్ చేయడం జరిగింది· ఎస్·సి· పోస్టులన్నీ ఫిలప్ చేయడం జరిగింది· ఎస్·టి· పోస్టులు 760 ఫిలప్ చేయడం జరిగింది· ఇంకా 348 ఎస్·టి· పోస్టులు ఉన్నాయి· ఎస్·సి· పోస్టులన్నీ ఫిలప్ చేయడం జరిగింది·

Mr. Deputy Speaker:- Question No. 152 (*6631) is postponed at the request of the Member.

## ప్రభుత్వ ఆసుపత్రులలో 'స్కానింగ్' పరికరాలు

153–

*6694– శ్రీ జి· నాగిరెడ్డి (ధర్మవరం):– వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రభుత్వ ఆసుపత్రులలో 'స్కానింగ్' పరికరాలు లేని విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, రాష్ట్రంలోని జిల్లా కేంద్ర ఆసుపత్రులలో 'స్కానింగ్' పరికరాలను నెలకొల్పటానికి ఏదైన ప్రతిపాదన కలదా?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ కె· రోశయ్య):– (అ) కాదండీ·

(ఆ) 1988, 1989 సంవత్సరంలో కమీషనరేటు ఏర్పాటు అయిన పిదప, రాష్ట్రంలోని అన్ని జిల్లా ప్రధానకార్యస్థాన ఆసుపత్రులలోను అల్ట్రాసౌండు స్కానింగ్ యంత్రాలను ఏర్పాటు చేయడమైనది·

శ్రీ జి· నాగిరెడ్డి:– అధ్యక్షా, మొత్తం అన్ని జిల్లాలలో కాదు, ముఖ్యమైన జిల్లాలలో అని అంటున్నారు· ఏఏ జిల్లాలలో ఏర్పాటు చేసారు, ఇంకా ఏఏ జిల్లాలలో ఏర్పాటు చేయాలి? చాలా జిల్లా కేంద్ర హాస్పిటల్సులో మినిమం ఇన్వెస్టిగేటింగు ఎక్విప్‌మెంటు కూడా లేదు· ఇ·సి·జి· లాంటి ఎక్విప్‌మెంటు కూడా లేని హాస్పిటల్సు ఉన్నాయి· బ్లడ్ బ్యాంకులలో బ్లడ్ లేకపోవడం జరుగుతున్నది· డయాలసిస్ యూనిట్స్ ఏ జిల్లా కేంద్ర హాస్పిటలులోను ఏర్పాటు చేయలేదు· ఇన్వెస్టిగేషనుకు అవసరమైన మినిమం పరికరాలు అనండి, అత్యవసరమైన చికిత్సకు అవసరమైన పరికరాలు అనండి – వీటిని జిల్లా కేంద్ర హాస్పిటల్సులో ఎప్పటికి సమకూర్చగలరు?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, వారు సమాధానం సరిగా విన్నట్లు లేదు· ప్రభుత్వ ఆసుపత్రులలో స్కానింగ్ పరికరాలు లేని విషయం వాస్తవమేనా అని ప్రశ్నలో అడిగితే కాదండి అని అన్నాను· అయితే రాష్ట్రంలోని జిల్లా ప్రధాన కార్యస్థాన ఆసుపత్రులలో

స్కానింగ్ పరికరాలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏద్నైనా ఉందా అని అడిగితే 1988, 1989 సంవత్సరంలో కమీషనరేటు ఏర్పాటు అయిన పిదప, రాష్ట్రంలోని అన్ని జిల్లా ప్రధాన కార్యస్థాన ఆసుపత్రులలోను అల్ట్రాసౌండు స్కానింగ్ యంత్రాలను ఏర్పాటు చేయడమైనది అని సమాధానం చెప్పాను.

శ్రీ జి. నాగిరెడ్డి:– నాకు ప్రశ్న అర్థం అయింది. స్కానింగు అంటే ఇన్వెస్టిగేటింగుకు అవసరమైన పరికరం. అట్లాగే మిగిలిన ఇన్వెస్టిగేషన్సుకు అవసరమైన అన్ని పరికరాలు చాలా హాస్పిటల్సులో లేవు. బ్లడ్ బ్యాంకులలో బ్లడ్ కూడా లేదు. ఒక రోగి అత్యవసరమైన పరిస్థితులలో వస్తే అత్యవసరంగా చికిత్స చేయాలంటే మినిమం ఇన్వెస్టిగేషను ఫెసిలిటీస్ లేకపోతే ఎట్లాగ అని అడుగుతున్నాను. వాటినన్నింటినీ – హాస్పిటల్సులో మినిమం ఇన్వెస్టిగేటింగు ఎక్విప్‌మెంటు ఎప్పటికి సమకూర్చగలరు? తలకు దెబ్బ తగిలిగే ప్రభుత్వ హాస్పిటల్సులో వెంటనే చికిత్స చేయలేకపోతున్నారు. వారిని వెంటనే ఏ మెడికల్ ఎటాచ్డ్ హాస్పిటలుకో పంపిస్తున్నారు. అందువల్ల అక్కడ చికిత్స చేయడానికి అవసరమైన న్యూరోసర్జన్సును కాని, అన్ని సౌకర్యాలు కాని – కనీస వసతులు ఎప్పటికి ఏర్పాటు చేస్తారు?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, క్వశ్చన్ స్పెసిఫిక్‌గా అల్ట్రాసౌండు స్కానింగు సిస్టం గురించి ఉంది.

శ్రీ జి. నాగిరెడ్డి:– క్వశ్చన్ అల్ట్రాసౌండు స్కానింగు గురించి అయినా – అది ఇన్వెస్టిగేషను కోసం అవసరమైన పరికరం. ఇన్వెస్టిగేషను కోసం అవసరమైన పరికరాల గురించి అనుబంధ ప్రశ్నలు అడగకూడదని అంటే ఎలాగ?

శ్రీ కె. రోశయ్య:– అడగకూడదని నేను అనలేదు. మీకు సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను.

శ్రీ జి. నాగిరెడ్డి:– నేను అడిగిన ప్రధాన ప్రశ్నకు ఇది అనుబంధంగానే ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ సప్లిమెంటరీ మెయిన్ క్వశ్చన్‌కు అనుబంధంగా ఉండాలి. మెయిన్ ప్రశ్నకన్నా చాలా పెద్ద క్వశ్చన్ సప్లిమెంటరీగా అడుగుతున్నారు.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, వారు జనరల్ క్వశ్చన్ వేసారు. హాస్పిటల్సులో ఇన్వెస్టిగేషను కోసం కాని ట్రీట్‌మెంటుకోసం కాని సౌకర్యాలు కొరతగా ఉన్నాయనే మాట చెప్పినట్లు నేను అర్థం చేసుకొంటున్నాను. ఈనాడు ప్రతి ఎక్విప్‌మెంటు చాలా కాస్ట్లీ అయిపోయింది. ఉదాహరణకు – Present cost of the rotation scan is Rs. 12 lakhs. ఇప్పటికి 25 హాస్పిటల్సులో ఇటువంటి సిస్టంను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఇ.సి.జి. మొదలైన వాటి గురించి చెప్పారు. ప్రత్యేకించి బ్లడ్ బ్యాంకు గురించి చెప్పారు. అది చాలా అవసరమైనది. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా, అత్యంత ప్రమాదకరంగా వ్యాప్తి చెందుతున్నటువంటి ఎయిడ్స్ వ్యాధిని దృష్టిలో పెట్టుకొని బ్లడ్ బ్యాంకులను ఆధునీకీకరణ చేయాలనే ఆలోచన కూడా ఉంది. వీటి టెస్టుకు కావలసిన ఎక్విప్‌మెంట్సు చాలా కాస్ట్లీ. అందువల్ల 1992–93లో 3 కోట్ల 27 లక్షలు వ్యయం అయ్యే ఒక స్కీమును గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు పంపించాము. నేను ఇటీవల ఢిల్లీ

వెళ్ళినప్పుడు కూడా స్వయంగా మాట్లాడాను. వారు త్వరలో ఉత్తర్వులు పంపిస్తామని అన్నారు. అంతే గాకుండా జోనల్ బ్లడ్ బ్యాంకున్న అని, రీజనల్ బ్లడ్ బ్యాంకున్న అని, డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్సు హాస్పిటల్సులో ఫేజుడ్ మానర్‌లో అన్ని లేటెస్టు టెస్టులు చేయడానికి వీలయ్యే రకంగా ఆధునీకీకరణ చేయాలనే ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– అధ్యక్షా, అల్ట్రాసౌండు స్కానింగు సిస్టం అన్ని జిల్లాలలో పెట్టామని అన్నారు. వారి లెక్క ప్రకారం అన్ని హాస్పిటల్సులో పెట్టారు. కాని అవి పని చేయని మాట కూడా వాస్తవం. చాలా చోట్ల పనిచేయడం లేదు. ప్రస్తుతం ఖమ్మంలో పని చేయడం లేదు. అది వాస్తవమా? అట్లాగే టెక్నీషియన్సు – ఆపరేట్ చేసేవారు ఉన్నారు. వారిని అప్పాయింటు చేయని మాట కూడా వాస్తవమేనా?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నా దగ్గర ఉన్నటువంటి సమాచారం ప్రకారంగా ఏలూరు, మచిలీపట్టణం, నిజామాబాద్‌లలో ఉన్నటువంటివి పనిచేయడం లేదు. ఖమ్మం ఆ కేటగిరీకి చెందినట్లు కనిపించడం లేదు. But still I will get it verified. రెండవది ఏమిటంటే – వాటిని బాగుచేయడానికి యాక్షను తీసుకోవడం జరుగుతున్నది. కొన్ని కొన్ని పరికరాలు సరఫరా చేసినటువంటి వారితో మనం చేసుకున్న కాంట్రాక్టు ప్రకారం వారే రిపేరు చేయాలి ఇంతకాలం అని ఉంటుంది. వారి దయాదాక్షిణ్యం. వారు రావడం లేదు. అందువల్ల వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో ఉన్నటువంటి హాస్పిటల్సులోనే కాకుండా గవర్నమెంటు హాస్పిటల్సులో ఉన్నటువంటి ఈ ఎక్విప్‌మెంటును మనం త్వరగా బాగు చేయడానికి ఒక ఇంజనీరింగు విభాగం ఏమైనా పెట్టుకుంటే మంచిదా అని ఆలోచన చేసాము. దానికన్నా ముందుగా వైద్య విధాన పరిషత్‌వారికి ఉన్నటువంటి సౌకర్యం ఏదైతే ఉందో వారిని కొంత ఛార్జెస్ తీసుకొని మాకు కూడా మిగిలినటువంటి హాస్పిటల్సులో చేయమని ఆలోచన చేస్తున్నాము. ఈ హైటెక్ ఎక్విప్‌మెంటు చెడిపోయినప్పుడు చాలాకాలం రిపేరు కాకుండా ఉన్నాయి. ఉదాహరణకు – కాకినాడలో కోబాల్టు యూనిట్ ఉంది. అది పనిచేయడం లేదు. ఒకటి, రెండు చిన్న చిన్న పరికరాలు లేకపోయినా మొత్తం ఎక్విప్‌మెంటు అంతా ప్రక్కకు పెట్టవలసి వస్తుంది. అలాగ చాలా హాస్పిటల్సులో ఎక్స్–రే యూనిట్సు సక్రమంగా పని చేయడం లేదు. ఇవి తృప్తిగా ఉన్నాయని చెప్పలేను. దీనిని ఎలాగ చేయాలని ఆలోచన చేస్తున్నాము. దీనికి గోచిపాత సంరక్షణకోసం పెద్ద సంసారం పెట్టినట్లుగా మళ్ళీ దీనికి ఇంజనీరింగు విభాగం పెడితే ఏమి అవుతుందోననే భయం ఉంది. మెడికల్ డిపార్టుమెంటుకు తోడుగా ఉన్నటువంటి వారి దగ్గర ఉన్న సర్వీసెస్‌ను ఎట్లాగ ఉపయోగించుకుందామని ఒకటి, రెండు మీటింగులు జరిగాయి. త్వరలోనే ఏదో ఒక రకమైన ఏర్పాటు చేయాలనే ఆతృతతో ప్రభుత్వం ఉందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– శ్రీ రోశయ్యగారు మంచి ప్రయత్నమే చేస్తున్నారు. కాని ఆ టెక్నీషియన్సు లేకపోవడం వల్ల వాటి ఆపరేషను చెడిపోతున్నది. వాటిని ఆపరేట్ చేయుటకు టెక్నీషియన్సు కావాలి. వారిని అప్పాయింటు చేయడం, ట్రయినింగు ఇవ్వడం చేస్తే మంచిది.

శ్రీ కె. రోశయ్య:– ఆ పాయింటు నోట్ చేసుకొని ఎక్కడెక్కడ లేరు, వారిని ఎట్లాగ అప్పాయింటు చేయాలనే పరిశీలన చేస్తాము.

·50 Sri Md. Virasat Rasool Khan (Charminar):- Mr. Speaker Sir, we are talking about scanning equipment in district headquarters hospitals. Osmania Hospital is considered to be the biggest hospital in Andhra Pradesh. Here, we don't have scanning instrument. If a person suffers from head injury he has to spend Rs. 2,500. Nobody cares for him in Osmania Hospital. He will be lying there or otherwise the patient has to be shifted to C.D.R. Hospital or Apollo Hospital. Even the mobile van will not be given. During the last session also, the Minister has assured us that it would be given in Osmania Hospital, but till now nothing has been done.

Sri K. Rosaiah:- I am sorry. I have not assured that it would be provided. In Osmania Hospital, I will try to correct it, and I assure this House that the Government is going to provide one cathlab in Osmania Hospital and it costs Rs. 2.78 crores. A similar equipment is going to be provided in King George Hospital in Vizag. After all the intention of the Member and the Government is one and the same. There is no difference of opinion on that. But the equipment costs lakhs and lakhs of rupees and also crores. So there is a problem of financial constraints. So, we have given permission during the years 1991-92 to purchase for two hositals - Osmania and King George Hospital.

Sri Md. Virasat Rasool Khan:- For scanning the patient has to spend Rs. 2,500. He can ask the Hospital authorities to charge Rs. 500 from the patients instead of asking them to go to a private hospital and spend Rs. 2,500 for that purpose. The hospital authorities may purchase it and charge Rs. 500 from each patient.

Sri K. Rosaiah:- I cannot straight away assure, but I will get it examined.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కార్వాన్):- ప్రాణాల కంటే ఎక్కువ కాదు. ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌లో స్కానింగు మెషీన్స్ లేకపోతే సి.డి.ఆర్, అపోలో, మెడ్విన్, మొదలైన ప్రయివేటు హాస్పిటల్స్‌కు పంపుతున్నారు. అక్కడ స్కానింగు నిమిత్తం వేలాది రూపాయలు ఖర్చు పెట్టాలి. అక్కడకు వెళ్ళే లోగా ప్రజలు చనిపోతున్నారు. ఎందుకు ప్రొవైడు చేయ లేకపోతున్నారు? గాంధీ, ఉస్మానియా హాస్పిటల్స్‌లో ఎందుకు స్కానింగు చేయలేక పోతున్నారు? ఈ రెండు హాస్పిటల్స్ రాజధాని నగరంలో ఉన్నవి. యిక్కడ రోజూ ఎన్నో

ఏక్సిడెంట్స్ జరుగుతూ ఉంటాయి. చాలా మంది ప్రాణాలు పోతున్నాయి. స్కానింగు మెషిన్ ఏర్పాటు చేయడానికి ఎందుకు శ్రద్ధ తీసుకోవడం లేదు. త్వరలో స్కానింగు మెషిన్ ఏర్పాటు చేయడానికి ఎందుకు ప్రయత్నం చేయరు? గాంధీ, ఉస్మానియా హాస్పిటల్స్‌లో స్కానింగు మిషన్ ఏర్పాటు చేయలేని ప్రభుత్వం ఎందుకు?

శ్రీ కె. రోశయ్య:- శ్రద్ధ విషయంలో గాని, ఆసక్తి విషయంలో గాని నాకేమీ తక్కువ లేదు. చాలా ఎక్కువ లేదు. ఎప్రిసియేట్ చేయలేకపోతున్నారు. గత సంవత్సర కాలములో ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్ మెరుగుపరిచే దానికి సర్వ విధాలా చేస్తున్నాము. హై టెక్నిక్ ఎక్విప్‌మెంటు గురించి.....

శ్రీ బి. బాల్‌రెడ్డి:- మాటలు కాదు..... చేతలు కావాలి.

శ్రీ కె. రోశయ్య:- మాటలు చెప్పడం నీ వంతు. చేయడం నా వంతు. హై టెక్నిక్ ఎక్విప్‌మెంటు కావాలి అంటే చాలా వ్యయంతో కూడుకున్నదని మనవిచేస్తున్నాను. సూత్ర ప్రాయంగా ఆలోచన చేస్తున్నాము. ఎంతో కొద్ది ఛార్జెస్ పెట్టి వారి దగ్గర వసూలు చేద్దామని - అది ఒక ఏస్పెక్ట్ - అది ఒక్క ఆలోచన చేస్తున్నాము. That is a right suggestion. We can collect reasonably low charges than that of the private nursing homes..... ఆ విధముగా కొద్ది ఛార్జెస్ వసూలు చేసి దాని ద్వారా వచ్చే ఆదాయంతో ఎక్విప్‌మెంట్ కొని, ఎక్స్‌టెన్షన్ చేయాలని, ఎక్సెస్ డెవలప్ మెంటు చేయాలని ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):- గౌరవనీయులైన మంత్రిగారు ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌లో స్కానింగ్ మెషిన్ లేదు అని చెప్పారు.....

Sri K. Rosaiah:- Scanning machine is different and Ultra Sound Scanning is different. అడిగిన ప్రశ్న - స్కానింగ్ పరికరాలు లేని విషయం వాస్తవమేనా? అని. అన్ని జిల్లా ప్రధాన కార్యస్థాన ఆస్పత్రులలో అల్ట్రా సౌండు స్కానింగ్ యంత్రాలను ఏర్పాటు చేసినామని చెప్పాను. అల్ట్రా సౌండు స్కానింగు వేరు. సి.టి. స్కానింగు వేరు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- స్కానింగ్ పరికరాలు గురించి అడిగాము. అది ఏమిటో కూడా మాకు అర్థము కావడం లేదు. 25 హాస్పిటల్స్ పెట్టినామని మంత్రిగారు చెప్పినారు. అట్లాంటి ఎక్విప్‌మెంట్ ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌లో ఉన్నాయా? జిల్లా స్థాయి హాస్పిటల్స్‌లో ఉన్నప్పుడు పెద్ద పెద్ద హాస్పిటల్స్‌లో ఉన్నాయా అని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- రెండింటికి వ్యత్యాసము అర్థము చేసుకోవాలి. C.T. Scanning is costly equipment. స్ట్రెయిట్ ఎవే చెప్పలేదు. It costs a crore of rupees. అల్ట్రా సౌండు స్కానింగు మెషిన్ యిప్పుడు 12 లక్షల రూపాయలు వరకు ఉంది. యిదివరలో 5 లక్షల 60 వేల రూపాయల వరకు ఉండేది. ఈ రకమైన అల్ట్రా సౌండు స్కానింగు మెషిన్ గాంధీ, ఉస్మానియా హాస్పిటల్స్‌లో ఉన్నాయి.

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఇప్పుడు 25 జిల్లాలలో ఉన్నవి. ఆ 25 జిల్లాలు ఏ ఏ జిల్లాలో చెబుతారా? పేర్లు చెబుతారా? మహబూబ్‌నగర్ జిల్లాలో పని చేయడం లేదు. మెషిన్ లేనట్లు సమాచారం ఉంది. మేము ఏమైనా పొరపాటు పడ్డామేమో చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:– సభ్యులు సమాచారం అంతా విని – మహబూబ్‌నగర్ జిల్లాలో లేనట్లుగా సందేహం పడుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మామూలుగా అల్ట్రా సౌండు స్కానింగు మెషిన్ ఉంది. ప్రభుత్వ సమాచారం ప్రకారం అది పని చేస్తున్నదని. వారు పేర్లు చదవమన్నారు – శ్రీకాకుళం, డిస్ట్రిక్ట్ హాస్పిటల్... విజయనగరం డిస్ట్రిక్ట్ హాస్పిటల్–

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ జిల్లాల పేర్లు అన్నీ ఎందుకండి.....

శ్రీ మహ్మద్ అమానుల్లా ఖాన్ (చాంద్రాయణగుట్ట):– మంత్రిగారు యిప్పుడే చెబుతున్నారు. ఉస్మానియాలో సి.టి. స్కానింగు మెషిన్‌లేదు. బయట పరీక్షల నిమిత్తం దీని గురించి రెండు వేల రూపాయల నుంచి మూడు వేల రపాయల వరకు ఖర్చు పెట్టవలసి వస్తుంది. అల్ట్రా సౌండు స్కానింగు ఉస్మానియా హాస్పిటలులో ఉంది. This is wrong. క్లోజ్ అయినది. ప్రస్తుతం పేద ప్రజానీకం దీని గురించి బయట ప్రయివేటు హాస్పిటల్స్‌కు వెళుతున్నారు. From the last one year it is not available in Osmania Hospital. Whether it is correct or not?

శ్రీ కె. రోశయ్య:– నేను యిందాక చెప్పాను. నా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం – ఏలూరు, నిజామాబాదు, మచిలీపట్టణంలో లేదని చెప్పాను. నేను నోట్ చేసు కున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:– ఉస్మానియా హాస్పిటల్‌లో సి.టి. స్కానింగ్ మెషిన్ లేదు. మాట మార్చుతున్నారు.....

శ్రీ కె. రోశయ్య:– మాట మార్చడం ఏమిటి? ఉస్మానియా హాస్పిటల్‌లో అల్ట్రా సౌండ్ స్కానింగ్ మెషిన్ ఉంది.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:– .... లేదు .... The Health Minister is not having the full information. From the last one year Ultra Sound Scanning is not available in Osmania Hospital.

Sri K. Rosaiah:- Let me tell you. వారే చెప్పారు. ఉస్మానియా హాస్పిటల్‌లో ఒక సంవత్సరము నుంచి పనిచేయడం లేదని చెప్పారు. తమరు రికార్డ్సు వెరిఫై చేయండి. అల్ట్రా సౌండు స్కానింగు మెషిన్ ఉంది. పని చేయకపోతే ఇమీడియేట్‌గా ఎటెండు అవుతాము.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:– మంత్రిగారు చెప్పినది – అసంపూర్తిగా ఉంది. Let him tell. It is a challenge Sir. యిప్పుడే చెప్పండి – యిప్పుడే పోయి ఇన్‌స్పెక్ట్ చేద్దాము.

శ్రీ కె. రోశయ్య:– ఉస్మానియా హాస్పిటల్‌లో ఉంది. అల్ట్రా సౌండు స్కానింగ్ మెషిన్ ఉంది.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:– కాదండి. నేను ఛాలెంజ్ చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సభ్యులు లేదు అనే మాట చెబుతున్నారు – మంత్రిగారూ...

శ్రీ కె. రోశయ్య:– వారు సవంత్సరం నుంచి పని చేయడం లేదని చెప్పారు. అంతకు ముందు నుంచి ఉన్నదని చెబుతున్నారు. క్లియర్‌గా – అల్ట్రా సౌండు స్కానింగు మెషిన్ ఉంది. మూడు జిల్లా కేంద్రాలలో పని చేయడం లేదు. ఉస్మానియా హాస్పిటల్ పని చేయడం లేదనే మాట చెబుతున్నారు కాబట్టి గౌరవ సభ్యులనే గౌరవంతో నేను చూస్తాను అని చెబుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– క్లారిఫికేషన్ సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అందరూ అడిగేది అదే.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఇన్ని నిముషాలు వేస్ట్ అయిపోయింది. అనుమానం ఉన్న సభ్యులకు మంత్రిగారు స్కానింగ్ టెస్ట్ ఈవేళ వేయిస్తే సరిపోతుంది. హాస్పిటల్‌కు పోదాము. అమానుల్లాఖాన్‌గారు కూడా ఉస్మానియాలో లేదంటున్నారు. Whoever is having doubt let him go.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– పోదాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– ప్రధాన కేంద్రమైన సంగారెడ్డి హాస్పిటల్‌లో 300 బెడ్స్ ఉన్నాయి. అక్కడ సంగారెడ్డిలో స్కానింగ్ పరికరాలు ఉన్నాయా? సంగారెడ్డి ప్రధానమైన జిల్లా కేంద్రము. అక్కడ స్కానింగ్ పరికరాలు ఉన్నాయా, పనిచేస్తున్నాయా, దయచేసి మంత్రిగారు చెప్పగలుగుతారా?

శ్రీ కె. రోశయ్య:– సంగారెడ్డి డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌లో యు.ఎస్.ఎ. మేడ్ జి.ఇ అల్ట్రా సౌండ్ స్కానర్ ఉంది. నాకు ఉన్నటువంటి ఇన్ఫర్‌మేషన్ ప్రకారం పని చేస్తూనే ఉన్నాయి. వారికి ఏమైనా పనిచేయనట్లు ఇన్ఫర్‌మేషన్ ఉంటే I will take that information and I will ask the department to look into that.

శ్రీ ఎమ్. ఓంకార్:– ఇప్పుడు సి.టి. స్కానింగ్ మెషీన్స్, ఇలాంటి ఖరీదైన పరికరాలు వెంబడే కొనడానికి మనకు సాధ్యం కావడం లేదని మంత్రిగారు చెపుతున్నారు. అది వాస్తవం. అంతవరకు, ఇప్పుడు ప్రైవేటు హాస్పిటల్స్‌లో ఇవి ఉన్నాయి కదా, మన గవర్నమెంటు హాస్పిటల్స్‌లో రిఫర్ చేసేటటువంటి కొన్ని కేసులు, 25 శాతమో ఎంతో పెట్టుకొని ఫ్రీగా అక్కడ చేయించుకొనే ఒప్పందము ఏమైనా చేసుకోగలరా? ఇదివరకు ఒకసారి అలాగే జరిగింది. అలాంటిది ఏమైనా ఆలోచిస్తారా?

శ్రీ కె. రోశయ్య:– ఎక్సువల్‌గా గౌరవనీయులైనటువంటి సభ్యులకు కూడా తెలుసు. ఇప్పుడు ఉన్నటువంటి ఏర్పాటు ఏమిటంటే ప్రైవేటు హాస్పిటల్స్ కాని,

నర్సింగ్ హోమ్స్ కాని ఎవరైనా కాస్ట్లీ ఎక్విప్‌మెంటు విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలంటే కస్టమ్స్ డ్యూటీ లేకుండా చేసుకొనే దానికి రాష్ట్ర ప్రభుత్వం రికమెండ్ చేసినప్పుడు మాత్రమే సదుపాయం కలుగుతుంది. చాలా హాస్పిటల్స్ వారు మన దగ్గరకు వచ్చి మాకు పర్మిషన్ ఇవ్వండి. రికమెంటు చేయమని అడుగుతున్నారు, చేస్తున్నాము. విత్ ఎ క్లియర్ అండర్‌స్టాండింగ్ 10 శాతం ఇన్‌పేషంట్స్, 20 శాతం ఎంతో జౌట్ పేషంట్స్‌ని వారు ట్రీట్ చేసేటట్లుగా ఒప్పందము పెట్టుకొని మనము రికమెండు చేస్తున్నాము. కొందరు ఎక్విప్‌మెంటు ఇంపోర్ట్ చేసుకుంటున్నారు. చాలా కంప్లయింట్స్ ఏమి వస్తున్నాయి అంటే, మాతో చెప్పినటువంటి మాట ప్రైవేటు హాస్పిటల్స్‌కాని, నర్సింగ్ హోమ్స్ కాని వారు అమలుచేయడం లేదనేటటువంటి మాట నా దృష్టికి కూడా వచ్చింది. అందుకనే ఇప్పుడు ఉన్నటువంటి సిస్టమ్ పెద్ద ఎఫెక్టివ్‌గా నాకు కూడా అనిపించలేదు. నేను అధికారులకు చెప్పాను. ఒక సమావేశం ఏర్పాటు చేసి ప్రైవేటు యాజమాన్యాలు మన సహాయముతో ఇంపోర్ట్ చేసుకొనేటటువంటి నర్సింగ్ హోమ్స్ రిప్రజెంటేటివ్స్‌ని పిలిచి కూర్చో పెట్టి ఏమైనా క్రాస్‌వెరిఫికేషన్‌కి ఎలా అవకాశం ఉంటుంది, మనకు చెప్పిన మాట అమలు చేసే దానికి ఏ రకమైన ప్రతిపత్తితో మనము చేసుకుంటే బాగుంటుంది అనేది ఎగ్జామిన్ చేస్తున్నాము. I have told them and we will expedite it.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి (నల్గొండ):– ఇప్పుడు ఈ అల్ట్రా సౌండ్ స్కానింగ్, సి.టి. స్కానింగ్ కాదు కాని మొత్తం మీద రోశయ్యగారికి మాత్రము స్కానింగ్ అవసరం అనిపిస్తోంది. ఎందుకంటే ఇన్ని క్వశ్చన్స్‌కి ఆన్సర్ చెప్పిన తరువాత వారికి స్కానింగ్ అవసరం అవుతుందేమోనని నాకు డౌట్ వచ్చింది. నాకు ఏంగ్జయిటీ ఉంది, వేరే ఉద్దేశం కాదు. వర్కింగ్ ఆఫ్ ది హాస్పిటల్స్ – నేను మొన్న అన్‌ఫార్చునేట్‌తో ఉస్మానియాలో ఒక పేషంట్‌ని చూడడానికి వెళ్ళాను. అసలు అక్కడ అయిదు నిముషాలు నిలబడలేని పరిస్థితి ఉందని మనవి చేస్తున్నాను. అవసరం అయితే మంత్రిగారు ఎప్పుడయినా టైమ్ ఇస్తే నేను తీసుకొనిపోయి నేను తిరిగిన వార్డులు చూపిస్తాను. హాస్పిటల్ ప్రభుత్వ పాలనలో ఎలా ఉందో తెలుస్తుంది. అది ఎప్పుడో నిజామ్ కట్టించిన హాస్పిటల్, బ్రహ్మాండమైన హాస్పిటల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో. అతి ముఖ్యమైనటువంటి హాస్పిటల్‌లోనే ఈ పరిస్థితి ఉంటే దీనికి ఎవరు బాధ్యులు? ఒక విషయం చెపుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు చాలా దూరం తీసుకొని పోతున్నారు దీనిని. ఇది ఒక ఇన్‌స్ట్రుమెంట్‌కి సంబంధించిన విషయం. ఇప్పటికే అరగంట అయింది.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:– వారు చాలా సమర్థులు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు అడగనూగలరు, ఆయిన చెప్పనూగలరు. మధ్యలో బిజినెస్ అంతా సఫర్ అవుతుంది.

శ్రీ ఎమ్ రఘుమారెడ్డి:– ఈ అల్ట్రా సౌండ్ స్కానింగ్ మెషీన్స్ అన్ని జిల్లాలో ఉన్నాయని, పనిచేస్తున్నాయని మంత్రిగారు అన్నారు. వారికి ఇన్‌ఫర్‌మేషన్ ఇచ్చిన మహానుభావులకు చాలా థాంక్స్ చెప్పాలి. ఏ జిల్లాలో అయినా ఒకటి పనిచేస్తోంది అంటే వారు ఏ ఛాలంజ్ అన్నా తయారు. వారు చెప్పారు. కాని నా ఉద్దేశం ఏమిటంటే సమగ్రంగా హాస్పిటల్స్ వర్కింగ్ మీద ఇన్‌క్లూడింగ్ ఉస్మానియా, గాంధీ, వైజాగ్‌లోని

హాస్పిటల్, పెద్ద హాస్పిటల్స్, చిన్న హాస్పిటల్స్ అన్నిటిమీద, అవి సక్రమంగా పని చేస్తున్నాయా, నడుస్తున్నాయా, మెషినరీ విదేశాల నుంచి తెప్పించినది అన్‌యుటిల్లైజ్డ్‌గా పడి ఉన్నదా – వీటిని అన్నిటిని వివరాలతో తెలుసుకోవాలంటే నేను మీ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. హాస్పిటల్స్ వర్కింగ్ మీద ఒక సభా సంఘాన్ని వేస్తే ఆ వివరాలు వస్తాయి. మంత్రిగారికి అందరు సజెషన్స్ ఇస్తాము, అందరం తిరిగి చూస్తాము కాబట్టి మంత్రిగారు వేరే రాజకీయంలేకుండా, రాజకీయంలోకి పోకుండా ఇక్కడ ఉన్నటువంటి సభ్యుల సలహాలు కావాలి కాబట్టి, అందరికి ఆరోగ్యం అదుపాజ్ఞలలో ఉండాలి కాబట్టి సభా సంఘాన్ని వేయమని నేను మంత్రిగారిని కోరుతున్నాను. నేను వేరే వివరాలులోకి ఇప్పుడు పోదలచుకోలేదు.

శ్రీ కె. రోశయ్య:– గౌరవనీయులైన రఘుమారెడ్డిగారు ఉదయం వస్తూనే ఈవేళ దేని మీద సభా సంఘం అడగాలి అని వచ్చినట్లుగా కనపడుతూ ఉంది. నేను అన్ని ఫాక్ట్స్ మీ ముందు పెడుతున్నాను. నేను ఏమీ జబ్బలు చరచుకొని చాలా బాగుంది, గవర్నమెంటు హాస్పిటల్స్ బ్రహ్మాండముగా ఉన్నాయి, నేను స్వర్గాన్ని సృష్టించానని చెప్పడం లేదు. ఓవర్ ఎ లాంగ్ పిరేడ్ – ఆరు, ఏడు ఏళ్ళ నుంచి ఈ పరిస్థితులు కొనసాగుతూ ఉంటే డాక్టర్స్ పోస్టులు అన్నీ వేకెంట్‌గా ఉంటూ పోతే.....

(ఇంటరప్షన్స్)

నేను ఈ మాట అంటే వారు ఉలికి పడతారు ఎందుకండి? నేను చెప్పింది ఏమిటంటే....

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):– దున్నపోతు మీద వర్షం....

శ్రీ కె. రోశయ్య:– ఏదో శివరామరాజుగారు దున్నపోతులు బర్రెగొడ్లు అంటున్నాడు, నాకు వినపడలేదు.

శ్రీ డి. శివరామరాజు:– ఆరు సంవత్సరాలు తప్ప గత 35 సంవత్సరాలు మీకు గుర్తురాదు.

శ్రీ కె. రోశయ్య:– ఈ మధ్య ఒక మహానుభావుడు నాగార్జునసాగర్ 500 అడుగుల నీరు వచ్చిన తరువాత 35 ఏళ్ళుగా ఈ రాష్ట్రములో ఏమి జరిగింది అని శివరామ రాజుగారి లాంటి అయిన మాట్లాడారు. ఎక్కడ రిజర్వాయర్ గట్టున నిలుచొని. అట్లాగే 35 యేళ్ళల్లో ఏమి చేశారు. ఆరు యేళ్ళల్లో ఏమి చేశారు అనేది కంపేరటివ్‌గా కాదు. ఈ మాత్రం పోర్రీవ్‌గా లేకపోతే ఎట్లాగ? రఘుమారెడ్డిగారు నన్ను ఒక మాట అన్నాడు. నేను వారికి చాలా సవినయంగా జవాబు చెప్పడానికి ప్రయత్నం చేస్తూ ఉంటే శివరామరాజు గారు ఉలికిపడితే ఎట్లాగ? ఆరు యేళ్ళల్లో రెండున్నర యేళ్ళు మేము కూడా వచ్చాము, మీది మూడున్నర – కాబట్టి ఆ లెక్క కాదు. నేను సభ్యులకు మనవి చేసేది మెడికల్ డిపార్ట్ మెంటు గురించి కానివ్వండి, హాస్పిటల్స్‌లో పరిస్థితులు మెరుగుపరిచే దానికి కానివ్వండి, ఖర్చు చేసే దానికి కానివ్వండి, ఇప్పుడు అయితే వస్తున్నటువంటి అతి ప్రమాదమైనటువంటి

సమస్యలను తీసుకొనే దానికి నేను అపీలు చేస్తున్నాను, ఎప్పుడయినా డిస్కస్ చేసు కుందాము. ఎయిడ్స్ అంటే మొన్నటిదాకా నవ్వారు. ఇప్పుడు అంటారు ఏమి చేస్తున్నావు నేవు ఎయిడ్స్ సంగతి అని. జనాభా పెరుగుదల జరుగుతూ ఉంటే మనము అందరం కలిసి ఏమైనా చేద్దాము అంటే రోశయ్యగారు ఏదో మాట్లాడుతూ ఉంటాడు అన్నారు. ఇప్పుడు జనాభా పెరుగుదల అంటారు. రేపు డిమాండ్ వచ్చినప్పుడు మీ అందరి సలహాలు ఓపికగా వినడానికి తయారు. నేను ఈ పరిస్థితులు మెరుగ్గానే ఉన్నాయని కాని, తృప్తికరంగా ఉన్నాయని చెప్పేదానికి వీలు లేదు. బాగాలేవు. వాటిని బాగు చేయడానికి అనేకమైన ప్రయత్నాలు చేస్తున్నాము. వేకెన్సీస్ ఫిలప్ చేస్తున్నాము. ఎక్విప్‌మెంట్ ఇవ్వడానికి ప్రయత్నం. చేస్తున్నాము. సిస్టమ్‌ను మెరుగుపరిచే దానికి ప్రయత్నం చేస్తున్నాము. అక్కడ ఉన్నటువంటి డాక్టర్స్‌కు రక్షణ లేకుండా ఉంది అంటే వారికి కావలసినటువంటి సెక్యూరిటీని మొట్టమొదటో ఉస్మానియా, గాంధీలో ప్రొవైడ్ చేస్తున్నాము. ఈ రకంగా సాధ్యమైనవి అన్ని విధాలా మెరుగుపరిచే దానికి ప్రయత్నం చేస్తున్నాము. మీరు అందరు సహకరించి మంచి సలహాలు ఇస్తే - మీరు ఇచ్చారు కాబట్టి నేను వినను అనే ప్రశ్న లేదు. మంచి సలహాలు ఏ మూల నుంచి వచ్చినా వింటాము. వాటిని చర్చించుకొని అచరణ సాధ్యమైనటువంటివి అన్నీ పద్ధతుల ద్వారా మెరుగుపరిచే దానికి ప్రయత్నం చేద్దాము. చాలా
9.10 చోట్ల ఎక్విప్‌మెంట్‌ను ఫిట్‌చేయలేదని రఘుమారెడ్డిగారు అన్నారు, నేను దీనిని
ఉ. అంగీకరిస్తున్నాను. లాస్ట్‌టైం విఠల్‌రెడ్డిగారు ఒక ప్రశ్నవేశారు....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు చాలా వివరాలు ఇస్తున్నారు.

శ్రీ కె. రోశయ్య:- వారు తృప్తిపడతారని ఇస్తున్నాను. ఎక్విప్‌మెంట్ వచ్చినా దానిని ఫిక్స్ చేయలేని పరిస్థితి ఉందన్నారు. పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రభుత్వం సిన్సియర్‌గా ప్రయత్నిస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ యం. రఘుమారెడ్డి:- హాస్పిటల్‌లో ఎక్విప్‌మెంట్ వచ్చినా ఇంకా ఫిక్స్ చేయలేదు అన్నానే కాని సభా సంఘం గురించి అడగాలని ఇంటిదగ్గర అనుకొని రాలేదు. ప్రభుత్వం అనారోగ్యంతో బాధపడుతుంది, రోగులకు వసతులు బాగాలేవు. అందువల్ల హాస్పిటల్ల మెరుగుకు ఏమైనా చేస్తారని అనుకొన్నాము.

శ్రీ కె. రోశయ్య:- వారితో చర్చించి వారి సలహాలు కూడా తీసుకొని మెరుగు పరచడానికి కృషిచేస్తాము.

**IMPLEMENTATION OF MERIT PROMOTION SCHEME IN A.P.A.U.**

154-

*4486-Q- Sarvasri M. Omkar, Ch. Vidyasagar Rao (Metpally) and B. Balreddy:- Will the Chief Minister be pleased to state.

(a) whether it is a fact that the Vice-chancellor of Andhra Pradesh Agricultural University has implemented Merit Promotion Scheme without obtaining the approval of the

Government and formulated his own regulations during the years 1984, 1985 and 1986 which are contrary to the U.G.C/ I.C.R. guidelines and conditions stipulated vide G.O.Ms.No. 628 dated 28-9-1990;

(b) if so, the reasons therefor and the action taken thereon;

(c) whether it is also a fact that the Registrar of A.P.A.U. has issued false certificates indicating the authenticity of Merit Promotions;

(d) if so, number of persons got such Merit Promotion benefits and the amount paid to them; and

(c) the action taken thereon?

ముఖ్యమంత్రి తరఫున సహకారశాఖ మంత్రి (శ్రీ వి· రాంభూపాల్‌చౌదరి):– అధ్యక్షా, డిపార్ట్మెంటు వారుయిచ్చిన ఆన్సర్ చదువుతాను· అది సంతృప్తికరంగా లేకపోతే సప్లిమెంటరీస్‌లో శాటిస్ఫై చేస్తాను·

(a) Yes, Sir. Merit Promotion Scheme was implemented by the Vice-Chancellor, Andhra Pradesh Agricultural University, after getting approval of the Scheme by the Academic Council and the Board of Management but without getting the prior orders of the Government.

(b) It is a fact that the Registrar, Andhra Pradesh Agricultural University approached the Government in 1983 and the proposal was under consideration of the Government. For reasons not know, the Vice-chancellor, Andhra Pradesh Agricultural University went ahead with implementing the said scheme without obtaining the orders by the Government. The Government subsequently issued orders in G.O.Ms.No. 628, Food and Agriculture Department, dated 28-9-1990 approving Merit Promotion Scheme.

(c) The Government are not aware of it, Sir.

(d) Does not arise.

(e) Does not arise.

శ్రీ యం· ఓంకార్:– అధ్యక్షా, ప్రభుత్వ పూర్వపు అనుమతిలేకుండా వైస్ ఛాన్సలర్ అవిధంగా చేసే అధికారం కలిగివున్నాడా? రెండవది 'బి' కి సమాధానమిస్తూ 1983లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిష్ట్రారు ఈ పథకాన్ని ఆమోదించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరిన మాట నిజమే, ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉండగా తెలియని కారణాలమూలంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్‌–ఛాన్సలర్ ప్రభుత్వ ఉత్తర్వులు పొందకుండానే ఈ పథకాన్ని అమలుపరిచారు అన్నారు· ఆ తెలియని కారణాలేమిటో సెలవిస్తారా?

శ్రీ వి· రాంభూపాల్‌చౌదరి:– ముందే గౌరవ సభ్యులకు మనవిచేశాను, ప్రభుత్వం ఇచ్చిన ఆన్సర్ తృప్తికరంగా లేదు, నాకుకూడా తృప్తికరంగాలేదు· 1983 సెప్టెంబరు 9న యూనివర్సిటీ గవర్నమెంట్‌ను రిక్వెస్ట్‌చేయడం జరిగింది· 1985 వరకు గవర్నమెంట్

నుంచి రిప్లయిరాకపోవడంతో అక్కడ వున్నటువంటి అసిస్టెంట్ ప్రొఫెసర్స్ అనండి, అసోసియేటెడ్ ప్రొఫెసర్స్ అనండి – వారినుంచి ప్రెషర్‌రావడంతో Again they requested the Government to approve their scheme. అందులో మెరిట్ ప్రమోషన్ స్కీమ్ కూడా ఉంది కాబట్టి గవర్నమెంట్ అప్రువల్‌ను ఆధారంగా చేసుకొని వైస్ ఛాన్సలర్ ఈ మెరిట్ ప్రమోషన్ స్కీమును ఇంప్లిమెంట్ చేయడానికి సంకల్పించారు·

శ్రీ యం· ఓంకార్:– సమాధానం సంతృప్తికరంగాలేదని మంత్రిగారు అంగీకరించినందుకు చాలా సంతోషం· ఆమాత్రం ఫ్రాంక్‌గా చెప్పారు· ఇక ఈ విషయంలో ఆడిట్‌వారు ఆబ్జక్ట్ చేసిన మాట వాస్తవమేనా? ఆడిట్ ఆబ్జక్షన్‌ను ఓవర్‌కం కావడానికి దొడ్డిదారిన ఈ ప్రయత్నంచేసిన మాట నిజం కాదా? జరిగిందేదో జరిగింది, భవిష్యత్తులోనైనా ఇలాంటివి జరగకుండా నివారిస్తారా? జరిగినదానిగురించి ఏమి చర్య తీసుకొంటారు?

శ్రీ వి· రాంభుపాల్‌చౌదరి:– మొత్తంమీద చూసినప్పుడు డీవియేషన్స్‌గానీ, పెద్దగా ఇర్రెగ్యులారిటీస్‌గానీ లేవు· ఎల్·ఎఫ్· ఆడిట్‌వారు మెరిట్ ప్రమోటర్స్ పే ఫిక్సేషన్‌ను అప్రువ్ చేస్తూ రెకమండ్‌చేసింది ఏమిటంటే స్టేట్ గవర్నమెంట్ కంకరెన్స్ అవసరమని అన్నారు· ఈ విషయమై ఇమిడియట్‌గా స్టేట్ గవర్నమెంట్‌ను రిక్వెస్ట్‌చేస్తే – The State Government in G.O.Ms.No. 335, Food and Agriculture dated 26th June, 1985 approved implementation of the Plan scheme in the year 1985-86. స్టేట్ గవర్నమెంట్ కంకరెన్స్‌కూడా ఇవ్వడం జరిగింది· ఇక డీవియేషన్స్ జరిగివుంటే రెక్టిఫై చేస్తారా అని గౌరవ సభ్యులు అడిగారు· మెరిట్ ప్రమోషన్ స్కీములో డివియేషన్స్ ఏమైనా వుంటే దానిని పరిశీలించడానికి రెవ్యూ కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది· దానికి ఛైర్మన్, ఏ·పి· స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్, ఛైర్మన్‌గా ఉంటారు· ఇక ఉస్మానియా యూనివర్సిటీ, ఆంధ్ర యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీల వైస్–ఛాన్సలర్లు సభ్యులుగా ఉంటారు· ఈ కమిటీ ఏమైనా డీవియేషన్స్‌ను కనుగొంటే వేను రికవర్‌చేయడానికి కూడా ప్రొవిజన్ పెట్టడం జరిగింది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, మీరు, మేము కలిసి మంత్రిగారి రెస్క్యూకి రావాలి· "ప్రభుత్వ అనుమతి లేకుండానే మెరిట్ ప్రమోషన్ స్కీమును ప్రారంభించిన మాట వాస్తవమేనా?" అని అడిగితే 'వాస్తవమే' అని ఒప్పుకున్నారు· ఇది తప్పు అని కూడా ఒప్పుకున్నారు· రెండవది రీజన్స్ అడిగాము, "ఫర్‌ది రీజన్స్ అన్‌నోట్ టు ఎనీబడీ" అన్నారు· For the reasons unknown to whom? Whether it is to Government or to us?.....ఆ క్లారిఫికేషన్ లేదు· "ఫర్ ది రీజన్స్ నాట్ నోన్" అని అది కూడా ఇంప్లిమెంట్ చేయలేదు· 'బి'కి సమాధానం అయ్యాక 'సి', 'డి' ఎట్లాగూ ఉత్పన్నం కాదు· మంత్రిగారు ఒప్పుకున్నారు కాబట్టి వారే స్వయంగా దీని గురించి హౌస్ కమిటీని వేసేందుకు కోరవలసింది· 1980 నుంచి 10 సంవత్సరాల సీనియారిటీ కలిగిన ప్రొఫెసర్స్‌కు కూడా మెరిట్ ప్రమోషన్ స్కీమును అప్లయి చేయవలసివుండింది, కాని ఈ విషయంలో ఎవరినీ ఎప్రోచ్ కాకుండా, ప్రభుత్వ ప్రమేయం లేకుండా యూనివర్సిటీ అధికారులే 15 సంవత్సరాల సీనియారిటీ వుండాలని, 15 సంవత్సరాలకు పెంచి ప్రమోషన్ ఇచ్చిన మాట వాస్తవమేనా? అంతేకాదు ప్రతిభ, అర్హతలు లేని వారి నుంచి కేవలం డబ్బులు తీసుకొని, లక్షలాది రూపాయలు తీసుకొని, వారిని ప్రొఫెసర్స్‌గా

ప్రమోటీచేసిన మాట వాస్తవమేనా? అంతేకాక ఆంధ్రప్రదేశ్ హైకోర్టువారు 27-8-1991న రిజిష్ట్రారుకు ఉన్న లోకల్ ఫండ్ అధికారాలను తీసివేసిన మాట వాస్తవమేనా? ఇక డిపార్టు మెంట్‌లో మెరిట్ అభ్యర్థులను సెలెక్టు చేయడం కోసం ఇతర రాష్ట్రాలకు చెందిన నిపుణుల కమిటీతో స్క్రూటినీ చేయించి, వారు స్క్రూటినీ చేశాకే ప్రతిభగల వారిని నిర్ధారించి ప్రమోషన్ ఇవ్వాలి. అది స్కీమ్ గైడ్‌లైన్స్‌లో కూడా ఉంది. నిబంధనలను పాటించకుండా 1980 నుంచి యూనివర్సిటీవారు తమకు సంబంధించిన 350 మంది అనర్హులైన వారికి ప్రమోషన్ ఇచ్చారు. ఈ 350 మందికి ప్రమోషన్ ఇవ్వడం వల్ల ఒక్కొక్కరికీ దాదాపు లక్షల రూపాయల మేరకు అదనంగా సేలరీ ముట్టిన మాట వాస్తవమేనా? వీరు తప్పులు చేశారని ఒప్పుకొన్నారు కాబట్టి దానిపై విచారించడానికి హౌస్ కమిటీని వేయండి లేదా ఆల్ పార్టీ కమిటీని వేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎక్స్‌పర్టు కమిటీని వేశామన్నారుకదా.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– వారు చేసిన తప్పును 28-9-1990న జారీ చేసిన జి.ఓ.లో ప్రభుత్వం రెక్టిఫై చేసిందని చెప్పారు, అంటే ప్రభుత్వం కూడా నిస్సహాయతను ప్రకటించింది. ఇందులో కోట్లాది రూపాయల కుంభకోణాలు ఉన్నాయి. ప్రతిభకు ప్రాధాన్యత లేకుండా పోయింది. యూనివర్సిటీలో ఈ విధమైన అవకతవకలు వుండడానికి వీలులేదు కాబట్టి ఆల్–పార్టీ కమిటీని వేయాలి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– స్పీకర్ సర్, గౌరవ సభ్యులు ఒక్కటే గమనించాలి. 9.20
మొదట నేను జవాబు చెప్పేప్పుడు క్వశ్చన్‌కు గవర్నమెంట్ ఫర్నిష్ చేసిన జవాబు సాటిస్ ఉ.
ఫాక్షన్‌గా లేదన్నాను. ఎందుకంటే యూనివర్సిటీ ఫర్నిష్ చేసిన దానికి, గవర్నమెంట్ ఇచ్చిన జవాబుకు కాంట్రడిక్షన్ వున్నమాట వాస్తవం. సభ్యులు అడిగిన ప్రతి ప్రశ్నకు నేను అఫీషియల్స్‌ను గుచ్చి, గుచ్చి అడిగి జవాబు తెలుసుకోవడం జరిగింది. After going into the details..... నేను అర్థం చేసుకున్నది ముఖ్యంగా గవర్నమెంట్ కంకరెన్స్ లేకుండా – మెరిట్ ప్రమోషన్ స్కీమును అప్రూవ్ చేయమని యూనివర్సిటీ వాళ్ళు 1983వ సంవత్సరంలో గవర్నమెంట్‌కు లెటర్ వ్రాయడం జరిగింది. కానీ 1985వ సంవత్సరం వరకు జవాబు రాని కారణంగా మరల యూనివర్సిటీ రిక్వస్టు చేస్తే గవర్నమెంట్ 26-6-1985న జి.ఓ. ఇష్యూ చేస్తూ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ప్లాన్ స్కీమ్ అని కొన్ని గ్రాంట్స్ కూడా ఇవ్వడం జరిగింది. దానిలో ఈ మెరిట్ ప్రమోషన్ స్కీము కూడా వుంది. ముందుగా వూహించి ప్లాన్‌లో ఇంక్లూడ్ చేశారు కాబట్టి గవర్నమెంట్ ఆ ఇంప్లిమెంటేషన్ స్కీమ్‌ను అప్రూవ్ చేసింది కాబట్టి, Vice Chancellor has gone ahead with the merit promotion scheme. వైస్ ఛాన్సిలర్ డీవియేట్ చేసింది ఏమీ లేదు. In concurrence with the U.G.C. and I.C.A.R. guidelines. వైస్ ఛాన్సిలర్ యాక్టు చేశారు తప్ప డీవియేషన్ ఏమీ లేదు. గౌరవ సభ్యులు ఎన్నో సందర్భాలలో అడిగారు. ఔట్‌సైడ్ నుంచి ఇద్దరు ఎమినెంట్ ప్రొఫెసర్స్ సెలక్షన్ కమిటీలో వుండ వలసిన అవసరం వుండినది. అక్కడ డీవియేషన్ లేదు. ఐ.సి.ఎ.ఆర్. గైడ్‌లైన్స్‌లో ఫోర్ – డ్ వచ్చి, There should be atleast two experts on the House Committee in the case of promotion of associated professors and lecturers. However, the normal University selection procedure should also be followed. ఇక్కడ గౌరవ సభ్యులు అన్న దానిలో డీవియేషన్ ఏమీ

లేదు. సెలెక్షన్ కమిటీలో వైస్ ఛాన్సిలర్ ఛైర్మన్‌గా వున్నారు. ది డీన్ ఆఫ్ ఫ్యాకల్టీ కన్సర్న్డ్ మెంబర్‌గా వున్నారు. One person from the University having special knowledge of the subject but nominated by the Board.... ఇది యూనివర్సిటీలో వున్న ప్రొసీజర్. ఇద్దరు లేరు. వన్ పర్సన్ అన్నది ఐ.సి.ఎ.ఆర్. గైడ్‌లైన్స్‌లో వుండే యూనివర్సిటీ సెలెక్షన్ ప్రొసీజర్ ప్రకారంగా ఫాలో కావచ్చని చెప్పారు. అందులో పెద్ద డీవియేషన్ లేదు. చాలా లంచాలు తీసుకుని పోస్టులు ఇచ్చారని గౌరవ సభ్యులు అన్న దానిలో వాస్తవం లేదు. 1985వ సంవత్సరంలో మొత్తం ఫ్యాకల్టీ ఆఫ్ అగ్రికల్చర్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌ను, అసోసియేటెడ్ ప్రొఫెసర్స్‌గా 73 మందికి ప్రమోషన్ వచ్చింది. అదే విధంగా అసోసియేటెడ్ ప్రొఫెసర్స్ నుంచి ప్రొఫెసర్స్‌గా 9 మందికి ప్రమోషన్ వచ్చింది. 1986వ సంవత్సరంలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నుంచి అసోసియేటెడ్ ప్రొఫెసర్స్‌గా 9 మందికి ప్రమోషన్ వచ్చింది. ప్రొఫెసర్స్ 8 మంది మాత్రం వున్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నుంచి అసోసియేటెడ్ ప్రొఫెసర్స్‌గా 62 మందికి ప్రమోషన్ వచ్చింది. అసోసియేటెడ్ ప్రొఫెసర్స్ 5 మంది వున్నారు. ఫ్యాకల్టీ ఆఫ్ వెటర్నరీ సైన్స్‌లో 45 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నుంచి అసోసియేటెడ్ ప్రొఫెసర్స్ అయ్యారు. 10 మంది ప్రొఫెసర్స్ అయ్యారు. అదే విధంగా 1986వ సంవత్సరంలో 7 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ఒకరు అసోసియేటెడ్ ప్రొఫెసర్ అయ్యారు. ఒక అసోసియేటెడ్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ అయ్యారు. 1987వ సంవత్సరంలో కేవలం 7 మందికి అసిస్టెంట్ ప్రొఫెసర్ నుంచి ప్రమోషన్ రావడం జరిగింది. అదేవిధంగా 4గురికి అసోసియేటెడ్ ప్రొఫెసర్ నుంచి ప్రొఫెసర్ ప్రమోషన్ రావడం జరిగింది. టోటల్‌గా ప్రమోషన్ వచ్చిన వాళ్ళు 340 మంది. అందులో డీవియేషన్ లేకుండా ఐ.సి.ఎ.ఆర్. గైడ్‌లైన్స్ ప్రకారం సెలెక్షన్ జరిగింది. మన రెగ్యులేషన్స్ ప్రకారం ఐ.సి.ఎ.ఆర్. గైడ్‌లైన్స్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రమోషన్ స్కీమును అప్రూవ్ చేయడం జరిగింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మంత్రిగారు మరల సమర్థిస్తారు. ఇది ఎక్కడి జవాబు? కారణాలు ఏమిటి? ఫైనాన్షియల్ ఇంప్లికేషన్ ఎంత? ఎంత మందికి ఇచ్చారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మొత్తంలో డీవియేషన్.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- దీని బేసిస్ ఏమిటి? ఇక్కడ సమాధానం చూస్తే మంత్రిగారికి తెలియదనే విషయం స్పష్టమవుతున్నది. నిబంధనల మేరకు ఇచ్చామని అనడం ఏమిటి? నిబంధనలకు వ్యతిరేకంగా, ప్రతిభను దృష్టిలోకి తీసుకోకుండా అనర్హులైన 350 మందికి ప్రమోషన్ ఇచ్చారు. ఆడిట్ ఆబ్జెక్షన్ తెలిపింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఓంకార్‌గారు ఈ విషయం అడిగితే చెప్పారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- దీనిలో చాలా స్పష్టంగా చెప్పారు. For the reasons unknown they went on recruiting those people without following I.C.A.R.....ప్రభుత్వ జవాబు ప్రకారంగానే అనర్హులైన 350 మందికి ప్రమోషన్ ఇచ్చారు. కోట్లాది రూపాయలు ఒకరి మీద ఒక లక్ష అంటే మూడు కోట్ల 50 లక్షల రూపాయలు వేళ్ళు తిన్నారు. కేవలం ప్రభుత్వాన్ని రక్షించుకోడానికి

ప్రయత్నిస్తున్నారు· ఎందుకు మంత్రిగారు వాళ్లను రక్షిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు· ఆల్ పార్టీ కమిటీని వేయండి· అందులో మీరు కూడా వుండండి· మీరు సర్ప్రైజ్ చేయండి· ఇల్లీగల్ అప్పాయింట్‌మెంట్స్‌ను చకప్ చేయండి? ఇన్ ద ఇంటరెస్ట్ ఆఫ్ ది యూనివర్సిటీ, ఇన్ ద ఇంటరెస్ట్ ఆఫ్ ది స్టూడెంట్స్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దీని మీద ఎక్స్‌పర్ట్ కమిటీ విచారణ జరుపుతున్నదా?

శ్రీ వి· రాంభూపాల్ చౌదరి:– ఎక్స్‌పర్ట్ కమిటీని కాన్స్టిట్యూట్ చేయడం జరిగింది· వాళ్ళు కొన్ని క్లారిఫికేషన్స్ అడిగారు· వాళ్ళు ఆ పని మీదనే వున్నారు·

Sri Ch. Vidyasagar Rao:- What is the basis for the Minister to answer to our question. 350 మందికి ప్రమోషన్ ఇచ్చినట్లు మంత్రిగారు క్లియర్‌గా జవాబు చెప్పారు· Somehow they have ratified the act of the University. 1985వ సంవత్సరం నుంచీ 1990వ సంవత్సరం వరకు జరిగిన అవకతవకలు, ఎన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగం అయినది మంత్రిగారికి తెలియదా? గైడ్‌లైన్స్ ఫాలో కాలేదు· They said 'however we ratified! What does it mean?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అప్పాయింట్‌మెంట్స్‌లో దుర్వినియోగం వున్నదా, లేదా?

Sri Ch. Vidyasagar Rao:- How can they ratify? ఆల్‌పార్టీ కమిటీని వేయండి· Let us go and see the records.

శ్రీ టి· బాల్‌రెడ్డి:– మంత్రిగారు అన్నీ ఒప్పుకున్నారు· 10 సంవత్సరాలు పూర్తి కాని అనర్హులైన 350 మందికి ప్రమోషన్లు ఇచ్చారు· మెరిట్ ప్రమోషన్ స్కీములో భారీ ఎత్తున అవకతవకలు జరిగినట్లు లోకల్ ఫండ్ అధికారులు ఆడిట్ నివేదికలో పేర్కొన్న విషయం వాస్తవం కాదా? ఒక అటానమస్ బాడీ అయినప్పటికీ కూడా కోట్లాది రూపాయలు ఈ రకంగా అగ్రికల్చర్ యూనివర్సిటీకి గండి కొడితే ప్రభుత్వం కళ్ళు అప్పగించి చూస్తే ఎలా? హౌస్ కమిటీని వేయండి? మేము నిరూపిస్తాము· ప్రమోషన్స్ ఎవరికి ఇచ్చారు? 10 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసిన వారికి ఇచ్చారా? వారి ఇష్టం వచ్చిన వారికి ప్రమోషన్ ఇస్తారా? లోకల్ ఫండ్ ఆడిట్ ఇచ్చిన నివేదిక తప్పు అని చెబుతారా? ఒక ఆడిట్ అనేది వున్నదా, లేదా? ప్రభుత్వం వున్నదా, లేదా? హౌస్ కమిటీని వేయండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అన్నీ వున్నాయని మీకు కూడా తెలుసు గదా?

డా· జి· చిన్నారెడ్డి (వనపర్తి):– అధ్యక్షా, విశ్వవిద్యాలయాలు స్వయంప్రతిపత్తి 9·30 కలిగిన సంస్థలు· యు·జి·సి· నార్మ్స్ ప్రకారం, ఐ·సి·ఆర్· నార్మ్స్ ప్రకారం టీచింగ్ ఉ· కమ్యూనిటీలో ఫ్రస్ట్రేషన్ వస్తుందని మెరిట్ ప్రమోషన్స్ అని పెట్టారు· దీనిని ఆసరాగా తీసుకుని ఆనాడు అధికారంలో గల ప్రభుత్వం, ప్రభుత్వంలోని నాయకులు అధికారుల మీద వత్తిడి తెచ్చి ఎటువంటి మెరిట్ లేకున్నా, అర్హతలు లేకున్నా, చాలా మందికి ప్రమోషన్స్ ఇచ్చారు· చాలా అవకతవకలు జరిగాయి· మంత్రిగారు వారి తరఫున సమాధానాలు చెప్పి ఆ పాపాలు తమ భుజాల మీద వేసుకోవడం ఎందుకు? ప్రతిపక్షాల వారు కోరిన విధంగా

హౌస్ కమిటీ వేస్తే ఆనాటి పాపాలు బయటకు వస్తాయి. న్యాయంగా, మెరిట్ ప్రకారం రావలసిన వారికి ప్రమోషన్స్ రాలేదు. కనుక వీటిని రెక్టిఫై చెయ్యాలి. మెరిట్ ప్రమోషన్స్ స్కీము తిరిగి ఇంప్లిమెంట్ చేసి, ఆనాడు రీసెర్చి చేసి, బీవింగ్ కమ్యూనిటీలో గల వారికే, అన్యాయం చెయ్యబడిన వారికి న్యాయం చెయ్యాలి. కనుక హౌస్ కమిటీ వెయ్యాలి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- నేను అడిగింది గౌరవ సభ్యులు అడిగిన దానికి భిన్నం. నాకున్న సమాచారం ప్రకారం విశ్వవిద్యాలయాలలో మెరిట్ ప్రమోషన్ పథకాన్ని ప్రభుత్వం అనుమతి లేకుండా అమలు చేసేందుకు జి.వో.లు ఇచ్చారు. జి.వో.ఎంఎస్. నెం. 335, తేది. 26.6.1985, జి.వో.ఎంఎస్.నెం. 396, తేదీ 19.7.1986, జి.వో.ఎంఎస్.నెం. 351, తేది. 26.6.1987, జి.వో.ఎంఎస్.నెం. 478, తేది. 21.6.1988. ఈ నాలుగు జి.వో.లను ఫుడ్ అండ్ అగ్రికల్చర్ శాఖ విశ్వవిద్యాలయానికి సంబంధించి ఇచ్చినది. వీటిని సభలో పెడతారా? ఈ నిబంధనల ప్రకారం ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఈ స్కీము క్రింద విడుదల చేసే నిధులను ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం - ప్రత్యేకంగా ప్రభుత్వ అనుమతి కోసం ఎదురుచూడకుండా ఖర్చు చేసేందుకు ఉన్నమాట వాస్తవమేనా? కాదా? ఆ జి.వో.లు సభలో పెడతారా? జి.వో.ఎంఎస్. నెం. 628లో యు.జి.సి., ఐ.సి.ఆర్. మార్గదర్శక సూత్రాలకు, షరతులకు విరుద్ధంగా క్రొత్త నిబంధనలు రూపొందించిన విషయం వాస్తవమా? ఈ మార్గదర్శక సూత్రాలు 1990లో వచ్చాయి. కానీ వీటిని 1983-84 నుంచే అమలు చేస్తున్నారు అని ఒక ఆరోపణ ఉంది. గైడ్‌లైన్స్ ఇప్పుడు వస్తే, గతంలోనే ఎట్లా వాటిని అమలు చేశారు? ఇది సాధ్యమా? పరస్పర విరుద్ధంగా ఉంది. ఆ నాలుగు జి.వో.లు ప్రభుత్వం ఇచ్చినవి కోట్ చేశాను. వ్యవసాయ విశ్వవిద్యాలయం కానీ, మరొకటి కానీ ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్‌కు భిన్నంగా వ్యవహరిస్తే తప్పకుండా చర్య తీసుకోవాలి. ఆ జి.వో.లు సభలో పెడతారా? అనుమానాలు పోవాలంటే పెట్టాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారూ, వెంకటేశ్వరరావుగారు చెబుతున్నారు, ఆ జి.వో.లు ఉన్నాయా?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- ప్రస్తుతం ఆ జి.వో.లు లేవు. వాటిని గౌరవ సభ్యునికి అందచేస్తాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ప్రశ్నలో 'సి' భాగం చూడండి. మెరిట్ ప్రమోషన్ల ప్రామాణికతను సూచించుచు ఎ.పి.ఎ.యు. రిజిస్ట్రార్ తప్పుడు ధృవపత్రాలు జారీచేసిన విషయం కూడా వాస్తవమేనా అని అడిగితే ప్రభుత్వానికి ఈ రోజు వరకూ ఆ విషయం తెలియదు అన్నారు. అటువంటప్పుడు తెలుసుకునే అవకాశం సభకు ఉంది. హౌస్ కమిటీ వేస్తే తెలుసుకునే అవకాశం ఉంటుంది. చిన్నారెడ్డిగారు అగ్రికల్చర్ యూనివర్సిటీ బోర్డు మెంబర్ వారికి కూడా అనుమానాలున్నాయి. అనాథరైజ్డ్ పర్సన్స్‌కు చాలా వరకు ప్రమోషన్స్ ఇచ్చారని అంటున్నారు. ఇన్ని విషయాలు దృష్టికి వచ్చిన తరువాత హౌస్ కమిటీకి ఒప్పుకోవడానికి అభ్యంతరం ఉండరాదు. ప్రభుత్వానికి విషయం తెలియదు అన్నారు. తెలుసుకోవలసిన అవసరం ఉన్నప్పుడు హౌస్ కమిటీ వేయవలసిన అవసరం ఉంది. తమరు ఒప్పుకోవాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను ఒప్పుకోవడం కాదు. మంత్రిగారు ఒప్పుకోవాలి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- వాస్తవమే ఒప్పుకోమని మీరు చెప్పాలి. మీరు మా రెస్క్యూకి రావాలి. మా కోరిక సమంజసం, న్యాయం అని మీరు వారికి చెప్పే హక్కు, అధికారం మీకుంది. తప్పు లేదు. వారు ఒప్పుకుంటే సంతోషం. లేకపోతే మీరు చెప్పాలి మా తరఫున.

శ్రీ జె. రత్నాకరరావు:- హౌస్ కమిటీ వేయమనండి. ఎందుకు వెనక్కి పోతున్నారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎక్స్‌పర్ట్స్ కమిటీ ఉంది. నా అభిప్రాయం ప్రకారం అది సరిపోతుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- నాకు అభ్యంతరం లేదు. నేను అడిగింది ప్రభుత్వం జారీ చేసిన జి.వో.లు. వాటిని పెట్టడానికి అభ్యంతరం ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఫర్నిష్ చేస్తామన్నారు కదా?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- వెంకటేశ్వరరావుగారు అడిగిన దానికి సమాధానం కావాలి. అదొకటి. రూల్స్ ఇప్పుడు ఫ్రేం అయితే ఎప్పుడో చెయ్యడం ఏమిటి అన్నారు. సమస్య డైల్యూట్ అయ్యే ప్రమాదం ఉంది కనుక మీరు మా రెస్క్యూకి రావాలి. మొదటి ప్రశ్నలో చూడండి. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ప్రభుత్వ ఆమోదం పొందకుండా మెరిట్ ప్రమోషన్ పథకాన్ని అమలు చేసిన విషయం 1984, 85, 86 సంవత్సరాలలో 28.9.1990 తేదీ గల జి.వో.ఎంఎస్.నెం. 628లో నిబంధించిన యు.జి.సి., ఐ.సి.ఆర్. మార్గదర్శక సూత్రాలకు, షరతులకు విరుద్ధంగా తన స్వంత నిబంధనలను రూపొందించిన విషయం వాస్తవమా అని ఉంటే అవును అన్నారు. ఈ జి.వో.లు అవినీతికి పాల్పడడానికి ఇచ్చిన జి.వో.లు అవి చెల్లవు అని మంత్రిగారు చెప్పారు. 'బి' కి సమాధానం చూడండి. నర్సిరెడ్డిగారు అన్నట్లు బోగస్ సర్టిఫికేట్స్ ఉన్నాయా అంటే తెలియదు అని 'సి' ప్రశ్నకు సమాధానం చెప్పారు. వారికి తెలియకపోతే, శాసనసభలో పరిష్కారం లేకుండా బయటకు పోవడం మంచిది కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎక్స్‌పర్ట్స్ కమిటీ ఉంది కదా? వారు చూస్తారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- 350 మంది ప్రొఫెసర్స్ మెరిట్ లేకుండా వచ్చిన వారు. కోట్లాది రూపాయల అవకతవకలు జరిగాయి. మంత్రిగారే చెబుతున్నారు. తెలియదు అని చెబితే అర్థం అదే కదా? ఎక్స్‌పర్ట్స్ కమిటీ ఏమీ చెయ్యలేదు. గైడ్‌లైన్స్‌కు వ్యతిరేకంగా వ్యవహరించి, ఇతర యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్స్‌ను తీసుకురానివ్వకుండా, వారికి చెందిన వారినే వేశారు. నెపోటిజం, కులతత్వం ఈ వ్యవహారంలో నడిచింది. డబ్బులు తీసుకున్నారు. చిన్నారెడ్డిగారు, రత్నాకరరావుగారు బోర్డు మెంబర్స్. వారూ చెబుతున్నారు. మంత్రిగారికి ఖచ్చితంగా వారిని ప్రొటెక్ట్ చేయాలనే ఆలోచన ఉందని స్పష్టం అవుతోంది. ఆ అపవాదుకి వారు గురి కారాదు. కనుక హౌస్ కమిటీ అన్నా వెయ్యండి లేదా ఆల్‌పార్టీ కమిటీ అన్నా వెయ్యండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు అంటే గతంలో కూడా చూశాము. హౌస్ కమిటీ వేస్తే ఇబ్బందులు పోతాయి. తప్పకుండా హౌస్ కమిటీ వేయాలని గవర్న మెంట్‌ను కోరాలని మిమ్మల్ని అడుగుతున్నాము.

3·40 ప. శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- స్పీకర్ సార్, అసలు గవర్నమెంటు యిచ్చిన దానికి, యూనివర్సిటీ యిచ్చిన సమాచారానికి కొంత కాంట్రాడిక్షన్ ఉంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- కాంట్రాడిక్షన్ క్లియర్ చేయడానికి హౌస్ కమిటీ వేయండి సార్.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- ఇది మొదటి పాయింటు సార్. నాకు అధికారులు యిచ్చిన సమాచారం ప్రకారం గౌరవసభ్యులు బాల్‌రెడ్డిగారు చెబుతూ.....

Sri P. Ashoka Gajapathi Raju (Vizianagaram):- The Minister should assert, Sir. He has to assert that this is the correct thing. But he is not asserting.

Sri V. Rambhupal Chowdary:- I request the Hon'ble Member to give his opinion on this subject.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I am not giving opinion. My point is that the Hon'ble Minister is responsible for each and every word put before this House. He has to assert himself. But he is not asserting himself.

Mr. Deputy Speaker:- Because certain facts have not been ascertained, the Committee is enquiring into the matter to ascertain the facts. Until the facts are known on certain things, the Government cannot assert or deny.

Sri P. Ashoka Gajapathi Raju:- If the Hon'ble Minister cannot assert or deny, then what he can tell the House?

Mr. Deputy Speaker:- That is why the Expert Committee is there to ascertain certain facts.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- దానిలో మేము వేసిన ప్రశ్నలకు, దానికి సంబంధించింది ఎక్స్‌పర్ట్స్ కమిటీ కాదు. There are glaring irregularities in the promotions. 350 మంది ప్రొబేషనర్లు అర్హత లేని వాళ్లు వచ్చారంటే... అధ్యక్షా, మీరు మంత్రిగారి రెస్క్యూకి రావాలి సార్. మంత్రిగారు మొదటే చెప్పారు తను కన్వీనర్ కాలేదని. మంత్రిగారే కన్వీనర్ కానప్పుడు..... మీరు సజెస్టు చేస్తే మంత్రి గారు ఒప్పుకుంటారు సర్.

Sri P. Ashoka Gajapathi Raju:- If the Hon'ble Minister is not sure of what he wants to tell the House, it is better to postpone.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- సార్, ఇందులో కొన్ని కాంట్రాడిక్షన్సు ఉన్నాయి కాబట్టి; గౌరవసభ్యులు.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- హౌస్ కమిటీకి ఒప్పుకుంటున్నారా లేదా ఒక్కమాట చెప్పండి.

Sri V. Rambhupal Chowdary:- Government does not have any objection if Speaker accepts.

Mr. Deputy Speaker:- If the Government is willing, the demand of the Hon'ble Members can be acceded to. All right, the House Committee will be constituted.

## మార్కెటింగ్ శాఖచే కూరగాయల అమ్మకం

155-

*7262- సర్వశ్రీ టి. పురుషోత్తమరావు (వరంగల్లు), జి. ముకుందరెడ్డి (బుగ్గారం), జె. రత్నాకరరావు, జి. నాగిరెడ్డి:- మార్కెటింగ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మార్కెటింగ్ శాఖ హైదరాబాదులో ఎంపిక చేసిన పాల పంపిణీ కేంద్రాల ద్వారా కూరగాయల విక్రయాన్ని చేపట్టిందా; అయినచో, అవి ఏవి;

(ఆ) ప్రతిపాదించిన కేంద్రాలలో ఎక్కువ భాగం సంపన్నులు నివసించే విలాసవంత మైన వాడలలో ఉన్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) తక్కువ జీతాలు వచ్చే కార్మికులు నివసించే సనత్‌నగర్, రాంనగర్ మొదలైనటు వంటి పారిశ్రామిక కాలనీలలో అట్టి కేంద్రాలను ప్రారంభించటానికి ప్రభుత్వం యోచి స్తుందా?

మార్కెటింగు శాఖా మంత్రి (శ్రీ కె. రాంరెడ్డి):- (అ) లేదండీ.

(ఆ) కాదండీ.

(ఇ) లేదండీ.

శ్రీ కె. రాంరెడ్డి:- పురుషోత్తమరావుగారి ఉద్దేశాలను దృష్టిలో పెట్టుకుని ఒక మాట చెబుతాను. ఈ మధ్య లారీలు సమ్మెలో ఉన్నప్పుడు రైతు వినియోగదారులకు ఎక్కడ యిబ్బంది కలుగుతుందోనని ఆర్.టి.సి. సహకారంతో ఎర్రెవల్‌స్‌కి మాత్రం ఎట్టి లోటూ

రాకుండా కూరగాయలు తెప్పించడం జరిగింది. రిటైల్‌గా ధరలు ఎక్కువ అమ్ముడుపోతున్నాయని తెలిసి మార్కెటింగు కమిటీ సిబ్బంది ద్వారా కొంత మేరకు పోలథీన్ సంచుల్లో అరకిలో, కిలో చొప్పున కూరగాయలు సెలక్టు చేసి ఈ మిల్కు బూతులలో అమ్మించాలని ప్రయత్నించాము. ఇది చాలా బాగుందని వినియోగదారుల నుంచి చాలా ఉత్తరాలు కూడ వచ్చాయి. ఫెడరేషను మేనేజింగు డైరెక్టరు మా డైరెక్టరుతో మీటింగు పెట్టి యిక ముందు యిటువంటి పనులు ప్రవేశపెడితే బాగుంటుందని ఒక కార్యక్రమం రూపొందించడం జరిగింది. దీనికి టెక్నాలజీ అవసరం ఉంది కాబట్టి మైసూరులో వున్న సెంట్రల్ ఫుడ్ రీసెర్చి సంస్థను టెక్నాలజీ సప్లై చేయవలసిందిగా రిక్వెస్టు చేశాం. వారు ఒప్పుకున్నారు. అవి వచ్చిన తర్వాత సమగ్రంగా ఒక పరిశీలన చేసి అసెంబ్లీ ముందుకు తేవలసి వుంది. యాక్టు కూడ అమెండు చేయవలసి వుంది. మార్కెటింగు కమిటీ తనంత తానుగా ఈ బిజినెస్ చేయలేదు. ప్రపోజల్సు వచ్చాక యాక్టు అసెంబ్లీ ముందుకు తెస్తాము.

శ్రీ టి. పురుషోత్తమరావు:– మంత్రిగారు సమాధానంలో ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. దీనిలో పౌల్ట్రీ కార్పొరేషను, డైరీ డెవలప్‌మెంటు కార్పొరేషను, మార్కెటింగు ఫెడరేషను ఈ 3 వ్యవస్థలను సంప్రదించి, మిల్కు బూతులలో కూరగాయలతో బాటు గుడ్లు, పాలు కూడ రైతులకు అన్ని ప్రాంతాలలో అందజేయడానికి తొందరలో ప్రయత్నం చేస్తారా? ఎప్పటిలోపున చేస్తారు?

శ్రీ కె. రాంరెడ్డి:– సెంట్రల్ ఫుడ్ టెక్నాలజీ వారిని టెక్నాలజీ సప్లై చేయవలసిందిగా కోరితే వారు అంగీకరించారు. డైరీ డెవలప్‌మెంటు, ఫెడరేషను ఎమ్.డి. గారితో మాట్లాడడం జరిగింది. అయితే యిప్పటికే 71 పాల బూత్‌లను గుర్తించడం జరిగింది. వారు అడిగినట్లు గుడ్లు సప్లై చేయాలంటే అది వేరే కార్పొరేషను కింద ఉన్నప్పటికీ తప్పనిసరిగా ప్రయత్నిస్తాము. సనత్‌నగర్, రాంనగర్‌లలో తప్పక ప్రపోజల్సు వచ్చేక కన్సిడర్ చేస్తాము. యాక్టు అమెండు చేయవలసి వుంటుంది. అప్పుడు మీ ఆలోచనలు, సలహాలు యిస్తే యింకా అభివృద్ధి చేయడానికి వీలవుతుంది. మళ్లీ అసెంబ్లీ ముందుకు రావలసి వుంటుంది కూడ.

## ఆసియా అభివృద్ధి బ్యాంకు సహాయం చేసిన రోడ్లు

156–

*3866– సర్వశ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి (కోవూరు), కె. శాయిరెడ్డి (హుజూరాబాద్), డి. నాగిరెడ్డి:– రోడ్లు, భవనముల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ఆసియా అభివృద్ధి బ్యాంకు సహాయము పొందుచున్న రాష్ట్ర రోడ్లు మరియు జాతీయ రహదారుల పేర్లేవి;

(ఆ) ప్రతి పని యొక్క అంచనా వ్యయమెంత; ప్రతి పనికి ఆసియా అభివృద్ధి బ్యాంకు ఇచ్చిన ఆర్థిక సహాయమెంత;

(ఇ) సదరు పనులన్నీ ఎప్పటిలోగా పూర్తికాగల అవకాశము కలదు?

రోడ్లు, భవనాల శాఖామాత్యులు (శ్రీ జె.సి. దివాకరరెడ్డి):– (అ), (ఆ), (ఇ) సమాధానాన్ని సభాసమక్షంలో వుంచడమయినది.

(అ), (ఆ), (ఇ)లకు సమాధానం సభా సమక్షంలో వుంచిన వివరణ:

(అ) రాష్ట్రంలో ఆసియా అభివృద్ధి బ్యాంకు సహాయం పొందుతున్న రాష్ట్ర, జాతీయ రహదార్ల పేర్లు:–

రాష్ట్ర రోడ్డు ప్రాజెక్టులు:–

(i) హైదరాబాదు – కరీంనగర్ – రామగుండం రోడ్డు 9/6 కి.మీ నుండి 224/5 కి.మీ. వరకు అభివృద్ధి, పునరావాసం పనులు.

(ii) కాకినాడ – రాజానగరం రోడ్డు 0/0 కి.మీ. నుండి 55/9 కి.మీ. వరకు అభివృద్ధి పనులు.

జాతీయ రహదారి ప్రాజెక్టు:–

విజయవాడ – విశాఖపట్నం విభాగంలో 357.812 కి.మీ. నుండి 395.74 కి.మీ. వరకు రెండు మార్గాల రవాణా దారిని నాలుగు మార్గాలుగాను, 5వ జాతీయ రహదారి అయిన విశాఖపట్నం – భువనేశ్వర్ విభాగం 0–0 కి.మీ నుండి 2.837 కి.మీ. వరకు అనగా అనకాపల్లి నుండి విశాఖపట్నం వరకు పటిష్టపరచడంతో పాటు వెడల్పు చేయడం.

(ఆ) రాష్ట్ర రోడ్డు ప్రాజెక్టులు:–

(i) హైదరాబాదు – కరీంనగరు – రామగుండం రోడ్డుకు అభివృద్ధి, పునరావాసం పనులు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం 70.00 కోట్లు. సవరించిన అంచనా వ్యయం రూ. 131.00 కోట్లుగా వుంది.

ఆసియా అభివృద్ధి బ్యాంకు అందజేస్తున్న రుణ సహాయం 37.89 మిలియను డాలర్లు. డాలరు ఒక్కంటికి రూ. 25.83 చొప్పున ప్రస్తుత మారక రేటుతో మొత్తం రూ. 97.86 కోట్లుగా దీన్ని లెక్క కట్టడమయింది.

(ii) కాకినాడ – రాజానగరం రోడ్డు 0/0 కి.మీ నుండి 55/9 కి.మీ వరకు అభివృద్ధి పనులు.

ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 33.83 కోట్లు. ఆసియా అభివృద్ధి బ్యాంకు అందజేస్తున్న రుణ సహాయం 10.51 మిలియన్ల డాలర్లు. డాలరుకు ఒక్కింటికి రూ. 25.83 చొప్పున ప్రస్తుత మారకరేటుతో మొత్తం రూ. 27.14 కోట్లుగా దీన్ని లెక్కకట్టడమయింది.

జాతీయ రహదారి ప్రాజెక్టు:–

అనకాపల్లి – విశాఖపట్నం 5వ జాతీయ రహదారి.

భారత ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు మొట్టమొదటి అంచనా ప్రకారం రూ.51.9933 కోట్లను మంజూరు చేసింది. టెండరు రేట్ల ప్రాతిపదికప్తై రూ. 64.416 కోట్లకు సవరించిన అంచనాను కూడ భారత ప్రభుత్వం మంజూరు చేసింది. ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణ సహాయం 20.14 మిలియను డాలర్లు. ఈ సహాయాన్ని రూ. 52.02 కోట్లకు లెక్క కట్టడమయింది.

(ఇ) (i) హైదరాబాదు - కరీంనగరు - రామగుండం 3 రోడ్డు అభివృద్ధి, పునరావాసం పనులు 1996, ఫిబ్రవరి నాటికి పూర్తి కాగలవని ఆశించడమయింది.

(ii) కాకినాడ - రాజానగరం రోడ్డుకు అభివృద్ధి పనులు ఆరంభపు తేదీ నుండి నాలుగు సంవత్సరాలలో పూర్తి కాగలదని ఆశించడమయింది.

(iii) 5వ జాతీయ రహదారిప్తై ఆసియా అభివృద్ధి బ్యాంకు ప్రాజెక్టు 20.2.1995 నాటికి పూర్తి కాగలదని ఆశించడమయింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- రెండు నేషనల్ హైవే రోడ్లు, రెండు స్టేట్ హైవే రోడ్లు ఎప్పుడో నేను రోడ్లు భవనాల శాఖ మంత్రిగా వున్నప్పుడు ఎ.డి.బి. వారు ఒప్పుకున్నారు. పని జరగలేదు. ఎక్స్‌పెండిచర్ ఇనకర్ కాలేదు. రామగుండం 70 కోట్లు అంచనా 131 కోట్లకు పెరిగింది. రాజానగరం రోడ్డుకు యింతవరకు ఒక్క రూపాయి ఖర్చు కాలేదు. వర్కు ఎంట్రుస్టు చేయలేదు. ఇంత వరకు ఎంత ఎక్స్‌పెండిచర్ ఇన్‌కర్ అయ్యారు? ఎవరెవరికి వర్కు ఎంట్రుస్టు చేశారు? ఎంత ఎబౌ పర్సంటేజీ యిచ్చారు? ఆ కాంట్రాక్టర్ల పేరేమిటి? ఇంతవరకు మొదలు పెట్టకపోవడానికి కారణం ఏమిటి? ప్లాను ప్రొవిజన్ నుంచి ఎడ్వాన్సు చేస్తే ఎ.డి.బి. రీఇంబర్సు చేస్తుంది 70 శాతం. ఇందులో గవర్నమెంటాఫ్ ఇండియా కొంత పట్టుకుంటుంది. దీని పరిస్థితి ఏమిటి? రాష్ట్రం దివాళా తీసే దాకా యివి కొనసాగుతూనే వుంటాయా? ఎవరికి టెండర్లు యిచ్చారు? ఒక్కొక్క దానికి ఎంత ఖర్చు పెట్టారు? ఎంత పర్సంటేజి? చెప్పండి. ఎక్కడైనా బావ గాని వంగతోటలో బావ కాదు. అసెంబ్లీలో నేను ఒప్పుకోను అల్లుడైనా.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- రామగుండం రోడ్డుకు ఆబ్కారీ వాళ్ళు, రికాండో వాళ్ళు యిద్దరు కాంట్రాక్టర్లుగా వున్నారు. తర్వాత రాజానగరం రోడ్డు ఎ.ఎల్. సుందరేశం కంపెనీవారు కాంట్రాక్టర్లు. విశాఖపట్నం ఎన్.హెచ్. రోడ్డుకి కృష్ణమోహన్ వారు కాంట్రాక్టర్లు. కరీంనగరు - రామగుండం రోడ్డు పని మొదలు పెట్టడం జరిగింది. వారికి అడ్వాన్సు కూడ యివ్వడం జరిగింది; ఈ 4 పేకేజీస్‌కు. కాకినాడ - రాజానగరం రోడ్డు టెండర్లు పిలవడం జరిగింది. అది తొందర్లోనే ఫైనలైజ్ చేయడం జరుగుతుంది. మాకు తెలిసినంతవరకు ఫైనలైజ్ అయింది కూడ. అట్లాగే విశాఖపట్నం అనకాపల్లి రోడ్డు పని జరుగుతోంది. పేకేజి ఒకటి పని, పేకేజి 2 పని కాంట్రాక్టర్లు పిలిచాము. అది కూడ ఫైనలైజ్ పరిస్థితిలో ఉంది. రాబోయే 4 సంవత్సరాలలో యివన్నీ పూర్తి అవుతాయి; అని మనవి చేస్తున్నాను.

9.50 ఉ. శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, యిది సప్లిమెంటరీ కాదు. మంత్రిగారు రాజీవ్ రహదారి గురించి చెప్పారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఒకరిని ఎలౌ చేస్తే డజన్ మందిని ఎలౌ చేయవలసి వుంటుంది. ఈరోజు తెలంగాణా గురించి డిస్కషన్ వుంది. ఒకే సప్లిమెంటరీ ఎలౌ చేస్తాను. ఎలౌ చేస్తూ పోతే, అనవసర కాలయాపన అవుతుంది.

(Interruptions)

You all know very well that we are beyond 9.30 A.M. now. Only one supplementary has to be allowed. If Members are not interested, I can't help. Please follow the Rules and conventions. Question No. 6082.....

## రాష్ట్రంలో పండ్లు, కూరగాయల ఉత్పత్తి

157-

*6082- సర్వశ్రీ పి.అశోక గజపతిరాజు, ఎన్.చంద్రబాబునాయుడు (కుప్పం):- ఉద్యానవన శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో పండ్ల ఉత్పత్తిలో ప్రథమస్థానంలోను, కూరగాయల ఉత్పత్తిలో పదకొండవ స్థానంలోను వచ్చిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, రాష్ట్ర ప్రభుత్వం పండ్ల ఉత్పత్తిలో రాష్ట్రస్థానం దిగజారి పోకుండా చూచుటకు తీసుకున్న చర్యలెవ్వి; కూరగాయల ఉత్పత్తిని అధికం చేయడానికి తీసుకున్న చర్యలెవ్వి?

ప్రింటింగ్, స్టేషనరీ, ఉద్యానవనముల శాఖా మంత్రి (శ్రీ ఎం. బాలరాజు):- (అ) ఆంధ్రప్రదేశ్, పండ్ల తోటల విస్తీర్ణం, ఉత్పత్తిలో రెండవ స్థానంలోనూ, కూరగాయల తోటల విస్తీర్ణం, ఉత్పత్తిలో పదకొండవ స్థానంలోనూ ఉన్నది.

(ఆ) 1991-92 సంవత్సరంలోనూ, 8వ పంచవర్ష ప్రణాళికా కాలంలో కూడ ఉద్యానవన శాఖ, తమ ఉత్పత్తిని అధికం చేయడానికి, పండ్లు, కూరగాయల ఉత్పత్తిని పెంపొందివడానికి ఈ క్రింది పథకాలను చేపట్టింది:

1. పండ్ల ఉత్పత్తికి ప్యాకేజీ కార్యక్రమం.
2. షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల సంక్షేమం కోసం పథకం.
3. పౌష్టికాహార విలువలుగల పండ్ల తోటలను ఏర్పాటు చేయడం.
4. టి.ఎక్స్.డి. సంకరజాతి కొబ్బరి వంగడాల ఉత్పత్తి, పంపిణీ కోసం కొబ్బరి చెట్ల అభివృద్ధి పథకం.
5. సబ్సిడీ ప్రాతిపదికప్పైన డ్రిప్ ఇరిగేషన్ పథకాలు.
6. కూరగాయల ఉత్పత్తిని ఎక్కువ చేయడం కోసం, సంకరజాతి కూరగాయల సాగును ప్రవేశపెట్టడానికి పథకం.
7. కూరగాయల సాగుకు మినీ విత్తనాల కిట్టుల పంపిణీ.

8. పెరటి తోటల పెంపకందార్లకు, ఉద్యానవన సేవా కేంద్రాలు మొదలైన వాటి ద్వారా కూరగాయల విత్తనాలు, పండ్ల విత్తనాలు, ఎరువుల సరఫరా.

Sri P. Ashoka Gajapathi Raju:- Kindly follow this question. There is anti-farmer policy that is being pursued right now. In the details given under (b) (1) is package programme on fruits. Then under (b) (5) is drip irrigation schemes on subsidy basis, and then under (b) (8) is supply of vegetable seedings, fruits and fertilisers to kitchen garden growers through horticulture service centres etc. According to me, this is non-existant in the field. Will the Hon'ble Minister place on the Table of the House districtwise and mandalwise details on these three aspects i.e. b (1), b (5) and (b) (8).

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సమాచారం తెప్పించి సమర్పిస్తారా మంత్రిగారూ?

శ్రీ ఎం.బాలరాజు:- అధ్యక్షా, మండలాలవారీగా, జిల్లాలవారీగా కూడా సమాధానం చెప్పమంటే, సమాచారం నా దగ్గర సిద్ధంగా వుంది.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- టేబుల్ పైన పెడితే చాలు.

శ్రీ ఎం. బాలరాజు:- అలాగే.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, డ్రిప్ యిరిగేషన్ అనేది అప్‌ల్యాండ్ ఏరియా వారికి చాలా ముఖ్యమైనది. డ్రిప్ యిరిగేషన్ ఏయే జిల్లాలలో యిస్తున్నారు? సబ్సిడీ స్కీమును ఏవిధంగా యింప్లిమెంట్ చేస్తున్నారు? ఇది కొంతమంది రాజకీయనాయకులకే తప్ప, సామాన్య ప్రజలకు తెలియదు. కలెక్టర్ ద్వారా అమలు జరుగుతుంది. సామాన్య ప్రజానీకానికి యిది అందుబాటులో వుండడంలేదు.

శ్రీ ఎం. బాలరాజు:- అధ్యక్షా, డ్రిప్ యిరిగేషన్‌ను రాయలసీమలోని 4 జిల్లాల లోను ఎక్స్‌పాన్షన్ బేసిస్ మీద పెట్టడం జరిగింది. ఈ విధానం మహారాష్ట్రలో బ్రహ్మాండంగా పనిచేస్తోంది. ఈ పథకాన్ని రాయలసీమలోని 4 జిల్లాలలోను, తెలంగాణాలోని రెండు జిల్లాలలోను పెట్టడం జరిగింది. ఇందులో 50 శాతం నిధులను లోన్ ద్వారాను, 50 శాతం నిధులను సబ్సిడీగాను హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ యిస్తుంది.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- టేబుల్ పైన పెడితే చాలు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పెడతారు.

**PROMOTION OF V.D.O's AS A.O's IN ZONE - V**

158-

*7457(K)-Q.-Sarvasri G. Mukunda Reddy, K. Sai Reddy and D. Narsaiah (Asifabad):- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Department of Agriculture has appointed Agricultural Officers by transfer from the category of V.D.Os. of Panchayat Raj Department on acquiring B.Sc. (Agrl.) Degree qualifications;

(b) whether their services were regularised and appointed to Special Promotion Posts; and

(c) if so, the names of such eligible Village Development Officer promotes A.O's of Zone V, who were not included in the Panel of Assistant Directors of Agriculture together with the reasons?

Minister for Co-operation on behalf of the Chief Minister (Sri V. Rambhupal Chowdary):- (a) Yes, Sir.

(b) Yes, Sir. Special Promotion Post-I Promition was given to the eligible candidates only.

(c) The following Village Development Officer appointee Agricultural Officers of Zone-V have not been included in the panel prepared for promotion as Assistant Directors of Agriculture during December, 1991, due to the Andhra Pradesh Administrative Tribunal Orders on the R.P. filed by Agricultural Officers Association. The Government filed Special Leave Petition in the Supreme Court of India against the Judgment of the Andhra Pradesh Administrative Tribunal. It is pending in the Supreme Court of India.

Sarvasri

1. E. Radha Krishnaiah.
2. M. Narasimha Rao.
3. G. Viswanadham.
4. T. Heera Singh (expired on 27.12.1991).
5. T. Anjaiah.
6. K. Viswanatha Raju.
7. Md. Jaffaruddin.
8. M. Anthony (retired on 30.6.1992).
9. A. Muthyam Rao.

శ్రీ జి· ముకుందరెడ్డి:- అధ్యక్షా, 150 మంది వ్యవసాయ పట్టభద్రులైన వి·డి·వోస్ గత 26 సంవత్సరాల నుండి వుండగా, అందులో 57 మంది రిటైర్ కావడం, 9 మంది చనిపోవడం, ఇతరులు వ్యవసాయ శాఖకు వెళ్లిన మాట వాస్తవమా? అదే విధంగా సుప్రీం కోర్టులో కేసు వున్నప్పటికీ కొంతమందికి ఎ·డి·ఎ· (అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్) స్కేలు యివ్వడం జరిగింది· అదేవిధంగా అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ మరియు ప్రభుత్వానికి చెందిన 'లా' డిపార్ట్మెంట్ కూడా, సుప్రీంకోర్టులో కేసు వున్నప్పటికీ, దాని ప్రభావం దీని మీద ఏమీ వుండదని ప్రమోషన్ యివ్వవచ్చునని సూచన యిచ్చిన మాట

వాస్తవమా? రాష్ట్రవ్యాప్తంగా, 5వ జోనును మాత్రం మినహాయించి, మిగతా ప్రాంతాల్లో ప్రమోషన్స్ యివ్వడం జరిగింది. వెనుకబడిన ప్రాంతం మరియు సెన్సిటివ్ ఏరియా అయిన 5వ జోన్‌లో 10 వ్యవసాయ ఉప సంచాలకుల పోస్టులు గత కొన్ని సంవత్సరాలుగా ఖాళీగా వున్న మాట వాస్తవమా? ఆ విధంగా ఖాళీగా వుండడం వల్ల అభివృద్ధి కుంటుపడిన మాట వాస్తవమా?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- అధ్యక్షా, Government amended the G.O. by issuing Government Order by promotion from among Sub-Assistants, by recruitment by transfer from V.D.Os of the Panchayat Raj Department and direct recruitment in the ratio of 1:1:3 respectively. అందుకు అనుగుణంగా వి.డి.వోలకు ప్రమోషన్ యివ్వాలనుకున్నప్పుడు, ఈ యొక్క అగ్రికల్చర్ అసోసియేషన్ వారు ట్రిబ్యునల్‌కు వెళ్ళడం జరిగింది. ట్రిబ్యునల్ ఆర్డర్స్‌ను వ్యతిరేకిస్తూ, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సుప్రీం కోర్టుకు పోయింది. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్‌లో వుండడం వల్ల ఫర్‌దర్‌గా ప్రభుత్వం వేటిపైన ఏమీ చర్యలు తీసుకోలేకపోతున్నదనే విషయం గౌరవసభ్యులు గుర్తుంచుకోవాలి.

శ్రీ జి. ముకుందరెడ్డి:- అధ్యక్షా, ఎగ్రికల్చర్ గ్రాడ్యుయేట్స్ అయిన వి.డి.వోల విషయంలో ట్రిబ్యునల్ తీర్పుకు వ్యతిరేకంగా ప్రభుత్వం సుప్రీం కోర్టుకు పోవడం జరిగింది. అక్కడ నుండి స్టే వచ్చింది. ప్రమోషన్స్ విషయంలో కేవలం 5వ జోన్‌ను మినహాయించడానికి కారణం ఏమిటి? త్వరగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- తక్కిన జోన్స్‌లో యిచ్చారు. 5వ జోన్‌లో మాత్రం యివ్వలేదు. Government may please consider that. Question No. 2983. Hon'ble Minister for Home.....

## కారంచేడు కేసులో హైకోర్టు ఆదేశాలు

159-

*2983- సర్వశ్రీ పి. నాగేశ్వరరావు, జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట), వి. నారాయణరావు (మునుగోడు), ఎ. సుదర్శన్ (సూర్యాపేట):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రకాశం జిల్లా, కారంచేడు కేసులకు సంబంధించి హైకోర్టు నుండి రాష్ట్ర ప్రభుత్వానికి ఏమైనా ఆదేశాలు అందినవా; అయినచో, అందుపై తీసుకున్న చర్యయేమి;

(ఆ) కారంచేడులోని దళితులపై జరిగిన దాడుల దృష్ట్యా వారికి ఎట్టి రక్షణను కల్పించారు;

(ఇ) దళితులపై దాడిచేసిన వారందరిపై కేసులను ప్రారంభించారా, లేక వారిపై కేసులు పెట్టబోవుచున్నారా?

హోం శాఖా మంత్రి (డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి):– (అ) అవునండీ. క్రిమినలు ప్రొసీజరు కోడు 161వ సెక్షను క్రింద, పర్చూరు పోలీసు స్టేషనులోని నేరం నెం. 77/85లో సాక్ష్యుల వాంగ్మూలాల ప్రతులను, ఎస్.సి.నెం. 114/88కు తత్సమాన మైన ప్రయివేటు ఫిర్యాదులోని 49 మంది నిందితులకు, రెండు వారాల లోపల అంద చేయాలని 19–7–1991 తేదీన క్రిమినలు రివిజను పిటీషను నెం. 562/90, 559/90లలో, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజను బెంచి ఉత్తరువు చేసింది. గుంటూరులోని సెషన్సు కోర్టు ఫైలులోని ఎస్.సి.నెం. 86కు తత్సమానమైన పోలీసు కేసులో నిందితులుగా ఈ 49 మంది నిందితుల పేర్లు లేవు. ఈ ఉత్తరువును పాటించడమయింది. ఈ కేసు విచారణ కొనసాగు తున్నది.

(ఆ) ఒక పోలీసు సబ్–ఇన్స్పెక్టరు, ఒక పోలీసు అసిస్టెంటు సబ్–ఇన్స్పెక్టరు, ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్ళు, 15 మంది పోలీసు కానిస్టేబుళ్లతో కూడివున్న ఒక శాశ్వత పోలీసు స్టేషనును 19.7.1985 తేదీ నుంచి నెలకొల్పడమయింది. ప్రధానంగా హరిజను లకు రక్షణ కల్పించడం కోసం ఈ పోలీసు స్టేషను హరిజనవాడలోనే పనిచేస్తున్నది. వలస వెళ్లినవారు చీరాల పొలిమేర్లలోని విజయనగర్ కాలనీలో ఇపుడు నివాసం ఉంటున్నారు. ఈవూరు పాలెం పోలీసులు, వారికి రక్షణ కల్పిస్తున్నారు. గుంటూరులో కోర్టు సమక్షంలో సాక్ష్యులు హాజరయినపుడెల్లా, తగినంత పోలీసు ఎస్కార్టును ఈ సాక్ష్యులకు సమకూర్చడమవుతున్నది.

(ఇ) అవునండీ. బడుగువర్గాల ప్రజలపై దాడులకు పాల్పడిన వారందరిపై కేసులు పెట్టడమయింది.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఇందులో 49 మందిని ప్రభుత్వం పెట్టిన కేసుల్లో పెట్ట 10 ఉ.
లేదనే అభిప్రాయంతో ప్రైవేటు కంప్లయింట్ పెట్టారు. మీరు, ప్రభుత్వమే, యీ 49 మందిని ఎక్యూజ్డ్‌గా చేర్చకపోవడంలో గల కారణం ఏమిటి? ఎవరు అయితే 49 మంది సాక్షులు యిచ్చారో, ఫ్రెష్ సాక్షులకు మేము ప్రొటెక్షన్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. What type of protection you are giving to the witnesses, apart from posting a police station.

ఎందుకంటే, మనం యీ పోలీసు స్టేషన్ వున్నా కూడా హరిజనవాడలో దళితుల మీద, బలహీనవర్గాల మీద దాడులు జరుగుతున్న మాట వాస్తవం. అందుకని ఏదైనా సర్వైలెన్సు పెడతారా? అపార్టు ఫ్రం పోస్టింగు పోలీస్ స్టేషన్ ఏదైనా సి.ఐ.డి. ద్వారా సర్వైలెన్సు పెట్టకపోతే, సాక్షులను మాయం చేసే పరిస్థితి వున్నది. అందుకని, ఆ ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయడానికి చర్యలు తీసుకుంటారా, లేదా?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– ఇప్పుడు యీ కేసుకు సంబంధించి, సి.ఐ.డి. డిపార్టుమెంటు వారు ఛార్జిషీటు ఫైలు చేశారు. మళ్లీ సప్లిమెంటరీస్ వెయ్యడానికి వీలు లేకుండా ముందే చెప్పుతున్నాను. కేసు నెం. 77/85 under Sections 148, 302, 307, 454, etc. read with.....

శ్రీ పి. నాగేశ్వరరావు:– అది అంతా చెప్పడం టైమ్ వేస్టు – అవసరంలేదు. నేను రెండు ప్రశ్నలు అడిగాను. Whether they want to add these in private

complaint.....ప్రైవేటు కంప్లయింటులో పెట్టిన వారికి గవర్నమెంటు కేసులో ఆలోచన చేస్తారా? యీ విట్‌నెస్, ఎవరిని అయితే ఏర్పాటు చేశామన్నారో పోలీసు స్టేషన్‌లో ప్రొటెక్షన్ ఏర్పాటు చేశామన్నారు. అట్లా కాకుండా సర్‌వైలెన్సు ఏర్పాటు చేసి అక్కడ ఒక బస్తీలో పెడతారా అని అడుగుతున్నాను. పోలీసు స్టేషన్లు ఉన్నాయి. వున్నా కూడా నష్టం జరుగుతున్నది. అందుకని, ఎవరు అయితే విట్‌నెస్ వున్నారో వారికి సర్‌వైలెన్సు ఏర్పాటు చేస్తారా?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- నేను కేసును పూర్తిగా వివరించలేదు. ప్రభుత్వమే పెట్టిన కేసు కాదు; సి.ఐ.డి. వారు వేరే కేసు పెట్టారు. దానిమీద ప్రైవేటు కంప్లయింటు వేశారు అధ్యక్షా.....

శ్రీ పి. నాగేశ్వరరావు:- విట్‌నెస్ లేకపోవడం లేదు; చాలా సెన్‌సేషనల్ కేసు. వారు బాధపడ్డవారు. మీరు పెట్టిన దానిలో చూడండి? 49 మంది ఎక్యూజ్డ్ అని ప్రైవేట్ కంప్లయింట్ పెట్టారు. సాక్ష్యం చెప్పారు. పేద ప్రజలకు మీరు ప్రొటెక్షన్ ఇస్తారా అని అడుగుతున్నాను. మేము హరిజనవాడలో ప్రొటెక్షన్ కొరకు పోలీసు స్టేషన్ పెట్టారని అన్నారు. పోలీసు స్టేషన్ పెట్టడం వల్ల ప్రొటెక్షన్ రాదు. కోర్టుకు వెళ్లినప్పుడు మాత్రమే పోలీసులను ఇస్తున్నామన్నారు. పోలీసులనే కొడితే దిక్కులేదు. కాబట్టి, స్పెషల్ సర్వేయన్స్ పెట్టి సాక్షులకు ప్రొటెక్షన్ యివ్వడానికి ఆలోచిస్తారా?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- ఇందులో విట్‌నెస్ వచ్చేని అక్కడ 180 మంది విట్‌నెస్‌కు ప్రొటెక్షన్ వున్నది. అది సి.ఐ.డి. వారు ఫైలు చేసిన కేసులో ప్రైవేటు కేసులో కేవలం 94 మంది స్కైన్ చేశారు. అంతకంటే తక్కువే వున్నారు. ఇందులో వారికి కావలసిన ప్రొటెక్షన్ యివ్వడం జరుగుతున్నది. ఇక్కడ వున్న పోలీసు స్టేషన్ నుంచి అదే పనిగా సాక్ష్యానికి వెళ్లినప్పుడు వారికి ప్రొటెక్షన్ ఇస్తారు.

**నిజాంపట్టణం మండలంలో సంజీవినగర్ నుండి బీచ్ వరకు రోడ్డు**

160-

*6623(డబ్ల్యు):- శ్రీమతి ఇ. సీతారామమ్మ, శ్రీ ఎన్.ఎస్.ఆర్.కె. ప్రసాద్ (మాచెర్ల):- రోడ్లు, భవనముల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గుంటూరు జిల్లా, నిజాంపట్టణం మండలంలో సంజీవినగర్ నుండి బీచ్ వరకు రోడ్డును వేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) 1990 సంవత్సరం, మే నెలలో సంభవించిన తుఫానులో ఆ రోడ్డు కొట్టుకొని పోయిన విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఆ రోడ్డును ఎప్పటిలోగా వేస్తారు?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ జె.సి. దివాకరరెడ్డి):- (అ) అవునండి.

(ఆ) అవునండి.

(ఇ) తుఫాను వల్ల నష్టపడిన పనుల మరమ్మత్తు క్రింద ఈ రోడ్డు పనిని చేపట్టడం జరిగింది. ఈ రోడ్డును నడిచి వెళ్ళేందుకు వీలయ్యే దశ వరకు వేయడం జరిగింది.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:– గుంటూరు జిల్లాలో, నిజాంపట్నం మండలం చాలా ప్రాముఖ్యమైన మండలం. అయితే, బీచ్‌రోడ్డు వరకు 1990లో వచ్చిన తుఫాను వల్ల రోడ్డు పోయింది. వరల్డు బ్యాంకు వారు గ్రాంటు యిచ్చినప్పటికీ యీ రోడ్డు బాగు చేయలేదు. కాలిబాట వేస్తున్నామని మంత్రివర్యులు చెప్పారు. యీ సందర్భంగా నేను మీకు మనవి చేసేది ఏమిటంటే, అక్కడ వున్న దిండి పంచాయతి నుంచి కొత్తపాలెం పంచాయతి నుంచి గాని అక్కడ ట్రాన్సుపోర్టు జరగాలంటే చాలా కష్టంగా వుంది. కాలిబాట వేసినంతమాత్రాన సరిపోదు. ఆ పంచాయతిలో అక్కడ సాల్టు పండించేవారికి, చేపలు పట్టి అమ్ముకునేవారికి, యీ ట్రాన్సుపోర్టు జరగాలంటే చాలా కష్టంగా వుంది. మంత్రిగారు చెప్పుతున్నారు – కాలిబాట వేశామని – దానివల్ల ఉపయోగం లేదు. వారితో మనవిచేసేది ఏమిటంటే, ఇమ్మీడియేట్‌గా దానికి ట్రాన్సుపోర్టు వచ్చేలాగా చేయాలని కోరుతున్నాను. అక్కడ ఇదివరకు వున్న బోట్లు, పడవల మీద ప్రయాణం చేస్తున్నారు. మళ్ళీ పడవలు, బోట్ల మీద ప్రయాణం చేసే పరిస్థితి వచ్చింది. వెంటనే బీచ్ రోడ్డును ఎక్కువ గ్రాంటున్ను శాంక్షన్ చేసి, అక్కడ వున్న పంచాయతీ వారికి యిబ్బంది కలుగకుండా రోడ్డు నిర్మాణం చేయించవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– బాక్‌వాటర్ (సముద్రపు జలం) ఎరోడ్ అయిపోయి, రోజురోజుకు ఆ రోడ్డు పోతున్నది. కేవలం 0.2 మరియు 0.8 మధ్య మాత్రం సరిగా లేదు. దాని పోర్షన్‌లో మట్టి తీసుకుని మంచి రోడ్డు వేయాలి. వారు కోరినట్లుగా రోడ్డు వేయలేము. ఫారెస్టు డిపార్టుమెంటుకు సంబంధించినది; దానికి ఫారెస్టు డిపార్టుమెంటు వారిని పర్మిషన్ అడిగాము. అది వస్తేనే తప్పకుండా వేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వేస్తామన్నారు.....

శ్రీమతి ఇ. సీతారామమ్మ:– మీరు రోడ్డు వేయండి. రోడ్డు లేకుండా ఇబ్బంది పడుతున్నారు.....

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– రిజర్వు ఫారెస్టు ఉన్నది – పర్మిషన్ కోసం లెటర్ వ్రాయడం జరిగింది. పర్మిషన్ రాగానే తప్పకుండా వేస్తాము.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:– ప్రజలు యిబ్బంది పడుతున్నారు. రోడ్డు వేయడానికి ఏమిటి? గాలి, నీరు, వెలుతురు, భూమిపై ఎవరి హక్కు లేదు. కాబట్టి, ఆ డిపార్టు మెంటు అని వంక పెట్టక్కరలేదు. మీరు తప్పకుండా చేయగలుగుతారా అని మనవి చేస్తున్నాను. అక్కడి ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిజాంపట్నం మండలానికి ట్రాన్సుపోర్టును దృష్టిలో పెట్టుకుని మనవిచేస్తున్నాను. ఇది వెంటనే చేయాలి. ఏదో వంకపెట్టి చెప్పవద్దు అని చెప్పుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– వంకపెట్టడంలేదు, మేము లెటర్ వ్రాయడం జరిగింది. ఆ సంబంధిత మంత్రిగారితో సంప్రదించి వెంటనే వేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### CHARGE OF PREMIUM RATE ON LOANS TO FARMERS

180-

5927-Q- Sarvasri P. Ashoka Gajapathi Raju and B. Gopala Krishna Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that in the State of Andhra Pradesh, the Banks are compulsorily debiting the agriculturists loan account with a premium at the rate of 2%, Paddy Crop per acre being charged a premium at the rate of Rs. 1,650/- an acre; and

(b) the number of farmers covered by the said scheme in Andhra Pradesh since its inception and how many have benefitted despite adverse seasonal conditions in the State?

A-(a) Yes, Sir. It is a fact that 2% premium rate is charged on loan disbursed to farmers other than small and marginal.

(b) The number of farmers covered and the farmers benefitted through payment of compensation in the State yearwise/season-wise are given below:

(Figures in Lakhs)

| Sl. No. | Year/Season | No. of farmers covered | No. of farmers benefitted through compensation |
|---|---|---|---|
| 1. | Kharif, 1985 | 5.43 | 0.95 |
| 2. | Rabi, 1985-86 | 0.99 | 0.10 |
| 3. | Kharif, 1986. | 4.84 | 2.28 |
| 4. | Rabi, 1986-87 | 2.25 | 0.26 |
| 5. | Kharif, 1987 | 7.12 | 1.12 |
| 6. | Rabi, 1987-88 | 1.84 | 0.34 |
| 7. | Kharif, 1988 | 3.47 | 0.37 |
| 8. | Rabi, 1988-89 | 0.55 | 0.05 |
| 9. | Kharif, 1989 | 7.21 | 0.96 |
| 10. | Rabi, 1989-90 | 1.06 | 0.09 |
| 11. | Kharif, 1990 | 1.94 | 0.40 |
| 12. | Rabi, 1990-91 | 0.95 | 0.10 |
| | | 37.65 | 7.02 |
| 13. | Kharif, 1991 | 5.53 | Not yet paid as it is under consideration. |
| | Total: | 43.18 | 7.02 |

Rs. 87.7906 crores were paid as compensation in the State since Kharif 1985 to Rabi 1990-91 as against the premium of Rs. 22.9975 crores collected i.e., for every rupee of premium collected, Rs. 1:3.82 was paid as compensation.

## MESS CHARGES TO B.C. STUDENTS OF I.T.I.

181-

6129-Q- Sri Kudupudi Prabhakara Rao:- Will the Minister for Backward Classes Welfare be pleased to state:

(a) whether it is a fact that 16,000 B.C. Students studying in 220 Industrial Training Institutes are not being paid any mess charges inspite of their request since 2 years; and

(b) if so, the reasons therefor?

A-(a) There are about 12,000 B.C. Students studying in 277 I.T.I's. Of these about 5952 studying in Government I.T.I's are being paid stipends at the rate of Rs. 150/- per month for 12 months in an year.

(b) Backward Classes Students of Private I.T.I's are not being sanctioned stipends presently.

## PAYMENT OF MESS CHARGES TO B.C. STUDENTS OF JUNIOR COLLEGES

182-

6130-Q- Sarvasri Kudupudi Prabhakara Rao and Chikkala Ramachandra Rao:- Will the Minister for Backward Classes Welfare be pleased to state:

(a) whether it is a fact that the Government has stopped the payment of mess charges to 15,000 Backward Classes Students studying in 130 Co-operative Junior Colleges; and

(b) if so, the reasons therefor?

A-(a) Sir, there is no scheme for payment of Mess Charges to Backward Classes Students who are studying in Co-operative Junior Colleges.

(b) Does not arise.

## TENDERS FOR CONSTRUCTION OF BRIDGES ACROSS THAMMILERU

183-

2760-Q- Sarvasri A. Madhava Reddy, K.Vidyadhara Rao and P. Ashoka Gajapathi Raju:- Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether it is a fact that limited tenders were called for the construction of the bridges across Thammileru on NH5 and another one on Eluru-Jangareddygudem Road in Eluru which were damaged due to the flood in August, 1989;

(b) whether it is also a fact that the said tenders were cancelled and fresh tenders invited; and

(c) if so, the reasons, therefor?

A-(a) Yes, Sir. Limited tenders have been called for the two bridge works viz; (a) Bridge across East Thammileru in Km. 66/24 of V.V. Road on NH. 5 and (2) Bridge across East Thammileru on link road connecting NH 5. The Bridge referred to on the Eluru-Jangareddygudem Road is not in Eluru (Thammileru) and it lies on Errakalva.

(b) Yes, Sir.

(c) In the year 1989 for the execution of flood relief works, it was decided that in respect of the CD works costing more than Rs. 10.00 lakhs the limited tender system was to be followed. Subsequently the matter was reviewed and it was decided to invite open tenders instead of limited tenders.

**LENGTH OF THE ROAD FROM BANTUMILLI TO PALLAPALEM**

184-

2877-Q- Sri Buragadda Vedavyas:- Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) the length of the road from Bantumilli to Pallapalem in Bantumilli Kruthivennu Mandals of Krishna District; and

(b) the length of the said road that has been black topped and the time by which the remaining road will be black topped?

A-(a) The length of the road is 24.414 KMs. (From o/o to 24/414).

(b) The stretch of the road from Km. 0/0 to 6/0 Km. has been black topped. The remaining length of the road will be taken up in a phased manner depending on the availability of funds.

**ROAD TO SRUNGAVARAPUKOTA VILLAGE**

185-

5627-Q- Sarvasri K. Kalavenkata Rao, T. Seetharam, L.B. Dukku and G. Muddukrishnama Naidu:- Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether it is a fact that the houses on both sides of roads in Srungavarapukota Village of Visakhapatnam District have been demolished while road widening; and

(b) whether it is a fact that tar roads have not been laid so far; if so, the time by which the roads works will be completed?

A-(a) No, Sir. Only the encroachments on the road margin from Km. 17/8 to 19/0 in the village limits were got removed.

(b) The widening and metalling the reach from Km. 17/8 to 18/9 was completed. The B.T. work will be taken up within the village limits and completed by December, 1992.

**BRIDGE ON GOUTAMI**

186-

6002-Q- Sri Chikkala Ramachandra Rao:- Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether there is any proposal to construct a bridge on Goutami Godavari between Kotipalli and Muktheswaram in East Godavari District; and

(b) if so, the time by which it will be started?

A-(a) Yes, Sir.

(b) It is in a preliminary stage. It depends on the availability of funds.

**SECOND BRIDGE ON UPPUTERU**

187-

6834-Q- Sri Chikkala Ramachandra Rao:- Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether the construction of the second bridge on Upputeru in Kakinada Town is being delayed; if so, the reasons therefor;

(b) whether there are any complaints that the proposed second bridge on Upputeru will not serve the needs of the public; and

(c) if so, the stage at which the matter stands at present?

A-(a) The delay is due to lack of response for the tender calls.

(b) No, Sir.

(c) The work is now in progress.

**IMPLMENTATION OF LABOUR LEGISLATION BY SURYALAKSHMI COTTON MILLS**

188-

6623(F)-Q- Sarvasri B. Bal Reddy, Ch. Vidyasagar Rao and V. Jayapal:- Will the Minister for Labour, Employment and Housing be pleased to state:

(a) whether it has been brought to the notice of the Government that the Management of Suryalakshmi Cotton Mill (Amangal) and Suryalata Spinning Mill (Kalwakurty) in Mahaboobnagar District is not implementing Labour Legislations;

(b) whether any enquiry has been conducted into the attacks made on the workers on 4.10.91, 22.10.91 and 2.12.91

by the goondas of the management of Suryalata Spinning Mill (Kalawakurthy);

(c) whether it is also a fact that false cases foisted against the workers and 75 workers have been removed from service; and

(d) whether any representation received by the Minister for Labour and if so, the action taken thereon?

A-(a) Yes. The General Secretary of Bharatiya Mazdoor Sangh has submitted a representation dt. 21.10.91 to the Minister (Labour) in which he has stated that the Management of Suryalakshmi Cotton Mill, Amangal, Mahaboobnagar District has not been implementing various provisions of Labour Laws such as payment of double OT, Maternity Leave Wages and granting of holidays. There is no such representation with regard to management of Suryalatha Spinning Mills at Kalwakurthy.

(b) No enquiry has been conducted by the Labour Department since it is a Law and Order Problem.

(c) The Bharatiya Mazdoor Sangh and the individual workers represented to the officials of the Labour Department that the management has foisted false cases against the 96 workers. Enquiries of the Labour Department indicate that no workers was terminated by the Management about whom the representation was made.

(d) On the representation of Bharatiya Mazdoor Sangh dt. 21.10.91. Minister for Labour convened a meeting with the management of Suryalakshmi Cotton Mills, Amangal and Suryalakshmi Cotton Mills Workers Union. In the meeting, on the advise of Minister for Labour, it was agreed to restore normalcy by the management and union and management fruther agreed to pay festival advance and leave encashment.

**BUILDINGS FOR ANGANWADI AT MUDIVARTHI**

189-

4950-Q- Sri Nallapareddi Srinivasul Reddi:- Will the Minister for Women Development and Child Welfare be pleased to state:

(a) whether the villagers of Mudivarthi in Vidavalur Mandal of Nellore District have gifted the land for construction of buildings for the Anganwadi at Mudivarthi;

(b) what is the estimated cost of construction of buildings for the Anganwadi at Mudivarthi in Vidavalur Mandal of Nellore District; and

(c) when will the said work be started and completed?

A-(a) & (b) Yes, Sir. The villagers of Mudiverthi in Vidavalur Mandal of Nellore District have gifted 5 cents of

land for construction of building to one Anganwadi Centre at Mudivarthi.

The estimated cost of Anganwadi Building at Mudivarthi Village in Vidavalur Mandal of Nellore District is Rs.50,000/- Matching grant of Rs. 1,500/- was also sent to Sarpanch of Mudivarthi Village.

(c) The Programme Officer, District ICDS Cell, Nellore has reported that the construction of Anganwadi Building at the gifted land by the villagers of Mudivarthi Village of Nellore District has already been completed and the Anganwadi Centre is functioning from 14-2-1992.

**ARREST OF PERSONS UNDER ARMS ACT**

190-

5445-Q- Sarvasri Mohd. Rajab Ali, D. Chinnamallaiah and G. Yadagiri Reddy:- Will the Minister for Home be pleased to state:

the number of persons arrested from 1-1-89 till 30-6-91 in State under the Explosives and Arms Act cases and number of persons convicted so far therein?

A- From 1-1-89 to 30-6-91, 3083 persons were arrested under Explosive Act of whom 3 persons were convicted. Under Arms Act 2727 persons were arrested from 1-1-89 to 30-6-91 out of them 11 persons were convicted.

**DEATH OF ESWARAMMA IN ACCIDENT**

191-

6463-Q- Sarvasri C. Narsi Reddy, P. Nageswara Rao, M. Raghuma Reddy, T. Seetharam and G. Appala Suryanarayana:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that one Smt. Policherla Eswaramma has died in the Car accident at Kaligiri, Nellore District on 9-2-1992; and

(b) if so, whether any case was booked and results thereof?

A- (a) Yes, Sir.

(b) On the death of Smt. P. Eswaramma a complaint was lodged in the Kaligiri Police Station against the Car Driver u/s 304-A IPC. The Car Driver was arrested on 13-2-92 and was released on bail. The investigation has been completed, chargesheet will be filed shortly.

**ASSAULT OF A TEACHER OF PUBLIC SCHOOL, HYDERABAD**

192-

6724-Q- Sri B. Bal Reddy:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that the parent of a student of Hyderabad Public School has assaulted a teacher of the said school on 6-2-92 for punishing the student; and

(b) whether any case has been registered against the parent; if so, at what stage the case stands?

A- (a) Yes, Sir. Sri Syed Sajjad, M.L.A. (MIM), manhandled Sri David Vijaya Kumar Rao, Teacher of Hyderabad Public School, Begumpet.

(b) A case in Cr. No. 44/92 U/s 362 IPC was registered at Begumpet Police Station. On the same day further action in the case has been dropped, as the complainant withdrew his complaint.

**THEFT OF VEHICLES**

193-

6811-Q- Sarvasri B. Bal Reddy, R. Ravindranath Reddy, Ch. Vidyasagar Rao, T. Rajeshwara Rao, V. Jayapal, T. Purushothama Rao, C. Narsi Reddy, G. Mukunda Reddy and J. Ratnakar Rao:- Will the Minister for Home be pleased to state:

(a) the number of complaints lodged before the police by the vehicle owners during 1991-92 in regard to thefts of two wheelers, cars and jeeps; and

(b) the number of them traced so far?

A- (a) During 1991 complaints in respect of theft of 1586 two wheelers, 85 cars and 16 jeeps were reported. In 1992 upto June, 688 two wheelers, 48 cars and 8 jeeps were reported.

(b) During 1991, 479 two wheelers, 27 cars and 11 Jeeps were traced. In 1992 upto end of June, 160 two wheelers, 9 cars 5 jeeps were traced.

**ELECTIONS TO HYDERABAD MUNICIPAL CORPORATION**

194-

5213-Q- Sarvasri P. Indra Reddy, G.Muddukrishnama Naidu, N. Chandrababu Naidu, Smt. K.Prathibha Bharathi and Sri Chikkala Ramachandra Rao:- Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether the Government considering to conduct elections to Hyderabad Municipal Corporation; and

(b) if so, when?

A- (a) Yes, Sir.

(b) Steps are being taken to conduct Municipal Elections by the end of October, 1992.

## PICKUP WEIR ACROSS KANAGAL VAGU

195-

4297-Q- Sarvasri M. Raghuma Reddy and G. Nagi Reddy:- Will the Minister for Minor Irrigation be pleased to state:

(a) whether there is any proposal to construct a pickup weir across Kanagal Vagu at "Pagidi Marri Village" to facilitate water flow through feeder channel into Kanagal Tank; and

(b) if so, the details of estimates and budgetary allocations made?

A- (a) Yes, Sir.

(b) Necessary investigations have been completed and an estimate is prepared for Rs. 37.40 lakhs for stabilizing the gap ayacut of 462 Acres 25 Guntas. The estimate is under modification and necessary Budget provision will be made for this scheme on finalisation of the estimate.

## NOUPADA EAST COAST SALT FACTORY

196-

6041-Q- Sarvasri K. Yerrannaidu and G.S.S. Sivaji:- Will the Minister for Major Industries be pleased to state:

(a) whether it is a fact that "Noupada East Coast Salt Factory" in Srikakulam District was closed down; and

(b) if so, the steps being taken by the Government to reopen the factory?

A- (a) Yes, Sir.

(b) M/s. East Coast Salt and Chemicals Limited, Noupada is a joint venture company of Andhra Pradesh Industrial Development Corporation. The Andhra Pradesh Industrial Development Coporation is considering change of Management of the Company for reviving the operations.

## CREATION OF ANOTHER DISTRICT

197-

5677-Q- Sarvasri P. Ashoka Gajapathi Raju, N. Anjaneyulu and T. Penchalaiah:- Will the Minister for Revenue be pleased to state:

(a) whether there is any proposal to create another District in the State with Nandyal as headquarters; and

(b) if so, the details thereof?

A- (a) No, Sir.

(b) Does not arise.

## POST-GRADUATE COURSE IN HOMOEOPATHY

198-

6400-Q- Sarvasri Ch. Vidyasagar Rao, R. Ravindranath Reddy and V. Jayapal:- Will the Minister for Medical and Health be pleased to state:

(a) whether there is any proposal to start Post-Graduate Course in Homoeopathy; and

(b) whether the Government has obtained the permission from the Central Council of Homoeopathy to start the Course?

A- (a) Yes, Sir. there is a proposal to start Post-Graduate Course in Homoeopathy in J.S.P.S. Government Homoeo Medical College, Hyderabad.

(b) The Central Council of Homoeopathy, New Delhi has informed that the J.S.P.S. Government Homoeo Medical College, Hyderabad be allowed to start Post-Graduate Courses in Homoeopathy System as per the provisions of Homoeo (Post Graduate Degree Course), M.D. Homoeo Regulations, 1989, subject to providing/improving certain facilities. The Government of India was addressed by Government in Lr. No. 651/R1/92-4, dt. 3.7.1992 to approve the proposal to start P.G. Course in Homoeo in (3) SPECIALITIES at J.S.P.S. Government Homoeo Medical College, Hyderabad under Centrally Sponsored Scheme by sanctioning an amount of Rs. 10.00 lakhs for each subject for a period of (5) years and the orders of the Government of India are awaited in the matter.

## ADMISSIONS INTO DENTAL COLLEGES

199-

6679-Q- Sarvasri R. Ravindranath Reddy, B. Bal Reddy and V. Jayapal:- Will the Minister for Medical and Health be pleased to state:

(a) whether admissions to Dental College, Hyderabad are made according to the Presidential Order allocating seats to the students of 3 regions in the State treating it as a State wide Institution;

(b) whether similar ratio exists for admissions to Post Graduate Course (Dental) also;

(c) whether there is any provision for giving weightage to the inservice doctors for admission into Post-Graduate Course (Dental) on the lines for M.B.B.S. Graduates for admission in M.S. or M.D.;

(d) the year from which entrance to Post-Graduate (Dental) is being conducted and the number of in service dentists selected so far for P.G. by giving service weightage?

A- (a) Yes, Sir. The B.D.S. admissions are being made treating the Government Dental College, Hyderabad as a State-wide Institution.

(b) No, Sir. For admission to Post-Graduate Course (Dental) the State-wide ratio is not applicable since there are only 2 seats in each of seven specialities.

(c) No, Sir.

(d) The entrance to P.G. (Dental) is being conducted since 1987-88. No provision for giving weightage to the inservice doctors into P.G. Course (Dental) exists.

**AMENITIES TO THE COMMUTERS AT GOWLIGUDA BUS STATION**

200-

6729-Q- Sri B. Bal Reddy:- Will the Minister for Transport be pleased to state:

(a) whether it is a fact that there are no sufficient number of toilets and lavatories at the R.T.C. Central Bus Station, Gowliguda, Hyderabad;

(b) if so, whether there is any proposal to increase their number; and

(c) whether it is also a fact that there are no proper road and light facilities to the New Bus Station (Imlibun), if so, when the said facilities be provided?

A- (a) Yes, Sir.

(b) No, Sir. The construction of modern bus station at Imlibun near the City Bus Station, gowliguda at cost of Rs. 12.03 crores is in progress where all modern amenities will be provided to the commuters. As such, increasing the existing facilities at the City Bus Station at Gowliguda is not contemplate.

(c) The new Bus Station at Imlibun is under construction. For the facility of the travelling public and to reduce the

over-crowding at the City Bus Station, Gowliguda, the Corporation is running ordinary services under a temporary structure. Additional amenities for the commuters are also provided on a temporary basis. On completion of the new Bus Station, there will be modern amenities available to the commuters. These facilities will include Roads, Lights, Toilets etc.

**BUS CHARGES FROM GUDHIHATNOOR TO LUXETTIPET**

201-

6898- Sri M. Omkar:- Will the Minister for Transport be pleased to state:

(a) whether it is a fact that the Andhra Pradesh State Road Transport Corporation is charging Rs. 21/- from Gudhihatnoor to Luxettipet in Adilabad, Khammam express service and Rs. 20/- in all other services;

(b) whether it is also a fact that the Adilabad Depot is charging Rs. 9/- from Jannaram to Otnoor and where as the Mancherial Depot is charging Rs. 8/-; and

(c) if so, the reasons for charging different rates in different buses for the same distance and the persons responsible for the same and the action taken against them?

A- (a) Yes, Sir. This has been since revised downwards as Rs. 20/-.

(b) Yes, Sir. This has been since revised downwards as Rs. 8/-.

(c) The inadvertent mistakes have crept in due to a typographical error in the first case and an inadvertent mistake in the second case. The mistakes have been rectified. Action has already been initiated to fix up responsibility for taking necessary action.

## POWERLOOM CO-OPERATIVE SOCIETIES

202-

6752-Q- Sarvasri D. Chinamallaiah, V. Narayana Rao and C. Vittal Reddy:- Will the Minister for Textiles and Handlooms be pleased to state:

(a) whether Co-operative Societies have been formed to set up powerlooms; if so, the number of powerlooms supplied to each society so far; and

(b) whether yarn colours and chemicals are being supplied of subsidised prices to the societies and marketing facilities for the cloth?

A- (a) Yes, Sir. 217 Powerloom Weavers Co-operative Societies have been formed in the State and Societies acquired 4798 powerlooms.

(b) The Societies are eligible for working capital, credit subject to satisfying norms and conditions from NABARD through the District Co-operative Central Banks (DCCB) to undertake production activities. The other facilities are not being provided.

## TEXTILE TECHNOLOGY COURSES AT MACHILIPATNAM

203-

6893- Sri Buragadda Vedavyas:- Will the Minister for Textiles and Handlooms be pleased to state:

(a) whether there is any proposal to start Textile Technology Courses at Machilipatnam; and

(b) if so, when?

A- (a) No, Sir.

(b) Does not arise.

### CONSTRUCTION OF "YUVA SHAKTI PRANGANAM"

204-

2869-Q- Sri P. Indra Reddy:- Will the Minister for Sericulture and Self Employment be pleased to state:

(a) the time by which the construction of building "Yuva Shakti" Siksha Pranganam (Training Centre) will the completed;

(b) whether it is a fact that the construction work of Sikshana Pranganam (Training Centre) has been given to SETWIN and also to take up the training programme; and

(c) the time by which the selection of candidates will be completed and training started?

A- (a) The proposal of establishment of a State Level Training Institution Yuva Shakti Shiksha Pranganam has since been dropped.

(b) No, Sir.

(c) Does not arise.

## <u>సంతాప ప్రతిపాదన</u>

### ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ బి. వెంకటేశ్వరశర్మ మృతిపట్ల సంతాపము

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సంతాప తీర్మానం - ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ బి. వెంకటేశ్వరశర్మగారి మరణంపట్ల యీ సభ తన ప్రగాఢ సానుభూతి వెలిబుచ్చుతూ, శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన సానుభూతి తెలియచేస్తున్నారు. వెంకటేశ్వర శర్మగారు 1978 నుండి 1985 వరకు శాసనసభ్యులుగా ఉన్నారు. ఇచ్ఛాపురం నియోజక వర్గం కోసం పనిచేశారు. సమితి ప్రెసిడెంటుగా, శాసనసభ్యునిగా, ఇచ్ఛాపురం నియోజక వర్గంలో గ్రామీణాభివృద్ధి కొరకు, విద్యాభివృద్ధి కొరకు విశేషమైన కృషి చేశారు. వీరు

సెప్టెంబరు 13వ తారీఖున మరణించారు. ఆయన వయస్సు 70 సంవత్సరాలు. వారి ఆత్మకు శాంతి చేకూరడానికి రెండు నిముషాలపాటు మౌనం పాటిద్దాం.

(గౌ. సభ్యులు నిలబడి రెండు నిముషాల మౌనం పాటించారు)

## వివరణ నిమిత్తం కోరిన అంశములు

### (1) సారాయి నిషేధం గురించి

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- జీరో అవర్ తీసుకుందామండి. 21 మంది స్పీకర్స్‌ను యిప్పు జానారెడ్డిగారు యిచ్చారు. ఈ వేళన్నా ఈ డిస్కషన్ పూర్తి చేసుకోవాలి కదా? 10.1 ఉ.

Sri K. Vidyadhar Rao:- Sir, we cannot forego zero hour. అపోజిషన్‌కు ఉన్న ఆపర్ట్యునిటీ, దయచేసి ఒక నిముషంలో ముగిస్తాం.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మీ ద్వారా నేను అతి ప్రాముఖ్యత గల విషయాన్ని ఈ సభ దృష్టికి తేదలిచాను. ఎందుకంటే ఈ రోజు రాష్ట్రంలో మొత్తం సారాయికి వ్యతిరేకంగా ఉద్యమాలు జరుగుతున్నాయి. నెల్లూరులో ఇది స్టార్ట్ అయింది. నిన్న కూడా మేము రైజ్ చేశాము. ఈరోజు నెల్లూరులో ఎక్సయిజ్ ఆక్షన్ చేయకుండా చేయడం జరిగింది. అదేరోజు తిరిగి ఇంప్రూవ్‌మెంట్ ఆక్షన్ జరిగిందని మనవి చేస్తున్నాను. ఆరు నెలల నుండి నెల్లూరులోని ఒక గ్రామంలో ఇది స్టార్ట్ అయింది. ఆ మూవ్‌మెంట్ జిల్లా అంతా స్ప్రెడ్ కావడం జరిగింది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- హోం మినిస్టరుగారు వున్నారు. వారికి రిఫర్ చేస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎక్సయిజ్ ప్లస్ హోం రెండూ సార్. రోశయ్య గారు కూడా ఉండాలి సార్. ఎందుకంటే చాలా ముఖ్యమయిన విషయం. రాజకీయాలకు అతీతంగా మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది. అందుకోసం మీ దృష్టికి తెచ్చాము. ఈరోజు, ఇంతకు మునుపే మేము అడిగాము. ఎక్సయిజ్ పాలసీ ఆక్షన్ ముందే ఆక్షన్ పాలసీ గురించి డిస్కస్ చేద్దామని, ఈ విషయం మాట్లాడదామంటే సమయం లేదని ఎక్సయిజ్ ఆక్షన్ యివ్వడం జరిగింది. అయినప్పటికి ముఖ్యమంత్రిని అడిగారు. ఈ జిల్లాలో సారాయి వ్యతిరేక ఉద్యమం జరుగుతోంది. మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు సమాధానం చెప్పమని అడిగితే అది ఎక్కడ జరుగుతుందో తెలియదని దాటవేశారు తప్ప నిర్దిష్టమయిన చర్యలు తీసుకోలేదని తెలియచేస్తున్నాను. ఈరోజు నెల్లూరు జిల్లాలో ఆక్షన్ జరగలేదు. ఇప్పుడు 7 జిల్లాలలో ఉద్యమం చాలా ఉధృతంగా ఉంది. ఎందుకంటే

మొత్తం రాష్ట్రజనాభాలో 50 శాతం ఆడవాళ్ళు ఉన్నారు. ఆడవాళ్ళే దీనిమీద ఉద్యమం చేస్తున్నారు. రాజకీయపార్టీలు ఎవరు సపోర్టు చేయడం లేదు. వాళ్ళే వాలంటరీగా వచ్చి వాళ్ళ బ్రతుకులు నాశనం అవుతున్నాయనీ, వాళ్ళు నానా హింసలు పడుతున్నారని, రాబోయే రోజుల్లో సారాయి కంటిన్యూ అయితే సర్వనాశనం ఐపోతామనీ, కుటుంబాలు నాశనం ఐపోతాయని, ఆరోగ్యం పోతుందనీ వాళ్ళు ముందుకువచ్చి ఆందోళన చేశారు. ఇటీవల నెల్లూరులో 50 వేల మంది ఏ రాజకీయ పార్టీ బొరవలేకుండా నెల్లూరు పట్టణం వచ్చి ధర్నా చేశారు. ఆరోజు పోలీసు లాఠీచార్జి చేశారు. కానీ వాళ్ళు లెక్క పెట్టలేదు. ఎంత అమానుషంగా పోలీసు ప్రవర్తించినా లెక్కచేయకుండా ఎదురు తిరిగి సారాయి ఆక్షన్ నిలపడం జరిగింది. ఇదే నిన్న ప్రకాశం జిల్లాలో కూడా సుమారు కొన్ని వేలమంది మహిళలు ఆక్షన్‌హాలు దగ్గరకు వెళ్ళారు. బ్యారికేడ్స్ ఉంటే కూడా లెక్కచేయకుండా ముందు పోవడం జరిగింది. అక్కడ ఎక్సయిజ్ డి.సి. వచ్చి వున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బ్రీఫ్‌గా చెప్పండి. ఎక్కువ సమయం వద్దు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– చాలా ఇంపార్టెంట్ సార్. నేను రాజకీయం మాట్లాడడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రాజకీయం అయినా మాట్లాడవచ్చు, అవసరం ఉంటే...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అవసరం ఉంటే మాట్లాడుతానులెండి. ఇప్పుడు ఆ అవసరం లేదు. ఈనాడు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం జరుగుతుంటే, మనకు చేతకాక, మనకు సంబంధం లేదని చెప్పి అసెంబ్లీ నడపడం కరెక్టు కాదు. అందుకని మీ దృష్టికి తెస్తున్నాను. ఎవరయితే మహిళలు మాకు సారాయి వద్దంటున్నారో అక్కడ ఫోర్స్ చేయడం మంచిది కాదు. ఇది ప్రజా ప్రభుత్వం. డెమొక్రసీ, ప్రజలు వద్దంటే తప్పకుండా అన్ని రాజకీయ పార్టీలు ఆలోచించాల్సిన అవసరం ఉంది. నిన్న ఒంగోలులో ఎంత అమానుషంగా జరిగిందంటే ఆడవాళ్ళను విచక్షణా రహితంగా లాఠీఛార్జి చేశారు. విపరీతంగా కొట్టారు. మా జిల్లాలో మేము నాశనం ఐపోతున్నాము. దయచేసి సారాయి అమ్మవద్దని వాళ్ళు కోరారు. డి.సి.ని ధర్నాచేశారు. అప్పుడు భయపడి ఇమ్మీడియట్‌గా డిపార్ట్‌మెంట్‌వారు ఆక్షన్ పోస్ట్‌పోన్ చేశారు. పోస్ట్‌పోన్ చేశామని చెప్పి, 7.30లకు డెసిషన్ తీసుకొని రాత్రికి రాత్రి 9.00 గంటలకు ఆక్షన్ పెట్టి దొంగతనంగా ఆక్షన్ జరపడం జరిగింది. దేనికోసం అని నేను అడుగుతున్నాను. పేపర్లో చూసినదాని ప్రకారం చాలా తీవ్రమయిన విషయం. ఎందుకంటే హైదరాబాద్ నుండి డెసిషన్ వచ్చింది కాబట్టి ప్రభుత్వ ఆదేశాల మేరకు రాత్రికి రాత్రి ఆక్షన్ పెట్టామని చెప్పడం జరిగింది. నేను ఈ సందర్భంగా ఈ గవర్నమెంట్‌ను అడిగేది, ఈ రోజు కాంగ్రెస్‌పార్టీ, గాంధీ వారసులమని చెప్పుకుంటున్నారు. గాంధీమహాత్ముడు సారాయి అమ్మవద్దని చెప్పారు. దేశ భవిష్యత్తు కోసం కలలు కన్నాడు. వినండి సార్ మీరు. గాంధీగారు చెప్పారు. ఎందుకు సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మెన్షన్ చేశారు. చాలా ఎలాబరేట్ చేశారు. ఇది మధ్యపానం మీద ఉపన్యాసం చెబుతారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– స్వాతంత్ర్య సమరయోధులు వాళ్ళంతా చాలా క్లియర్‌గా చెప్పారు. ఫ్రీడం ఫైటర్స్ మనకు. ఎవరయితే స్వాతంత్ర్యంకోసం పోరాడారో...

(1) సారాయి నిషేధం గురించి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మద్యపానం మీద డిస్కషన్ యిక్కడ లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీకు ఓపిక లేకుంటే ఎట్లా సార్. దీనికంటే ఏముందండీ. ఈ హౌస్ ఏమిటండీ? దీనికంటే యిస్యూ ఏమిటండీ?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- తీవ్రమయిన విషయం. నిజమే... సమయం ఎక్కువ తీసుకోకుండా....

(అంతరాయం)

శ్రీ వి. నాగేశ్వరరావు- ఆందోళన అంతా లాఠీఛార్జి గురించి ఉందండీ. దానికి సమాధానం చెప్పాలి.

(అంతరాయం)

Mr. Deputy Speaker:- Do not misuse the mike. ఈవేళ ఏ సమస్య లేదని ఈ సమస్య ఒకటి పట్టుకొచ్చారా?

(శ్రీమతి ఇ. సీతారామమ్మ, శ్రీమతి డి. నాగావళి పోడియం వద్దకు వచ్చి అధ్యక్షస్థానంలో వున్న ఉపసభాపతిగారితో మాట్లాడడం సాగించారు).

అమ్మా, ఇన్నాళ్ల నుండి గుర్తుకు రాంది ఈవేళ గుర్తుకు వచ్చిందో ఈ సమస్య గురించి మీకు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- లాఠీఛార్జి జరిగింది కాబట్టి హోంమినిస్టరుగారు ఒకసారి చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చంద్రబాబునాయుడూ, లాఠీఛార్జి గురించి నిన్న చెప్పారు. ఈవేళ చెప్పారు. లాఠీఛార్జి గురించి చెప్పండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సార్. నిన్న హైదరాబాద్‌లో ఎవరయితే ఫ్రీడం ఫైటర్స్ వాళ్లంతా ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి, ఈ విషయాన్ని వావిలాల గోపాలకృష్ణయ్యగారు..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అందరూ చెప్పారు. మహాత్మాగాంధీ కూడా చెప్పారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- కాదు సార్ నేను అన్‌పార్లమెంటరీ మాట్లాడుతున్నానా వినండి సార్. వినండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పార్లమెంటరీ అని సమయం. సందర్భం చూచి చెప్పాలి గానీ మీ యిష్టం వచ్చిన లెక్చర్ కొడదామంటే ఎట్లాగండీ?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వినండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వినమండీ, మీ ఇష్టంవచ్చిన లెక్చర్ కొడతామంటే.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– వినండి సార్ నేను నా ఇష్టం వచ్చినట్లు ఏమీ మాట్లాడుతున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రొహిబిషన్ సబ్జెక్టు మీద మాట్లాడడానికి వీలులేదు· జీరో అవర్లో కూడా 5 నిముషాలు టైమ్ ఇచ్చాను·

(అంతరాయం)

You have to face the music, unless you behave in a proper manner. ఈ కేకలు చాలాసార్లు విన్నాను·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– వినాలి సార్ మీరు, నో మీరు వినాలి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– నా హంబుల్ రిక్వెస్టు సార్· చంద్రబాబుగారు అన్నట్లు అధ్యక్షా, సార్ ఇది చాలా ప్రాధాన్యత కలిగిన యిష్యూ·

(పోడియంవద్ద వున్న గౌరవసభ్యులు శ్రీమతి ఇ· సీతారామమ్మ, శ్రీమతి డి· నాగావళి మాట్లాడసాగారు)·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏమమ్మా, ఏమిటి ఈ పిచ్చి చేష్టలు? పద్ధతిగా ఉండాలమ్మా? మీ గవర్నమెంట్లో పెట్టలేదా? సాయంత్రందాకా ఆగలేరా? ఈరోజు డిస్కషన్ ఉంది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– మనం అందరం కూడా మహాత్మాగాంధీ వారసులమే· ఎవరయితే మహిళలు ఉద్యమిస్తున్నారో దాని ప్రాముఖ్యతను అర్థం చేసుకొని దీనిని చేయ వలసిన అవసరం ఉంది· సభాసమయం వృధాచేయకుండా ఈ విషయంలో స్పష్టమయిన నిర్ణయానికి రావలసిన అవసరం ఉంది· ఇంతకుముందు బాబుగారు అన్నట్లు ఏ పార్టీ ప్రమేయం లేకుండా ఒక ఉద్యమం వస్తుంది· రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ఉద్యమాన్ని మీ దృష్టికి తెస్తున్నాను· మీరు ఒక నిర్ణయం తీసుకోండని చెబుతున్నాము· మనం అందరం
10·20 కూడా మహాత్మాగాంధీ వారసులమే· కాంగ్రెసుపార్టీ, తెలుగుదేశం పార్టీ, అన్నీ, కాంగ్రెస్
ఉ· పార్టీలో కల్లు, సారాయి అంటే, తెలుగుదేశంపార్టీలో వారుణవాహిని అని అన్నారు· ఏ ప్రభుత్వం ఎన్నిచేసినా కొత్త ఉద్యమం వచ్చింది· పార్టీ రహితంగా వచ్చే ఉద్యమానికి అనుగుణంగా ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుంది, అన్ని పార్టీలు ఏవిధంగా స్పందిస్తాయి అనే అంశం కూడా రావాలి ఇక్కడ· అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క పార్టీ మద్యపాన నిషేధం కావాలా, వద్దా? అని ఆలోచించాలి· మహిళలపై లాఠీచార్జి అనే అంశం కూడ ఇక్కడ ఉంది· అన్ని పార్టీలు కలిసి ఒక నిర్ణయానికి వస్తే, లాఠీచార్జీలు కూడ భరించ డానికి మహిళలు సిద్ధంగా ఉన్నారు· కాబట్టి తెలుగుదేశం పార్టీ కాని, కాంగ్రెస్ పార్టీ కాని అందరూ కలిసి రావలసిన అవసరం ఉంది· అప్పుడే మనం మహిళా లోకాన్ని గౌరవించిన వారవుతాము· Let us pass a unanimous resolution.

(తెలుగుదేశం పార్టీ గౌ· సభ్యులు, బి·జె·పి· గౌ·సభ్యులు అందరూ ఒక్కసారిగా లేచి మాట్లాడడానికి ప్రయత్నిస్తున్నారు)·

Mr. Deputy Speaker:– Please give me your advice to bring the House to order.

(1) సారాయి నిషేధం గురించి.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- స్పీకర్ సార్. ఈ రోజు భారత దేశంలో ఉన్న జనాభాలో అత్యధిక శాతం స్త్రీలదేనని సంగతి మన అందరికి తెలుసు. ఈ రోజున భారతదేశంలో ఆంధ్రరాష్ట్రం ఆదర్శవంతంగా, అగ్రగామిగా నిలవాలంటే, రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా మహిళలు చెపట్టిన ఈ సారా వ్యతిరేక ఉద్యమాన్ని హర్షించాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఏమీ చేయకపోయినప్పటికీ, మహిళలు చేపట్టిన ఈ ఉద్యమానికి అందరూ చేయూత ఇవ్వలసిన కనీస ధర్మం మన అందరి మీద ఉందని గుర్తు చేస్తున్నాను. భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆదర్శవంతం కావాలి. ఈ ప్రభుత్వానికి పేరు రావాలి. కాబట్టి అన్ని పార్టీల నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటుచేసి, ఒక విధాన నిర్ణయం తీసుకోవాలని, అందుకు ప్రభుత్వాన్ని ఆలోచించమని నేను మీద్వారా కోరుతున్నాను. మహిళలకు ఈ శాసనసభ ఏమీ చేసింది? కాబట్టి ఇప్పటికైనా ఈ ఉద్యమానికి ఈ సభలో ఉన్న అన్ని పార్టీల సభ్యులు మద్దతు ఇవ్వలసిన అవసరం ఉంది అని చెప్పి మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

(Repeated interruptions)

Mr. Deputy Speaker:- You are defying my orders. You are defying the decency of the House.

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు):- అధ్యక్షా, హౌస్‌ను ఆర్డరులో పెట్టండి. ఇది చాల ముఖ్యమైన సమస్య. ఈ రోజు మనం ఇక్కడ సమావేశమయ్యాం. ప్రతి జిల్లాలో కూడ. ఈ ఉద్యమం మొదలయింది. నెల్లూరులో మొన్న అయింది. ఒంగోలులో ఇప్పుడు మొదలు అయింది. ఇంత గందరగోళం జరుగుతుంటే మనం ఇక్కడ ప్రశాంతంగా కూర్చొని వేరే విషయాలపై చర్చించడానికి అవకాశం లేదు. ఈ సారా పాలసీ గురించి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలి. ఈ శాసనసభ సమావేశంలోనే నిర్ణయం తీసుకోవాలి. ఈ రకంగా ప్రతి జిల్లాలో అరాచకం జరగడానికి వీలు లేదు. దీనిమీద వెంటనే చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను..

(తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళా శాసనసభ్యులు సభాపతి పోడియం దగ్గర బైఠాయించారు).

Mr. Deputy Speaker:- Please advise your Members to occupy their sats.

Sri K. Vidyadhara Rao:- I will definitely advise my Members and Lady Members also. కాని అధ్యక్షా, అదే సబ్జెక్టుమీద మా సభ్యులు మాట్లాడుతుంటే ఇవ్వకుండా, ఇతర సభ్యులు మాట్లాడడానికి అవకాశం ఇవ్వడం ధర్మం కాదు. దయచేసి మా సభ్యులకు కూడ అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారూ నిన్న జె.కె.రెడ్డిగారు మాట్లాడిన సమస్యలను మీరు సపోర్ట్ చేసి మాట్లాడారు. అట్లాగే మీరు రెయిజ్ చేస్తూ ఉంటే వారు సపోర్ట్ చేస్తున్నారు. అందరూ సపోర్ట్ కదా. దీనిని ఎవరు కాంట్రాడిక్ట్ చేయడం లేదు.

శ్రీకె. విద్యాధరరావు:- నేను కాదనడం లేదు సార్. కాని...

Mr. Deputy Speaker:- You are gaining more support.

Sri K. Vidyadhara Rao:- Please give us two minutes opportunity. It will be over. కాని మా సభ్యులు మాట్లాడుతుంటే మాట్లాడ డానికి అవకాశం ఇవ్వడం లేదు. రెండు నిముషాలు ఇవ్వండి పూర్తి అయిపోతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది సరే. దానిమీద చర్చకు ఈవేళ సమయం కాదు.

శ్రీ కె. విద్యాధరరావు:- చర్చ గురించి కాదు సార్. దిస్ ఇష్యూ హాజ్ అట్రాక్టెడ్ ది హోల్ నేషన్.

Mr. Deputy Speaker:- In my personal view, it is a healthy movement. But it is a matter for the Government to take a decision after thorough consideration. We must give some time to the Government to take a decision.

Sri K. Vidyadhara Rao:- When the Hon'ble Chair feels that it is a healthy movement, then let us attract the attention of the Government.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జె.కె.రెడ్డిగారు మీరు కన్‌క్లూడ్ చేయండి. ఉపన్యాసం ఇస్తున్నారు.

శ్రీ జె.కె. రెడ్డి:- ఉపన్యాసం కాదు సార్. ఉన్న వాస్తవం చెబుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సార్, నిన్న ఈ హౌస్‌లో మనమందరం ఎంతో ఆవేదన వ్యక్తం చేశాం. నెల్లూరులో వేలంపాటలు ఆపమని ఎక్సైజ్ శాఖను చూచే మంత్రికి విజ్ఞప్తి చేశాము. ఎందుకంటే నిన్న మనం అనుకొన్న తరువాత, ప్రకాశం జిల్లాలో మళ్ళీ మహిళలపై లాఠీఛార్జి జరిగింది. ఇది చాల అమానుషం, దారుణం. నేను దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను. అదే మాదిరిగా నిన్న ఉదయం మహిళలకు భయపడి ఉదయం అయితే వేలం పాట వాయిదా వేశారు కాని, రాత్రి ఏడున్నర గంటలకు నిర్ణయం తీసుకొని, రాత్రి 9 గంటలకు మళ్ళీ వేలంపాట నిర్వహించారు. ఇది అక్రమము. కనీసం ఒక్క రోజు ముందు నోటీసు కూడలేకుండా అప్పటికప్పుడే వేలంపాటలు నిర్వహించడం మంచిది కాదు. నేను మీద్వారా కోరేదేమిటంటే వేలంపాటలను రద్దు చేయండి. ఈరోజు ప్రజలంతా సారా త్యాగము, చెడిపోతున్నాం అంటే మనం వాళ్ళపై బలవంతంగా రుద్దడం మంచిది కాదు. అన్ని రాజకీయపార్టీలు ఒక అవగాహనకు రావలసిన అవసరం ఉంది. ప్రజలకు ఆమోద యోగ్యమైన కార్యక్రమాన్ని అమలుపరచవలసిన అవసరం ఉంది. దానికి అందరూ ముందుకు రావలసిందిగా అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. అంతేకాకుండా ఇంతకంటే మించిన విషయం ఈరోజు మీకు తెలుసు అధ్యక్షా, ప్రజలంతా ఆందోళన పడుతున్నారు. ఆడవాళ్ళు రోడ్డుమీద ఉన్నారు. ఏనాడు మహిళలు బజార్లోకి వచ్చింది లేదు. వారి సెంటిమెంట్సును కూడ మనమందరం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

అందుకని నేను మంత్రిగారిని కోరేది, వెంటనే వేలంపాటలు రద్దు చేయండి· ప్రజలకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోండి అని మంత్రిగారిని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను· ఈవేళ మీరు అది గనుక చేయకపోతే, ప్రజలు మనల్ని అపార్థం చేసుకొనే ప్రమాదం ఉంది· ఇంతకు ముందు సభ్యులు చాల ఆవేశంగా మాట్లాడారు· నేను వారితో పాలుపంచుకొంటాను· నిన్న శ్రీమతి అన్నమరాజు అనే స్వాతంత్ర్యసమరయోధురాలు ("ఈనాడు"తెలుగు దినపత్రికను ఉటంకిస్తూ) చాల బాధతో అన్నారు – "కాంగ్రెస్ పార్టీలో అన్నిరకాల మనుష్యులు చేరి కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టించారు· గతంలో పార్టీలో చేరడానికి ఎన్నో నిబంధనలు ఉండేవి"· వారి ఆవేదనను అర్థం చేసుకోవాలి· గతంలో 10·30 పార్టీలో చేరడానికి ఎన్నో నిబంధనలు ఉండేవని చాలా బాధ పడుతోంది అంటే మీరు అర్థం ఉ· చేసుకోండి, అధ్యక్షా· నేడు కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు రాకుండా ఉండాలంటే మీరు ఇమ్మీడియెట్‌గా చర్చకు ఎలౌ చేయండి· దీనిని ఇంతవరకు చేసింది ఆపండి· ఏదైనా, ప్రకాశం జిల్లాలో నిన్న జరిగిన దానిని కాన్సిల్ చేయవలసిందిగా నేను మీద్వారా ఈ ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చంద్రబాబూ, ఇప్పుడు తెలంగాణా ఇస్యూ పోస్ట్‌పోన్ చేసి చర్చించమంటారా చెప్పండి· ఏమిటి మీ ఉద్దేశ్యం? డు యు వాంట్ టు పోస్ట్‌పోన్ తెలంగాణా ఇస్యూ? ఏమిటి అసంబద్ధమైన ఆరోపణలు ··.··. Do you want topostpone the Telangana issue and take up this issue?

శ్రీ కె· విద్యాధరరావు:– సర్, తెలంగాణా ఇస్యూ పోస్ట్‌పోన్ చేయద్దు సర్· ఆక్షన్స్ ఆపి, రేపు పెట్టండి డిస్కషన్·

## (2) చిట్టివలస జౌళిమిల్లు మూతపడుట గురించి·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఏమీ లేదండి· లాఠీఛార్జి జరిగింది కాబట్టి ఆందోళన, పోరపాటే, లాఠీఛార్జిని ఖండిద్దాము· ఒకవేళ అందరము మహాత్మాగాంధీలమై నిషేధ తీర్మానం పెడితే, చర్చిద్దామండి· ఆమోదించడానికి కూడా మనకు ఏమీ అభ్యంతరం లేదు సర్· సర్, మీద్వారా, నేను స్పెషల్ పర్మిషన్ అడిగానండి· సర్ ఈ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైనటువంటి చిట్టివలస జూట్ మిల్లు సెప్టెంబరు 2వ తారీఖునుండి మూత పడి ఉంది· There was an agreement on 12-8-1992 ఒక ట్రైపార్టీట్ అగ్రిమెంటు జరిగింది· ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ యాక్టు ప్రకారంగా· కాని సర్, ఈ అగ్రిమెంటుని కార్మికులు ఆమోదించకుండా అక్కడ ఉన్నటువంటి కార్మికులు యావన్మంది ఇన్‌క్లూడింగ్· the I.N.T.U.C., A.I.T.U.C. – i.e., every Union is participating. ఆ యూనియన్‌కు సంబంధించిన కార్మికులు కూడా సర్· వాళ్ళు అంతా సంతకాలు చేసి ఒక 6000 సంతకాలు పంపించారు సర్· మీద్వారా కార్మిక మంత్రి గారికి సబ్మిట్ చేస్తున్నామండి· నేను విజ్ఞప్తి చేసేది, ఈ కార్మిక వర్గానికి ఎవరికైతే ఇష్టం లేకుండా అగ్రిమెంటు జరిగిందో, ఈ ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ యాక్టు 12-3 ప్రకారంగా దానిని రద్దు చేసి, మళ్ళా ఫ్రెష్‌గా ఈ కార్మికులను పిలిపించి దయచేసి, సెటిల్‌మెంట్ చేయడంకోసం ప్రయత్నం చెయ్యాలి సర్· లేకపోతే, అందరు బజార్లో ఉన్నారండి· 2వ తారీఖు నుండి ఒక్క కార్మికుడు కూడా పని చేయడం లేదు· కొంతమంది చేసి, కొంతమంది చేయకపోవడం లేదు సర్· ఇన్‌క్లూడింగ్ ఐ·యన్·టి·యు·సి·, ఎ·ఎన్·టి·యు·సి·, సి·ఐ·టి·యు·, సి·యన్·టి·యు·సి, ప్రతి యూనియన్ కూడా

పార్టిసిపేట్ చేస్తోంది సర్. ఇప్పుడు చిట్టివలస లేబర్ యూనియన్ తరఫున ఎ.ఐ.టి.యు.సి. తరఫున 6000 సంతకాలు పంపించాము సర్. మంత్రిగారు ఇప్పుడు ఇక్కడే ఉన్నారండి. దయచేసి ఏద్వైనా పరిష్కారం చేస్తారని చెబితే ఇట్ విల్ బి కన్సోలింగ్ టు ది ఏజిటేటింగ్ వర్కర్స్. మంత్రిగారు ఉన్నారు కాబట్టి......

కార్మికశాఖామంత్రి (శ్రీ పి. జనార్ధనరెడ్డి):- అధ్యక్షా, నాగేశ్వరరావుగారు చెప్పినట్లు చిట్టివలస కర్మాగారంలో సుమారు 6, 7 వేలమంది పని చేస్తున్నారు అధ్యక్షా. ఇది ఇంతకుముందే లాకౌట్ అయితే, గత నెలలో లేబర్ డిపార్ట్‌మెంట్‌లో కమీషనర్ లెవెల్లో మీటింగు జరిగింది. ఆ ఫ్యాక్టరీ తెరిపించడం జరిగింది అధ్యక్షా. మరి యూనియన్ వాళ్ళు మేనేజ్‌మెంట్, ఒప్పుకోవడం జరిగింది. అందుకని తెరవడం జరిగింది. మళ్ళా సెప్టెంబరు 2 నుండి ఫ్యాక్టరీ లాకౌట్ చేయడం జరిగింది అధ్యక్షా దాని విషయంలో సంబంధిత అధికారులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. పిలిచి మాట్లాడమని. వారు పిలిచి మాట్లాడుతారు అధ్యక్షా. ఆ తరువాత వారిని కూడా పిలిచి మాట్లాడుతాము. దాని తరువాత మేము కూడా మీటింగు పెట్టి దాని సమస్య పరిష్కారం చేస్తాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సర్, ఇప్పుడు మీకు అర్థం కాదు. ఈ డి.ఎ.కాలిక్యులేట్ చేయడానికి గుంటూరు జిల్లా ఉండేదండి. మూడు సెంటర్లలో కూడా డి.ఎ. కాలిక్యులేషన్‌కు గుంటూరు తీసి, విజయనగరం పెట్టడంతో ఇప్పుడు ఈ నష్టం అంతా వచ్చింది. రు. 93/- వచ్చే కార్మికునికి రు. 43/- వస్తోంది. అందుకని ఇట్లా గుంటూరు సూచిక చూడకుండా, ఆ డి.ఎ. కలపడం, దీనివల్ల నష్టం జరిగిందండి. దయచేసి, దానిని చూడమని లోకల్ ఎం.ఎల్.ఏ కూడా మాట్లాడుతారు. న్యాయం చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మాట్లాడుతారు సరే, ఆ సబ్జెక్టు ఆయనది కాదు. ఆయన ఇందాక మెన్షన్ చేశారు.

శ్రీ ఎస్.డి.పి. నరసింహరాజు (భీమునిపట్నం):- అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు చెప్పినటువంటి సమాధానం అసలు ఏమాత్రం సంతృప్తికరంగ లేదు. అగ్రిమెంట్లు చేసే టప్పుడు అది జనరల్‌బాడీ ఆమోదం పొందలేదు. ఒక్క చిట్టివలస జూట్ మిల్లులో ఉన్నటు వంటి 6000 కార్మికులే కాదు. ఈ రాష్ట్రంలో ఉన్న లక్షలాది కార్మికులకు సంబంధించినది సర్ ఎందుకంటే సిక్ లీవ్ ఒదులుకోవాలని అందులో కండిషన్ పెట్టారు సర్. మరి అంతే కాకుండా పనిభారం కూడా పెంచారు సర్. ఇదేకాకుండా, వారికి మౌలిక హక్కులు హరించే అగ్రిమెంట్ సర్. ఇది జనరల్ బాడీ ఆమోదం పొందలేదు సర్. సప్లిమెంటరీ అగ్రిమెంటు చెయ్యాలి సర్. అంతేకాకుండా, ఇప్పుడు ఉన్నటువంటి సదుపాయాలు అన్నీ కూలిపోయే టట్లు దొంగ అగ్రిమెంటు సర్. ఆయన అగ్రిమెంటు చేసిన తరువాత, ఆ అధ్యక్షుడు రాజీనామా చేశాడు సర్ ఇప్పుడు మొత్తం కార్మికులు అందరు డిమాండు చేస్తున్నారుసర్. స్ట్రయికులో ఇప్పుడు 13వ రోజు ఉన్నారు సర్. అందుచేత మంత్రిగారిని ఇప్పుడు జాయింట్ మీటింగు పెట్టమని మేము కోరుతున్నాము. అన్ని యూనియన్ నాయకులను, మేనేజ్‌మెంటును పిలిపించి మంత్రిగారి ఛాంబర్‌లోకి, జాయింట్ మీటింగు వేసి న్యాయం చేకూర్చాలని ఇటువంటి దొంగ అగ్రిమెంట్లు జరుగకుండా ఈ ప్రభుత్వంవారు చూడాలని

అందుచేత వారిని సమాధానం చెప్పమనండి సర్. మరి జాయింటు మీటింగు పెట్టిస్తారా సర్. లేకపోతే, మేము మాత్రం పిటిషన్ కూడా పెట్టిస్తాము సర్. మరి వాళ్ళను చెప్పమనండి. మరి జాయింట్ మీటింగు పెయ్యడానికి వారికి ఏమిటి అభ్యంతరం. మరి రామచంద్రా రెడ్డిగారు కార్మికుల శ్రేయస్సు అంటున్నారు. మరి కార్మికుల శ్రేయస్సులేదు. రైతుల శ్రేయస్సులేదు. మరి ఇటువంటి ఉన్న సదుపాయాలు కూడా కూలిపోయే దౌర్భాగ్యపు అగ్రిమెంట్లుచేసే ప్రభుత్వం అయితే ఎలా సర్?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- నేను ఇంతకుముందు చెప్పాను అధ్యక్షా, కార్మికుల అగ్రిమెంటు జరిగింది. జనరల్‌బాడీ మీటింగు పెట్టారా, లేదా అనేది యూనియన్ వాళ్లకు తెలుసు. మరి 2వ తారీఖు నుండి స్ట్రయికులో పోయినారు వారు అని చెబుతున్నారు. మరి నాకు తెలిసిన తరువాత నేను డిప్యూటీ కమీషనర్ (లేబర్)లను పిలిచే మీటింగు ఏర్పాటు చేయమని చెప్పాను. చేస్తూ ఉన్నారు. దాని తరువాత నేను పిలిచి మాట్లాడతాను అధ్యక్షా.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, అధికారులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తామంటున్నారు సర్, జాయింట్ మీటింగు గురించి చెప్పరు సర్.

## (1) సారాయి నిషేధం గురించి

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- దీనికి ఆన్సర్ చెప్పమనండి సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అదే సబ్జెక్టు కొందరు మెన్షన్ చెయ్యవచ్చు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, నేను వివరాలలోకి పోను. నిన్న జె.కె. రెడ్డిగారు చెప్పారు. నెల్లూరు జిల్లాలో జరుగుతున్న పరిస్థితి, ఈవాళ ఒంగోలు జిల్లాలో లాఠీఛార్జి తీవ్రంగా జరిగింది అని తెలిసింది. నా విజ్ఞప్తి ఏమిటంటే ప్రభుత్వం మేము ఏదో రాజకీయంగా ఇస్యూ చేస్తున్నామని చెప్పవద్దు, మహిళలు తమంతతాము చొరవ తీసుకుని చేస్తున్న ఉద్యమం ఇది. దీనిమీద ప్రభుత్వం ఏమి చర్యతీసుకుంటుందో, ఏమి ఆలోచి స్తోందో వారు చెప్పాలి. కాని ఈ లాఠీఛార్జి జరిగిన విషయం చాలా అమానుషంగా జరిగింది హోమ్ మినిస్టరుగారిని చెప్పమనండి, ఏదైనా ఒక సమాచారం పెట్టి దీనిమీద చర్చించడానికి అవకాశం కల్పించండి. ఈ నిషేధం అనేది పాకుతూ ఉంది. అనంతపురం జిల్లాకు పాకింది. ప్రకాశం జిల్లాకు పాకింది. దానికి ఒక టైమ్‌పెట్టండి. దానిని చర్చించడానికి అవకాశం

కల్పించమని ప్రభుత్వం వైపునుంచి ఎవరైనా ఆన్సర్ చేస్తే మంచిది. ఈ లాఠీఛార్జి మీద హోం మినిస్టరుగారు ఒక ప్రకటన చేస్తే మంచిదని చెప్పి నేను మీద్వారా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మెన్షన్ చేసేవారు ఉన్నారు. అయినా ఒకసారి ఆయన చేత చెప్పిద్దాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సర్, జీరో అవర్‌కు ముందు వెంకటేశ్వరరావుగారు చెప్పినారు సర్, సమాధానం ఇప్పించండి సర్.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, మేము కూర్చుంటాము సర్. మీరు ఆన్సర్ ఇప్పిస్తే మేము కూర్చుంటాము సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పోలీసు ఇష్యూమీద రిప్లై చెప్పిద్దాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ప్రభుత్వం పాలసీ ఏమిటో, దీనిమీద వస్తున్న యాజిటేషన్ దృష్ట్యా ప్రభుత్వం ఏమైనా స్పందిస్తుందా, లేదా అన్న అంశం రావాలి కదా, మరి మీరు కూడా – తెలుగుదేశం, తెలుగు మహిళలు ఇద్దరు వచ్చినారు సర్, మరి మా పార్టీకి మహిళలు లేరు. దీనికి కూడా మీరు కన్‌ఫ్యూజ్ కావద్దు సర్. సి.పి.ఐ.కు లేరు. సి.పి.యం.కు లేరు కాబట్టి, ఈ ప్రపోర్షనేట్ రిప్రజెంటేటివ్ లేదు కాబట్టి, ఈ సమస్య శాసనసభలో ప్రతిబింబించలేదు. మరి దీనిమీద ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో సర్, ఈ విషయం మీద స్పందించిన మహిళలు అందరు కూడా మా పార్టీ మహిళలుగా భావిస్తాము, మా కేమీ డౌట్ లేదు సర్. రిప్లై ఇవ్వమనండి సర్.

10.40 ఉ. శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు ఈ సమస్య ఎట్లా అయిందిఅంటే మహిళలు వచ్చి ఇక్కడ కూర్చుని సారావేలము ఆపివేయాలి అని అంటున్నారు. అంటే పురుషులు అంతా తాగాలి అని అనుకుంటున్నట్లు మహిళలు వద్దు అంటున్నట్లు ఇది కనిపిస్తూ ఉంది. కాని ఇక్కడ పురుషుల ఉద్దేశము కూడా సారావేలము ఆపివేయాలనే, మా ఉద్దేశం కూడ అదే. ప్రభుత్వ విధానం ఏమిటి? ప్రజలయొక్క అభిప్రాయాన్ని ప్రభుత్వం పరిగణనలోనికి తీసు కుంటుందా? ఇది ప్రజా ఆందోళన, ప్రజల తరఫున వచ్చినటువంటి ఆందోళన దీనికి ప్రభుత్వంయొక్క స్పందన ఏమిటి అనేది ప్రభుత్వం ముందుకు వచ్చి ప్రకటన చేయాలి. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న ఈ సమయంలో ఈ అల్లర్లు జరుగుతున్నాయి. మనం వీటిని పట్టించుకోకపోతే ఎట్లా? ప్రభుత్వం ఏమి చేయబోతున్నది? అసలు ఈ ఎక్సయిజు వేలములో లాభపడేది అంతా రాజకీయవేత్తలు, దుండగులు, పెద్ద పెద్ద రౌడీలు మాత్రమే. లాభ పడుతున్నారు. కాబట్టి దీనిని ఆపు చేయవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం యొక్క విధానం ఏమిటో ప్రకటించాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, మేము నెల్లూరులోను, విశాఖపట్టణం లోను మహిళలు ఈ ఆక్షను కావద్దు అని ఆందోళన చేసినారు. మేము కూడ దానిని సపోర్టు చేస్తున్నాము. దీనిమీద గవర్నమెంటు పాలసీ నిర్ణయం తీసుకోవాలి. దీనివల్ల

సొసైటీకి ఎంత నష్టము వస్తున్నదో విచారించాలి. ముఖ్యంగా సిటీ హైదరాబాద్‌లో గుడుంబా స్కాండల్ ఉంది. అది అసెంబ్లీకి ఎంతో దగ్గరే ఉంది. అక్కడనుండి మొత్తం స్టేటుకి సప్లయి చేస్తారు. దానిని కూడ బందు చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ జె.కె. రెడ్డి:— అధ్యక్షా, నిన్న కూడ సభలో ఈ ప్రస్తావన రావడం జరిగింది. కాని మళ్లీ ఒంగోలు జిల్లాలో మహిళలమీద లాఠీఛార్జి జరిగింది. ఇది ఒక నెల్లూరుకే కాదు ప్రకాశం, చిత్తూరు, అనంతపూరు మొత్తం ఈ నాలుగు జిల్లాలు అక్కడ ఆందోళన చేస్తూ ఉంటే ఇక్కడ కూర్చుని మనం ఏమి చేసినట్లు? ప్రభుత్వం తమ ఉద్దేశం చెప్పాలి. ప్రతి జిల్లాలోను మహిళలను ఈరకంగా లాఠీచేస్తూ పోవలసిందేనా? అధ్యక్షా, మీరైనా ప్రభుత్వానికి ఆదేశం ఇవ్వండి. ఇది ఏదో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన మహిళాలోకము సమస్య ఒకటే కాదు. మీరు గవర్నమెంటుని డైరక్టు చేయాలి. ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారు? ఎప్పుడు అసెంబ్లీలో చర్చకు సమయం ఇస్తారో చెప్పాలి.

శ్రీ ఎం. ఓంకార్:— తరువాత అయినా నాకు జీరో అవర్ మెన్షన్‌కి అవకాశం ఇవ్వాలి. ఈ మద్యపాన నిషేధం విషయంలో కమ్యూనిస్టు పార్టీ పక్షాన నేను నేర్చు కున్నాను మద్యపానం ఉండకూడదు అని. అయ్యా ఈ రోజువరకు నేను త్రాగడం లేదు. మా పిల్లలు త్రాగరు. మా కుటుంబం త్రాగరు. నిషేధించాలి అని కోరేవారిలో నేను కూడ ప్రథముడినే. కాని ఆచరణలో సాధ్యమేనా అనేది కూడ ఆలోచించవలసిన బాధ్యత అందరి మీద ఉన్నది. అక్కడక్కడ కొన్ని ఆందోళనలు రావచ్చు. ఇదివరకు మద్రాసులో నిషేధించారు. గుజరాత్‌లో నిషేధిస్తే ఇంటికి ఒక బట్టీ అయింది. మద్రాసులో కూడ అట్లా అయింది. గవర్నమెంటు సారాని నిషేధించవచ్చుగాని ఇంటికి ఒక బట్టీని ఆపడం మాత్రం ఎవరి నుంచి కాదు. అది ఒక సాంఘిక సమస్య. ప్రజలను విజ్ఞానవంతులను చేసి చేయవలసిన సమస్య. మహిళలు ముందుకువచ్చి ఆపుతాము అంటున్నారు. వారి సంఖ్య ఎంతో చూసి ఆ ప్రాంతాలను నిషేధించండి, అక్కడ అమలు జరుపుకోండి గాని మన రాష్ట్రవ్యాపితంగా తీసుకుని మీరు ఆపుతాము అంటే గాలిలో మేడలు కట్టడమేగాని ఏమీ కాదు.

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ (సికిందరాబాద్):— అధ్యక్షా, సారా ఉద్యమాన్ని నెల్లూరు డిస్ట్రిక్టులో వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రారంభించారు. ఫ్రీడమ్ ఫైటర్......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— వావిలాల గోపాలకృష్ణయ్యగారు కాదు. మహిళలే అక్కడ ప్రారంభించారు.....

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్:— అంతకుముందే ఉంది. ఎప్పటినుంచో ఈ నిషేధంకోసం మహిళలు అందరు కూడ ఎన్నో ఉద్యమాలు స్టార్టు చేయడానికి కూడ ప్రయత్నించారు. తమిళనాడులో ఎంతో మంచి ప్రభావం ఉంది ఇప్పుడు కాని ఆంధ్రప్రదేశ్‌లో కూడ ఈరోజు ఈ ఉద్యమం ఏదైతే ప్రారంభం అయిందో అది మహిళల తరఫునుంచి ప్రారంభం అయింది అధ్యక్షా. తప్పకుండా లిక్కర్ ప్రొహిబిషన్ అనేది ఉండాలి. అది నిషేధించాలి. ఈ ఉద్యమం ప్రజలలోనుంచి వస్తున్నది. ప్రజలలోనుంచే రావాలి. ప్రభుత్వం మంచి నిషేధం రావడంకన్న ప్రజలనుంచి వస్తే, ప్రజలు త్రాగడం మానుకుంటే అప్పుడు వారి ఆరోగ్యం బాగుంటుంది. దీనివలన మహిళలకు కూడ ఎన్నో కష్టాలు వస్తూ ఉన్నాయి. ఆ కష్టాలు కూడ పోతాయి. అయితే ఈరోజు శాసనసభలో ఇంత రభస చేసే కాంగ్రెస్ పార్టీ చేస్తుందో ఇంకొక పార్టీ చేస్తుందో అన్నది కాకుండా ఎవరైతే బిజినెస్ చేస్తున్నారో వారికి ఎంతో డబ్బు వస్తుంది.

ప్రజలనుంచి వచ్చిన ఈ ఉద్యమాన్ని ప్రజలు రియలైజ్ చేసుకుని Once the people realise the bad effects of the liquor I think it will go a long way ఇది ప్రజలలో మంచి వచ్చింది. చాల మంచిది ఇది. ప్రభుత్వం తరఫునుంచి రావాలి అని ప్రతిపక్షాలు గాని ఇంకా ఇతరులు గాని అనుకోవడం బాగాలేదు. ఇది ప్రజల ఉద్యమం. ప్రజల ఆరోగ్యం బాగుపడాలి. ఈ విషయాలు అన్నీ చాల చక్కగా సూచించాలి గాని, ఇది అందరు చర్చించాలి గాని ఇందులో రభస చేయవలసిన అవసరం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— బాపిరాజుగారూ, గవర్నమెంటు తరఫున ఏమిటి? మహిళల ఉద్యమం ఇతర ప్రాంతాలకు పెరుగుతోంది. స్ప్రెడ్ అవుతూ ఉంది. లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెమ్‌గా తయారు అవుతూ ఉంది — ఒంగోలులో లాఠీచార్జి జరిగింది....

శ్రీ కె. బాపిరాజు:— అధ్యక్షా, ఈ విషయం రోశయ్యగారు చూస్తున్నారు. వారు చెబుతారు.

శ్రీ కె. రోశయ్య:— అధ్యక్షా, దీనిలో రెండు ప్రధానమైనటువంటి సమస్యలు ఉన్నాయి. ఒక ప్రబలమైనటువంటి కోరికతో అందోళన చేస్తున్నటువంటి మహిళలపైన పోలీసులు లాఠీఛార్జి చేశారు. అది అక్రమం అనే ఆలోచన ఒకటి ఉంది. దానికి సంబంధించినంతవరకు హోం మినిస్టరుగారు ఇక్కడ లేరు నేను వారికి కమ్యూనికేట్ చేస్తాను. విచారణ చేసి దురుసుగా ప్రవర్తించినట్లు ఉంటే తగునైన చర్య తీసుకోవాలని వారిని కోరతాను. రెండవది, ఒక చాల ప్రధానమైన సమస్య మిత్రులు జీరో అవర్‌లో రెయిజు చేశారు. సాధారణంగా ప్రభుత్వం అసలు వేలంపాటలు లేకుండా ఒక విధాన పరమైనటువంటి నిర్ణయం తీసుకోవాలి అంటే జీరో అవర్‌లో రెయిజు చేయడం కాదు. నాలాంటి వాడు నిర్ణయం చేసేయడం కాదు. తరువాత రాష్ట్రప్రభుత్వానికి ఆదాయాన్ని ఒన గూరుస్తున్న వాటిలో ఇది ఒక మార్గము. బడ్జెట్ ఉంది ఈవేళ. ఎక్సయిజు ద్వారా ఇంత ఆదాయం వస్తుంది. కమర్షియల్ టాక్సెస్ ద్వారా ఇంత ఆదాయం వస్తుంది ట్రాన్సుపోర్టు ద్వారా ఇంత వస్తుంది వీటిని ఈ రకంగా ఖర్చు పెట్టుకుంటాము అనేదే బడ్జెట్. రమారమి 800 కోట్ల పై విలుకు ఆదాయం వస్తుంది అని ఈ సంవత్సరం మరి బడ్జెట్‌లో అంచనాలు వేసుకుని ప్రొసీడు అవుతున్నటువంటి ఈ తరుణంలో ప్రత్యేకంగా మహిళాలోకం నుంచి ఒక చైతన్యప్రదమైన అందోళన వచ్చింది. దానిని ఖాతరుచేయకుండా ఉండడం కాదు, దానిని పరిగణనలోనికి తీసుకుని జాగ్రత్తగా ఆలోచించి ఎట్లా ముందు ముందు చేయాలి ఈ డెఫిసిట్‌ను ఎలా కవరు చేసుకోవాలి ప్రత్యామ్నాయం ఏమిటి ఇవి అన్ని కూడ ఎట్లా చేయాలి అనే ఆలోచనలతో ఒక పరిశీలన చేయవలసిన అంశం. నేను సభ్యులందరికి ఒక విజ్ఞాపన చేస్తున్నాను. మనందరము యూనానిమస్‌గా మేము ఎవరము ఒక చుక్క మద్యము త్రాగము అని ఈ శాసనసభ తీర్మానం చేస్తే ఆదర్శప్రాయముగా ఉంటుంది.

(ఇంటరప్షన్స్)

అందరూ చాల సంతోషముగా ఉన్నారు. మరి తీర్మానం చేయడమే కాదు మనం ఈవేళ మహిళాలోకం ఎవరు అయితే అందోళన చేస్తున్నారో వారికి నైతికంగా మద్దతు ఇచ్చేటట్లుగా మనం ఎవరికి వారు గుండెమీద చేయివేసుకుని ఇక్కడ ప్రమాణం చేద్దాము. మేము మద్యము త్రాగము అని; మనం ఉద్యమాన్ని ప్రారంభిద్దాము.

(ఇంటరప్షన్స్) —

మీరందరూ మాట్లాడుతూ ఉన్నప్పుడు నేనేమీ మాట్లాడకుండా ప్రశాంతంగా వినడానికి, 10.50
ఉండడానికి ప్రయత్నం చేశాను. నా విజ్ఞాపన మీకు అంగీకారం అయితే, వినండి. ఉ.
తరువాత పరిష్కరించండి. కానీ మాట్లాడుతూ ఉంటే ఒక యాభై మంది లేచి మాట్లాడడం ఇది ఏ రకమైన సాంప్రదాయమో నాకు అర్థము కావడం లేదు. ఇఫ్ దే ఆర్ నాట్ ఇన్‌టరెస్టెడ్, ఐ డోంట్ వాంట్ టు స్పీక్ ఎనీథింగ్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– చాలా బాధ్యతగా రోశయ్యగారు గౌరవనీయులు చేసిన సజెషన్ అషామాషీగా తీసుకోవడానికి వీలు లేదు. చాలా స్పష్టంగా వారు చెప్పారు. అందరికీ సంబంధించిన అంశం. దాని గురించి కూడా రోశయ్యగారు అన్నట్లు అందరూ ప్రమాణాలు చేయాలి. ప్రమాణము ఒకటే ఎరేంజ్ చేయండి. కేవలం రోశయ్యగారికి అనుమానం ఎందుకు వచ్చిందో మాకు అనుమానం వస్తుంది. వారు దానికి బాధ పడుతున్నారా? రోశయ్యగారు స్పష్టం చేయాలి. వారికి అనుమానం వచ్చిందంటే వారు బాధ పడుతున్నారనే బాధ కూడా మాకు ఉంది. దానితోబాటు ప్రతి శాసనసభ్యుడూ ప్రమాణం మాత్రమే కాదు. ఏ పార్టీకి చెందిన రాజకీయవేత్త కూడా త్రాగడానికి వీలులేదు. దానితో బాటు ఎక్సయిజ్ కాంట్రాక్ట్సులో కూడా పాల్గొనడానికి వీలు లేదు. ప్రత్యేకంగా గానీ, పరోక్షంగా కానీ దటీజ్ ది బేసిక్ థింగ్. ఈనాడు కాబట్టి, అవినీతి పోతుంది. ఇందులో రాష్ట్రానికి నీతివంతమయిన రాజకీయం తీసుకువచ్చే అవకాశం కలుగుతుంది కాబట్టి, ఒక ముహూర్తం నిర్ణయించండి మీరు. లెట్ అజ్ పాస్ ఏ యునానిమస్ రెజల్యూషన్ ఆన్ ఇట్. రోశయ్యగారిని ఈ రెజల్యూషన్ మూవ్ చేయమనండి మేము అందరం సపోర్ట్ చేస్తాము. గౌరవప్రదంగా ఉంటుంది. రోశయ్యగారికి బాధ ఉండాల్సిన అవసరం లేదు. వారికి మాత్రము ఏదో అనుమానము ఉన్నట్లుగా స్పష్టమవుతుంది.

శ్రీ కె. విద్యాధరరావు:– గౌరవమంత్రి రోశయ్యగారు చాలా చక్కగా సమాధానం చెప్పారు. అధికార ప్రతిపాదనగా వారు రెజల్యూషన్ ప్రవేశపెట్టే ఉద్దేశ్యంతో కూడా మాట్లాడారు. ప్రమాణం మన శాసనసభలో ప్రకటించాలని అన్నారు. చాలా సంతోషం. ముఖ్యమంత్రిగారు కాసేపుకో, కూసేపుకో వస్తారు. వారిని ప్రతిపాదన చేయమనండి. అఫీషియల్ రెజల్యూషన్ చేద్దాము. చాలా సంతోషం. దయచేసి వెనకకు పోకండి. గవర్నమెంట్ రెజల్యూషన్ పెట్టొచ్చు. కాబట్టి దానికి ఇంకేమీ సమస్య లేదు కాబట్టి, ఈవేళ ప్రవేశపెట్టాలని చెప్పి తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు లీడర్ ఆఫ్‌ది హౌస్ పెడితే బాగుంటుంది. ఒకటి ఈరోజు నుంచి ఈ హౌస్‌లోవాళ్ళు సభ్యులందరూ 295 మంది కూడా ఎవరూ దానిని ముట్టుకోకూడదు. దానిని సేవించకూడదని ప్రకటన పెట్టాలి. దానితోబాటు ఎవరయితే రాజకీయనాయకులు ఈ సభలో ఉన్నామో, మనకు కానీ, మన బంధువులుకానీ దానిజోలికి వెళ్ళకూడదని, ఒక పాయింట్ వారు చెప్పారు. ఈనాడు 800 కోట్లు మన బడ్జెట్‌లో కేటాయించుకొన్నాము. దాని లోటు ఏ విధంగా భర్తీ చేయాలో అని ఆలోచించుకున్నాము. మహిళాలోకంలో తిరుగుబాటు వచ్చిందని వారు కూడా అంగీకరించారు. చాలా సంతోషం. మరి వారినే ప్రభుత్వాన్ని ముందుకు వచ్చి దయచేసి వారి మనస్సులో కూడా ఆలోచన కలిగింది. మహిళా లోకంలో ఆందోళన వచ్చింది. ఈ లోటును ఏ విధంగా భర్తీచేయాలో చర్చించాలి. అందుచేత దయచేసి అంతవరకూ ఆక్షన్‌లు నిలిపివేసి వెంటనే ఇప్పుడు ఉత్తర్వులు ఇచ్చి మీరు ఇవాళ తెలంగాణా మీద ఇష్యూ ఉంది కాబట్టి రేపే చర్చకు మూవ్‌చేసి రెజల్యూషన్, రేపు చర్చ పెట్టి ఏ విధంగా ప్రత్యామ్నాయంగా మనము

ఈరోజు ఛర్చ్ చేసుకోవాలి. చర్చకు వారు ముందుకు రావాలని ఈ సారా అక్షన్ వెంటనే నిలపాలని, మూడవది మిత్రులూ చంద్రబాబునాయుడుగారు చెప్పారు. ముందు ఉదయం పోస్ట్‌పోన్‌చేసి సాయంత్రం 7.30 ని.లకు ప్రకటనచేసి 9 గంటలకు ప్రకాశం జిల్లాలో అక్షన్‌లు పెట్టారు. గంటన్నర నోటీస్‌తో న్యాయం జరగక, ప్రభుత్వం అన్యాయం, మోసము చేసిందని కాబట్టి ప్రకాశం జిల్లా పాటను కాన్సెల్ చేయాలని మనవి చేస్తున్నాను. మా పార్టీ తరఫున మేము సిద్ధంగా ఉన్నాము. మా పార్టీలో శాసనసభ్యులందరూ కూడా ఏకీభవించడానికి ఎట్టి పరిస్థితుల్లో కూడా ఈ డ్రింక్స్ కానీ, తీసుకోమని ప్రమాణం చేయడానికి మా పార్టీపరంగా సిద్ధంగా ఉన్నాము. అందుచేత, దయచేసి మంత్రిగారు ముందుకు వచ్చారు. కాబట్టి వెంటనే సారా పాటలు నిలుపుదల చేయడానికి ఆదేశాలు ఇచ్చే నిర్ణయం తెలియజేయాలని ప్రకటన చేయాలని రేపు చర్చకి అంగీకరించాలి, ముఖ్యమంత్రి గారిచేత అఫీషియల్ రెజల్యూషన్ పెట్టించాలని నేను, ఆయన చేత ప్రమాణము చేయించాలని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, తాము సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు కానీ హౌస్ ఆర్డరులో ఉండి ఒకరి అభిప్రాయాలు మరొకరు వింటే బాగుంటుంది. చాలా ముఖ్య సమస్య.

శ్రీ కె. విద్యాధరరావు:- ఐయాం సారీ, మీకు వచ్చే కొన్ని అబ్జర్వేషన్స్ చేశారు. ఆ అబ్జర్వేషన్స్‌కి మేము సహకరించము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- హీ హాజ్ గివెన్ ఏ రిప్లయి ఆన్ బిహాఫ్ ఆఫ్ ది గవర్నమెంట్..

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:- నేను రెండు మాటలు మాట్లాడేటప్పటికి ఒక యాభై, అరవై మంది లేచి మాట్లాడడానికి వీలులేనటువంటి వాతావరణం ఉంది కాబట్టి నేను తమకు చెప్పి నేను మాట్లాడే వాతావరణం లేదని చెప్పి నేను కూర్చున్నాను. నేను కంప్లీట్‌గా మాట్లాడందే, తెలివిగలవారు కాబట్టి విద్యాధరరావుగారు తాను తుమ్మి తానే తథాస్తు అనుకొని నా నెత్తిన పెడ్తాడు ఎట్లాగండి. ఆయన నా ఆలోచన ఏమిటో శాంతంగా వినే ఓపిక ఉందా, నా ఆలోచన వింటే వాళ్ళకు కొంచెం ఇబ్బంది అవుతుందని, వినే సహనం లేదు. వినే అలవాటు లేదు. 50 మంది ఒక్కసారి లేచి మాట్లాడడానికి వీలు లేనటువంటి వాతావరణం క్రియేట్ చేసి నేను తమకు చెప్పి అయ్యా, మాట్లాడే వాతావరణం లేదు కూర్చున్నపుడు మంత్రిగారు మాట్లాడారు ఆయన ప్రకటన చేశారు. ఆయనదిట్లా ఉంది. చాలా బాగుంది. రేపు చర్చ పెట్టాలి అని అన్నీ కంక్లూషన్స్ ఆయననే అంటే, వాతావరణం వారు వినేదానికి ఓపిక ఉంటే తమకు మనవి చేస్తా తప్ప, నేను మాట్లాడను. మాట్లాడకుండా ఉండాలంటే నా ఉపన్యాసం క్రింద కంప్లీట్‌గా కాదనేది మాత్రం తమకు మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను మీకు అవకాశం ఇస్తాను.

(1) సారాయి నిషేధం గురించి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, ప్రత్యేకంగా ఇన్‌టాక్సికేషన్ మీద మాట్లాడి 11.00 నప్పుడు చాలా ప్రశాంతంగా మనం చర్చించుకోవలసిన అవసరం ఉంది. ఇది చాలా మంచి ఉ. సబ్జెక్టు. ప్రభుత్వం పాలసీ ఎక్సైజ్ డిపార్టుమెంటు ఉండగా మద్యపానం ప్రభుత్వం ద్వారా అమ్మడం అనేది మధ్యపాన నిషేధ ఉద్యమం అనేది గతంలో ఉన్నది. ఇప్పుడు ఉన్నది. నేను గత హైదరాబాదు రాష్ట్రానికి సంబంధించిన వాడిని నిజాం కాలంలో ఎక్సైజ్ ఆక్షన్ పెడితే కూడా సారా అమ్మేది అప్పుడు సారా గవర్నమెంటు ఫ్యాక్టరీ ద్వారా వచ్చేది, కల్లు కూడా వచ్చేది. మద్యపానం డిపార్టుమెంటు ఒక డిపార్టుమెంటు. మద్యపానం డిపార్టుమెంట్ ద్వారా సంఘ సేవకుల ద్వారా త్రాగడం మంచిది కాదు. త్రాగవద్దు అని ప్రభుత్వం ప్రచారం చేయించేది. మద్యపానం నిషేధం మద్రాసులో పెట్టినప్పుడు వాతావరణం లేక అది ఫెయిలు అయినది. అడ్డమైనవి త్రాగి మనుష్యులు చావడం ప్రారంభించారు. తీసివేయబడ్డది. ఇప్పుడు మంచి వాతావరణంలో స్త్రీలు ముందుకు వచ్చారు చాలా మంచిది. మన ప్రభుత్వం కాని, వాళ్ళ ప్రభుత్వం కాని ఎవరైనా కాని ఇటువంటి ప్రచారం ఆందోళన వద్దు అనడం లేదు. కాని ప్రశాంతపూర్వకంగా జరగాలి. పర్సువెన్సీ ప్రకారం జరగాలి. మనం ప్రొహిబిషన్ పెట్టాలి అనే వాళ్ళలో నేను ఒకడిని. కాని నిషేధం పెట్టి పబ్లిక్ ఒపీనియన్ మొబలైజ్ చేయించకుండా అడ్డమైనవి త్రాగి, పేంట్లు త్రాగి చనిపోయిన సంగతి బొంబాయిలో ఉన్నాయి. ఇవాళ మొత్తం భారతదేశ అనుభవం చూసిన గుజరాత్ రాష్ట్రంలో రిలాక్స్ చేసినారు. వారంలో ఒక రోజో రెండు రోజులో, మంచి వాతావరణం సృష్టించాలి కాదు అని అనడం లేదు. తెలుగుదేశం పార్టీలో కాంగ్రెస్ పార్టీలో లేక నిజంగా ఫీలు అయ్యే స్త్రీలు సమాజంలో ఉన్నారు. ఉదాహరణకు శ్రీ మురార్జీదేశాయిగారు ఎర్స్‌ట్వైల్ బొంబే రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండగా స్త్రీలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేవారు. పురుషులు వేరే పార్టీకి ఓటు వేసేవారు. రికార్డు ఉన్నది. కామెంట్సు ఉన్నాయి. పేపర్ కటింగ్సు ఉన్నాయి. ఇది మంచి సమస్య పీస్‌ఫుల్‌గా కూర్చొని చేసుకోండి. దానికి ఒక సాంప్రదాయం ఇవ్వండి. సమాజాభివృద్ధికి పర్సువేషన్ కావాలి. ఏ డ్రింక్సు ఇచ్చినా మేము త్రాగము అనే వాతావరణం రావాలి. రెండవది ప్రభుత్వానికి ఎక్సచెకర్ లాస్‌వస్తే అది సెకండరీ ఇంపార్టెన్సు. హేబిట్స్ చేంజ్ ఫస్టు ఇంపార్టెంటు. అది దశలో ఒకటి చెబు తున్నాను. కల్లుకి ఆ ప్రాబ్లమ్ లేదు. నీరా కన్‌వర్టుచేసి ఖాదీ కమీషన్ ఎయిర్ కండిషన్ సిస్టమ్ పెట్టి అది ఎక్కడైనా అమ్మవచ్చు. పూనెచుట్టు ప్రక్కల 40 గ్రామాల్లో అదే చేస్తున్నారు. సారాకు ఎక్స్‌పోర్టు మార్కెటు రాగలుగుతుందని నేను విన్నాను. నాకు తెలియదు కాని బ్రాంది గోల్కొండ గ్రేప్సుతో తయారు అయ్యే విస్కీ ఇండియాలో బాగా అమ్మడం నేను ఇండస్ట్రియల్ మినిష్టరుగా బయటకు వెళ్లినప్పుడు చెప్పినారు. ఎక్స్‌పోర్టు చాలా గొప్ప ఐటమ్ మనం కన్‌జ్యూమ్ చేసే బదులు దానిమీద ఫారిన్ ఎక్చేంజీ సాధించగలము. ఇది సీరియస్ ఎకనమిక్ ప్రాబ్లమ్ గౌరవసభ్యులు ఎవరైతే ఎవాల్యు చేయడంలో ఇంటరెష్టుతో కూర్చోండి. దానికి ఫార్ములా చేయండి. ఇది నేషనల్ పాలసీ ఏ పార్టీ అధికారంలో ఉన్నా దానిని చౌకగాచేసి దానిని ఇక్కడ వాదోపవాదాలతో ఈ హౌస్‌ను డిస్‌ఆర్డరు చేసుకొనే అవసరం లేదు. ఈ హౌస్‌ది అంతా ఒకటే అభిప్రాయం. వ్యక్తిగతంగా ఎటాక్ మంచిది కాదు. ఈ మధ్య ఖాదీ కమిషన్ ఛైర్మన్‌గారితో సుదీర్ఘంగా చర్చించాము. ఆంధ్రప్రదేశ్ టాపర్సు ఫెడరేషన్ పెట్టినాము. దానిని మాజీ శాసనసభ్యులు శ్రీ మాచర్ల జగన్నాథం దానికి ఛైర్మన్‌గా ఉన్నారు. హైదరాబాదు, సికింద్రాబాదు ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్సు నీరా క్రింద తెరచి ఎయిర్ కండిషన్ సిస్టమ్ పెట్టి టౌన్‌లలో అడవుల్లో కూడా షాప్‌లలో పెట్టి ఒక కార్యక్రమం రూపొందించారు. మీరు ఒకరిని ఒకరు దూషించుకోకుండా దాని విషయాన్ని

చీఫ్ చేయడం మంచిది కాదు· మీరు ఈ సమయం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను·

(అంతరాయం)

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, మంచి కేసుకు చెడ్డ ప్లీడరులాగా నేను చెప్ప దలుచుకోలేదు· మంచి కేసు మంచి వాతావరనంలో చర్చించబడాలి· నిషేధించమని చెప్పడానికి నేను సిద్ధంగా లేను· మా మిత్రులు శ్రీ ఓంకార్‌గారు చెప్పారు· సాంఘికంగా ప్రజల్లో చైతన్యం రావాలి· నైతికంగా మార్పులు కావాలి· ఇవి లేకుండా మహిళలు ముందుకు వచ్చి చెబుతున్నారు· ఈరకమైన చర్చ మంచిది కాదు· సరైన పద్ధతిలో జరగాలంటే ఒక గంట, లేకపోతే రేపో ఎల్లుండో టైము పెట్టించండి· పెద్దలు శ్రీ రోశయ్యగారు ఏమీ అనుకోకపోతే చర్చను ప్రక్కదారి పట్టించింది వారు· గ్రామాల్లో ఉన్నటువంటి వ్యవసాయ కార్మికులు అనేక అలవాట్లు వాళ్లయొక్క బాధలు మరిచి పోవడంకోసం, చైతన్యం అయితే తప్పులేదు· మహిళలు ముందుకు వచ్చారు· ఇప్పుడు ఉన్నటువంటి సభ్యులు ఎవరూ త్రాగకుండా ఉంటామని ప్రమాణం చేయమన్నారు· అది మంచిది కాదు· మా పార్టీ కమ్యూనిష్టు పార్టీ–పార్టీలో సభ్యునిగా చేరిన వారు త్రాగకూడదు· పెళ్లాన్ని కొట్టరాదు· అబద్ధాలు ఆడరాదు· ఈ పరిస్థితులు మా పార్టీలో ఉన్నాయి· అనేక నియమ నిబంధనలు ఉన్నాయి· నేను చెప్పేది ఏమిటంటే మేము ఎప్పుడు ముందే ఉంటాము· అబద్ధం చెప్పడం ఉండకూడదు· వీలులేదు· అయితే తీసివేస్తారు· మా సభ్యత్వం పరిమితంగా ఉంటుంది· మా సభ్యత్వం విచ్చలవిడి కాదు మహాసముద్రం అని చెప్పను· చర్చను ఈ రూపంగా జరగకుండా తమరు కంట్రోలు చేయాలని దీనికి టైము ఇప్పించండి· చర్చ జరగకుండా ఇతరత్ర యిప్పటికి ఇప్పుడే రాష్ట్రం అంతటా నిషేధం ప్రధాన ప్రతిపక్షం వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను· దీనికి సమయం యిచ్చి అందరి అభిప్రాయాలు ఆ రకంగా తీసుకోండి· మంచికేసుకు చెడ్డ ప్లీడరులా, ఇది మంచి కేసు, మంచి వాతావరణంలో చర్చించి మంచి నిర్ణయం తీసుకోవాలని నేను మనవి చేస్తున్నాను·

(అంతరాయం)

శ్రీ కె· రోశయ్య:–అధ్యక్షా, నేను మాట్లాడినదంత కూడా మన:పూర్వకంగా నేను ఫీలు అయినదే తప్ప ప్రక్కదారి పట్టించిన దానికి పెద్దలు న్యాయం కాదు, భావ్యం కాదు· వారికి ఉన్న అభిప్రాయాలు వారు చెప్పారు· మేము అబ్బం ఆడమన్నారు· మీరు అంటే సబబా ఒక వేళ నేను కూడా అదే మాట అన్నా, తప్పుదారి పట్టిస్తున్నావు అంటే ఎట్లాగండి· అభిప్రాయాలు వింటాము మిమ్ములను శ్రీ బి· వెంకటేశ్వరరావుగారు తప్పుడు ఎన్నిసార్లు ఎన్ని అమూల్యమైన అభిప్రాయాలు చెబుతున్నారు, వింటున్నాము· మిమ్ములను ఒక్క మాట అనడం లేదు· మాకు అభిప్రాయాలు ఉంటాయి· వాట్ని చెప్పాలని కాని మేము మాట్లాడి ప్రక్క దారిని పట్టించడం అనడంలో ప్రక్కదారి పట్టించడం ఇది ఎట్లా న్యాయం
11·10 అండి ప్రక్కదారి కానే కాదు· నాకు ఉన్నటువంటి ఆలోచన ఒక మాట చెప్పాను· ఏదైనా
ఉ· ఒక నిర్ణయం చేసేప్పుడు మనతో మొదలు పెడదామని అన్నాను· అది శ్రీ బి· వెంకటేశ్వర రావుగారికి ఆమోదం కాదని అన్నారు· నాకేమీ అభ్యంతరం లేదు· నేను మనవి చేసేది ఒక్కటే· అది జీరో అవర్‌లో చర్చద్వారా తేలేడటువంటి సమస్య కాదు· ఇది సింపుల్ ఇష్యూ కాదు· చాలా తీవ్రంగా, లోతుగా ఆలోచించాలి· ఇప్పటికిప్పుడే పెట్టాలనే మాటకు నేను

భాగస్వామిని కాదని శ్రీ టి. వెంకటేశ్వరరావుగారు కూడా చెప్పారు. వాతావరణం అర్థం చేసుకొంటున్నాము. ఇప్పుడు ఎవరిని ఎవరూ అనడ కాదు. శ్రీమతి సీతారామమ్మగారు సారా నిషేధము కావాలని ప్రోపర్ డిమాండు చేసారు. ఆ 7 సంవత్సరాలలో ఎప్పుడూ ఆ ఆలోచన రాలేదేమో. అప్పుడు కూడా ఈ డిమాండు చేసి ఉంటే నేను సంతోషించేవాడిని, అభినందించి ఉండే వాడిని. మిత్రులు శ్రీ చంద్రబాబునాయుడుగారు ఒక విషయం చెప్పారు. ఆ రోజులలో వారు సీసాలమీద మరక పడుతుందని కాగితాలు కాకుండా వారుణివాహిని అని లెటర్సుతోనే పెట్టి ఎంత ప్రచారం చేసారు? ఆనాడు ప్రజలలో చైతన్యం కనిపించలేదు అని, ఇది సబబు అని మీరు చేసి ఉంటారు. ఇది కొంతకాలంగా అమలులో ఉన్న మాట. తమకు కూడా తెలుసు. యాక్చువల్‌గా మద్యనిషేధం అనే సమస్య మీద కర్నూలులో శ్రీ ప్రకాశంగారి ప్రభుత్వాన్ని ఆ రోజున దించి వేయడం జరిగింది. ఇది చాలా తీవ్రమైన సమస్య. ఎట్లాగంటే కొంతమందికి నిరుద్యోగం కలుగుతుంది. నిరుద్యోగం కలిగినటువంటి గీత కార్మికులకు కాని మిగిలినటువంటి వారికి కాని ఉపాధి ఏమిటి అనే సమస్య వస్తుంది. అనేకమైన సమస్యలు కలిగినటువంటి ఇష్యూను జీరో అవర్‌లో రెయిజు చేసి ఒక మంత్రిని సమాధానం చెప్పాలని కోరడం కాని ప్రభుత్వ నిర్ణయం ప్రకటించాలని కోరడం కాని న్యాయం కాదు. చూద్దాము. నేను ఈవేళ రేడియోలో విన్నాను. ఆ ఊరు గుర్తు లేదు. చాలా ప్రశాంతంగా రెండువేల మంది మహిళలు ఒక దేవాలయం ముందుకు తమ భర్తలను తీసుకొనివెళ్లి వారితో ప్రమాణం చేయించారు. ఆ గ్రామం పేరు నాకు గుర్తు లేదు. పొరపాటున త్రాగితే 2 వేల రూపాయలు పెనాల్టీ అన్నారు. పెనాల్టీ లేకుండా ఉంటే బాగుండేది. వారు త్రాగము అని చెప్పారు. అలాగ ఎడ్యుకేట్ చేయడంలో మీరు కాని నేను కాని - ఎవరైనా కాని అడ్డం రానక్కర లేదు. ప్రశాంతంగా గాంధేయ పద్ధతిలో ప్రజలకు విజ్ఞాపనచేసి ప్రజలలో చైతన్యం తీసుకొని రావడానికి మహిళాలోకం ప్రయత్నం చేస్తూ ఉంటే నేను కూడా వెనుక ఉండి మనఃపూర్వకంగా వారు చేసే ప్రయత్నాన్ని హర్షించే వాడిని కాని వ్యతిరేకించేవాడిని కాను. కాని అది ఈనాడు తేల్చండి. రెండవ కార్యక్రమం వద్దు. అరగంటలో చెప్పాలి అంటే అయ్యేది కాదు. అందువల్ల సమస్యను సమస్యగా అర్థం చేసుకుందాము. సమస్యలో ఉన్నటువంటి లోతుపాతులను సరిగా అర్థం చేసుకుందాము. ప్రజలలో ఇంకా చైతన్యం రావడానికి వారు చేస్తున్నటువంటి ప్రయత్నం సంతోషించ తగినటువంటిది. ఏ ప్రభుత్వం అయినా - ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీకి చెందినటువంటి ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు, ప్రజల కాంక్షలకు, ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా నడిచే సాహసం చేయలేదు. ప్రజలందరి ఆలోచన అదే అయితే అలాగే చేసుకోవచ్చు. కాని అది ఆలోచనచేసి చేయవలసిన నిర్ణయం అని మీద్వారా మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- హౌసును 15 నిముషములు వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 11-15 A.M.)

(సభ తిరిగి మధ్యాహ్నం 12-10 గంటలకు సమావేశమైనది.)

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు).

సభా కార్యక్రమము

శ్రీ యం.బి. చౌహాన్(దేవరకొండ):- అధ్యక్షా, యిందాక సభ ఎడ్జర్న్ చేస్తూ 15 నిముషాలు పాటు వాయిదా వేస్తున్నామన్నారు. కాని ఒక గంట తరువాత సమావేశమైనది. ఈలోగా ఎన్నో పనులు చేసుకుని ఉండేవారము. మొదలే చెప్పి ఉంటే సారాయి పాటలు విషయంలో...

మిస్టర్ స్పీకర్:- చాలా పని చేస్తారు.... తిరిగి మొదలు పెట్టి వారికి అవకాశం ఇస్తున్నారు. ఇంతకు ముందు డిస్కషన్స్ జరిగినవి. రేపు బి.ఎ.సి.లో లీడర్స్ ఆఫ్ అపోజిషన్స్‌తో డిస్కషన్స్ జరిపి డెసిషను తీసుకోవడం జరుగుతుంది. సమరసింహారెడ్డిగారూ ఈ పాయింటు నోట్ చేసుకోండి ఏ ప్రాంతములోనైనా అవకతవకలు జరిగి ఆక్షను పెట్టేది ఉంటే రూల్‌కు ఎగెనెస్ట్‌గా పోతే ఎంక్వైరీ చేయించండి. లాఠీ చార్జి ఆడవారిమీద జరిగిన దానికి యింతకు ముందు డైరెక్షను, యిచ్చినారు.....

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- రేపు చెప్పండి. యిప్పుడు ప్రకాశం జిల్లాలో ఏమి జరిగిందో చెప్పమనండి.

(యింతలో డాక్టరు యం వి. మైసూరారెడ్డిగారు స్టేట్‌మెంట్ యివ్వడానికి లేచారు).

మిస్టర్ స్పీకర్:- రేపు ఉంది కదా. ఈవాళ కాదు. రేపు స్టేటుమెంట్ చేయండి.

1992-93 సం.నకు బడ్జెటు గ్రాంట్లకొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. | XXXI | - | వ్యవసాయం |
| అభ్యర్థన నెం | XXXIV | - | అడవులు |
| అభ్యర్థన నెం. | XXXV | - | సహకారం |
| అభ్యర్థన నెం. | XXXII | - | పశు సంవర్థన, పాడి పరిశ్రామాభివృద్ధి |
| అభ్యర్థన నెం. | XLVIII | - | పౌరసరఫరాల నిర్వహణ |
| అభ్యర్థన నెం. | XXXIII | - | మత్స్యగారములు. |

Mr. Speaker:- Now the Chief Minister to move the demand.

Sri V. Rambhupal Chowdary;- Sir, on behalf of the Chief Minister, I beg to move "that the Government be granted a sum not exceeding Rs.250,34,86,000/- under Demand No. XXXI - Agriculture."

Mr. Speaker:- Demand moved.

Sri M. Chandrasekhar:- I beg to move "that the Government be granted a sum not exceeding Rs.69,39,95,000/- under Demand No. XXXIV - Forests".

Mr. Speaker:- Demand moved.

Sri V. Rambhupal Chowdary:- Sir, I beg to move "that the Government be granted a sum not exceeding Rs.95,38,60,000/- under Demand No. XXXV - Cooperation".

Sri S. Venkat Reddy:- Sir, I beg to move "that the Government be granted a sum not exceeding Rs. 57,98,06,000/- under Demand No. XXXII - Animal Husbandry and Dairy Development".

Mr. Speaker:- Demand moved.

Sri V. Rambhupal Chowdary:- Sir, on behalf of the Minister for Civil Supplies I beg to move "that the Government be granted a sum not exceeding Rs.265,87,11,000/- under Demand No. XLVIII - Civil Supplies Administration".

Mr. Speaker:- Demand moved.

Sri Ponnala Lakshmaiah:- Sir, I beg to move "that the Government be granted a sum not exceeding Rs. 26,15,28,000/- under Demand No. XXXIII - Fisheries".

Mr. Speaker:- Demand moved. All cut motions are deemed to have been moved.

DEMAND No. XXXI - AGRICULTURE - Rs. 250,34,86,000/-.

Sri Ch. Vidyasagar Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

కష్టపడి పండించిన రైతుకు గిట్టుబాటు ధర లభించనందులకు నిరసనగా·

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

For not allotting necessary funds to Water Management Programme in Warangal Dist. by Agriculture Department.

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

For not allotting necessary funds by Agriculture Department to enhance oil seeds production in Warangal District.

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

For allotting only 4000 Agriculture Connection per year in Mahaboobnagar District.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move.

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

We express our regret that the in-effective steps by the Government in supplying of fertilisers to the farmers by the State Government on Old prices among old Stocks.

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

We express our regrets about non availability and black marketing fertilisers in State.

Dr. S. Venugopala Chary:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

No incentives to farmers.

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

We regret that the sudden fall of the production of Agricultural products due to Government's failure in taking measures to increase the out-put.

Sri K. Chandrasekhar Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

For not being able to increase substantially the land cultivated under various Horticulture uses in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

For not providing adequate chilling centres to enable the farmer to store perishable produce and get remunerative price for his produce.

Sri B.V. Mohan Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

For not making the state self sufficient in the production of fertilisers.

Sri P. Ramakrishna Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

For not providing adequate storage facilities to the farmers in the State to enable them to store their produce.

Sri N. Raghuram:- Sir, I beg to move.

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

For allowing sub-standard fertilisers to be sold to the farmers in the State.

Sri N. Chandra Sekhar Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

For not being able to provide the farmer with a proper price for his produce in the State of Andhra Pradesh.

Sri N. Ramakrishna Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

For failing to start a Krishi Vigyana Kendra in our State.

Sri T. Seetaram:- Sir, I beg to move.

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

For keeping Andhra Pradesh as a deficit State so far as the production of rectified spirit is concerned.

Smt. D. Nagavali:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

Demand is against the interests of farmers and Public.

Sri B. Bal Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

రంగారెడ్డి జిల్లాలోని మేడ్చల్ నియోజక వర్గంలో రైతులకు ఎరువులు సక్రమంగా సరఫరా చేయనందులకు నిరసనగా·

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

వికారాబాదు, తాండూరు, చేవెళ్ల నియోజకవర్గాలలోని రైతులకు ఎరువులు సక్రమంగా సరఫరా చేయనందులకు నిరసనగా·

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

రాష్ట్రంలో కనీస వేతనాలు వ్యవసాయ కూలీలను అమలు జరపడానికి కేంద్ర సమగ్ర శాసనచట్టము అన్అఫీషియల్ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టినను ఆమోదించి బిల్లును పాస్ చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా, అచంట మండలము, కొండమంచిలి గ్రామములో నకిలీ ఎరువులు అమ్మినట్లు రుజువైన డీలరుపై వ్యవసాయశాఖ తరఫున ఎటువంటి కేసు పెట్టక, ఛార్జిషీటు పెట్టక నకిలీ డీలరును వ్యవసాయశాఖ కాపాడుతున్నందుకు నిరసనగా·

Sri D. China Mallaiah:- Sir, I Beg to move.

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

వ్యవసాయ పరిశ్రమలలో రైతులను ఇన్‌వాల్వు చేయుటద్వారా రైతులద్వారానే అభివృద్ధి చేయబడుట లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

వ్యవసాయ భూములలో వాడే క్రిమిసంహారక మందులు ఎరువుల వలన భూసారము తగ్గిపోతున్న దానిని రక్షించుకునే నిమిత్తం బయోటెక్నాలజీని ప్రవేశపెట్టి అమలు చేయబడుటలేనందుకు నిరసనగా.

Sri B. Bal Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

వికారాబాద్, తాండూర్, చేవెళ్ల నియోజకవర్గాలలోని రైతులకు 'సబ్సిడీ విత్తనాలను సక్రమ సరఫరా చేయనందులకు నిరసనగా.

Sri N.V. Krishnaiah:- Sir I beg to move:

To reduce the allotment of Rs.250,34,86,000/- for Agriculture by Rs. 100/-

Failure to improve the Agriculture.

DEMAND No. XXXII - ANIMAL HUSBANDRY AND DAIRY DEVELOPMENT -- Rs. 57,98,06,000/-

Sri R. Ravindranath Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 57,98,06 for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

For not providing necessary funds to establish new veternary sub-centres and Livestock units in Warangal Dist.

Sri N. Chandrababu Naidu:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 57,98,06 for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

రాష్ట్రంలో పౌల్ట్రి పరిశ్రమలు క్షీణిస్తున్ననూ, ప్రభుత్వం తగిన సహాయచర్యలు తీసుకోనందులకు నిరసనగా.

Sri A. Chandrasekhar:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 57,98,06,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

రాష్ట్రంలో పాల ధరను సంవత్సరమున్నర వ్యవధిలోనే రెండు పర్యాయాలు రూ· 2/- లు ఏక పక్షంగా పెంచినందుకు నిరసనగా·

Sarvasri N. Raghava Reddy and P. Ramaiah:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 57,98,06,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

నియోజకవర్గానికి ఒక పశు వైద్యశాలను యిస్తానని యింత వరకు యివ్వని దానికి నిరసనగా·

Sarvasri D. Rajagopal and K. Ramulu:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 57,98,06,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట గ్రామములో వెటర్నరీ ఆసుపత్రి చుట్టూ కాంపౌండ్ లేనందుకు ఆసుపత్రి యొక్క పరికరాలు పాడవుచున్నది· వెటర్నిరీ ఆసుపత్రి చుట్టూ కాంపౌండు నిర్మించనందుకు నిరసనగా·

Sri K. Bojji:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 57,98,06,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రహింపటన్ నియోజకవర్గములో సెంటర్లలో డాక్టర్లు ఉప సెంటర్లలో కాంపౌండర్లు లేనందున, మరియు మందులు సరఫరా చేయనందుకు నిరసనగా·

Sri D. China Mallaiah:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 57,98,06,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

బొమ్మనపల్లి చిగురు మామిడి మండలంలో గత 20 సంవత్సరముల క్రితం ప్రారంభించబడిన R.L.U. సబ్ సెంటర్ ఈనాడు చీఫ్ యూనిట్స్, కోళ్ల పరిశ్రమ, పాడి పరిశ్రమలు వచ్చినా, దానిని అప్‌గ్రేడ్ చేయుమని పదే పదే కోరి నా అప్‌గ్రేడ్ చేయబడ నందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 57,98,06,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

రామవరం హుస్నాబాద్ మండలం, బస్వాపురం, కోహెడ మండలం, నవాబుపేట చిగురుమామిడి మండలంలో వెటర్నరీ సబ్ సెంటర్స్ ఏర్పాటు చేయబడనందుకు నిరసనగా.

DEMAND NO. XXXIII - FISHERIES : Rs. 26,15,28,000/-

Sarvasri N. Raghava Reddy and P. Ramaiah:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 26,15,28,000/- for Fisheries by Rs. 100/-

మత్స్య కార్మికులకు అవసరమైన చేప పిల్లలను యిచ్చి మార్కెట్ కల్పించె బాధ్యతను వదిలి మధ్యదళారీల పాలుచేస్తున్న దానికి నిరసనగా.

Sarvasri D. Raja Gopal and K. Ramulu:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 26,15,28,000/- for Fisheries by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండలము వల్లూరు ఫిషరీస్ సొసైటీ అధ్యక్షులు అవినీతి కార్యకలాపాలు చేసినన్ను ఫిర్యాదు చేసినను యింత వరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

Sarvasri Dr. R. Ravindranath Reddy and B. Bal Reddy:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 26,15,28,000/- for Fisheries by Rs. 100/-

For not taking steps for development of Pisci-culture in Alampur Constituency.

Sri D. China mallaiah:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 26,15,28,000/- for Fisheries by Rs. 100/-

గ్రామీణ మత్స్య కార్మికులకు చేపల పెంపక కేంద్రాలు నిర్మించి వారి వృత్తి అభివృద్ధికి కావలసిన చర్యలు చేపట్టబడనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 26,15,28,000/- for Fisheries by Rs. 100/-

మత్స్య కార్మికులకు దోపిడీ చేయకుండ మధ్య దళారీల నుండి కాపాడుటకు చేప పిల్లల సప్లయి చేపల కొనుగోలు కేంద్రాల బాధ్యత ప్రభుత్వం నిర్వహించుట లేనందుకు నిరసనగా·

## DEMAND NO. XXXIV - FORESTS : Rs. 69,39,95,000/-

Sarvasri B. Venkateswar Rao and P. Ramayya:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 69,39,95,000/- for Forests by Rs. 100/-

సాగుకు లాయక్కైన అటవీ భూములలో చెట్లుపట్టా పథకాన్ని కొనసాగించనందుకు నిరసనగా·

Sarvasri R. Ravindranath Reddy, A. Narendra, T. Rajeshwar Rao and B. Bal Reddy:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 69,39,95,000/- for Forests by Rs. 100/-

For not allotting funds to grow forests in denuded Forests and other waste lands in Warangal District.

Sarvasri P. Kanaka Sundara Rao and G. Appal Suryanarayana:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 69,39,95,000/- for Forests by Rs. 100/-

ప్రభుత్వ బంజరు భూములను, అటవీశాఖ ఆధీనంలోని బంజరు భూములను దీర్ఘ కాలిక లీజులకు ఇవ్వాలనే ప్రభుత్వ ప్రతిపాదనకు నిరసనగా·

Sri S. Venkateswara Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 69,39,95,000/- for Forests by Rs. 100/-

We protest against annual loss of forest cover in the State.

Sri K. Appala Naidu and Smt. K. Prathibha Bharathi:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 69,39,95,000/- for Forests by Rs. 100/-

For not creating a forest protection force and protect our forest wealth.

To reduce the allotment of Rs. 69,39,95,000/- for Forests by Rs. 100/-

For allowing the deforestation on a massive scale in the State of Andhra Pradesh.

Sarvasri N. Ramakrishna Reddy and G. Rama Rao:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 69,39,95,000/- for Forests by Rs. 100/-

For un tardy promotion effort to increase the PALM OIL PRODUCTION in the State of Andhra Pradesh.

Sri D. China Mallaiah:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 69,39,95,000/- for Forests by Rs. 100/-

అడవి లేని అటవి భూములలో అటవి సంరక్షక సహకార సంఘాలకు భూమి యిచ్చి పండ్లతోటలు, అటవి మొక్కలు పెంచె ఏర్పాట్లు చేయుట లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 69,39,95,000/- for forests by Rs. 100/-

అడవి మొక్కలు పెంచటములో అధికారులు చేస్తున్న అవినీతి అక్రమాలను అరికట్ట బడుట లేనందుకు నిరసనగా.

<u>DEMAND NO. XXXV - CO-OPERATION : Rs. 95,38,60,000/-</u>

Sarvasri Ch. Vidyasagar Rao, Dr. R. Ravindranath Reddy, B. Bal Reddy, T. Rajeshwar Rao and V. Jayapal:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 95,38,60,000/- for Co-operation by Rs. 100/-

కరువు ప్రాంతం వారికి కో ఆపరేటివ్ లోనులో కొంత రద్దు చేయనందులకు నిరసనగా·

Sarvasri C. Vittal Reddy, Md. Rajab Ali and D. China Mallaiah:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 95,38,60,000/- for Co-operation by Rs. 100/-

రాష్ట్రములో అవినీతి సహకార సంఘాల పైన కఠినమైన చట్టరీత్యా చర్యలు తీసుకొని, సహకార పేరును ప్రతిష్టము చేయుటములో విఫలమైనందుకు నిరసనగా·

Sarvasri N. Raghava Reddy and P. Ramayya:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 95,38,60,000/- for Co-operation by Rs. 100/-

నల్లగొండ జిల్లా సహకార బ్యాంకులో యిచ్చిన అప్పుల అధిక భాగం దుర్వినియోగమైనా సిబ్బందిపై చర్యతీసుకొని దానికి నిరసనగా·

To reduce the allotment of Rs. 95,38,60,000/- for Co-operation by Rs. 100/-

సహకార ఎన్నికలలో నామినేషన్ పద్ధతి పెట్టి ఎన్నికలను తలక్రిందులు చేసిన దానికి నిరసనగా·

Sarvasri N. Ramakrishna Reddy and G. Rama Rao:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 95,38,60,000/- for Co-operation by Rs. 100/-

For not allowing the farmer to get debt relief of Rs. 10,000/- through the Co-operative in our State.

Sarvasri Dr. S. Venugopala Chary and P. Siva Reddy:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 95,38,60,000/- for Co-operation by Rs. 100/-

Waste to spend on the staff since they do not protect Co-operative movement.

Sarvasri K. Ramulu, D. Raja Gopal and K. Bojji:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 95,38,60,000/- for Co-operation by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల సొసైటీ సహకార సంఘ పేడ్ సెక్రటరీ '1985-88 వరకు సొసైటీలో చేసిన ఆక్రమాలను విచారించి పేడ్ సెక్రటరీ వద్ద నుండి డబ్బు రికవరి చేయనందుకు నిరసనగా.

Sri D. China Mallaiah:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 95,38,60,000/- for Co-operation by Rs. 100/-

సింగర్ వెండోలలో అదే విధంగా పాడి పరిశ్రమ సహకార సంఘాలలో నిధులు కాజేసిన అధ్యక్ష, కార్యదర్శుల పైన అధికారులపైన కఠినమైన చర్యలు చేపట్టబడుట లేనందుకు నిరసనగా.

DEMAND NO. XLVIII - CIVIL SUPPLIES ADMINISTRATION :

Rs. 265,87,11,000/-

Sarvasri P. Ramayya and B. Venkateswar Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 265,87,11,000/- for Civil Supplies Administration by Rs. 100/-

బియ్యం,చింతపండు, పప్పులు, నూనె, మిర్చి తదితర నిత్య జీవితావసర వస్తువుల ధరల ఎన్నడూ లేని విధంగా పెరుగుతున్నా వాటిని అదుపు చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 265,87,11,000/- for Civil Supplies Administration by Rs. 100/-

నిత్యజీవితావసర వస్తువులను చౌక దుకాణాల ద్వారా సరసమైన ధరలకు సరఫరా చేయునందుకు నిరసనగా.

Sarvasri Ch. Vidyasagar Rao, Dr. R. Ravindranath Reddy, B. Bal Reddy, T. Rajeshwar Rao, and V. Jayapal:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 265,87,11,000/- for Civil Supplies Administration by Rs. 100/-

ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సరకులు సరిగా అందక ఇబ్బందులు పడుతున్నందులకు, పంపిణీ వ్యవస్థ సరిగా లేనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 265,87,11,000/- for Civil Supplies Administration by Rs. 100/-

హైదరాబాదు నగరంలో రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు ఇవ్వకుండా అధికారులు వేధిస్తున్న పద్ధతికి నిరసనగా.

To reduce the allotment of Rs. 265,87,11,000/- for Civil Supplies Administration by Rs. 100/-

రేషన్ షాపుల ద్వారా పామోలిన్ నూనెను సప్లై చేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 265,87,11,000/- for Civil Supplies Administration by Rs. 100/-

రేషన్ షాపుల ద్వారా 'కిరోసిన్, సక్రమంగా పౌర సరఫరాల శాఖ సప్లై చేయనందులకు నిరసనగా.

Sri A. Narendra:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 265,87,11,000/- for Civil Supplies Administration by Rs. 100/-

Not providing necessary funds to procure essential Commodities like Kerosene, Sugar etc., in Wardhannapet area.

Sarvasri N. Raghava Reddy and P. Ramayya:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 265,87,11,000/- for Civil Supplies Administration by Rs. 100/-

నిత్యవసర సరుకులు అన్నీ ఇవ్వకుండ కేవలం వాలిచాలని బియ్యం, పంచదార, కిరోసిన్ మాత్రమే యిచ్చే, పామ్ ఆయిల్ కూడ ఆపు చేసిన దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 265,87,11,000/- for Civil Supplies Administration by Rs. 100/-

యిచ్చే బియ్యం కోటా తగ్గించి, బియ్యం ధర పెంచి కనీసం అర్హులైన వారందరికి కార్డులు ఇవ్వని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 265,87,11,000/- for Civil Supplies Administration by Rs. 100/-

రెండవ స్టేట్ - ట్రాన్స్‌పోర్ట్ ప్రభుత్వానిది అయినప్పటికి డీలర్లనే తీసుకుపోమ్మని సరుకు యిచ్చి నెలల తరబడి వారికి డబ్బులు ఇవ్వని దానికి నిరసనగా.

Sri K. Subbarayudu and Smt. K. Prathibha Bharati:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 265,87,11,000/- for Civil Supplies Administration by Rs. 100/-

బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరను అదుపు చేయటంలో తగిన చర్యలు తీసుకోనందులకు నిరసనగా.

Sri K. Appala Naidu:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 265,87,11,000/- for Civil Supplies Administration by Rs. 100/-

For not arresting the exhorbitant rise in the price of edible oils in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 265,87,11,000/- for Civil Supplies Administration by Rs. 100/-

For not ensuring the proper implementation of the subsidised rice scheme in the State.

Sarvasri S. Venugopala Chary and P. Siva Reddy:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 265,87,11,000/- for Civil Supplies Administration by Rs. 100/-

Failure of distribution of Civil Supplies.

Sarvasri D. Raja Gopal, K. Ramulu and P. Ramayya:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 265,87,11,000/- for Civil Supplies Administration by Rs. 100/-

రాష్ట్రములో పచ్చ కార్డులను అన్యాయంగా తగ్గించి పేద ప్రజలు అర్హులు అయినను అక్రమంగా పచ్చ కార్డును పసుపు కార్డుగా మార్చి పేద ప్రజలకు అన్యాయము చేసినందుకు నిరసనగా.

Sri B. Bal Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 265,87,11,000/- for Civil Supplies Administration by Rs. 100/-

హైదరాబాదు నగరంలో ఓటర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 265,87,11,000/- for Civil Supplies Administration by Rs. 100/-

జంటనగరములోని ప్రజలకు అందరికి రేషన్ కార్డులు యింతవరకు పూర్తిగా సప్లయి చేయలేదు కనుక మేము నిరసన తెలుపుచున్నాము.

Sri D. China Mallaiah:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 265,87,11,000/- for Civil Supplies Administration by Rs. 100/-

కిరోసిన్, పామోలివ్ ఆయిల్ గ్రామాలలో సరిగా సరఫరా చేయబడుట లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 265,87,11,000/- for Civil Supplies Administration by Rs. 100/-

నూతన కార్డులు అందించబడనందుకు, బియ్యం తగ్గించి, ధర పెంచినందుకు నిరసనగా.

## DEMAND NO. XXXIII - LABOUR AND EMPLOYMENT DEPARTMENT
## Rs. 19,19,27,000/-

Sarvasri B. Venkateswara Rao, N. Raghavareddy and Paturu Ramaiah:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు అమలుజరుపుటకు అవసరమైన యంత్రాన్ని నియమించి అమలుజరుపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

అసంఘటిత కార్మికుల కనీస వేతనాలు, ధరల కనుగుణ్యంగా నిర్ణయించుటలో విఫలమై మగుచున్న దానికి నిరసనగా

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలను అమలు జరిపించేందుకు చట్టబద్ధమైన అధికార యంత్రాంగాన్ని నియమించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

వ్యవసాయ కార్మికుల సంక్షేమానికై సమగ్ర శాసనం చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

వినిమయ ధరల సూచిక 50 పాయింట్లకు పెరిగినప్పుడల్లా అసంఘటిత రంగంలోని కార్మికుల కనీస వేతనాలను సవరించనందుకు నిరసనగా

Sarvasri P. Ashoka Gajapathi Raju and N.S.R.K. Prasad:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

We protest against the failure of the Government in implementing report which is submitted by A.P. State Contract Labour Advisory Board meant for upliftment of contract labour.

Sarvasri C. Vittal Reddy, Md. Rajab Ali and D. China Mallaiah:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

రాష్ట్రములో పరిశ్రమలో పనిచేసే కలెక్టర్ కార్మికుల కనీస వేతనాలు నిర్ణయించుతూ రాష్ట్ర ప్రభుత్వము, ఆదేశాలు యిచ్చినప్పటికిని అమలు జరుపుటలో సంపూర్ణంగా విఫలమైనందుకు నిరసనాగా

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల చట్టము (జిల్లాల వారిగా నిర్ణయమైన ప్రకారము) అమలు జరుపుటలో సంపూర్ణంగా విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

రాష్ట్రంలో అత్యవసర వస్తువులు ధరలు పెరిగిన దృష్ట్యా పెరిగిన ధరలకు పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు పెంచగలందులకు నిర్ణయము తీసుకోనందుకు నిరసనగా

Sarvasri R. Ravindranath Reddy, B. Balreddy, T. Rajeshwara Rao and V. Jayapal:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

తెలంగాణా వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలు స్థాపించనందుకు, స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

హైదరాబాదులోని చంద్రాయణగుట్ట నియోజకవర్గంలోగల కర్మాగారాలలో ప్రభుత్వ ఆఫీసులలో స్థానికులకు ఉపాధికల్పించకపోవడానికి నిరసనగా

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

కారవాన్ నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ప్రభుత్వంగాని, బ్యాంకులు గాని ఋణ సహాయంచేసి నిరుద్యోగాన్ని రూపుమాపనందుకు నిరసనగా

Sarvasri R. Ravindranath Reddy, B. Balreddy, T. Rajeshwara Rao, V. Jayapal and A. Narendra:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

For not constructing houses to the Beedi Workers and not providing amenities

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

For not suitably revised the minimum wages to the Beedi Workers in the entire State particularly for Women Labour on par with made counterparts.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలలో పేర్లు నమోదు చేసుకొన్న నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పించనందులకు నిరసనగా.

Sarvasri N. Chandrababunaidu, G. Nagi Reddy:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

For not able to provide industrial labour, proper & adequate medical facilities in the State.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

For not making the rule of reservations in employment compulsory in the State's PUBLIC SECTOR UNDERTAKINGS.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

For not preventing the cheating of Job Seekers various countries by unscrupulous people

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

For not being able to prevent child labour in the A.P. State.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

For not being able to reduce the no. of people registered on the live registers of the employment exchanges in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

For not implementing the promise of providing one lakh self employment opportunities to the unemployed in a year in the State.

Sri B. Gopala Krishna Reddy:- Sir, I move.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, ఉపాధి అవకాశాలు, నిధులు కేటాయించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

కుప్పం నియోజకవర్గంలో వీకర్ సెక్షన్‌వారికి ఇళ్ల పట్టాలు, ఇళ్లు కేటాయించనందులకు నిరసనగా

Sarvasri D. Rajagopal, P. Ramayya and K. Ramulu:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలము జగన్నాథపురంలో దశిక ఇండస్ట్రియల్ కెమికల్స్ ప్రై॥లి॥లో కనీస వేతనాలు, పి.ఎఫ్, ఇన్సూరెన్సు, సెప్టెంబరు, కార్మిక చట్టాలు అమలుజరపనందుకు కార్మికులు యూనియన్ పెట్టుకొని హక్కులు అడిగితే అక్రమంగా 10 మంది కార్మికులను పని నుండి తొలగించినందుకు నేను పిర్యాదు చేసి అక్రమంగా తొలగించిన కార్మికులను పనిలోనికి తీసికొని కార్మికచట్టాలు అమలు జరపమని నేను పిర్యాదు చేసినను చర్యతీసుకొనందుకు నిరసనగా

Sarvasri Chilckala Ramachandra Rao and Makineni Pedarataiah:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి నిర్మించిన పక్కా గృహ నిర్మాణానికి అందించిన ఋణ సహాయాన్ని నిర్బంధంగా వసూలు చేస్తున్నందుకు నిరసనగా.

Sarvasri B. Satyanarayana Murthy and Sri R.S.D.P.A.N. Raj:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department. by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి నిర్మించిన పక్కా గృహ నిర్మాణానికి అందించిన ఋణ సహాయాన్ని నిర్బంధంగా వసూలు చేస్తున్నందుకు నిరసనగా.

Sarvasri Smt. Eevuri Seetharamamma and Sri K. Ramachandra Rao:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

For not paying promptly the destritute pensions sanctioned to the aged, widows and landless agriculture labour in our State.

Smt. K. Prathibha Bharathi and Sri K. Subbaraidu:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

For neglect shown by the A.P. Housing Board towards the allottees of houses in the State.

Sarvasri K. Kolla Applanaidu and Smt. K. Prathibha Bharathi:- Sir, we beg to move

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

For non implementation of the announced scheme "HOUSING FOR ALL".

Sarvasri T. Jayaparakash and Sri Y. Krishnamurthy:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

We express regrets for Govt.'s failure to fillup the vacant posts in various Government Departments.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

We express regrets for Government's failure to liberate the bonded labour in the State.

Sarvasri N. Ramakrishna Reddy and G. Rama Rao:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

For not being able to set up the Committee separate Department for labour who are involved in Agricultural work.

Sarvasri P. Kanaka Sundara Rao and G. Appala Suryanarayana:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

రా రాష్ట్రంలో నివేశనా స్థలాలు లేనివారికి ఇళ్ళపట్టాలు అందజేయడంలో ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా.

Sarvasri D. Siva Ramaraju and L.B. Dukku:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

For not filling up the vacancies which exist in Government in the State.

Sarvasri N.S.R.K. Prasad and S. Venkateswara Rao:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

బలహీన వర్గాలకు చెందినవారికి ఇళ్లపట్టాలు పంపిణీ విషయంలో సరైన చర్యలు తీసుకోనందులకు నిరసనగా.

Sarvasri D. Rajagopal, K. Ramulu, and P. Ramayya:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

ప.గో.జిల్లాలో తణుకులో కోస్టల్ ఆగ్రో ఇండస్ట్రీస్, కేసావరాంకుల కనీస వేతనాలు బోనస్, పి.యఫ్. ఇన్సూరెన్సు లేబరు చట్టాలు అమలుజరగనందుకు యూనియన్ పెట్టుకుంటే కక్షకట్టి మేనేజిమెంటు 100 మంది కార్మికులను అక్రమంగా తొలగించడము వలన రిలేఅంగర్ స్ట్రైకు, మాస్ అంగర్స్ట్రైకు కార్మికులు చేస్తున్నందున కార్మికులను పనిలోనికి తీసుకోవాలని, కార్మికచట్టాలను అమలు జరపాలని చర్యతీసుకొని పిర్యాదుచేసినను చర్య తీసుకోనందుకు నిరసనగా.

Sarvasri B. Bal Reddy and T. Rajeshwara Rao:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

హైదరాబాదులోని ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజిలనుండి రిజిష్టరు చేయించుకున్న నిరుద్యోగులకు 15 సంవత్సరములు దాటినా కాల్ లెటర్సు రానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

హైదరాబాదు పాతనగరంలో హౌజింగ్స్కీముల ద్వారా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ఇండ్లు కట్టించనందులకు నిరసనగా.

Sri Kunja Bujji:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా ఘటకేశ్వర మండలము అన్నోజిగూడెం గ్రామపంచాయతిలోని జీడిమెట్ల హెచ్.ఓ.ఇ. లెదర్ కంపెనీలో లెదర్ పనిచేయుచున్న కార్మికులకు దిన వేతనములు తక్కువగా యిస్తున్నందుకు యూనియన్ ఏర్పాటు చేసినందుకుగాను, వందకు పైగా కార్మికులను మేనేజిమెంట్ తొలగించినందుకు నిరసనగా.

Sri N.V. Krishnaiah:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 19,19,27,000/- for Labour and Employment Department by Rs. 100/-

To regularise the system

DEMAND No. XL - VILLAGE AND SMALL INDUSTRIES Rs. 67,04,41,000/-

Sarvasri Ch. Vidyasagar Rao, R. Ravindranath Reddy, B. Bal Reddy, A. Narendra, T. Rajeshwara Rao and V. Jayapal:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 67,04,41,000/- for Village and Small Industries by Rs. 100/-.

For not opening Spinning Mill at Guntakal.

To reduce the allotment of Rs. 67,04,41,000/- for Village and Small Scale Industries by Rs. 100/-.

For not starting reeling industries to promote sericulture.

To reduce the allotment of Rs. 67,04,41,000/- for Village and Small Scale Industries by Rs. 100/-.

For not encouraging Coir Industries in the State by providing suitable marketing facilities particularly in Coastal Belt.

To reduce the allotment of Rs. 67,04,41,000/- for Village and Small Scale Industries by Rs. 100/-.

For not improving the conditions of Handloom Workers in the State.

To reduce the allotment of Rs. 67,04,41,000/- for Village and Small Scale Industries by Rs. 100/-.

For not introducing Insurance Coverage to the Handloom Workers in the State.

To reduce the allotment of Rs. 67,04,41,000/- for Village and Small Scale Industries by Rs. 100/-.

For not supplying Yarn etc., at cheaper rates to the Weavers in the State.

To reduce the allotment of Rs. 67,04,41,000/- for Village and Small Scale Industries by Rs. 100/-.

For not creating sufficient marketing avenues to several Small Scale Industries Units in the State.

Sarvasri N. Chandrababunaidu and B. Gopalakrishna Reddy:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 67,04,41,000/- for Village and Small Scale Industries by Rs. 100/-.

కుప్పమ్ నియోజక వర్గంలోని చేతివృత్తి పనివారికి ఉపాధి కలిగించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 67,04,41,000/- for Village and Small Scale Industries by Rs. 100/-.

చిత్తూరు జిల్లాలో పట్టు పరిశ్రమాభివృద్ధికి చర్యలు తీసుకోనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 67,04,41,000/- for Village and Small Scale Industries by Rs. 100/-.

For not properly utilising the fund available under the Sugar Development Fund fact in our State.

To reduce the allotment of Rs. 67,04,41,000/- for Village and Small Scale Industries by Rs. 100/-.

రాష్ట్రంలో చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి ఉద్దేశించిన "ఏ. మాధవ రెడ్డి" అధ్యక్షతన గల కమిటీ సూచనలను అమలుపర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.67,04,41,000/- for Village and Small Scale Industries by Rs. 100/-

ఇంకొల్లు కాటన్‌మిల్లులో కాటన్ కొనుగోలుపై అవకతవకలు జరిగినను ప్రభుత్వం గుర్తించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 67,04,41,000/- for Village and Small Scale Industries by Rs. 100/-.

చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీ తరఫున ప్రతిపాదించిన పాలిటెక్నిక్‌కు కేటాయింపులు లేనందులకు నిరసనగా.

Sarvasri Y. Ramakrishnudu, T. Seetharam, M.V. Krishna Rao:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 67,04,41,000/- for Village and Small Scale Industries by Rs. 100/-.

For not declaring the Vijayanagaram District as on backward District to enable this backward to get the benefit of Development industrially.

Sarvasri N. Raghava Reddy and P. Ramaiah:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 67,04,41,000/- for Village and Small Scale Industries by Rs. 100/-.

రాష్ట్రంలో 13వేల చిన్న పరిశ్రమలు మూలబడినా వాటిని పునరుద్ధరణకు పూనుకోని దానికి నిరసనగా·

Sarvasri S. Venugopala Chary, P. Siva Reddy:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 67,04,41,000/- for Village and Small Scale Industries by Rs. 100/-.

Regret for not allotment sufficient grants to provide infrastructure like buildings etc., for the remaining mandals.

Sri D. Chinamallaiah:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 67,04,41,000/- for Village and Small Scale Industries by Rs. 100/-.

ఇందుర్తి నియోజకవర్గంలోకి మెట్టప్రాంతాలలో కుటీర పరిశ్రమల అభివృద్ధి నెలకొల్పబడనందుకు నిరసనగా·

DEMAND No. XLI - INDUSTRIES DEPARTMENT Rs. 53,09,08,000/-.

Sarvasri P. Nageswara Rao, Md. Rajab Ali, C. Vittal Reddy, G. Yadagiri Reddy, V. Narayana Rao and K. Biksham:- Sir, we beg to move.

To reduce the allotment of Rs.53,09,08,000/- for Industries by Rs. 100/-

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికై తగినన్ని నిధులను కేటాయించుటలో విఫలమైన ప్రభుత్వవిధానానికి నిరసనగా·

Sarvasri Ch. Vidyasagar Rao, R. Ravindranath Reddy, B. Bal Reddy, T. Rajeshwara Rao, A. Naréndra and V. Jayapal:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 53,09,08,000/- for Industries by Rs. 100/-.

For not taking steps in the excavation of Coal in Bhoopal Pally Coal Mines in Warangal District.

Sarvasri R. Ravindranath Reddy, B. Bal Reddy and Dr.T. Rajeshwara Rao:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 53,09,08,000/- for Industries by Rs. 100/-.

ఆల్విన్ సంస్థను ప్రైవేట్‌పరం చేయడానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 53,09,08,000/- for Industries by Rs. 100/-.

తూనికల కొలతల శాఖ వైఫల్యంవల్ల హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలోని వాహనదారులు పెట్రోలు బంకులనుండి సరియైన తూకం-కొలతలకు పెట్రోలు, డీసెలు, ఆయిల్‌ను పొందక ఇబ్బందులు పడుతున్నదానికి నిరసన తెలియచేస్తున్నాను.

To reduce the allotment of Rs. 53,09,08,000/- for Industries by Rs. 100/-.

హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలు - శివారు ప్రాంతాలలోని ప్రజలు మంచినీటి కాలుష్యంవల్ల రోగానికి గురౌతున్నారు. దీన్ని అరికట్టలేక పోయినందులకు నిరసన తెలియజేస్తున్నాను.

To reduce the allotment of Rs. 53,09,08,000/- for Industries by Rs. 100/-.

నీటిలో కలిసిన రసాయనాల మూలంగా జీడిమెట్ల, పటాన్‌చెరువు ప్రాంతాలలో వందలాది పశువులు మరణిస్తున్నాయి. నీటి కాలుష్యాన్ని ఆపనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 53,09,08,000/- for Industries by Rs. 100/-.

For not establishing major industries in Mahaboobnagar District.

To reduce the allotment of Rs. 53,09,08,000/- for Industries by Rs. 100/-.

హైదరాబాదు నగరంలోని హోటళ్లలోని రేట్లు సామాన్యుని కుంగదీస్తున్నందున, దాన్ని నియంత్రించే విధానం సరిగ్గా అమలు జరపకపోవడానికి నిరసనగా.

పరిశ్రమలరంగాలకు వర్తించే అన్ని సౌకర్యాలను హోటళ్ళకు కూడా కల్పిస్తామని రాష్ట్రప్రభుత్వం ప్రకటించి దాన్ని అమలుచేయనందులకు నిరసనగా.

Sarvasri N. Raghava Reddy and P. Ramaiah:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 53,09,08,000/- for Industries by Rs. 100/-.

పరిశ్రమలు వదులుతున్న కాలుష్యాన్ని అరికట్టడంలో ప్రభుత్వ విధానానికి నిరసనగా

To reduce the allotment of Rs. 53,09,08,000/- for Industries by Rs. 100/-.

కనీసం 50 శాతం అయినా స్థానికులను ప్రైవేట్ ఇండస్ట్రియల్‌లో నియమించాలని ఆదేశాలు ఇవ్వలేని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

Sarvasri B.V. Mohan Reddy and L.B. Dukku:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 53,09,08,000/- for Industries by Rs. 100/-.

For failing to set up the NAFTA KRAKER PLANT AT VISAKHAPATNAM.

To reduce the allotment of Rs. 53,09,08,000/- for Industries by Rs. 100/-.

For having the highest industrial unrest in the State where 65 Units were closed affecting 53,973 workers during the period January - June, 1991.

To reduce the allotment of Rs. 53,09,08,000/- for Industries by Rs. 100/-.

For slowing down the growth of the Public Sector in the State of A.P.

To reduce the allotment of Rs. 53,09,08,000/- for Industries by Rs. 100/-.

Future Sugar Factories in the State will be established only in the Private Sector.

To reduce the allotment of Rs. 53,09,08,000/- for Industries by Rs. 100/-.

For failing to channelise non-resident investment for Industrialisation in the State of A.P.

Sarvasri N. Yethiraja Rao and R. Janardhan:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 53,09,08,000/- for Industries by Rs. 100/-.

For allowing the degeneration of the Industrial Climate of the State by making the highest Industrial unrest State of the Country.

Dr. S. Venugopala Chary and Sri P. Sivareddy:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 53,09,08,000/- for Industries by Rs. 100/-.

For not making the State Public Sector earn reasonable profit, and thus putting an avoidable strain on the State's Economy.

To reduce the allotment of Rs. 53,09,08,000/- for Industries by Rs. 100/-.

For disinvesting in the Public Sector Undertakings of the State of A.P.

Sarvasri G. Appala Suryanarayana and P. Kanakasundaram:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 53,09,08,000/- for Industries by Rs. 100/-.

బోధన్‌లోగల నిజాంషుగర్ కర్మాగారము సామర్థ్యము పెంచుటకు చర్యలు గైకొనకుందులకు నిరసనగా.

Sarvasri R.S.D.P.A.N. Raju and B. Satyanarayanamurthy:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 53,09,08,000/- for Industries by Rs. 100/-.

మూతపడిన పరిశ్రమలను తిరిగి తెరిపించడానికి ప్రభుత్వం చర్యలు గ్నకొననందుకు నిరసనగా.

Sarvasri N. Raghuram and T. Penchalaiah:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 53,09,08,000/- for Industries by Rs. 100/-.

రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతవల్ల ప్రభుత్వరంగ పరిశ్రమలు నష్టాల ఊబిలో కూరుకు పోతున్నందుకు నిరసనగా.

Sri N.V. Krishnaiah:- Sir, we beg to move.

To reduce the allotment of Rs. 53,09,08,000/- for Industries by Rs. 100/-.

For failure to improve the Industries.

DEMAND No. XLII - MINES AND MINERALS Rs. 11.70,70,000

Sarvasri N. Raghava Reddy and P. Ramaiah:- Sir, we beg to move:

To reduce the allotment of Rs. 11,70,70,000/- for Mines- and Minerals by Rs. 100/-. Rs. 100/-

రాష్ట్రంలో ఖనిజ సంపద ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచు అవకాశం ఉన్నప్పటికీ, ఆత్మీయులకు, అనుచరులకు, ఇష్టులకు కేటాయించి ఆదాయాన్ని నష్టపరుచుచున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 11,70,70,000/- for Mines- and Minerals by Rs. 100/-.

ఇసుక వేలంపాటలను రద్దుచేస్తున్నామని చెప్పి తిరిగి వేలంపాటలను పెట్టి నిరుద్యోగుల కిస్తామని వాటిలో పూర్వంనుంచి పనిచేస్తున్న కార్మికులకిచ్చుటకు నిరాకరిస్తున్న ప్రభుత్వ విధానాలకు నిరసనగా.

Smt. Nagavali and Smt. T. Saraswathamma:- Sir, we beg to move:

To reduce the allotment of Rs. 11,70,70,000/- for Mines and Minerals by Rs. 100/-.

For not exploiting our natural resources like Coal etc. to the optimum level.

Sarvasri R.S.D.P.A.N. Raju and B. Satyanarayanamurthy:- Sir, we beg to move:

To reduce the allotment of Rs. 11,70,70,000/- for Mines and Minerals by Rs. 100/-.

ఖమ్మంజిల్లా కొత్తగూడెం వద్దగల రాగి గనులు మరలా త్రవ్వకాలు చేయించడంలో ప్రభుత్వం విఫలమైనందులకు నిరసనగా.

Sarvasri S. Venugopalachary and P. Sivareddy:- Sir, we beg to move:

To reduce the allotment of Rs. 11,70,70,000/- for Mines and Minerals by Rs. 100/-.

For ignoring safety causing mine mishaps in the State of A.P.

## లఘుచర్చ: తెలంగాణాలో అభివృద్ధికార్యక్రమాలపై చర్చ

Mr. Speaker:- Now short discussion on developmental activities in Telangana.

శ్రీ టి. పురుషోత్తంరావు:- తమరు సమయం యిచ్చినందులకు తమరికి ధన్యవాదాలు. కాలం పురోగమిస్తున్నది కాని జ్ఞాపకాలు తిరోగమించి మనసును కలత పరుస్తుంది. ఆ జ్ఞాపకాల కలత మాట్లాడిన ప్రతివక్తలోను కనిపిస్తున్నది. యిది సుదీర్ఘమైన చరిత్ర. యిది నాలుగు దశాబ్దాల చరిత్ర. 9వ తేదీన తెలంగాణా అభివృద్ధి అనే అంశంపై 10 మంది శాసనసభ్యులు మాట్లాడినారు. శ్రీ కె.జానారెడ్డి, శ్రీ వి.జగపతి రావు, శ్రీ సి. నర్సిరెడ్డి, శ్రీ టి.వెంకటేశ్వరరావు, శ్రీ ఎ.కోదండరెడ్డి, శ్రీ ఆర్.రవీంద్ర నాధ్‌రెడ్డి, శ్రీ డి. చినమల్లయ్య, శ్రీ యం. ఓంకార్, శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్, శ్రీ పి. ఇంద్రారెడ్డి మొత్తం 10 మంది గౌరవసభ్యులు మాట్లాడడం జరిగింది.

Mr. Speaker:- We have only one hour and 15 minutes time. I am giving only one hour and 15 minutes. ఒక గంట 15 నిముషాలు ఉంది.

శ్రీ టి. పురుషోత్తంరావు:- తమరు నాకు యిచ్చిన టైములోగానే పూర్తి చేస్తాను.

శ్రీ కె. సాయిరెడ్డి:- రేపు కూడా కంటిన్యూ చేయండి.

మిస్టర్ స్పీకర్:- రేపు వేరే అంశాలు ఉన్నవి...

శ్రీ కె. జానారెడ్డి (చలకుర్తి):- యిది నాలుగు గంటల చర్చ. వివిధ కారణాలవలన ఆగిపోయింది. సభ్యులందరూ చాలామంది దీనిమీద మాట్లాడాలని చాలా కుతూహలంగా ఉన్నారు.

Mr. Speaker:- I followed. Every one is responsible for the delay. Let us finish soon.

శ్రీ కె. జానారెడ్డి:- చర్చ నాలుగు గంటలు సాగాలి.

శ్రీ టి. పురుషోత్తంరావు:- తమరు యిచ్చిన వ్యవధిలోగానే పూర్తి చేస్తాను. 10 మంది గౌరవసభ్యులు మాట్లాడిన మాటలలో రెండే రెండు విషయాలు స్పష్టంగా కనపడుతున్నవి. క్రైసెస్ ఆఫ్ ఇంటిగ్రేషను, క్రైసెస్ ఆఫ్ డెవలప్‌మెంట్ ఆఫ్ తెలంగాణా, తెలంగాణా జన చైతన్యం సంక్షోభంలో పడిందని 10 మంది గౌరవసభ్యులు వ్యక్తపరిచిన వివరణలో ఉంది. తెలంగాణా లెజిస్లేటర్సు డెవలప్‌మెంటు ఫోరమ్ ప్రధానమంత్రికి, ముఖ్యమంత్రికి మెమోరాండములు యివ్వడం జరిగింది. అందులో అంకెలతో సహా వివరంగా యివ్వడం జరిగింది. ఎన్నో సార్లు శ్వేత పత్రాన్ని శాసనసభలో సమర్పించమని కోరడం జరిగింది. దీని విషయంలో సీరియస్‌గా తీసుకోకుండా సరియైన సమాచారం

యివ్వకుండా ఈ జిల్లాలపట్ల ఆషామాషీగా తీసుకున్నట్లు కనపడుతున్నది· తెలంగాణాకు ప్రతిపత్తి తగ్గించి – అవకాశం యివ్వకుండా ఉన్నట్లుగా కనపడుతున్నది· తెలంగాణా మీద చర్చ విషయంలో చూసినట్లయితే – రాయలసీమ అభివృద్ధి విషయంలో, సర్కారు జిల్లాల అభివృద్ధి విషయంలో కూడా చర్చకు అనుమతించడం చూసినట్లయితే యిది ఏదో పోటీ పెట్టినటువంటి విషయంగా కనపడుతున్నది· తెలంగాణాకు న్యాయంచేసే అవకాశం ఈ ప్రభుత్వం తీసుకుంటుందని ఎక్కడా కన్పించడంలేదు· యిదివరలో మాట్లాడిన గౌరవసభ్యులు గణాంక వివరాలు చాలా చెప్పారు· నేను యిక ఆ వివరాలలోకిపోను· ప్రభుత్వము యిచ్చినటువంటి స్టేటుమెంటును దృష్టిలో పెట్టుకుని కంపేరిటివ్‌గా చెప్పవలసిన అవసరం ఉంది· ప్రభుత్వం యిచ్చిన సమాచారం చూసినట్లయితే గణాంక వివరాలు చాలా చెప్పారు· యిందులో యిచ్చిన వివరాలలో రెండు విషయాలలో వివరాలు గురించి నేను చెబుతాను· దీని విషయంలో ప్రజలు ఏమనుకుంటారో, ఏవిధంగా అర్థము చేసుకుంటారో ఆలోచించవలసిన అవసరం ఉంది· వారు యిచ్చిన స్టేటుమెంటులో 14·68 లక్షల యకరాల భూమి ఇరిగేట్ అవుతున్నట్లు ఫిగరు యిచ్చినారు· యితరత్రా సేకరించి ప్రభుత్వం యిచ్చిన వివరాల సమాచారం ప్రకారం 14 లక్షల యక్కార్ల భూమి ఇరిగేట్ అయ్యే విషయంలో యస్·ఆర్·యస్·పి· స్టేజ్ 1, స్టేజ్ 2, యస్·ఆర్·పి·సి·, జూరాల, ఇచ్చంపల్లి ప్రాజెక్టు, భీమా ప్రాజెక్టు, ప్రాణహిత, యస్·ఆర్·యస్·పి· ఫ్లడ్ ఫ్లో ఛానల్సు ద్వారా 14 లక్షల యక్కార్ల భూమి ఇరిగేట్ అవుతున్నదని సేకరించి యిచ్చినటువంటి సమాచారం; అని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను· తెలంగాణాకు సంబంధించి పవరు విషయంలో –
12·20 53·7 పర్సంటు పవరు కంజంప్షన్ అవుతున్నదని చెబుతున్నారు· దీంట్లో 36·5 పర్సంటు
మ· కన్నా ఎక్కువ కంజంప్షన్‌లేదు అనే విషయాలు మీ దృష్టికి తీసుకువస్తున్నాను· అది కూడ హైదరాబాదు సిటీ కలుపుకుంటే ఈ విధమైనటువంటి గణాంక వివరాలద్వారా, స్టాటిస్టిక్సు ద్వారా, ఈ రోజు ఇచ్చి చర్చించమంటే నాకు ఒకటి జ్ఞాపకం వస్తున్నది· గోదావరి నది ప్రక్కకు పోయి దాని స్టాటిస్టిక్సు తీసి బాబూ ఇది ఎవరేజ్ 3 అడుగులు హైట్ ఉన్నది, మూడు అడుగులు లోతు ఉన్నది దీంట్లోకెళ్లి నడిచి పోమంటే నా వంటివాడు తెలవనివాడు అందులోకి పోతే నడిచి పోయేవరకు మధ్యలో మునిగి చచ్చిపోయేటట్లు ఈ స్టాటిస్టిక్సు వివరాలు ఉన్నాయి· మరి ఈ విధమైనటువంటి స్టాటిస్టిక్సు వివరాలద్వారా ఎట్లా సమస్య పరిష్కారం అవుతుంది అనేటటువంటి విషయం మనం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది· అంతేకాదు అధ్యక్షా, తెలంగాణా ఏర్పాటుచేసే సందర్భంలో ఆనాడు రాజకీయమైనటువంటి పరిస్థితులను మనం అర్థం చేసుకున్నప్పుడు – అధ్యక్షా, ఈ విషయానికి వచ్చేప్పుడు మూడు మలుపులను చూడాలి ఒకటి 1956 పూర్వాపరము; 1969, ఇప్పుడు 1992లో ఉన్నటువంటి పరిస్థితి, 1956కి పూర్వం· తెలంగాణాను ఆంధ్రలో విలీనం చేయకముందు ఇక్కడ ఉన్నటువంటి పరిస్థితి ఏమిటి? ప్రజాభిప్రాయం ఏమిటి దీంట్లో ఫజుల్ అలీ కమీషన్ దగ్గర నుంచి అప్పుడు ఉన్నటువంటి నెహ్రూగారివరకు చెప్పినటువంటి మాటలు ఏమిటంటే నేను సేకరించినటువంటి సమాచారం ద్వారా, 1953లో కర్నూలులో ప్రెస్ కాన్ఫరెన్సులో జవహర్‌లాల్ నెహ్రూ అన్నటువంటి మాటలు మీ దృష్టికి తీసుకువస్తున్నాను· విశాలాంధ్ర నినాదం వెనుక దురాక్రమణ ఉద్దేశం సామ్రాజ్య తత్వం ఇమిడి ఉందని 1953లో కర్నూలులో జవహర్‌లాల్ నెహ్రూ ప్రెస్ కాన్ఫరెన్సులో అన్నటువంటి మాట మీ దృష్టికి తీసుకువస్తున్నాను· అంతేకాదు ఇది 1956 మార్చి 5న నిజామాబాదులో జవహర్‌లాల్ నెహ్రూ అన్నటువంటి మాట· తెలంగాణా ఆంధ్రప్రాంతాలు కలిసి ఉంటే పొంతన

కుదరకపోతే ఆలుమగలు విడాకులు పుచ్చుకున్నట్లే కొంతకాలము తరువాత రెండు ప్రాంతాలు విడిపోవచ్చు. ఇది 1973లో చంద్ర రాజేశ్వరరావుగారు తెలంగాణా ప్రాంతీయ కమిటీ తెలంగాణా ప్రజలకు ఇచ్చిన రక్షణలు రద్దు చేయాలి అంటూ సమైక్య రాష్ట్రాన్ని నిలబెట్టడం అనేది పరస్పర వ్యతిరేకమైనవి. పుచ్చలపల్లి సుందరయ్యగారు ఇదే 1973లోనే ఇక్కడ రాష్ట్రప్రభుత్వం ఉద్యోగాలలో అన్ని స్థాయిలలోను గెజిటెడ్ అండ్ నాన్ గెజిటెడ్ స్థాయిలలో తెలంగాణా ప్రాంతాలకు 2:1 నిష్పత్తి ఉండేట్లు హామీ కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం శాసనం చేయాలి అన్నారు. అట్లనే నేను 1969లో ఇంటిగ్రేషన్‌పైన చర్చ జరిగింది, ఈ అసెంబ్లీలో. అప్పుడు నేను శాసనసభ్యుడుగా ఉన్నాను. ఆ రోజు వావిలాల గోపాలకృష్ణయ్యగారు అన్నటువంటి మాటలు మీ దృష్టికి తీసుకువస్తున్నాను. పొట్టి శ్రీరాములుగారు చనిపోయి ఆంధ్రరాష్ట్రము వచ్చింది కదా అనుకున్నాము, విశాలాంధ్ర వచ్చింది కదా అనుకున్నాము, 12 సంవత్సరాల తరువాత బ్రహ్మానందరెడ్డిగారు నాయకత్వం క్రింద బ్రహ్మానందం అనుభవించడానికి బదులు విషాధాన్ని అనుభవించవలసిన దురవస్థ వచ్చింది అని ఏడుస్తూ ఆరు నెలల క్రిందట ఎందుకు చచ్చిపోలేదా అని బాధ పడుతున్నాము అని చెప్పారు. ఆయనే ఉపన్యాసం ముగింపులో ఇంకొక మాట అన్నారు. ఇంటిగ్రేషన్ ఎక్కడ వచ్చింది? ఎక్కడ వచ్చింది అంటే పై అంతస్తులలో ఉండే భాగస్వాములు ముగ్గురు దేశాన్ని పంచుకోడానికి ఎట్లా వీలు ఉంటుంది అని దానిలో సమైక్యత వచ్చింది, క్రింద కూలీజనం ఉన్నారు. పోలీసురాజ్యం విచ్చలవిడి అయిపోతున్నది. ఎవరికి చెప్పు కుంటాము ఈ బాధ అంతా? ఇంటిగ్రేషన్ ఎక్కడ వచ్చింది? లంచగొండితనంలో పూర్తిగా ఇంటిగ్రేషన్ వచ్చింది. పోలీసువాళ్లు తన్నుతున్నారు. లా అండ్ ఆర్డరు ఫెయిల్ అయింది. మనుషులను చూస్తే గౌరవము లేదు. మంత్రివర్గాన్ని చూస్తే అంతకన్న గౌరవంలేదు. దేశభక్తిలేదు, దేశ భాషపైన విశ్వాసము లేదు. ఇవి 1969లో జరిగినటువంటి చర్చలు, 7, 8 మార్చి నెలలో జరిగినటువంటి – failure of Government in achieving emotional integration for the State. అనేటటువంటి అంశంపై మూడు రోజులు జరిగినటువంటి చర్చలలో వావిలాల గోపాలకృష్ణయ్య అన్నటువంటి మాటలు మీ దృష్టికి తెస్తున్నాను, ఇది కేవలం 12 సంవత్సరాలలో విశాలాంధ్ర విషాదాంధ్రగా ఎందుకు మారింది అని ఆయన ఏడుస్తూ ఇక్కడ చెప్పినటువంటి మాటలను మరొకసారి జ్ఞాపకము చేసుకోండి, 24 సంవత్సరాల తరువాత మళ్లీ ఇప్పుడు ఎక్కడ ఉన్నాము అన్న విషయాన్ని మళ్లీ ఒకసారి జ్ఞాపకము చేసుకుంటే, మరి 24 సంవత్సరాల తరువాత మళ్లీ ఇప్పుడు ఎక్కడ ఉన్నాము అనే విషయాన్ని మళ్లీ ఒకసారి ఆలోచించవలసిన కర్మ ఇది. అంతేకాదు ఆరోజు శాసనసభ్యుడు తరిమెల నాగిరెడ్డిగారు, మాట్లాడినటువంటి మాటలను కూడ మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ పరిస్థితులకు ప్రధానకారణం రీజనల్ డిస్‌పారిటీస్ అనండి, లేకపోతే క్లాస్ డిస్‌పారిటీస్ అనండి లేకపోతే ప్రొవిన్షియల్ డిస్‌పారిటీస్ అనండి ఏదైనా సరే ప్రభుత్వం అనుసరిస్తూ వచ్చిన ఆర్థిక రాజకీయ ప్రణాళికలు పర్యవసానం అని మనం అర్థం చేసుకోవలసి ఉన్నది. ఈ ప్రణాళికల పర్యవసానంవల్ల వచ్చిన వాటిని తొలగించాలి అంటే మొత్తం మొత్తంగా ప్రభుత్వం తన పరిపాలనా విధానాన్ని, ప్రణాళికా విధానాన్ని మార్చుకుంటే తప్ప తాత్కాలికమైన ఏ కొద్ది మార్పులు చేసినా ఈ సమస్యలను పరిష్క రించలేము. పరిష్కరించకోగలుగుతాము అని నేను అనుకోను. నరసింహారావుగారు చెప్పారు. lobbying is the most important factor in democracy. అది ఆయన చెబుతూ ఆ సందర్భంగా అప్పుడున్నటువంటి నరసింహారావుగారు ఇక్కడ ఒక మాట కోట్

చేస్తూ ఆయన మరొకమాట చెబుతున్నాడు. అవును ఈ డిమోక్రసీలో లాబీయింగు ఇంపార్టెంటు ఫ్యాక్టరే. నోరు ఉన్న వాడే, డబ్బు ఉన్నవాడే పలుకుబడి ఉన్నవాడే లాబీ చేయగలగుతాడు తప్ప అవి లేనివాడు లాబీయింగు చేయలేడు. నన్ను అడిగితే that is one of the symptoms of democracy in which we are existing today. ఇది లాబి డెమోక్రసి తప్ప, ఉన్నవాడి డెమోక్రసీ తప్ప ఇది ప్రజలయొక్క సమస్యలను క్షుణ్ణంగా అర్థము చేసుకుని పరిశీలించి సమస్యలను పరిపూర్తి చేసే డెమోక్రసీ మాత్రముకాదు. ఆ కారణంచేతనే మళ్లీ ఈ ఒక్క సమస్య ఏమిటి? దేశం మొత్తం మీద రానురాను ఈ సమస్యలు పెరిగిపోతున్నాయితప్ప ఈ సమస్యలవల్ల ఏదో ఒక రూపములో కోపోద్రిక్తులము అయిన ప్రజలు నేడు కాకపోయినా రేపు బజారులో పడక తప్పదు. దానిని ఆటంకపరచగల వారిని ఎదుర్కోగల శక్తి సోమత, ఆర్థిక సోమత అనండి, రాజకీయ సోమత అనండి, అధికార సోమత అనండి ఈ ప్రభుత్వాలకు ఉన్నదా అని ఆలోచించుకోవలసిన అవసరం ఉంది అనే రోజులలో ఈ రోజు మనం ఉన్నాము, భవిష్యత్తులో కూడ ఈ రోజులను ఎదుర్కొవలసి ఉన్నది దీనికి అని హెచ్చరిక కూడ ఈ ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను అని తరిమల నాగిరెడ్డిగారు 69లో ఆయన ఆనాడు చర్చలలో చెప్పినటువంటి మాట మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇప్పుడు ఈ రెండు మాటలే కాక భార్గవ కమిటీ రిపోర్టులో చెప్పినటువంటి మాట కూడ మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ సందర్భంగా ఈ భార్గవ 69లో చెప్పిన దానికన్న మొదలు నేను 1956లోనే ఫజుల్ ఆలీ చెప్పినటువంటి ఒకమాట కూడ మీ దృష్టికి తీసుకురావలసినటువంటి అక్కర ఉన్నది. ఫజుల్ ఆలీ కమీషన్ రిపోర్టు పేజి నెం. 955లో "The real feeling of the people of Telangana is that if they join Andhras, they will be unequally placed in relation to the people of Andhra and in the partnership, the major partner will be deriving of the advantages immediately while the Telangana itself may be converted into a single colony of enterprising people." కాబట్టి 1956లో సంశయాల మధ్య ప్రారంభం అయి, అనుమానాల మధ్య ప్రారంభం అయి, అవిశ్వాసాలమధ్య ప్రారంభం అయి ప్రజలయొక్క ఆలోచన భావన ఒక ప్రక్క రాజకీయ పార్టీలు అన్ని పార్టీలు వారియొక్క సిద్ధాంతపరమైన విశ్వాసాన్ని ఆనాడు ఆ పార్టీలు పెరిగిన రీతి అనండి నాడు వాళ్లలో వచ్చిన భావన అనండి పార్టీలకు ఆ ప్రజలకు ఆనాడు ఒక విధమైన వ్యత్యాసం ప్రారంభం అయింది. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా తెలంగాణాని ఆంధ్రలో కలిపినటువంటి పరిస్థితి ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. అదే విధంగా ఆనాడు నుంచి పార్టీలు ఇప్పటివరకు కూడ మరొక మలుపు 1969లో చూసినా, ఇప్పుడు చూసినా పార్టీలు ప్రజలకు దూరముగా ఉన్నవి. వాళ్లు గత వాసనలయొక్క గత తత్వాలయొక్క గత విలువలయొక్క గత భావనలుకు ఆ భావనలో ఉన్నటువంటి గొప్ప విశ్వాసాల నీడవల్లనే సంసారాలు రాజకీయపార్టీలు చెస్తున్నాయిగాని వారు ఆ భావనలు ఆ గొప్పకి నిజంగా ప్రజలయొక్క ఆలోచనలతో ప్రజలయొక్క భావనలతో ప్రజలయొక్క జనజీవన స్రవంతిలో ఈనాడు రాజకీయ పార్టీలు చూడలేకపోతున్నవి, రాజకీయ పార్టీలు కాలదోషము పట్టినటువంటి పరిస్థితులలో ఈనాడు మరొకసారి మేమందరము కూడ ప్రశ్నవేసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు ఈ సందర్భంగా భార్గవ చెప్పినటువంటి ఒక విషయం కూడ నేను తమ దృష్టికి

తీసుకువస్తున్నాను. 1969లో మన యొక్క సర్ప్లస్ గుర్తించడానికి జస్టిస్ భార్గవగారిని వేస్తే ఆయన ఒకమాట చెప్పారు. "The real object of the Agreement is to be achieved. It will be desirable to compile the data, which would show the region-wise per capita income, etc., so that appropriate instances would be readily available, which would enable proper assessment of the stage of development of two regions and progress made in more backward region. Then, it would be better for the Government to adopt an aggregate measure to adopt and achieve the spirit of Gentlemen's Agreement." ఈ బేక్‌గ్రౌండ్‌లో మనము ఒకసారి ఆలోచించినప్పుడు ఇప్పుడు మనము ఎక్కడ ఉన్నాము అసలు ఆంధ్రప్రదేశ్‌యొక్క చిత్రపటం ఎక్కడ ఉంది ఇప్పుడు. మనము అందరం అడుగుతున్నాము ఇంటిగ్రేషన్ లేదా డెవలప్‌మెంట్. నేను అంకెలలోకి పోవడంలేదు. ఆ అంకెల విషయములో జగపతిరావుగారు, జానారెడ్డిగారు, మిగతా సభ్యులందరూ అడిగినారు. ముఖ్యమంత్రిగారితో ఈ క్లారిఫికేషన్స్ అడుగుతున్నారు. ఈ క్లారిఫికేషన్స్ ఏమేమి ఉన్నాయో కూర్చొని మాట్లాడమంటున్నాను. నేను ముఖ్యమంత్రిగారిని కూడా కోరుతున్నాను. వీరందరిని మాట్లాడమనండి. నేను ఆ అంకెలలోకి పోవడంలేదు. కాని ఈ రోజు ఆంధ్రరాష్ట్రం ఎక్కడ ఉన్నది? అసలు దానియొక్క రాజకీయ, ఆర్థిక, సాంఘిక పరిస్థితులను జోడించకుండా కేవలం మనం గణాంక లెక్కలు చూపెట్టి ఈ అభివృద్ధిని ఎప్పుడూ శాసనసభలో చర్చించి పోతే దీని పరిష్కారం జరుగుతుందా? ఈవేళ మీకు తెలుసు ఆంధ్రప్రదేశ్ మూడు ప్రాంతాలుగా ఉన్నది – తెలంగాణా, సర్కార్స్, రాయలసీమ. ఈవేళ తెలంగాణాలో సాయుధ పోరాటం తొమ్మిది జిల్లాలలో ఉన్నది. ఈ సాయుధ పోరాటంతోపాటు ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా స్తంభించి ఉన్నది. ప్రభుత్వ యంత్రాంగము నడవడంలేదు. సర్కార్స్‌లో ఈవేళ కుల యుద్ధం జరుగుతున్నది. కుల యుద్ధములో సర్కార్స్ పూర్తిగా మునిగి ఉన్నది. ఇది నేను అంటే ఒకవేళ బహుశా కొందరికి కోపం రావచ్చు. ఈనాడు సర్కార్స్‌లో జరుగుతున్న కుల యుద్ధములో ఈ రాజకీయ సంస్కృతులు, ఈ పార్టీలు కాదు. చివరకు అక్కడ ఉన్నటువంటి ఒత్తిడి ఎక్కడ వచ్చింది అంటే నాకు నా కులం ప్రధానం, ఈ రాజకీయ పార్టీకన్నా, అధికారం కన్నా నా కుల సమావేశాలకే పోతాను. నేను ఆ సమావేశములో పాల్గొనవలసిన అవసరం ఉన్నదన్న దుస్థితిలో మనము పత్రికలలో వార్తలు చూస్తూ ఉంటే ఇది ఏ విధంగా సంస్కృతిలో సమగ్రంగా ఇంటిగ్రేషన్ జరుగుతుందని నేను చెపుతున్నాను. ఈవేళ రాయలసీమలో, నిన్న ఒక మిత్రుడు నేను పేరు చెప్పను కాని ఈ శాసనసభలోనే మాట్లాడుకొనే సందర్భముగా అది లయిటర్ వెయిన్‌లోకావచ్చు, హాస్యాస్పదముగా మాట్లాడవచ్చు, ఈవేళ ఇక్కడ ఉన్నటువంటి తెలంగాణాలో పాలమూరు లేబర్‌లాంటి శ్రమశక్తి మీది, ఇది రాయలసీమ బాంబుల రాజ్యం, సర్కార్స్...... 12.30 మ.

(ఇంటరప్షన్స్)

ఎందుకు సార్, నేను అబద్ధం ఏమీ చెప్పలేదు. నేను మిమ్మలను అనడంలేదు, ఎవరినీ అనడంలేదు. అందుకనే నేను పేరు చెప్పలేదు. కాబట్టి ఈవేళ, నాగిరెడ్డిగారు అప్పుడు చెప్పినటువంటి లాటిన్ పాలిటిక్స్‌లో ఈవేళ ఈ ప్రాంతములో వస్తున్నటువంటి డిజిన్‌గ్రేషన్

వెనుక [illegible] [illegible] విధంగా రాయలసీమలో కావచ్చు, ఆంధ్రలో మరొక [illegible] కావచ్చు నేను ఎవరినీ అనడానికి అనడంలేదు. నేను పేర్లు కూడా చెప్పడం లేదు. This is the transformation. ఇది ఒక పరిణామం. మీరు ఎందుకు అంత ఆగ్రహంగా చూస్తున్నారు నా దిక్కు ఒక ప్రమాణములో ఈ రాజకీయాలను సరి చేయకుండా, ఈ వేళ వచ్చిన పరిస్థితులను సరిచేయకుండా, ఈ సాంఘిక పరిస్థితులను సరిచేయకుండా [illegible] ప్రణాళిక విధానం జన జీవనానికి అందే విధముగా తీసుకోకపోతే ఈ సమస్యలను మనము ఎట్లా పరిష్కరిస్తామని నేను అడుగుతున్నాను. అందుకే ఈరోజు ఈ సమస్యలు మాట్లాడేటప్పుడు మనము ఈ ఇంటిగ్రేషన్ మరియు డెవలప్‌మెంటును, రెండింటిని [illegible] నిన్నకాక మొన్ననే ఆదివారంనాడు ఒక గ్రూప్ డిస్కషన్ మా వరంగల్లులో నా కానిస్ట్యుయన్సీలో చేశారు. నా కానిస్టిట్యుయన్సీలో చేసినప్పుడు కాలేజీ పిల్లలు వచ్చారు, ఇంటలెక్చువల్స్ మీటింగు అయితేకాదు, హైస్కూలు పిల్లలు వచ్చారు, రైతాంగము నుంచి వచ్చారు, ఇంకా అక్కడ ఉన్నటువంటి కార్మికులు వచ్చారు. ఒకచోట కూర్చొని ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటలవరకు ఈ ఇంటిగ్రేషన్‌మీద, డెవలప్‌మెంట్‌మీద డిస్కస్ చేశారు. నేను చూస్తూ కూర్చున్నాను వారియొక్క చర్చల సరళి ఏమిటని ఈవేళ హైస్కూలులో చదివే పిల్లలు ఒకమాట చెప్పారు. అయ్యా, ఏమిటి అంటే కనీసం [illegible] సరిగా లేకుండా, ఎగ్జిక్యూటివ్ సరిగాలేకుండా, ఈరోజు ఉన్నటువంటి జుడీషియరీ సరిగాలేకుండా ఉన్నటువంటి ఈ ప్రెస్ మధ్య ముఖ్యంగా ఈనాడు ఏ సమాజానికి [illegible] లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జుడీషియరీ, ప్రెస్ ఈ ఫోర్ ఎస్టేట్స్‌ని ఫోర్ ఎస్టేట్స్ [illegible], ఈ ఫోర్ ఎస్టేట్స్‌లో పునాది శక్తి లేకుండా, సమగ్రతలేకుండా ఈ సమస్యలు పరిష్కరించడానికి ఎట్లా అని వారు అడిగారు. ఆ చర్చలలోనే వారు అంటున్నారు, [illegible] నేను కేవలం డ్రైవర్టు చేయడానికి కాదు సీరియస్‌గా ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడ [illegible] మాత్రమే మాట్లాడుతున్నాను. ఈవేళ పార్లమెంటులో కావచ్చు, ఇక్కడ కావచ్చు, మన చర్చలు చూసి ఒక పిల్లవాడు 20 సంవత్సరాల పిల్లవాడు బహుశా గ్రాడ్యుయేషన్‌లో ఉన్నట్లు ఉన్నాడు. సార్ పార్లమెంటు గేమ్ ఆడుతున్నామని పిల్లలు అంటున్నారు అంటున్నాడు. ఈవేళ ఇంకా మీరు టి.వి. పెట్టమంటున్నారు. లెజిస్లేచర్‌లో టి.వి. పెడితే ఇంక ఏమంటారో నాకు తెలియదు. ఈ విధంగా ఈ శాసనసభలో, ఈ లెజిస్లేచర్‌లో మొదటి క్రయిసిస్‌ను మనము పరిష్కరించడానికి ఈ లెజిస్లేచర్‌లో ఉన్నటువంటి ఈ విషయాలను వాస్తవంగా మాట్లాడడానికి మనము దీనిని ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుకోకపోతే దీనిని ఏవిధంగా లెజిస్లేచర్‌లో పెరఫారమెన్స్ ఇంప్రూవ్ చేయకుండా, జుడీషియరీ పెరఫారమెన్స్ ఇంప్రూవ్ చేయకుండా మనము క్రిందికి పోతాము అని నేను అడిగే సందర్భముగా ఇక్కడ ఒకమాట చెపుతున్నాను. నేను అక్కడ కూడా చదివి వినిపించాను. జులై 1916లో – ఇది ఎందుకంటె మనము ప్రతిదానికి కూడా మదర్ పార్లమెంటు ఇంగ్లండును కోట్ చేస్తాము. అకిన్సన్ ఒకమాట చెప్పారు. He reported to have said in a message to his Constituency people.... "I am ashamed of Parliament. I apologise to the Constituency and the country. They have elected me to do a serious job but not to do a part of idiotic circus." 1960లో ఇద్దె ప్రెస్ అండ్ పార్లమెంటు ప్రివిలేజ్‌లో వారు కోట్ చేసినటువంటి మాట చెపుతున్నాను 1966లో అసలు ఈ ప్రజాసామ్య వ్యవస్థ, పార్లమెంటు వ్యవస్థలో ఈరోజు ఏ గమనములో ఉన్నాయని చెప్పి బ్రిటిష్ పార్లమెంటులో 1966లో

ఈ మాట మాట్లాడితే ఈవేళ ఇక్కడ మనము అయినదానికి కానిదానికి ప్రివిలేజ్‌లమీద చర్చించేటటువంటి చర్చలు జరుగుతూ ఉంటే ఇక్కడ శాసనసభలో జరిగే పరిస్థితులు చూస్తూ ఉంటే ఇవన్నీ ఇంటిగ్రేషన్‌లో భాగం కాదా అని నేను అడుగుతున్నాను. ఇంకొక పిల్లవాడు చెప్పాడు. సార్, మీరు, ఇవన్నీ సిద్ధాంతపరమైన మాటలు చెప్తున్నారు, ఈ ప్రెస్, జుడీషియరీ, ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచర్ ఇవన్నీ చెపుతున్నారు కానీ ఫిఫ్త్ ఎస్టేట్ మాట లేదే అని అడుగుతున్నారు అసలు ఫిఫ్త్ ఎస్టేట్ అంటే ఏమిటి అనేది వాడే చెప్పాడు. ఫిఫ్త్ ఎస్టేట్ అంటే మాఫియా గ్యాంగులు ఈ మాఫియా గ్యాంగులు – మీరు శాసనసభ్యులు అయినప్పుడు రాజ్యాంగానికి ప్రమాణము చేస్తే మీరు ఇక్కడ కుర్చీలో కూర్చోనిస్తున్నారు మంత్రి అయితే రాజ్యాంగానికి ప్రమాణం చేస్తే మీరు కుర్చీలో కూర్చోనిస్తున్నారు. ఈ విధంగా నన్ను అడిగితే ఈ రాజ్యాంగము సమగ్రంగా మార్చవలసిన అవసరం ఉందని అభిప్రాయపడే వారిలో నేను ఒకడిని. మన ఈ రాజ్యాంగము మారేంతవరకు రాజ్యాంగానికి బద్ధంగా ఉండవలసిన అవసరం ఉందనుకొనే వాడిని. కానీ ఈ పరిస్థితులలో ఈ క్రియిసిస్‌లో ఉన్నటువంటి పరిస్థితులలో ఫిఫ్త్ ఎస్టేట్, మరి ఈ మాఫియా పరిస్థితిని చర్చించకుండా, దానిని కంట్రోలు చేయకుండా ఏ విధంగా ఆలోచిస్తామని నేను అడుగుతున్నాను. నిజంగా ఈవేళ తెలంగాణాలో సాయుధ పోరాటం, నక్సలైట్స్ వచ్చారు. దీనికి పూర్వపు పరిస్థితి ఏమిటని నేను అడుగుతున్నాను. అధ్యక్షా, తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. దీనికి పూర్వం సారా రాజులు పేరలల్ గవర్నమెంటును తెలంగాణాలో నడిపేవారా లేదా మీరు చెప్పండి. అది వరంగల్ కావచ్చు, కరీంనగర్ కావచ్చు, అదిలాబాదు కావచ్చు.... Excise Contractors' power is transferred to politics. ఈనాడు సినిమా పవర్ పాలిటిక్స్‌లోకి ట్రాన్స్‌ఫర్ అయి, ఎక్సయిజ్ కంట్రాక్టర్స్ పవర్ పాలిటిక్స్‌లోకి ట్రాన్స్‌ఫర్ అయి, కంట్రాక్టర్స్ పవర్ పాలిటిక్స్‌లోకి ట్రాన్స్‌ఫర్ అయి ఈ విషయాలలో పూర్తిగా రాజకీయమైనటువంటి సిద్ధాంతము లేనటువంటి పరిస్థితులలో ఈ చర్చలు వచ్చినప్పుడు మరి దీనిని ఈ విధంగా చేస్తాము అనే పరిస్థితి వచ్చినప్పుడు ఈవేళ మామూలు పిల్లలు చెప్పినటువంటి చర్చలలో ఆ సర్వం సహజ అయినా కాని మన దగ్గర లేకపోతే ఎట్లాగ అని నేను అడుగుతున్నాను. ఆ పిల్లలు ఉదయం గంటల నుంచి సాయంత్రం 5 గంటలవరకు జరిగిన సమావేశములో వారు చెప్పినారు. పి.వి. చెప్పినారు అయ్యా అంటే మీరందరు 1956కి పూర్వం – నేను కాలేజీలో చదివినప్పుడు ఇక్కడ రెడ్డి హాస్టల్‌లో ఉన్నాను. ఒక వాతావరణం – ఇక్కడ ఉన్న బోడేపూడి వెంకటేశ్వర రావుగారు సీనియర్ లీడర్స్ అంతా ఉన్నారు. కాలేజీలో మేము చదువుకున్నప్పుడు ఆంధ్ర అభ్యుదయోత్సవాలు, ఆంధ్ర వాతావరణం, విశ్వనాథ సత్యనారాయణగారు కావచ్చు, మరో కవి కావచ్చు, ఆనాడు ఉన్నటువంటి వాతావరణం ఒక చదువుకొనే పిల్లవాడికి విశాలాంధ్ర అనేటటువంటి భావన ఆంధ్రప్రదేశ్ రాక పూర్వం వచ్చినటువంటి వాతావరణం, కల్చరల్ వాతావరణం, ఇవన్నీ ఈనాడు ఎక్కడికి పోయినవి అని ఆలోచించుకోండి, అది లేదా? దీనికి కారణాలు ఏమిటి? మరి ఆ విధంగా ఇంటిగ్రేషన్ కావాలంటే – పి.వి. నరసింహారావుగారు చెపుతున్నారు కాన్‌సెన్సస్, కాన్‌సెన్సస్, కాన్‌సెన్సస్ అని. కనీసం ఈ 30 సంవత్సరాలలో కాంట్రాక్ట్స్ ప్రోగ్రాము కాని లేదు కాన్‌సెన్సస్ కానీ, కోపరేషన్‌కానీ, లేదా ఏజ్ ఎ కమ్యూనిటీ ఒక ఆలోచన చేయడానికి ఈ ప్రభుత్వం ఏమైనా ఆలోచించిందా? 1968కి రాకపూర్వం ఒకసారి ఆలోచిస్తే ఈ తెలంగాణా ప్రాంతము ఆంధ్రప్రాంతానికి వలస ప్రాంతం అవుతుందనే మాట వారు చెప్పినప్పుడు కనీసం ఈ విధమైనటువంటి ప్రమాదం

రాబోతున్నదని – మాకు వేణుగోపాల్‌గారు కాని, మాధవరావుగారు కాని కలక్టర్స్‌గా ఉండిరి· మేము అప్పుడు తెలంగాణా ప్రాంతములో ఉన్నప్పుడు చెప్పాము· ఒక సందర్భంలో ఒక డి·ఎస్·ఓ· వరంగల్‌లో ఉంటే ఆ డి·ఎస్ ఓ· ద్వారా – తెలంగాణాలోవున్న 38
12·40 మ· రైస్‌మిల్స్ బందయి కేవలం రెండు ఆంధ్ర రైస్‌మిల్స్ మాత్రం నడిచిన పరిస్థితి ఉంటే, దానిగురించి శాసనసభలో, ఇంటా, బయటా చర్చ జరిగినప్పుడు ఇక్కడి రైతాంగం ఈ ప్రాంతం వలసప్రాంతమైతే ఇక మేము బ్రతకలేము అని అనడం ఆనాటి అధికారులుగాని, నాయకులుగాని, యంత్రాంగంగాని చూడలేదా అని అడుగుతున్నాను· ఆవిధంగా ప్రజలలో ఉప్పెనలాంటి ఉద్యమంవస్తే, ఆ ఉద్యమంలో 350 మంది అమరవీరులైతే, ఇప్పటికికూడా అటువైపుగాని, ఇటువైపుగాని కూర్చున్న నాయకులు ఏదో నలుగురివల్ల ఉద్యమం వచ్చిందని అంటే ఎట్లాఅని అడుగుతున్నాను· అది ఒక ప్రజా ఉద్యమం· ఈనాడు పంజాబ్‌లోగాని, అస్సాంలోగాని ప్రజల ఆగ్రహం పెల్లుబికి ఉద్యమాలు నడుస్తున్నాయి· అలాగే ఆనాడు ఇక్కడ కూడా ప్రజల ఆగ్రహం పెల్లుబికి మీరు ఎట్లా అంటే అట్లా ఊరుకోం, మా జీవితాలకొరకు మేం పోరాడతాం అని ప్రజలు ఉద్యమిస్తే అది ప్రజా ఉద్యమం కాదంటే ఎట్లా? జానారెడ్డిగారు చెప్పినట్లు ఆనాడు—19వ ఎకార్డ్ జరిగింది· అయితే 19వ ఎకార్డ్‌లో చేసిన సంతకాల సిరా తడి ఆరిపోకముందే అన్యాయం జరిగితే తెలంగాణా [illegible] సమితి ఉద్భవించింది· తెలంగాణా ప్రజా సమితి ఉద్భవించి 3 నెలలు, 6 నె[illegible], ఏడాది, రెండేళ్లు పిల్లలు జైలుకుపోగా, స్కూళ్లను కూడా జైళ్లుగా మా[illegible]గా లక్షలాదిమంది విద్యార్థులు ఉద్యమించారు· ఆనాడు జైళ్లలోకి ఒక [illegible]వాహంలా పరిగెత్తుకొనిపోతే ఇది ప్రజల ఉద్యమంకాదంటే ఇంకేది ప్రజల ఉద్యమం అని అడుగుతున్నాను· అలాంటి చారిత్రిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులలో, మాకు ఆత్మగౌరవం కూడాలేదు, మేము బలహీనులము అన్న భావనకలిగే పరిస్థితులలో, తెలంగాణాను కోస్తా ఆంధ్ర లాబీ రాజకీయాలకు ఒప్పజెపితే, ఆ లాబీల పరిస్థితులు ఈనాటికీ ఉన్నాయి మేము పదేపదే అడిగితే తెలంగాణా ముఖ్యమంత్రి రాలేదా అని అనవచ్చు· కాని ముఖ్యమంత్రులు ఎలా ఉంటారు? ఆ లాబీలలోని ఎక్సయిజ్ కాంట్రాక్టర్లు, కాంట్రాక్టర్ కింగ్స్ డబ్బుతో రాజకీయాలు నడుపుతామనేవారిపై ఆధారపడవలసి వుండాలి· మీ దయాదాక్షిణ్యాలపై ఆదారపడేకదయ్యా మావాళ్లు శాసనసభ్యులు అయ్యేది, మాకు అంతో ఇంతో ఆశఉండి మంత్రులం కావాలనుకొంటే వారి దయాదాక్షిణ్యాలులేనిదే మేము ఇక్కడ కూర్చునే అధికారం ఎక్కడుందని అడుగుతున్నాను· అందువల్ల ఈ పరిస్థితిలో దీనిని పరిష్కరించేందుకు మీరు ఆలోచించే పద్ధతి ఏమిటో స్పష్టంగా చెప్పాలని అడుగుతున్నాను· ప్రతిపక్ష నాయకులుగానీ, మీరుగానీ అనుకోవచ్చు ఒకే భాష, ఒకే సిద్ధాంతాలు మనను బంధిస్తాయని ఈరోజుకూ అనుకోవచ్చు· కాని ఆ సిద్ధాంతాలు 70 సంవత్సరాల చరిత్రకలిగిన రష్యాను బంధించలేదే? రష్యా ముక్కలు ముక్కలైందే· ఇది మీ కళ్లముందే కనిపిస్తున్నదేకదా! కేవలం మతోన్మాదంతో పాకిస్తాన్‌గా ఉన్నది రెండు ముక్కలు కావడం మన కళ్లముందే కనిపిస్తున్నదికదా! ఈనాడు కేవలం ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేషన్ అని మీముందు ఒట్టుపెట్టుకొని దానికి వ్యతిరేకంగా మాట్లాడడంలేదు, కేవలం నేను వాస్తవాలనుగురించి మాట్లాడుతున్నాను· వాస్తవాలనుగురించి మాట్లాడేటప్పుడు ఈనాడు ఉన్న పరిస్థితులను క్షుణ్ణంగా ఆలోచించకపోతే ఈ సమస్యను ఎట్లా పరిష్కారం చేయగలమని అడుగుతున్నాను· అందువల్ల ఈ సమస్యను పరిష్కరించడానికి ముందు హృదయం కావాలి· మన ఇంటలెక్చువల్ టాక్టిక్స్ పనికిరాదు, గత విశ్వాసంయొక్క

హాంగోవర్స్ పనికిరావు. నేను మొన్న ఈ మాట అన్నాను, ఇప్పుడు వేరే అంటున్నాను, ఇది ఎట్లాఅంటే పనికిరాదు. అందుకే నేను కంక్లూజన్‌గా ఒకమాట చెప్పదలచుకొన్నాను. ఈనాడు ఒక మినియేచర్ ఇండియాలో తెలంగాణా ఉన్నది. ఇక్కడ కాంపొజిట్ కల్చర్ ఉంది. కాంపోజిట్ కల్చర్‌వున్న తెలంగాణాను ఆంధ్రలో విలీనం చేయడం జరిగింది. మీరు ఇక్కడ ఒక విషయం ఆలోచించండి. ఆనాడు నిజాం స్టేట్‌లోని కొన్ని ప్రాంతాలు మహారాష్ట్రలోకి, మరికొన్ని ప్రాంతాలు కర్నాటకలోకి పోయాయి. కాని అక్కడ ఈ సమస్యలురాలేదే, ఇక్కడ మాత్రం ఈ సమస్యలు ఎందుకు వచ్చాయో ఆలోచించండి. కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాలలో విలీనమైన ప్రాంతాలలో ఈ సమస్యలు రాలేదు కాని ఆంధ్రప్రదేశ్ విలీనమైన తెలంగాణాలో, హైదరాబాదులో ఈ సమస్యలు ఎందుకు వచ్చాయన్నది కొంచెం లోతుకువెళ్లి ఆలోచిస్తే ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. నేను ఒకమాట చెప్పదలచుకొన్నాను. ఇటీవల కోస్తా ప్రాంతంలో వచ్చిన తుఫానును మనం చూశాం, అయితే ఆ ప్రాంతంలో వచ్చే ప్రకృతి ఉపద్రవాలకన్నా ఇప్పుడు తెలంగాణాలోవున్న మానవ ఉపద్రవం పెద్దది. ప్రకృతి ఉపద్రవంకన్నా పెద్దదైన ఈ మానవ ఉపద్రవాన్ని పరిష్కరించడానికి ఇక్కడ జరుగుతున్న సాయుధ పోరాటాన్ని, దాని పూర్వాపరాలను పరిశీలించవలసి ఉంది. అక్కడినుంచి వచ్చిన ఎక్సయిజ్ కాంట్రాక్టర్లు ఇక్కడ పేరలల్ గవర్నమెంట్‌ను నడిపారే, ఆంధ్రనుంచి రెండేసి, మూడేసి వందలమంది పాలేర్లను తీసుకువచ్చి, వారిని రోజూ మేపుతూ ఊర్లమీద దాడిచేశారే. ఆ దాడిలో ఎంతమంది స్త్రీలు, పురుషులు అపహాస్యం పాలయ్యారో, అవమానంపాలయ్యారో ఒక్కసారైనా ఆలోచించారా? ఇప్పటికైనా దానిగురించి ఆలోచించి సరిచేయడానికి మీ దగ్గర ఒక కార్యక్రమం ఉందా? చివరికి ఈ ఎక్సయిజ్, ఫారెస్ట్ కాంట్రాక్టర్ల లాబీ రాజకీయాలు ఎక్కడివరకు వచ్చాయంటే రాజకీయాలలో బ్రతికితే చివరికి గంజాయి కవర్‌తోనైనా రాజకీయాలు ఉంటే ఆ గంజాయిని అమ్ముకొని అయినా రాజకీయాలు నడుపుదాం అన్న ఆలోచనతో ఉన్న వీరిని తట్టుకోవాలంటే మనం కూడా ఏమైనా చేయాలని రాజకీయ పార్టీలపట్ల విశ్వాసం ఉన్న వ్యక్తులుకూడా కంక్లూజన్‌కు వచ్చారంటే ఇక దీనిని ఏమనాలో మీరే చెప్పండని అడుగు తున్నాను. ఈనాడు వరంగల్‌లోగాని, ఇతర జిల్లాలలోగాని చివరకు కల్లువచ్చే పరిస్థితి, సారాపాకెట్లు వచ్చే పరిస్థితి ఉంటే ఏమి జరుగుతుందో ఆలోచించమని అంటున్నాను. తెలంగాణాలో వచ్చే మహోపద్రవంగురించి ఆలోచించండి, నేను మరోమారు చెపుతున్నా, ఈ భారతదేశాన్ని రక్షించేది తెలంగాణా మాత్రమే. తెలంగాణాలో భారతీయ సమగ్రత, సంస్కృతి ఉంది. ఈరోజుకూ తెలంగాణాలో కొంచెం మానవత్వం ఉంది. ఆనాడు తెలంగాణాలో మొదలుపెట్టిన సాయుధ పోరాటాలే ఈనాడు పంజాబ్, అస్సాంవరకు పాకి అమానుషమైన పోరాటాలుగా మారిన విషయాన్ని మీరు గుర్తుంచుకోవాలి. అందుకే ఈనాడు జిల్లా పరిపాలనను కొంచెమైన సంస్కరించే ప్రయత్నం చేయండని మనవిచేస్తున్నాను. తెలంగాణాకే పరిమితమై నేను చెపుతున్నాను కాబట్టి తెలంగాణాలో కనీసం మరో 4, 5 జిల్లాలనైనా ఏర్పాటుచేయండి. వరంగల్‌లో ఒక అర్బన్ జిల్లాను ఏర్పాటుచేయండి, అదిలాబాదును రెండు జిల్లాలుగా చేయండి, భద్రాచలం హెడ్‌క్వార్టర్‌గా ఒక ట్రయిబల్ జిల్లాను ఏర్పాటుచేయండి, అలాగే మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలలోని కొన్ని ప్రాంతాలను కలిపి ఒక జిల్లాను ఏర్పాటుచేయండి. వెంటనే ఈ నాలుగు కొత్త జిల్లాలను ప్రారంభించండి. వీటిని ఏర్పాటుచేయడంతోపాటు ఈనాడు మండలాల విషయం ఆలోచించండి. ఈనాడు మండలాలు నడుస్తున్నాయా? ఎం.ఆర్.ఓ.లు ఉంటున్నారా? ఎం.డి.ఓ.లు

ఉంటున్నారా? ప్రైమరీ హెల్త్ సెంటర్ల డాక్టర్లు ఊర్లలో ఉంటున్నారా? ఈనాడు ఊరిలో కరెంటుపోతే అడిగేవాడు ఎవడైనా ఉన్నాడా? ఇక్కడ ఈ విధమైన పరిస్థితులు ఉంటే ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసాన్ని కల్పించడానికి ఏమిచేస్తారో చెప్పండి. అందుకు ఎన్ని డబ్బులు అవుతాయన్నది కాదు, 500 కోట్లు అవుతాయో, వెయ్యి కోట్లు అవుతాయో, రెండు వేలకోట్లు అవుతాయో నాకు తెలియదు. కాని దీనిని ఒక మానవ ఉపద్రవంగా ఆలోచించి వెంటనే పరిష్కరించేందుకు ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఇక మీకు తెలుసు, అజంజాహి మిల్స్, ఆల్విన్, నిజాం షుగర్ ఫ్యాక్టరీ, సింగరేణి కాలరీస్ - ఈ నాలుగింటి గురించి మనం ఆలోచించినట్లుగాలేము. ఆనాడు నిజాం నవాబు కాలంలో, ఆయనకు తెలిసో తెలియకో, భవిష్యత్తుగురించి అర్థంచేసుకొనో లేక చేసుకోకనో ఆనాడు పబ్లిక్ సెక్టారులో వీటిని ప్రారంభించి వేలాది మందికి ఉపాధి కల్పిస్తే ఈనాడు ఇవికూడా బలహీనమైపోయి మూసివేసే పరిస్థితివస్తే అందుకు మీరు జవాబుదారీ కాదా అని అడుగుతున్నాను. ఈరోజు ఎవడి అబ్బ సొమ్మని వీటిని అమ్ముకొనడానికి మీకు హక్కువుందని అడుగుతున్నాను. ఆనాడు పదివేల మంది కార్మికులకు ఉపాధికల్పించడానికి ఏర్పాటుచేసిన అజంజాహి మిల్స్‌లో కార్మికుల సంఖ్య 1500కు తగ్గిపోయి దానిని ఎన్.టి.సి.కి అప్పజెప్పి, ఎన్.టి.సి. ద్వారా దీనిని మూసివేస్తామని అంటే ఇది ఎవరు ఇచ్చిన సొమ్ము, మీకు ఏమి అధికారం ఉంది, నిజాంకాలంలో ప్రారంభించిన దీనిని ఈనాడు మూసివేసి జనానికి ఏమని జవాబుచెపుతారని అడుగుతున్నాను. ఇక ఆల్విన్‌ను అమ్ముతామంటున్నారు, అలాగే నిజాం షుగర్ ఫ్యాక్టరీ, సింగరేణి కాలరీస్‌లోని షేర్లను ప్రైవేట్ వ్యక్తులకు అమ్మి వాటిని బలహీనంచేసే పరిస్థితి. సామ్రాజ్యవాదుల ప్రభావంతో ఈ పనిచేస్తున్నాం. ఏది ఏమైనప్పటికీ ప్రజలయొక్క సెంటిమెంట్స్‌ను, భావనలను గౌరవించి వీటిని రక్షించకపోతే అది న్యాయంకాదని మనవి చేస్తున్నాను. ఈనాడు షేర్లను అమ్మాలనుకొంటున్నారు కాని ఆ డబ్బును మిల్లులను రక్షించేందుకు మీరు ఉపయోగించనక్కరలేదా అని అడుగుతున్నాను. 400 కోట్ల రూపాయల డబ్బువస్తే దానిని అజంజాహి మిల్స్‌కు ఉపయోగించడంగాని, లేదా ఆల్విన్‌ను బ్రతికించెందుకుగాని, నిజాం షుగర్ ఫ్యాక్టరీని నడిపించేందుకుగాని, సింగరేణి కాలరీస్‌కుగాని ఉపయోగించవలసిన అవసరంలేదా అని అడుగుతున్నాను. ఈనాడు ఇంటిగ్రేషన్ అంటే కేవలం ఈ 3, 4 ప్రాంతాలమధ్య కాదు, ప్రతి గ్రామంలోనూ, ప్రతి ప్రాంతంలోనూ ఇంటిగ్రేషన్ కావాలి, జాతీయమైన ఇంటిగ్రేషన్ కావాలన్నప్పుడు కల్చరల్ ఇంటరాక్షన్ జరగాలి, ప్రభుత్వపరంగా పొలిటికల్ మిషనరీ ఇంటరాక్షన్ జరగాలి, జుడిషియరీ ఇంటరాక్షన్ జరగాలి. ఈరోజు న్యాయస్థానాలలో పది సంవత్సరాలైనా పరిష్కారంకాని కేసులను ప్రజాకోర్టుల పేరుతో 16 సంవత్సరాల పిల్లలు తీర్పుచెప్పి పరిష్కరిస్తున్నారే! ఇది పూర్తిగా జరగడంలేదని మీరు అంటారా? కొద్దో గొప్పో సమస్యలు పరిష్కారంకాకపోతే ప్రజలు వారి దగ్గరకు ఎందుకుపోతారని అడుగుతున్నాను. మీరు ఈ విషయాలనన్నింటిని ఆలోచించాలని పదేపదే మనవిచేస్తూ మీరు ఇచ్చిన అంకెల గారడీవల్ల మాత్రం సమస్యలు పరిష్కారంకావని చెప్పదలచుకొన్నాను. అంకెలు చెప్పి తెలంగాణాలో ఏదో చేశామంటే కుదరదు. అంతేకాక ఈరోజు ఆంధ్రలో బేక్‌వర్డ్ రీజియన్స్, రాయలసీమలో బేక్‌వర్డ్ రీజియన్స్ ఉన్నాయని చెప్పి కలెగూర గంపమాదిరి చేస్తే న్యాయం కాదు. ఈరోజు మైనారిటీ కమిషన్‌గురించి, ఇతర విషయాలగురించి చర్చిస్తున్నారు. దేనిమీద చర్చించినా ఒకటే భావన కదా? ఈనాడు రాజకీయాలు బాగాలేవు, నేషనల్ ఇంటిగ్రేషన్ తీసుకురావాలి, పొలిటికల్ స్ట్రక్చర్‌ను మార్చాలి, ఈ వాతావరణాన్ని మార్చాలి, సాంఘిక న్యాయం జరగాలి, బీదవాడికి మనపట్ల విశ్వాసం కలగాలి అన్నప్పుడు మనం చేసే

పనిని ధైర్యసాహసాలతో చేయాలి. ఏదో నేను శాసనసభ్యుడి అయితే సరిపోతుంది అంటే కాదు. ఈవేళ నెల్లూరులో చూస్తున్నాం, అక్కడ ప్రారంభమైన ఉద్యమం ఏ రాజకీయ పార్టీ ప్రారంభించింది కాదు. ఏ రాజకీయ పార్టీగాని ఉద్యమం ప్రారంభమైన తరువాత వస్తుంది, జనం వచ్చాకే ఏ శాసనసభ్యులమైన మాట్లాడతాం. ఇవాళ పార్టీలు, 12·5
నాయకుల వెంట జనంపడే పరిస్థితిలేదు. రోడ్డు ఎక్సిడెంటు అయినా, ట్రయిన్ ఎక్సిడెంటు మ·
అయినా తెల్లారే దాంట్లో పెద్దగా వార్తలతో పేపర్లో రాయించుకోడానికి నాయకులు పరుగులు పెట్టేరోజులుయివి. గతంలో నాయకులు ఉద్యమాలకు ముందు నిలబడితే, ఇప్పుడు వుద్యమాలకు వెనకనుండే నాయకులు పరుగులుపెట్టే పరిస్థితినెదురౌతున్నవి. రాజకీయపార్టీలు, రాజకీయ నాయకుల పరిస్థితి చూస్తే – ప్రజలు మనలను క్షమించరు. మనం వారికి జవాబుదారీగాలేము. ఈ విషయాలను ఆలోచించాలని కోరుతున్నాను. మనకు పరిమితి వున్నంతవరకు మీరు కన్సల్టెన్సీని పెంచండి? యీ క్యాబినెట్‌ను 10 మెంబర్లతో, గ్రూపులుచేసి కన్సల్టెన్సీ పెంచడంతోపాటు, శాసనసభ్యులతోపాటు, ఎక్స్‌పీరియెన్సుగావున్న నాన్ అఫిషియల్స్‌ను కూడా అందులో వేయండి? శాసనసభ్యులు తక్కువగా లేరు. ఎక్స్‌పీరియెన్సును కూడా ఇందులోకి తీసుకోవాలని, అలాంటి పార్టీలలో కూడా ఇక్కడ మనకు రెండు గ్రూపులను ఇంటర్‌ఏక్షన్ చేయండి? తరువాత, ఎట్లా డబ్బు తెస్తారోగాని, మహోపద్రవంగా తీసుకొచ్చి, ప్రకృతి ఉద్యమంగా యీ తెలంగాణాను ఆంధ్రప్రదేశ్‌గా వున్నవారిని ఇంటిగ్రేటెడ్‌గా చేయడానికి, ఎడ్మినిస్ట్రేషన్ రీస్ట్రక్చర్ చేయడానికి, డెవలప్ చేయడానికి దీన్ని యుద్ధప్రాతిపదికపై పొలిటికల్ ఏక్షన్, సోషల్ ఏక్షన్‌గాని, ఎడ్మినిస్ట్రేషన్ ఏక్షన్‌గాని, లా అండ్ ఆర్డర్ ఏక్షన్‌గాని సమగ్రంగా స్వీకరించి చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. నర్సయ్య (మేడారం):– అధ్యక్షా, ఇవాళ తెలంగాణాపై చర్చ, తెలంగాణా వెనుకబడిపోయిందని, తెలగాణాలో డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ లేవని, యిది ఇప్పటిది కాదు. 1969లోనే యీ తెలంగాణాలోవుండే అతి చిన్న పిల్లలు, చదువుకునే విద్యార్థుల దగ్గరనుంచి ఆ ఉద్యమం జరిగింది. అప్పుడు, పెద్దల ఒడంబడికతో, పెద్దలు తీర్మానానికి వచ్చి తెలంగాణాకు న్యాయం జరుగుతుంది, తెలంగాణాలో డెవలప్‌మెంటల్ ఎక్టివిటీస్ చేయబడతాయనే ఉద్దేశ్యంతో, మరి అప్పుడు విశాలాంధ్రను కోరుకోవడం జరిగింది కాని, అధ్యక్షా, అప్పటినుంచి ఇప్పటివరకూ చూస్తే 1969 నుంచి యిప్పుడు జరిగిన విషయాలు చూస్తుంటే, 1969 కంటె ముందుపెట్టిన విషయాలన్నీ వెనుకకు పోయాయి. ఏ ఒక్కటి కూడా జరగలేదనేది సత్యం. అందులో చాలామంది పెద్దలు అన్యాయాల గురించి మాట్లాడుతున్నారు. కాని, నేను తెలంగాణాలో, యీ విశాలాంధ్రలో వున్న తెలంగాణాలో ఒక భాగం అయిన నా నియోజకవర్గం అతి చిన్నది. చిటికెనవేలు లాంటిది. జరిగిన అన్యాయాలు మీ ముందు ఉంచదలచుకున్నాను. నా నియోజకవర్గంలో కాంధిశీకులకోసం ఒక నూలు మిల్లును ఏర్పాటుచేయడం జరిగింది. అంతర్‌గామ్ స్పిన్నింగ్ మిల్లు మరియు వీవింగ్ మిల్లు శ్రీలంకనుంచి వచ్చిన కాందిశీకుల జీవనోపాధికోసం 1971లో ప్రారంభించడం జరిగింది. ఆ ఫ్యాక్టరీ యిప్పుడు శిథిలావస్థలో వున్నది. కాంధిశీకులు ఆకలిచావులు చస్తున్నప్పటికీ దానిమీద ప్రభుత్వం ఎలాంటి బాధ్యత, ఎలాంటి పట్టింపు లేకపోవడం చాలా శోచనీయం. ఇది పూర్తిగా చెడిపోవడానికి కారణం, కేవలం అది స్థాపించినప్పటినుంచి కూడా దానికి సరైన సాంకేతిక నిపుణులు మంచివారు రాకపోవడం, దానికి యివ్వబడిన మెషినరీని బాగుచేయకపోవడం అంతేకాకుండా అక్కడవుండే పెద్ద

ఆఫీసర్స్‌ను ఎప్పటికప్పుడు ట్రాన్స్‌ఫర్ చేయడం, దానికి ఎప్పుడు కూడా పెట్టుబడులు సరిగా పెట్టకపోవడంచేత కుంటుపడింది. నేను ముఖ్యమంత్రిగారికి దాదాపు 10 సార్లు రిప్రజెంటేషన్ చేశాను. నేను 3-5-92న మళ్ళీ రిప్రజెంటేషన్ చేసుకున్నాను. యీ రిప్రజెంటేషన్‌ను చదువుతున్నాను. అధ్యక్షా, యీ మిల్లు 1991లో పూర్తిగా మూసి వేయబడింది. దాని తరువాత, యీ మిల్లులో ఎవరు అయితే పనిచేస్తున్నారో వారికి జీతాలు కూడా యివ్వలేదు. జీతాలు యివ్వకపోవడంవల్ల అక్కడ వారు ఆకలిచావులకు గురి అవుతున్న విషయాన్ని గూడా నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చాను. ఇక్కడ యీ మిల్లు వేసిన తరువాత మళ్ళీ ఇటువంటి మిల్లులను ప్రారంభించిన పరిస్థితి వుంది. 1965లో అంతర్‌గామ్‌లో ఏర్పాటు చేసిన సహకార మిల్లు తరువాత రాజమండ్రిలో ఒకటి, నెల్లూరులో ఒకటి కాందిశీకులకొరకు రెండు మిల్లులను అక్కడ స్థాపించారు. యీ రెండు మిల్లులు నా కాన్స్టిట్యూయెన్సీలో వుండె మిల్లు కంటె కూడా ఎక్కువ నష్టాలలో కూరుకు పోయినప్పటికీ ఆ మిల్లులను మాత్రం ప్రభుత్వం వారు యిప్పటికి కూడా నడిపిస్తున్నారు. ఇదెక్కడి న్యాయం? ఇది తెలంగాణాలో ఉన్నంతమాత్రాన ఇక నడవదు, ఇది లాసులో వున్నది అని దీన్ని నడిపించకుండా మూసివేస్తే బాగుంటుందని మూసివేశారు. ఇంతకంటే ఎక్కువ లాసులో వుండే యీ నెల్లూరు, రాజమండ్రి నూలుమిల్లులు మాత్రం యిప్పటికీ నడిపిస్తున్నారు. దానికి మూడు పర్యాయాలు రినొవేషన్ చేశారు. దానికి ఫండ్సు ఎలొకేట్ చేస్తున్నారు. యీ మిల్లు మొట్టమొదటిసారి స్థాపించినప్పుడు 1,996 కుదుళ్ళు వుండగా, 2,500లకు పెంచడం జరిగింది. అంతేకాకుండా, నెల్లూరులో వున్న సహకార మిల్లుకు రెండుకోట్ల రూపాయలు అధనంగా మంజూరు చేయడం జరిగింది. నా దగ్గర పెట్టబడిన మిల్లుకు ఒక్క పైసా కూడా యివ్వకుండా అందులో పనిచేసేవారు ఆకలిచావులకు గురి అవుతున్నారు. వారిని ఆదుకోకుండా ఆంధ్రలో వుండె మిల్లులకు మాత్రం సక్రమంగా ఫండ్సు పోతున్నాయి. వాటిని మాత్రం జాగ్రత్తగా కాపాడుకుంటున్నారు. నెల్లూరు, రాజమండ్రిలో వున్న మిల్లులు కోట్లాది రూపాయల నష్టాలలో వున్నప్పటికి కూడా ఆ మిల్లులను మాత్రం ప్రభుత్వంవారు నడుపుతున్నారు. అందుకుగల కారణాలు ఏమిటో మీరూ, మనం చూడకుండానే చెప్పవచ్చు. కేవలం మంత్రులు, ముఖ్యమంత్రులు వారి కాన్స్టిట్యూయేన్సీలో వుండడం, వారు తిరిగి గెలవాలంటే వారు మాత్రం అవి కాపాడుకోవచ్చు. ఇది రిజర్వుడ్ కాన్స్టిట్యూయెన్సీలో వున్నది. 1986లో అదిలాబాదులో ఒక నూలు మిల్లును, పర్చూరులో ఒక నూలు మిల్లును స్థాపించడం జరిగింది. చిలుకలూరిపేటలో, ఎడ్లపాడులో కొత్త నూలుమిల్లులను 30 కోట్లతో నెలకొల్పారు. ఒక్క నూలు మిల్లుకు పైసలు లేవంటే, ఆ నూలుమిల్లులో పనిచేస్తున్నవారు రోడ్డున పడేసి, వారు ఎలా బ్రతుకుతారో ఆలోచించని ప్రభుత్వం మరి తిరిగి కొత్త నూలుమిల్లులను ఆంధ్రలో స్థాపించడం ఇది ఎక్కడి న్యాయమో నాకు అర్థంకావడంలేదు.

1.00 ఆంధ్ర, తెలంగాణా అనే భేదాభిప్రాయం వుందో, లేదో నాకు తెలియదుగాని
మ. తెలంగాణాలోని మిల్లులను బాగుపరచాలని, తెలంగాణాలోని కార్మికులకు జీవనోపాధిని కల్పించాలనే వుద్దేశం ప్రభుత్వానికి లేదనేది స్పష్టంగా తెలుస్తోంది. సత్తెనపల్లిలోని సహకార నూలుమిల్లు కోట్ల రూపాయల నష్టంలో నడుస్తున్నప్పటికీ, ప్రభుత్వం యిప్పటికీ దాన్ని నడుపుతోంది. తెలంగాణాలోని అంతర్గామ మిల్లుకు ఎటువంటి ఫండ్స్ యివ్వడంలేదు.

అధ్యక్షా, గోదావరి ఖని విషయం చెప్పవలసి వుంది. అక్కడ 10, 15 ఆకలిచావులు జరిగాయి. ఎన్నిసార్లు సభదృష్టికి తీసుకువచ్చినా చర్య తీసుకోవడంలేదు. తెలంగాణా, ఆంధ్ర అనే బేధభావం వున్నట్లుగా దీన్నిబట్టి తెలుస్తోంది. అధ్యక్షా, నేను చెప్పేది దయచేసి పూర్తిగా వినండి. అంతేకాకుండా నంద్యాలలోని సహకార నూలుమిల్లుకు ఈ మధ్య ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. అంతర్గామ మిల్లుకు ఏవిధమైన ఫండ్స్ యివ్వలేదు. గౌరవ మంత్రివర్యులు శ్రీ రోశయ్యగారు నూలుమిల్లుల మంత్రిగా వున్నప్పుడు వారికి రిప్రజెంటేషన్ కూడా యిచ్చాను. చీరాలలోని నూలు మిల్లుకు రూ.2 కోట్లు శాంక్షన్ చేశారు. అంతర్గామ నూలుమిల్లుకు మాత్రం ఒక్కపైసా కూడా యివ్వలేదు. ఇప్పటికీ ఆ మిల్లులోని పనివారికి జీతాలు అందలేదు. నా నియోజకవర్గంలో ఆ నూలుమిల్లు ఒక్కటే వుంది. కరీంనగర్‌లో నూలుమిల్లును క్రొత్తగా ఎస్టాబ్లిష్ చేశారు. పాతవాటిని బాగుపరచలేని స్థితిలో, నడపలేని స్థితిలో క్రొత్తవాటిని ఎందుకు ప్రోత్సహిస్తున్నారో అర్థంకావడంలేదు. అంతర్గామ స్పిన్నింగ్‌మిల్ విషయంలో కాపాడవలసిందిగా ప్రభుత్వమును కోరుతున్నాను.

గోదావరి ఖనిలో, మహారాష్ట్రను, ఆంధ్రప్రదేశ్‌ను కలుపుతూ, 250 కిలోమీటర్ల దూరం కలిసివచ్చే విధంగా ఒక బ్రిడ్జిని కడుతున్నారు. గోదావరినదిమీద ఈ వంతెన నిర్మాణం జరుగుతోంది. ఈ బ్రిడ్జిని 1972లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మొదలుపెట్టారు. ఆ తరువాత తెలుగుదేశం ప్రభుత్వం, తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ, యిప్పటికీ ఆ వంతెన నిర్మాణం పూర్తికాలేదు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారకరామారావుగారు కృష్ణానదిపైన కనకదుర్గ బ్రిడ్జిని మొదలుపెట్టారు. అది నిర్మాణ పూర్తిఅయి యిప్పుడు ఓపెన్ కూడా అయింది. కనకదుర్గ బ్రిడ్జితో పోలిస్తే యిది పదింతలు చిన్నది. ఆ బ్రిడ్జి యిప్పటికి పూర్తికాలేదు. తెలంగాణా అనే రీజినల్ ఫీలింగ్స్ తలెత్తుతున్న ఈ దశలో అయినా దయచేసి ఆ బ్రిడ్జిని పూర్తి చేయవలసిన ఆవశ్యకత ప్రభుత్వంపైన వుంది. నిజాం కాలంలో గోదావరి ఖనిని, రామగుండం ప్రాంతాన్ని 'మాంఛెష్టర్ ఆఫ్ ఇండియా'గా వృద్ధి చేయాలనే ఆలోచన నిజాంకు వున్నట్లుగా పుస్తకాల్లో వ్రాయబడి వుంది. అక్కడ బొగ్గు, యూరియా, నీరు అన్నీ సమృద్ధిగా వున్నాయి.

(బెల్)

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- It does not look nice....

(Interruptions)

శ్రీ ఎం. నర్సయ్య:- అధ్యక్షా, నన్ను మాట్లాడనీయకపోతే వెల్‌లో వచ్చి కూర్చుంటాను.

మిస్టర్ స్పీకర్:- ఇప్పటికి అరగంట మాట్లాడారు. ఇంకా మాట్లాడనివ్వకపోతే వెల్‌లో కూర్చుంటానంటే.... You must withdraw such words.

శ్రీ ఎం. నర్సయ్య:- గోదావరి ఖనిలో యన్.టి.పి.సి., సింగరేణి బొగ్గుగనులు వున్నాయి. వీటి క్రింద భూమిని కోల్పోయిన వారు జీవనభృతిలేకుండా వున్నారు. అటువంటివారికి ఉద్యోగాలను యిచ్చి జీవనభృతిని కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వుంది. కానీ అక్కడి స్థానికులకు ఉద్యోగాలు దొరకడంలేదు. ఫ్యాక్టరీలను నిర్మించిన తరువాత తమకు ఉద్యోగాలు దొరుకుతాయనే ఆశతో జీవనభృతి దొరుకుతుందనే ఆశతో తమ భూములనన్నింటినీ ప్రభుత్వమునకు యిచ్చారు. ఉద్యోగాలు యివ్వడంలో కూడా పార్షియాలిటీ వుంది అనే భావనవచ్చి తెలంగాణా ఉద్యం భయంకరంగా విజృంభించే అవకాశం వుంది. ఈ విషయాన్ని వెంటనే పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

(బెల్)

నిజంకాలంలో కట్టబడిన పవర్‌హౌస్ యిప్పటికీ అదే కెపాసిటీతో వుంది. ఎలక్ట్రిసిటీ ఉత్పాదన పెంచవలసిన అవసరం వున్న ఈ పరిస్థితిలో, రామగుండం పవర్‌హౌస్‌ను తూకంవేసి అమ్ముకున్నారు. ఏ కాలంలో అమ్ముకున్నారో, కాని నేను ఏ ప్రభుత్వాన్నీ నిందించడంలేదు. తెలుగుదేశం ప్రభుత్వకాలంలో అమ్మారో, కాంగ్రెస్ ప్రభుత్వకాలంలో అమ్మారో, కాని మరలా 422 మెగావాట్ల ఉత్పాదనశక్తిగల పవర్‌హౌస్‌ను నిర్మిస్తామని అంటున్నారు. కానీ యిప్పటికీ పవర్‌హౌస్‌ను కట్టడంలేదు. అక్కడ అన్ని వనరులు వున్నాయి. అక్కడ బొగ్గు, నీరు, కావలసిన అన్ని వనరులు వున్నాయి కాబట్టే నిజాం కాలంలో అక్కడ పవర్‌హౌస్‌ను కట్టారు. ఇప్పుడు ఏమి తక్కువ అయిందని కట్టడంలేదో అర్థంకావడంలేదు. పవర్‌హౌస్ యిచ్చే విషయంలో దయచేసి ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, యిప్పటికి అక్కడ ఒక్క కాలేజీ కూడాలేదు.

మిస్టర్ స్పీకర్:- శాసనసభ్యులు మూడు నిముషాల సమయం అడిగి 30 నిముషాలు తీసుకొని, యింకా సరిపోలేదని వెల్‌లో కూర్చుంటామనడం ఏమి సంస్కారం?

శ్రీ ఎం. నర్సయ్య:- అధ్యక్షా, ఉన్న ఒక్క కాలేజీకి లెక్చరర్స్ లేకుండా....

మిస్టర్ స్పీకర్:- వారికి అవకాశం అయిపోయింది. రఘుమారెడ్డిగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ ఎం నర్సయ్య:- గోదావరి ఖని బొగ్గుతో, యూరియాతో పొల్యూట్ అయింది.

## ప్రకటన

Mr. Speaker:- I am to announce to the House that the following Bills will be taken up for consideration on 16th September, 1992 in the evening sitting. The amendments to the Bills will be received upto 5.00 p.m. today:--

1. The Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Pranalika and Abhivrudhi Sameeksha Mandals (Amendment) Bill, 1992 (L.A. Bill No. 15 of 1992);

2. The Andhra Pradesh Court Fees and Suits Valuation (Amendment) Bill, 1992 (L.A. Bill No. 16 of 1992);

3. The Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 1992; (L.A. Bill No. 17 of 1992); and

4. The Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 1992. (L.A. Bill No. 19 of 1992).

లఘుచర్చ: తెలంగాణాలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ.

శ్రీ ఎం. నర్సయ్య:- గంటల తరబడి మాట్లాడే వారికి టైం ఇస్తున్నారు. రెండు 1.10
నిమిషాలు మాట్లాడడానికి ఏమిటి? నేను ఎం.ఎల్.ఎ.ను కానా? ప్రజలచేత ఎన్నుకోబడలేదా? మ.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మూడు నిమిషాలు అడిగి 30 నిమిషాలు మాట్లాడి, ఛైర్‌ను ధిక్కరిస్తే, రూలింగ్ పార్టీ అయినా, రిమార్క్ అవుతుంది. బిహేవియర్ ఎంత మాత్రం బాగాలేదు.

(ఇంటరప్షన్స్)

ఇష్టం వచ్చినట్లు మాట్లాడి, చెప్పిన తరువాత కూడా అన్న మాటలు విత్‌డ్రా చేసుకోకపోతే బాగుండదు. రూలింగ్ ఇచ్చిన తరువాత ఎవరు మాట్లాడినా రికార్డులోకిపోదు. రఘుమా రెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, ఫజల్అలీ కమిషన్ ఆధారంగా భాషా ప్రయుక్త రాష్ట్రాలుగల ఈ దేశంలో నెహ్రూ నాయకత్వంలో ఆయా ప్రాంతాలలో విభిన్న భాషలు, విభిన్న సంస్కృతులు ఎక్కడున్నాయో, వాటిని అన్నిటిని చూసి, ఒక భాష, ఒక సంస్కృతి, ఒక పద్ధతి ఉన్న ప్రజలు ఒకే ప్రాంతంగా ఏర్పడితే మంచిదనే ఉద్దేశంతో తెలంగాణాలో - హైదరాబాదులో కొందరు పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం కొన్ని కండిషన్స్ ద్వారా ఆలోచించి, ఈ ప్రాంతాలు కలిసి ఉంటే బాగుంటుంది, సంస్కృతి బాగుంటుంది, అన్నదమ్ములవలె ఉండవచ్చు అనే అభిప్రాయం వ్యక్తపరచడం జరిగింది. ఒక రాష్ట్రంగా ఏర్పడితే కొందరు త్యాగాలు చెయ్యవలసిన అవసరం ఉంటుంది, కొందరు తీసుకోవలసిన అవసరం ఉంటుందని అనుకుని ఆనాడు తెలంగాణా, రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాలు కలిస్తే ఎక్కువగా వెనుకబడిన ప్రాంతాలన్నీ సమానంగా అభివృద్ధిచేసి, ప్రజలకు జీవనోపాధి కల్పించి, ఉద్యోగాలు ఇచ్చి, అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని నిర్ణయించడం జరిగింది. దాని ఫలితంగా, పొట్టి శ్రీరాములు త్యాగానికి ఫలితంగా నవంబరు, 1, 1956న ఈ రాష్ట్రం ఏర్పడింది. ఈ రాష్ట్రం ఏర్పడినప్పుడు అన్ని ప్రాంతాల ప్రజలు విశాలాంధ్ర అన్నారు. విశాలాంధ్ర నినాదం ఆ రోజు వచ్చింది. తెలంగాణా ప్రాంతాన్ని కానీ ఇటువంటి వెనుకబడిన ప్రాంతాలను కానీ కలిపినప్పుడు ఫజల్అలీతో సహా కొందరు కొన్ని అనుమానాలు వ్యక్తం చేశారు. వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధిచెందిన ప్రాంతాలలో కలిస్తే, పెద్ద చేప చిన్న చేపను మింగినట్లు అవుతుంది. కనుక కొన్ని కండిషన్స్ పెట్టాలని అన్నారు. ఆ ప్రక్కారంగా పెద్ద మనుషుల ఒప్పందం వచ్చింది. ఆ ప్రకారంగా, దాని తరువాత చాలా మార్పులు జరిగాయి. ఆ వివరాలకు పోను. 1956 తరువాత 1969లో తెలంగాణా ఉద్యమం వచ్చింది. 1971-72లో ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం వచ్చింది. రెండు ఉద్యమాల ఫలితంగా రాష్ట్రంలో ఏం అభివృద్ధి జరిగిందో తెలీదు కానీ అప్పుడు మనసులలో తాత్కాలికంగా కొన్ని ఉద్రేకాలు వచ్చాయి. వేర్పాటు ధోరణి ఆ రోజు వచ్చింది. కానీ ఈ రోజున తెలంగాణా ఘోరం వచ్చింది తెలంగాణా ప్రజల హక్కులను రక్షించడానికి కాదు

కేవలం తెలంగాణా అభివృద్ధికోసం మాత్రమే. ఎవరూ కూడా అపార్థం చేసుకోరాదని మనవి చేస్తున్నాను. ప్రత్యేక ఆంధ్ర అని కానీ ప్రత్యేక తెలంగాణా అని కానీ స్లోగన్‌లేదని చెబుతున్నాను. చాలామంది చెప్పారు. చిన్న రాష్ట్రాలు కావాలని కొందరు కోరారు. మాపార్టీ తరఫున విశాలాంధ్ర ఉండాలనే నిర్ణయంతో మాట్లాడుతున్నాను. తెలంగాణా అభివృద్ధి కావాలి, మిగతా ప్రాంతాలు కూడా అభివృద్ధి కావాలి. విశాలాంధ్రలోపలే ఇది జరగాలని నేను మా పార్టీపరంగా చెబుతున్నాను. కానీ ఒక్కటి. పూర్వాపరాలకు పోకుండా చెబుతాను. ఆ రోజున చాలా నిబంధనలు పెట్టారు. పెద్దలు పెట్టారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు తదితర అయిదు పదవులలో రెండు తెలంగాణాకు ఇవ్వాలన్నారు. కాకపోతే తెలంగాణాను ఇంకా మానిటర్ చెయ్యడానికి, అభివృద్ధి చెయ్యడానికి చట్టపరంగా కమిటీ ఉండాలని, అది ఎప్పటికప్పుడు తెలంగాణాను, మిగతా ప్రాంతాలతో పోలుస్తూ ఫండ్స్ ఎలొకేషన్‌లో ఎట్లా జరుగుతోంది అన్నది చూడాలని ఉంది. 1969లో బారువా కమీషన్ వేసినప్పుడు రూ. 64 కోట్లు ఉంటే, తెలంగాణాకు వచ్చే వాటా రాలేదని ఆ రోజు నిర్ణయం జరిగింది. నేను ముందే ముఖ్యమంత్రిగారికి చెప్పాను. చర్చకంటే ముందే చెప్పడం జరిగింది. ఆ రోజున మాట్లాడేటప్పుడు చెప్పాము. చర్చకంటే ముందు తెలంగాణా సభ్యులు – తమకు అన్యాయం జరిగింది, అభివృద్ధిలో అన్యాయం జరిగింది, విద్య, వైద్యం, నీటిపారుదల విషయంలో కానీ అనేకరంగాలలో నిర్లక్ష్యం చేశారు, ఎలొకేషన్స్ సరిగ్గాలేవు, విదేశీ సహాయం రూ. 10 వేల కోట్లు వచ్చిందన్నారు, దానిలో కూడా రాలేదు అని అన్నారు. నా వద్ద లెక్కలులేవు. ఉన్నా కానీ అథెంటిక్‌గా ఉంటే న్యాయం జరుగుతుంది. మూడు ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఎక్కడ ఏ అన్యాయం జరిగిందో ఎకౌంటెంట్ జనరల్ ద్వారా భార్గవ కమీషన్ మాదిరిగావేసి, ఏ ప్రాంతానికి ఎట్లా అభివృద్ధి చెందింది, ప్లాన్ ఎలొకేషన్స్ ఎంత, అనేది అన్నిరంగాలలో చూడాలని చెప్పాము. దానిపై ముఖ్యమంత్రిగారు అందుకు కొంత టైం కావాలని అన్నారు. తెలంగాణా శాసనసభ్యులు ప్రధానమంత్రికి రిప్రజెంటేషన్ ఇచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు కొంతటైం అడిగారు. అధికారులద్వారా అన్ని వివరాలు తెప్పించి, ఇస్తానన్నారు. ముఖ్యమంత్రిగారు ఈ రోజు ఈ లెక్కలు ఇవ్వలేదనే బాధకంటే కమిటీవేసి ఎకౌంటెంట్ జనరల్ ద్వారానో లేక సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి ద్వారానో రిటైర్డ్ జడ్జిద్వారానోతేల్చి చెప్పే పరిస్థితి ఉండాలి. అదిపోయి అంకెల గారడీ చూపారు. ఏ చిత్రగుప్తుడు ఈ లెక్కలు వ్రాశాడు? ఇదే చక్ర హస్తమో తెలియదు. ఇది రాష్ట్ర ప్రజలలో ఒక వివాదం సృష్టించే విధంగా ఉంది. ఇవి ఇవ్వకపోయినా సరిపోయేది. ఇది చూసినవారు అడుగుతున్నారు. ఈ లెక్కలు చూస్తే, తెలంగాణాకు ఏమీ అన్యాయం జరగలేదనే విధంగా సృష్టించారు. వాస్తవ లెక్కలు బయటకువస్తే తప్ప న్యాయం జరగదు. సుప్రీంకోర్టు న్యాయమూర్తితోనో లేదా ఎకౌంటెంట్ జనరల్‌తోనో రీజన్‌వైజ్ ఏమి అభివృద్ధి జరిగింది అనే కార్యక్రమం చేయిస్తే తప్ప లాభంలేదు. ఇచ్చిన వాటిని బేస్ చేసుకుని ఎట్లా మాట్లాడాలి? ఇర్రిగేషన్ విషయానికి వస్తే 1956–57లో 10 లక్షల 81 వేల హెక్టారు కోస్తాలో ఇర్రిగేట్ అయి అభివృద్ధి చెందింది. అన్ని రంగాలలో వారు అభివృద్ధి చెందారు. అక్కడ జరిగింది కనుక రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలలో అభివృద్ధి చేస్తారు అని ఆనాడు అనుకున్నాము. రాయలసీమలో 83 వేల హెక్టార్లు ఆనాడు ఉంది. తెలంగాణాలో 1 లక్షా 17 వేల హెక్టార్లు ఉంటే ఇప్పుడు ఆంధ్రలో 22 లక్షల 70 వేల హెక్టార్లు, రాయలసీమలో 5 లక్షల 38 వేల హెక్టార్లు, తెలంగాణాలో 14 లక్షల 98 వేల హెక్టార్లు ఉంది అన్నారు. ఈ లెక్కలు ఎట్లా వచ్చాయి? ఈ సృష్టికర్త ఎవరు? ఈ జనార్దనునికి దొరికిన చక్రం ఏమిటో నాకు అర్థంకాలేదు.

ఈ లెక్కలు నూటికి నూరు శాతం సభను, రాష్ట్రప్రజలను మోసం చేసే లెక్కలు. దగాకోరు లెక్కలు అని మనవిచేస్తున్నాను. 1973–74కి వస్తే తెలంగాణాలో 1·71 లక్షల ఎకరాలు ఇరిగేట్ అయింది. 1990–91కి వస్తే 3·52 లక్షల హెక్టార్లు అయింది. రాయలసీమలో 1·84 లక్షలు హెక్టార్లు ఆంధ్రలో 13 లక్షలు హెక్టార్లు అయింది. అంటే రెండింతలు ఎక్కువ అయింది. అట్లాగే అదర్ సోర్సెస్ ట్యాంకులు, ట్యూబ్‌వెల్స్ అన్నారు. ట్యూబ్‌వెల్స్‌లో అంతగా మార్పులేదు. అదర్ సోర్సెస్ అంటే ఏమిటో నాకు అర్థంకాలేదు. డైరెక్టుగా గంగ వర్షం కురిపిస్తుందా? శివుని శిరస్సునుంచి డైరెక్టుగా రావడానికి భగీరథ మంత్రం ఏదయినా కొత్తగా వేశారా? ఎక్కడ నుంచి నీరు వస్తుంది? అర్థం కాలేదు. ట్యూబ్‌వెల్స్, ట్యాంకులు చెప్పారు. ఇక మిగిలింది అగ్రికల్చర్‌వెల్స్. ఎవరయినా స్వంతంగా బావులు త్రవ్వుకుంటే, వాటిని కూడా ప్రభుత్వమే ఇచ్చినట్లుగా చూపించి పెరిగింది అని నీచాతినీచమైన లెక్కలు చెప్పడం అంటే ప్రాంతీయ అసమానతలను తొలగించడానికికాక అసమానతలు పెంచడానికే అవుతుంది. తెలంగాణా, ఆంధ్రప్రాంతాల మధ్య వ్యత్యాసం పెరుగుతుంది. ఈ లెక్కలు చూసినవారు తెలంగాణాకు న్యాయమే జరిగింది, అన్యాయం జరగలేదు కనుక మాట్లాడే హక్కులేదు అంటున్నారు. రాయలసీమకే అన్యాయం జరిగింది, వారే మాట్లాడాలి అంటున్నారు. నిజంగా ఈ నోటు చూస్తే తెలంగాణాకు 1·20
ఇంత నీరు వున్నదా అని నేను ఆశ్చర్యపోయాను. ఎక్కడ జరిగిందనేది చూస్తే మహా మ.
తెలివిగల మేధావులు 7 లక్షల ఎకరాలు ఇక్కడ తీసుకువచ్చి పెట్టారు. ఈ ప్రభుత్వానికి ప్రాంతీయ అసమానతలు తొలగించాలనే చిత్తశుద్ధిలేదని నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఈ రోజున 14 లక్షల 98 వేల ఎకరాలు ఇరిగేటెడ్ ఏరియా తెలంగాణాలో వున్నదని ప్రూవ్ చేయమని అడుగుతున్నాను. కేవలం ప్రజలను మోసంచేసే విధంగా అంకెల గారడీ చేయవద్దని మనవిచేస్తున్నాను. అదే విధంగా మిగతా ప్రాంతాలలో ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్ చూపించారు. ఇవి ఎక్కడి లెక్కలో మనకు అర్థంకావు. తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి నల్గొండ జిల్లాలో ఎక్కడా ఏమీ లేని పరిస్థితి వుండినది. తెలుగేదేశ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే ఎన్.టి.రామారావుగారి పుణ్యమా అని మొత్తం రాష్ట్రానికి లక్ష కనెక్షన్స్ ఇచ్చి సంవత్సరానికి ఒక జిల్లాకు 5 వేలు, 6 వేలు, 10 వేలు అగ్రికల్చర్ పంపు సెట్లు మరియు గ్రామీణ క్రాంతి పథకం ద్వారా అగ్రికల్చర్ బావులు ఇస్తే ఆ బావుల ద్వారా కొన్ని బోర్లు వేసుకుని స్వతహాగా 50 శాతం డబ్బు రైతులు కట్టుకుంటే ఎక్కడికక్కడ కనెక్షన్స్ ఇస్తే అది ఈ ప్రభుత్వం సాధించింది, రైతులకు ఇచ్చామని చెప్పే పరిస్థితికి వచ్చారు. ఇక విద్యాలయాల విషయం చూస్తే ఎక్కడా పోలిక లేదు. అసలు హైదరాబాద్ మినహా తెలంగాణాలో ఇంత ఎడ్యుకేషన్ వుంటుందని అనుకోవడంలేదు. నల్గొండ జిల్లాలో చూస్తే 20 శాతం అక్షరాస్యులు వున్నారు. ఇంత అభివృద్ధి చెందింది. నాగార్జునసాగర్‌లాంటి ప్రాజెక్టు వచ్చిందని మేము అనుకుంటే, ఎప్పుడో ప్రాజెక్టులు సాంక్షన్ అయిన దానికి సున్నా చుట్టిన పరిస్థితి వున్నది. నేను ఎందుకు అంటున్నానంటే ఈ రోజు తెలంగాణా ప్రాంతంలో వుండే ముఖ్యమైన ప్రాజెక్టులలో ఏ ఒక్క ప్రాజెక్టు అయినా ఈ ప్రభుత్వం చేసిందా? 2 వందల 96 కోట్ల రూపాయలు ప్రాజెక్టులకు ఎలాట్ చేసే 90 కోట్ల రూపాయలు కూడా తెలంగాణాకు ఇవ్వలేదు. మిత్రులు జగపతిరావుగారు శ్రీశైలం ఎడమకాలువ గురించి విశాలంగా చెప్పారు. అయ్యా, ఇది ఎప్పుడో 1972వ సంవత్సరం నుంచే ప్లాన్ అయింది. కానీ దీని గురించి ఎవరు పట్టించుకోలేదు. చూడలేదు. 1983వ సంవత్సరంలో తెలుగుదేశ ప్రభుత్వం

అధికారంలోకి వచ్చినప్పుడు ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత నల్గొండ ప్రజలకు నీరు కావాలని రికమెండ్‌చేసి 50 కోట్ల రూపాయలు తెచ్చి మే నెలలో ఫౌండేషన్ వేశారు. ఇంతవరకు 50 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. మేము లిఫ్ట్ అన్నాము, వారు టన్నల్ అన్నారు. దానికి ఎన్నో వాగ్దానాలు చేశారు. ఆ వాగ్దానాలు ఎక్కడకు పోయాయి? వేటికి రెగ్యులేటర్ పెట్టలేదు. హైదరాబాద్‌కు నీరు తెచ్చే కార్యక్రమం చేపట్టలేదు. శ్రీరాంసాగర్‌కు రూ. 20 కోట్లు ఇస్తామని ఇందిరాగాంధీగారు చెప్పారు. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఆమెమీద వున్న గౌరవాన్ని నిలుపుకోడానికి రూ. 20 లక్షలు ఇచ్చారు. మొదటి దశకు రూ. 50 కోట్లు ఇస్తే ఏ విధంగా అవుతుంది? ఇంకా రూ.500 కోట్లు కావలసిన పరిస్థితి వున్నది. హైలెవల్ కెనాల్ పరిస్థితి కూడా అంతే. రెండవ ఫేజ్ గురించి, భీమా, జూరాల ప్రాజెక్టుల గురించి ఆఖరుకు సింగూరు ప్రాజెక్టు కానీ, నిజాం సాగర్ ప్రాజెక్టులో సిల్ట్ తీసే విషయం కానీ ఎక్కడా లేదే? నిజంగా తెలంగాణా ప్రజలమీద ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రేమవుంటే తెలంగాణా అభివృద్ధి కావాలనుకుంటే ఈ రోజు తెలంగాణాను సశ్యశ్యామలం చేయడానికి తెలంగాణా ప్రజలకు ఉపయోగపడే ఇచ్చంపల్లి ప్రాజెక్టు గురించి ఒకమాట మాట్లాడలేదు. అయ్యా, ఈ రాష్ట్రప్రభుత్వం డబ్బులు యివ్వదు, మా గోడు పట్టించుకోదు. అందుచేత తెలంగాణా నుంచి వచ్చిన వ్యక్తి ప్రధాన మంత్రి అయ్యారు కాబట్టి కనీసం వారి హయాంలో-అయినా ఇచ్చంపల్లి ప్రాజెక్టును నేషనల్ ప్రాజెక్టు చేయాలి. ఒకప్పుడు రూ. 1000 కోట్లు అయ్యేది ఇప్పుడు రూ. 2 వేల కోట్లో, రూ. 3. వేల కోట్లో అవుతుంది. సరిగా ఎంతవుతుందో చెప్పలేము. ఎస్టిమేషన్ వేసి ఈ ప్రాజెక్టును చేసి అన్నివిధాల తెలంగాణా ప్రాంతాన్ని ఆదుకోమంటే దీని గురించి పట్టించుకునే నాధుడేలేడు. ఇచ్చంపల్లి ప్రాజెక్టు వస్తే అది తెలంగాణా వరప్రసాదమే అవుతుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వస్తే 5 జిల్లాలు సశ్యశ్యామలం అవుతాయి. ఎడమ కాలువవస్తే నల్గొండలో 3 లక్షల ఏకరాలు సాగులోకి వస్తాయి. భీమా, జూరాల ప్రాజెక్టులు వస్తే మహబూబ్‌నగరం సశ్యశ్యామలం అవుతుంది. ఆఖరుకు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు 37 వుంటే అందులో 1, 2 అయినా చేశారా? దిండి ప్రాజెక్టుకు రూ. 3 కోట్లు యివ్వలేకపోయారు. దీనికి క్రస్ట్ గేట్ పెట్టించలేకపోయారు. ఒక్క రూపాయి కూడా ఈ ప్రాజెక్టుకు యివ్వలేదు. మా దగ్గర పేరువాల ప్రాజెక్టు వున్నది. దీనికి ఒక్క రూపాయి కూడా పెట్టలేదు. తెలంగాణాలోని ప్రాజెక్టులు వేటికి యివ్వలేదు. తెలుగుగంగ, ఎస్.ఎల్.బి.సి. రెండు ఒకే త్రోవలో పోతే రూ. 400 కోట్లతో పోయేది. కానీ ఇక్కడ ఏమీ కాలేదు. కాకపోతే మద్రాసు నుంచి ఫండ్స్ వస్తున్నాయి కాబట్టి దానికి పెడతాము అంటున్నారు. కానీ తెలంగాణాకు చేసింది ఏమిటి? తెలంగాణా ప్రజలకు దప్పిక తీర్చడానికి ఏమి చేస్తున్నారు? విద్యాపరంగా ఆనాడు తెలుగుదేశప్రభుత్వంలో ఇదే డిమాండ్ వచ్చినప్పుడు ఈ పెద్దమనుషులంతా ఏమి అయ్యారో నాకు తెలియదు కానీ నల్గొండకు రూరల్ యూనివర్శిటీ అప్పుడు సాంక్షన్ అయింది. నిజాంబాద్‌కు మెడికల్ యూనివర్శిటీ సాంక్షన్ అయింది. మహబూబ్‌నగర్‌కు ఇంజనీరింగ్ కాలేజ్ కావాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. కానీ వీటి గురించి ఎవరు పట్టించుకోరు. ఇక్కడ విద్యా విషయాలలో తారతమ్యం వున్నది. ఇది కావాలంటే కార్యక్రమాన్ని ఎందుకు చేయించరు? నిజాంబాద్‌కు సాంక్షన్ అయిన దానిని ఎందుకు ఇంప్లిమెంట్ చేయరు? ఇప్పుడు ఏదో ప్రయివేట్‌గా ఇచ్చాము, ఎవరినో తృప్తి పరుస్తాం అనికాదు. నిజాంబాద్‌లో ప్రభుత్వపరంగా ఒక మెడికల్ కాలేజీ కావాలి. నల్గొండలో రూరల్ యూనివర్శిటీ కావాలి. అదే విధంగా మహబూబ్‌నగర్‌లో ఒక ఇంజనీరింగ్ కాలేజ్ కావాలి. ఇదే గాకుండా ఆదిలాబాద్, కరీంనగర్ ప్రాంతాలలో కొన్ని

అభివృద్ధి పనులు జరగవలసిన అవసరం వున్నది. ఒక ఆర్.టి.సి. బస్ స్టాండ్ విషయంలో ఏ జిల్లాలో ఎలా కట్టారు, ఆర్.టి.సి. పరిస్థితి ఏ విధంగా వున్నదనేది ఒక్కసారి చూడండి. నల్గొండ జిల్లా హెడ్‌క్వార్టర్ అయిన అక్కడ ఆర్.టి.సి. బస్ స్టాండ్‌లో 10 మంది కూర్చోడానికి స్థలంలేదు. ఏ జిల్లా హెడ్ క్వార్టర్‌లోను బస్‌స్టాండ్‌లేని పరిస్థితి వున్నది. కొన్నిచోట్ల గెస్ట్‌హౌస్‌లు రాజభవనాలలాగా కట్టారు. మరి ఆర్.టి.సి. వాళ్ళు తెలంగాణాలో ఎందుకు బస్‌స్టాండ్‌లు కట్టారో నాకు అర్థంగావడంలేదు.

ఇక డైరీ విషయానికి వస్తే తెలంగాణాలో ఒకే ఒక పాల ఉత్పత్తిదారుల యూనియన్ వున్నది. తెలుగుదేశ ప్రభుత్వంలో రంగారెడ్డిజిల్లా, నల్గొండ కలిపి ఒక పాల ఉత్పత్తిదారుల యూనియన్ చేశారు. రాష్ట్ర మొత్తం 9 యూనియన్లు వున్నాయి. నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు కలిపి ఒక మదర్ డైరీ వున్నది. హయత్‌నగర్‌లో ఒక డైరీ కావాలని అంటే దానికి ఎన్ని తిరకాసులో పెట్టారు. తెలంగాణా మంత్రులు, ఎం.ఎల్.ఎ.లు అందరు ముఖ్యమంత్రిగారికి లెటర్ వ్రాసినా వారు ఎందుకు దీనిని పట్టించుకోరో అర్థం కావడంలేదు. తెలంగాణాలో డైరీ వుండవద్దా? తెలంగాణా ప్రజలకు పాలు అవసరం లేదా? కాబట్టి ఈ విధంగా నాయకులు, ఆఫీసర్లు కావాలని తెలంగాణాకు అన్యాయం చేస్తున్నారు. తెలంగాణాకు డైరీ తప్పనిసరిగా రావలసిన అవసరం వున్నది.

ఇక ఇండస్ట్రీస్ విషయానికి వస్తే నల్గొండ ప్రాంత ంలో కొన్ని సిమెంట్ ఇండస్ట్రీస్ తప్ప ప్రభుత్వపరంగా ఒక మంచి ఇండస్ట్రీ అయినా పెట్టారా? ఉన్న ఇండస్ట్రీస్ మూస్తున్నారు. ఆల్విన్ సంస్థ, అజంజాహీ మిల్స్ మూస్తున్నారు. ఇక రేపటికి ఎన్ని ఇండస్ట్రీస్ మూత పడతాయో తెలియని పరిస్థితి వున్నది. ఎ.పి. స్టీల్‌ను అమ్మేతామంటున్నారు. ఉన్న ఇండస్ట్రీస్ అన్నీ అమ్మే ప్రభుత్వం ఏమి చేస్తుంది? పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌లో దొంగలెక్కలు ఇచ్చారు. ఆ లెక్కలు చూస్తే మొత్తం తెలంగాణా – దీనిలో మా తప్పు ఏమీలేదు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారంగా నాలుగు సంవత్సరాలు వుంటే రెసిడెన్షియల్ సర్టిఫికేట్ వస్తుంది. కాబట్టి వచ్చిన వాళ్ళు అందరు ఇక్కడ – నేను ఒకరని చెప్పడంలేదు. ఆంధ్ర, రాయలసీమ, మహారాష్ట్ర, మైసూర్, కర్నాటక, ఆఖరుకు పాకిస్తాన్ అందరు తెలంగాణా అయిపోయారు. ఇవాళ మేము ఒక్కటే డిమాండ్ చేశాము. ఈ రోజు తెలంగాణాకు ఒక్క వరంగల్ యూనివర్శిటీ తప్ప ఇంకొకటి లేదు. ఉన్న యూనివర్సిటీలన్నీ హైదరాబాద్‌లోనే వున్నాయి కాబట్టి మహబూబ్‌నగర్ ప్రాంతంలో కానీ, నిజాంబాద్ ప్రాంతంలో కానీ ఎక్కడయినా ఒక యూనివర్శిటీని యివ్వాలి. పోస్ట్‌గ్రాడ్యుయేట్ సెంటర్స్‌ను, పాలిటెక్నిక్‌లను పెంచవలసిన అవసరం వున్నది. వైస్ ఛాన్సిలర్‌లు, చీఫ్ ఇంజనీర్లు, సెక్రటరీలు తెలంగాణావారు ఎంతమంది వున్నారు? ఇంకా చెప్పాలంటే తమరికి కూడా స్పీకర్ పదవి తెలంగాణా ప్రాంతం నుంచి ఏదో ఒక విధంగా వచ్చిందే తప్ప అసలు స్పీకర్ పదవి కూడా తెలంగాణావారికి రాదు. పోర్టుఫోలియోస్ కూడా తెలంగాణావారికి రావు. మరి తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో ఫైనాన్స్, హోమ్, రెవిన్యూ ఇలా పెద్ద పెద్ద పోర్టు ఫోలియోస్ అన్నీ తెలంగాణావారికి ఇచ్చాము. ఆ రోజు జంటిల్‌మెన్ అగ్రిమెంట్‌తోవున్న వాటిని కాపాడే అవకాశం ఆ ప్రభుత్వానికి దక్కిందని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, ప్రాంతీయ అసమానతలు తొలగిపోవాలని, భాషా ప్రాతిపదికన ఏర్పడిన ఈ రాష్ట్ర 1.30
ప్రజలంతా ఒకే జెండా క్రింద మనగలగాలని మా పార్టీ సిద్ధాంతం అని మరొక్కసారి మనవి మ.
చేస్తున్నాను. ఈ అసమానతలు తొలగిపోవాలంటే ఇటు తెలంగాణా ప్రాంతంలోనూ, అటు

రాయలసీమ ప్రాంతంలోనూ అభివృద్ధికరమైన పనులు చేయవలసిన అవసరం ఉంది. కొంత త్యాగం చేయాలి. వారు కొంత ఓర్పు, నేర్పు చూపవలసిన అవసరం ఉంది. ఏ సోదరుడు అభివృద్ధి చెందకుండా అధ్వాన స్థితిలో ఉన్నాడో, ఆ సోదరుడికిచ్చే ప్రభుత్వ సహాయం సక్రమంగా అందడానికి తోడ్పడవలసిన అవసరం ఉంది. అది విద్య కావచ్చు లేక వైద్యరంగం కావచ్చు. అధ్యక్షా, నేను అంకెల్లోకి పోదలచుకోలేదు. హైదరాబాద్‌లో తప్పించి, తెలంగాణాలోని మిగతా ప్రాంతాలలో ఎక్కడైనా ఒక పెద్ద హాస్పిటల్ ఉందా? ఎక్కడైనా సూపర్ స్పెషాలిటీస్ సెంటర్స్ ఉన్నాయా? ఒక్క ఓపెన్ హార్ట్ సర్జరీ చేసే హాస్పిటల్ ఉందా? చిన్న చిన్న సర్జరీలు తప్ప. ఉదయం రోశయ్యగారు చెప్పారు అల్ట్రా సోనిక్ స్కానింగ్స్ ఉన్నాయన్నారు. అక్కడ ఏమైనా పరికరాలు ఉన్నాయా? డాక్టర్లు ఉన్నారా? వరంగల్‌లో ఏముందో ఏమో తెలియదుకాని, ఏ జిల్లా ప్రధాన కేంద్రంలోనూ కనీసం ప్రిమీసెస్‌ఉన్న పరిస్థితిలేదు. ఈ విధంగా నిర్లక్ష్యం వహిస్తుంటే.....

శ్రీ కె. రోశయ్య:- అంటే ఏడేళ్ళుగా మీరు వేస్తే, నేను తీసేసాను అంటారు ఏమిటి?

శ్రీ యం. రఘుమారెడ్డి:- అంటే, రోశయ్యగారు ఒప్పుకొన్నారు ప్రభుత్వంవద్ద నిధులు సరిగాలేవని. ఉన్నా చేసే వాడు లేడు, చేయించే నాయకుడు లేడు. కాబట్టి దీనిని సరిదిద్దాలని వారు అన్నారు కాబట్టి దానికి నేను ఒప్పుకొంటాను. గత 35 సంవత్సరాలు నుండి ఏమీ జరుగలేదు అని కూడ వారు అన్నారు. దానిని కూడ నేను ఒప్పుకొంటున్నాను. ఈ ప్రాంతీయ అసమానతలు తొలగిపోవడానికి మీ అందరికీ రెండు, మూడు సూచనలు చేసి ముగిస్తాను. మొదటి సూచన ఏమిటంటే, ఇదివరకు చెప్పినట్లుగా ఈ అంకెల గారడీ తొలగిపోవాలంటే ఒక కమిటీని వేయాలి ఇది డాక్యుమెంటా? దీనిని చెత్తలో వేయవలసిన డాక్యుమెంట్‌గా గుర్తించవలేము. ఇది ఒక చెత్త. ఈ డాక్యుమెంట్ ప్రాంతీయ అసమానతలు రేకెత్తించడానికి వచ్చింది కాబట్టి, దీనిని (డాక్యుమెంట్) ఏ ఆధారంగా తీసుకొని చేశారు, ఏ గైడ్‌లైన్స్ ప్రకారం చేశారు, వాటిని నిరూపించుకోవడానికి, సమర్థించుకోవడానికి వెంటనే ఒక మీటింగ్ పెట్టాలని ముఖ్యమంత్రిని కోరుతున్నాను. రెండవ సూచన ఏమిటంటే, భార్గవ కమీషన్ ఏ విధంగా ఏర్పడిందో అదే విధంగా ఈ లెక్కలు తేల్చడానికి ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తిచేత గాని లేక కేంద్రప్రభుత్వంద్వారా వచ్చిన ఒక అకౌంటెంట్ జనరల్‌ద్వారాగాని విచారణ జరిపించి, ఇక్కడ జరగిన అన్యాయాలను నివారించడానికి వెంటనే కేంద్రప్రభుత్వాన్ని కోరవలసిందిగా ఈ హౌజ్‌ను రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ హౌజ్ ద్వారా నేను కోరేదేమిటంటే, ఇక్కడ నుండి ఒక తీర్మానం చేసో, రిక్వెస్ట్ చేసో, ఈ లెక్కలు సరిగా లేవు కాబట్టి, ఒక కమిటీ కావాలని ఒక నిర్ణయం చేయాలని నేను మనవిచేస్తున్నాను. మూడవ సూచన, ఈ ప్రాంతంలో ఇక ముందు కూడ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా జరిగే లెక్కల్లో ఎక్కువ తక్కువలు మానిటర్ చేయడానికి ప్రాంతీయ కమిటీని వేయాలి. ఇది ఈ రోజు అడిగింది కాదు, ఏ రోజు అయితే ఏ కండిషన్ ద్వారా అయితే తెలుగు భాష మాట్లాడే ప్రజలంతా ఒక జండా క్రిందకు, ఒక రాష్ట్రం క్రిందకు రావాలన్నారో, ఆ రోజు చట్టబద్ధంగా ఏర్పడిన తెలంగాణా ప్రాంతీయ కమిటీని పునరుద్ధరించమని కోరుతున్నాను. ఉద్యోగస్థుల నిష్పత్తి తెలియడానికి ఈ కమిటీ కావాలి. తెలంగాణా లెజిస్లేటర్లకు, కార్యకర్తలకు, ఉద్యోగస్థులకు, తెలంగాణా ప్రాంతంవారికి జరిగిన అన్యాయాల్ని చెప్పడానికి అధికారికంగా ఉండడానికి చట్టబద్ధమైన బాడీ ఉంటే తప్ప

ఈ అన్యాయాలు, అసమానతలు తొలగిపోవు. మా ప్రాంతాలే అభివృద్ధి కావాలనే స్వార్థం మాకు లేదు. వెనుకబడిన ఏ ప్రాంతాన్ని అయినా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలి. తెలంగాణా ప్రాంత అభివృద్ధికి స్టాట్యుటరీ పవర్ ఉంది. దీనికి పెద్ద మనుష్యుల ఒప్పందంలో ఉంది. కాని మిగతా వాటికి డెవలప్‌మెంట్స్ మానిటర్ చేయడానికి కూడ కమిటీ వేసుకోవడానికి మాకేమీ అభ్యంతరంలేదు. రాయలసీమ ప్రాంతంలో అభివృద్ధి జరగాలనుకొంటే నాన్-స్టాట్యుటరీ కమిటీని వేయండి. ఇక్కడ అయితే పెద్దమనుష్యుల ఒప్పందం ఉంది కాబట్టి, ఆ ఒప్పందం ప్రకారం స్టాట్యుటరీ కమిటీ వేయాలి. నేను మనవి చేసేదేమిటంటే ఈ రాష్ట్ర ప్రజలందరూ ఐక్యంగా ఉండాలి. ఐక్య రాష్ట్రంగా ఉండవలసిన పరిస్థితి ఉంది. ప్రాంతీయ అసమానతలు రెచ్చగొట్టవద్దు. కొద్దిమంది నాయకులు వారియొక్క స్వార్థం కోసం, రాజకీయ లబ్ధికోసం ప్రాంతీయ అసమానతలు రెచ్చగొట్టారు. అటువంటి అసమానతలు రెచ్చగొట్టకుండా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, తెలంగాణా ప్రాంత అభివృద్ధికి నేను చెప్పిన సూచనలను గమనించి, అకౌంటెంట్ జనరల్ ద్వారా పనిచేసే కమిటీని వేయవలసిందిగా మనవిచేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- తిరిగి సాయంత్రం 4-30 గం.లకు సమావేశమవుదాము.

(The House then adjurned at 1-35 p.m.)

సభ తిరిగి సాయంత్రం 4-30 గం.లకు సమావేశమైనది
(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్రకటన: శాసనసభ్యులు శ్రీ ఎ. నరేంద్ర, శ్రీ బద్దం బాల్‌రెడ్డిగార్ల అరెస్టు, విడుదల గురించి

Mr. Speaker:- I am to announce to the House that Sri A. Narendra and Sri B. Bal Reddy were arrested at 12.30 p.m. on 15-9-1992 near Secretariat and were released at 3.00 p.m. for obstructing regular traffic.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, బాల్‌రెడ్డిగారిని, నరేంద్రగారిని విడుదల చేశారు సరే. దాదాపు 3,500 మంది కార్యకర్తలని రాష్ట్రం మొత్తం మీద అరెస్టు చేయడం జరిగింది. అంతేకాదు, కరీంనగరు, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలో మా కార్యకర్తలని టార్చర్ చేశారని వార్తలు వస్తున్నాయి. దయచేసి వారిని విడుదల చేయించ వలసిందిగా యిక్కడున్న మంత్రి రోశయ్యగారిని అడుగుతున్నాం. అసలు ఇలా ఊహించలేదు. ఎప్పుడు బందు జరిగినా ప్రభుత్వమే బస్సులు, స్కూళ్ళు బందు చేయడం జరిగేది. కాని యిప్పుడు పనికట్టుకుని ప్రతిజిల్లాలో మా కార్యకర్తలని అరెస్టు చేయడం, మిగిలినవారిని లాకప్‌లో పెట్టడం చేస్తున్నారు. ఎం.ఎల్.ఏ.లంటే శాసనసభ జరుగుతోందని విడిచిపెట్టారు. కార్యకర్తల్ని విడుదల చెయ్యాలి. ఇది సరైన పద్ధతికాదు. మేము బాగా డిస్టర్బు అయ్యాం. బైట నుంచి ఫోన్లు వస్తున్నాయి. ప్రభుత్వపరంగా మంత్రిగారిని చర్యతీసుకోమంటున్నాం వారి విడుదల గురించి. We are very much disturbed with these incidents. Our workers are being tortured.

Mr. Speaker:- We will find out immediately.

Sri Ch. Vidyasagar Rao:- It is a fact, Sir.

మిష్టర్ స్పీకర్:- ఇన్ఫర్మేషన్ యిచ్చారు కదా!

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ప్రభుత్వం నుంచి రియాక్షన్ కావాలి సార్. ఇద్దరు లెజిస్లేటర్లను విడుదల చేశారన్నారు. మరి కార్యకర్తల మాటేమిటి? వేలమందిని అరెస్టు చేశారు. What about them? Besides that, they have opened fire also in Toopran, Sir. Thousands of workers have been arrested and they have been tortured in the look ups. What is this? How they are supposed to torture. Till now they have not been released.

Mr. Speaker:- What you want to do now?

Sri Ch. Vidyasagar Rao:- My request is let the Hon'ble Minister for Home give an assurance to our party that all our workers will be released atleast by this evening.

Mr. Speaker:- How can he give assurance? He will find out about it.

శ్రీ కె. రోశయ్య:- వారు చెప్పిన మాట నేను హోం మినిష్టరుగారికి పాస్ఆన్ చేస్తాను. హోం మినిష్టరుగారిని వారు చెప్పిన విషయాన్ని పరిశీలించవలసిందిగా కోరతాను.

## సభాకార్యక్రమము

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఎరువుల గురించి. నత్రజని ఎరువులపై 10 శాతం తగ్గించినందుకు కంగ్రాచ్యులేషన్సు చెబుతూ ఒక రిజల్యూషను పాస్ చేశాము. ఫాస్ఫేటు, పొటాష్ల గురించి పునరాలోచించి పాత ధరలకే ఆంధ్రదేశంలో ఆ ఎరువులను ఇచ్చేలా కేంద్రప్రభుత్వం ఒక హామీ యివ్వడానికి మళ్ళీ ఒక రిజల్యూషన్ పాస్ చేయడానికి మీకేమన్నా అభ్యంతరమా అని రోశయ్యగారిని అడుగుతున్నాను అధ్యక్షా

మిష్టర్ స్పీకర్:- ఆ సబ్జెక్టు అగ్రికల్చర్ గురించి వచ్చినప్పుడు మాట్లాడవచ్చు.

## లఘుచర్చ: తెలంగాణాలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ

Smt. J. Geetha Reddy (Gajwel):- I thank you for the opportunity given to the Legislators of Telangana to vent their feelings before you and before this House. But, Sir, a slight note of dissent, for giving me this opportunity to speak on the subject in the evening because I was awaiting for this opportunity in the morning. Sir, as you have noticed, speaker after speaker, cutting across the party lines, rising above religion, rising above creed and rising above caste, have brought forward the plight of the backward

regions of Telangana. I just wonder why Telangana Region gets step-motherly attitude and step-motherly treatment from the Government. Today, we have all spoken in one voice bringing forward our problems. Sir, I do not stand here demanding a separate Telangana, but I am here demanding justice. As you know very well, Sir, justice delayed is justice denied. All of us here know and I have also watched at close quarters the Telangana agitation that took place in the year 1969. My 4.40
mother Smt. J. Eswari Bai had also actively participated in సా.
that agitation. Several lives were lost in that agitation. That was 22 years ago. Now, I ask the Government today as to what improvement has been done to this backward region considerably. I am not here accusing anybody, or accusing the Government. I am merely laying the facts before you, so that justice may be done. Telangana lags behind in all aspects, be it in education, be it in irrigation, be it in power, be it in employment or be it in employment and health. The disparities, some how, have to be removed. That is what I ask. I represent Gajwel Constituency, which happens to be in Medak District. It is a fact that I represent the backward, drought proned region, which happens to be in Telangana area. I belong to Siddipet division, comprising the areas of Siddipet, Dommat and Gajwel Constituencies. It is a drought affected area. It is worse than the rest of the districts. There is no major project, no major industry and the poor farmers of my area have to depend on the rain-God. If the rain-God does not show any mercy, there will be starvation and starvation deaths. If the Government does not take any action in this aspect, I would be pained to say that my area and my division would end up as a desert. The Hon. Chief Minister in his first visit to Siddipet has made a promise that he would supply Rs. 6 crores to cover the water problems of that area and to give perculation tanks and for construction of check-dams. But, still that promise has not seen the light of the day.

Being a Doctor, qualified not only from our State but also from abroad, I feel that I must stress some points pertaining to the Medical field.

I bring to your kind notice that all the hospitals in the City are built up during the Nizam's period. For the last 60 years, not a single hospital was constructed here. With regard to Directors of Medical and Health Services, no one belong to Telangana. In Health Services, there is one Dr. NarndRaj Singh, who was the only the qualified Doctor and he was put in charge of one wing of the Department and some juniors were made the Directors. Earlier, it was a common department and all the departments were integrated. But now, it was divided into 4, i.e. Director of Health; Director of Medical Education, Director of Vaidya Vidhana Parishad and Director of Family Welfare. I would like to ask this Government as to why this Government could not fined a single Telangana person to head any of these Directorates.

If I come to the aspect of the Medical Colleges, the total Medical Colleges are 9 and one Dental College is there. When there are about 100 seats in the Medical College in Telangana area, there are about 350 seats in Coastal Andhra

with 4 medical colleges. There are 220 seats in Rayalaseema with 2 Medical Colleges functioning. Hyderabad is the free Zone and we should not take City into account while considering the Telangana area.

Coming to P.G. seats in Coastal Andhra region, there are 243 seats, whereas in Telangana, they are 72. With regard to Nursing College in Telangana excepting one Nursing School in Telangana area, there are no Nursing Colleges in Telangana area, while there are 3 in Coastal Andhra Region. The figures and facts speak this. Nobody is here accusing or cursing anybody unnecessarily.

Coming to bed strength including Teaching Hospitals, Dispensaries, P.H.Cs., the total bed strength is 23,722. Out of which 7,747 beds are in Telangana area. This brings the ratio of 32%. Here, I would like to mention that as per the information givesn in the Chart by the Chief Minister at page 12 of the notes, the total bed strength shown for Coastal Andhra area is 11,448 and Telangana is 14,018, which is not correct. When you exclude the Hyderabad, the figure would be only 8,018, i.e. only 26%, that means the bed strength has been not increased but decreased.

Now, I would like to mention about the number of hospitals in different regions. If you take into consideration the Medical Institutions under the control of the Medical and Health Sciences, it is as follows:- Coastal Andhra Region--335 hospitals and in Telangana 127 hospitals; 162 Dispensaries in Coastal Andhra and 32 dispensaries in Telangana. Specialities in Coastal Andhra 15 hospitals with bed strength of 15,082 and in Telangana only 9 hospitals with the bed strength of 1783. The beds in Govt. and Local Body Institutions-- Coastal Andhra Region--11,181 and Telangana Area--3,087. If you think of number of Doctors, Doctors in Coastal Andhra are 2,509 whereas in Telangana, the Doctors are 1544. These are the figures of 1-4-87.

If you take up the ratio of doctors and population given by Indian Medical Council, there should be one Doctor for 3,000 people. We have one Doctor for 14,000 population in Telangana area. Comparitively, in Coastal Andhra, there is one Coctor for 12,000 population.

4·50 సా. Coming to the Institutions like NIMS, I would like to say that this Nizam Institute was established firstly by the Nizam Trust and later it has become an autonomous body. Even the Government funding is not regular and adequate. 336 Doctors are working in NIMS and only 30 are from Telangana. If you take the no. of Professors, out of 17, not even one is from Telangana. Everybody know Dr. Raja Reddy. who is the Director but further down there is no Telanganites worth mentioning. Number of Telangana people there are very low.

(Interruptions)

శ్రీ యం.బి. చౌహాన్:- ఏ మంత్రివర్యులు నోట్ చేసేవారు లేరా సర్?

మిష్టర్ స్పీకర్:- చేస్తున్నారు కూర్చోండి.

శ్రీమతి జె. గీతారెడ్డి:- అందుకనే అన్నాను కదండి, అన్యాయం అయిందని. రాజంగారు నోట్ చేస్తున్నారాండి, ముఖ్యమంత్రిగారు కూడా ఉండి ఉంటే బాగుండేది కాని వారు లేరు.

మిష్టర్ స్పీకర్:- ఏదో డైరెక్టు డిస్కషన్ అయినాక మళ్ళా మాట్లాడండి. రాజంగారు నోట్ చేస్తున్నారని అన్నారు, మరి ఎవరు నోట్ చేస్తున్నారు?

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా ఇబ్బంది ఉంటే ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత మాట్లాడండి, ఎడ్జర్న్ చేయండి.

మిష్టర్ స్పీకర్:- ఎస్, కమింగ్. ఆయనకు ఇంటి దగ్గర ఒక ముఖ్యమైన ఫంక్షను ఉంది. అడ్జర్న్ చేస్తే రేపటికి కాదు. రేపు కూడా ఫంక్షను ఉంది. ఎవరు అయినా ఇంపార్టెంట్‌గా పడుతుంది. హి విల్ కం.

Dr. J. Geetha Reddy:- If you come to the Health University and the Teaching Hospitals in Hyderabad, I would like to ask as to why the Health University is in Vijayawada?

Ignorning the 6 Point Formula, recruitment of Andhra Asst. Surgeons in City and R.R. District is done. They were taken out from the purview of the P.S.C. As in Andhra, I request the Government to have a separate Zone for recruitment to which 5th, 6th and 7th Zones have been clubbed.

All I can say is that technically, Telangana region definitely needs to have a second look at it. Justice has to be done. Sir, one request is that I would like to mention that revival of the Statutory Regional Committee is necessary with the Legislators of Telangana involved in it. Least but not the last, I would like to appeal the Government to furnish a White Paper. I have made some constructive suggestions and there was no criticism made against anybody.

Mr. Speaker, Sir, you being from Telangana area, put your weight in this matter and get us some justice, Sir.

Thank you, Sir.

శ్రీ యం. వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి):- అధ్యక్షా, ఈ రోజు, ఈ సమస్యమీద మాట్లాడేటప్పుడు ఎంతో ఆశతో ఈ సమస్యమీద ఎంతెంత చర్చలు జరుగుతాయోనన్న ఆశతో ఉన్నాము. కానీ, చూస్తూంటే, ఇది ఏదో కొంచం చల్లబడినట్లు, మరి ఏదో పెద్దలందరు కూడా నీరసంగా మాట్లాడినట్లు కూడా తెలుస్తోంది. ఎందుకంటె, మరీ ఈ రోజున విషయాలు చూస్తూంటే, మరి ఇక్కడ మనం మాట్లాడే విషయాలే కాకుండా, వాస్తవంగా ఉన్న పరిస్థితులు కూడా మనం ఒకసారి గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రత్యేకించి మనం ఇచ్చినటువంటి రిపోర్టుల్లోనే 1956 ముందు ఉన్న పరిస్థితి కూడా మీరు మాకు చూపించారు. మరీ మీరు ఇచ్చిన ఫిగర్సునే బేస్ చేసుకుని అనుకున్నప్పుడు ఆ రోజున మరి

తెలంగాణాలో ఆరోజున ఉన్న పాలనా పరిస్థితి – మరి అక్కడ రజాకార్లనే కానివ్వండి, ఫ్యూడల్ వ్యవస్థ కానివ్వండి, ఆ పాలనలో నలిగి, డెవలప్‌మెంటు అంతా ఆగిపోయిందనేది చాలా స్పష్టం. మరి ఆరోజున తెలంగాణా పోరాటంలో కాకుండా, మరి ఈరోజున స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా, ప్రజాస్వామ్య పాలనలో మనకు ఏదో ఒరుగుతుందని ఆశతో ఎంతమందో ముందుకు వచ్చాము. మరి ఈ రోజున చూస్తూంటే, మరి పొద్దున్న, పురుషోత్తమరావుగారు చెప్పారు. మరి ఆ విషయంలో చాలా టెక్నికల్‌గా వేరే విషయాలు లేకపోవచ్చును కాని వారు చెప్పిన దాంట్లో వాస్తవాలు గ్రహించుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజున ప్రత్యేకించి, తెలంగాణా ప్రాంతంలో మరి ఈవాళ జరుగుతున్న విషయాలు ఆలోచిస్తూంటే, పాలనాపరంగా చూసినా కాని, మరి అక్కడ ఉన్న పరిస్థితి చూస్తూంటే, ఎంత భయంకరంగా ఉన్నాయో నేను ప్రత్యేకించి ఇక్కడ చెప్పాల్సిన అవసరం లేదు. మరి దానిని, ఆ పాలనా విధానాన్ని మనం ఇది ఏదో డెవలప్‌మెంటు కోసమో, మరి మామూలు దాని కోసమో అనేటటువంటి చిన్న విషయంలో ఆలోచిస్తే, పరిస్థితులు మాత్రం చాలా భిన్నంగా ఉన్నాయని, ఊహించడానికే చాలా కష్టంగా ఉన్నాయని చెబుతూ ఉన్నాను. ఈవాళ, సరియైనటువంటి పరిస్థితులులేక, ఆలోచనా విధానం లేక అక్కడ ఉన్నటువంటి, టెర్రరిజంవైపు మళ్ళుతూ ఉన్నారు. ఇవాళ సరైన పంథాలో నడిపించడానికి పూనుకోకపోతే, ఇది ఏదో ప్రాంతంగా ఉన్నటువంటి పోరాటమే ఈవాళ ఇది దావాగ్నిలాగా వచ్చే ప్రమాదం ఉంది. కనుక ప్రభుత్వంలో ఉన్నటువంటి వారు దీనిని సరి చేయడానికి, దీనిని సక్రమమైన మార్గంలో పెట్టడానికి, ముందుకు రాకపోతే, పరిస్థితి భిన్నంగా ఉంటుందని మాత్రం మీకు సవినయంగా మనవి చేస్తున్నాను. ప్రత్యేకించి, ఈ రోజు తెలంగాణాలో చూస్తూంటే, మరి ఈవాళ ఇరిగేషన్ సోర్సెస్‌లో, మరి ఇరిగేషను శాఖామంత్రులు ఉన్నారు. మైనర్ నుంచి, మరి మీడియం కూడా మీనుంచే ఉన్నారు, చాలా సంతోషం. వాస్తవంగా చూస్తే, మరి ఇవాళ తెలంగాణాలో ఉన్న ఎగ్రి..టుల్లో మరి ఎప్పటినుంచో, నైజాంకాలం నుంచి ఉన్న టాంకులు అన్నీ చూస్తుంటే, 50 శాతం మాత్రం ఇరిగేషన్ జరుగుతూ ఉంది. మీరు ఇచ్చినటువంటి లెక్కలలో ఉన్న లెక్కలు కూడా కరెక్టుకాదు. ఎందుకంటె, ఈ టాంకులు ఉన్నటువంటి భూములు అన్ని కూడా, టాంకులు అన్ని కూడా, సగం సిల్ట్ అయి, మరి టాంకు కట్టలన్నీ కూడా సగం తగ్గి, ప్రతి టాంకు కింద కూడా, 50 శాతం ఇరిగేషను మాత్రమే ఉందనే వాస్తవాన్ని మీరు ఒప్పుకోవాలని మీకు మనవి చేస్తున్నాను. ఈవిధంగా ఒదిలేస్తే టాంకు కట్టలు తగ్గి, ఈ సిల్టు పెరిగి, వ్యవసాయానికి కూడా, ప్రతి గ్రామంలో కూడా, ఈ సమస్య వచ్చే ప్రమాదం ఉంది. వెనుకటి రోజుల్లో చెరువులో నీళ్ళు ఉంటేనే, పశువులకు, బావులకు కూడా, నీళ్ళు వచ్చేవి. ఈవాళ, బోర్‌వెల్సువేసి, నీళ్ళన్నీ, లాగుతూ ఉంటే, తెలంగాణా ప్రాంతంలో కూడా బోర్‌వెల్‌మీద వ్యవసాయ సాగు నీళ్ళన్నీపోతూ ఉంటే, డ్రై ఏరియాగా అయిపోయే ప్రమాదం ఉంది. ఇది ఎడారిగా మారే ప్రమాదం ఉంది. కనుక – సర్, మీరు క్వశ్చన్ మార్కు పెడుతూ ఉంటే, నాకు డౌట్ వస్తోంది; సర్ – కరీంనగర్‌లో కొంచెం నీళ్ళు పారుతూ ఉన్నాయి కాబట్టి, మీకు ఆ సమస్య రాకపోవచ్చు కాని, మిగతా ఏరియాల్లో పరిశీలిస్తే, మరి బోర్‌వెల్స్ నడుస్తూ ఉంటే, ఇంత గ్రౌండు వాటర్, డ్రై అవుతూ ఉంది, ప్రమాదం అంచుకు వస్తూ ఉంది అని వారందరకు నేను మనవి చేస్తున్నాను. మరి ప్రత్యేకించి మైనర్ ఇరిగేషనులో మనం ఇచ్చినటువంటి నిధులు చాలా తక్కువగా ఉన్నాయి. మరి ఇరిగేషను ప్రకారం కూడా చూసుకున్నా, ఇవ్వాళ మైనర్ ఇరిగేషన్, మీడియం, మైనర్, – నిధులు ఎక్కువ ఇచ్చి, మరి తెలంగాణా ప్రాంతంలో ఈ చెరువు టాంకులు బాగు చేయడమే కాకుండా చెక్ డామ్స్ పెట్టి, చిన్న చిన్న టాంక్స్

అయినా కట్టాల్సిన పరిస్థితి ఉంది· ఇది ప్రత్యేకంగా నోట్‌చేసుకుని, దీనికి చాలా పెద్ద మొత్తంలో నిధులు ఇచ్చి, ఈ టాంక్సును మాత్రం మీరు చేయాలని, ప్రత్యేకించి మినిష్టరుగారికి, గవర్నమెంటుకు ప్రత్యేకమైన సూచన నేను చేస్తూ ఉన్నాను అధ్యక్షా· ఇక ప్రత్యేకించి, ఈవాళ, మీరు ఈ టాంక్స్ అన్నీ చెప్పినప్పుడు, ఒక చిన్న విషయాన్ని మాత్రం చెప్పక తప్పడంలేదు· బోర్‌వెల్స్ అన్నీ క్రిందనుంచి తీసుకొంటుంటే, నల్గొండే కాదు, ఈవాళ నిజామాబాదు లాంటి ప్రాంతంలో కూడా ఫ్లోరిన్ శాతం పెరుగుతూ నీళ్ల సమస్య కూడా వస్తూవుంది· ఇది కూడా మీ దృష్టిలో పెట్టుకోవాలని తెలియచేసుకుంటూ, ఇక ప్రత్యేకించి, మా నిజామాబాదు విషయంలో కొన్ని విషయాలు వచ్చినప్పుడు అక్కడ ఇంటర్ స్టేట్ ప్రాజెక్టు ఉందిలేండి అనే దానిని, ఇంతకు ముందు కూడా మరి తెలుగుదేశం ప్రభుత్వంలో ఉన్నప్పుడు కానివ్వండి, ఇంతకు ముందు కానివ్వండి, దానిని మూవ్ చేయడం జరిగింది· అది ఇప్పుడు నత్తనడక నడుస్తూ ఉంది· కనుక, బాంబేతో, ఇంటర్ స్టేట్ ప్రాజెక్టు కాబట్టి ప్రత్యేకంగా తీసుకుని, దానిని తొందరగా మూవ్ చేయాలని కోరుకుంటూ, అలాగే, సింగూరు విషయం వచ్చినప్పుడు చాలామంది సభ్యులు చెప్పారు, పెద్దలు అందరు చెప్పారు, మాకు కూడా ఏమి చెప్పారంటే, నిజామాబాదులో ఇది కూడా, నిజామాబాదుకు స్టెబిలైజ్‌చేసే టాంకు అని స్పష్టంగా చెప్పడం జరిగింది· ఈవేళ ఇరిగేషన్ 5·00
బడ్జెట్‌లో చూస్తే ఈ సింగూర్ ప్రాజెక్టుకి కేటాయించిన బడ్జెట్ చూస్తూవుంటే, ఇవన్నీ సా·
కూడా ఇరిగేషన్‌కు చూపించిన బడ్జెట్‌లో కలిసి ఉన్నాయి· కనుక సింగూరుకు ఎంత కేటాయింపు అన్నది ఖచ్చితంగా ఇరిగేషన్ బడ్జెట్‌లో ప్రకటించాల్సిన అవసరం ఎంతయినా ఉంది· చాలా సందర్భంలో మేము చూడడం జరిగింది· మరి కృష్ణా నుంచి వచ్చేటప్పుడు గోదావరి నుండి వచ్చేటప్పుడు చాలా లెక్కలు వేశారు· నీరు ఉందా, లేదా అనే సమస్య వచ్చింది· అదే సందర్భంగా మీ ద్వారా ఒకటి అడుగుతా ఉన్నాను· కనీసం 15, 20 టి·యం·సి· ఆఫ్ వాటర్ మంజీర నుంచికాకున్నా కనీసం 4 నుంచి 8 టి·యం·సి·ల నీరు హైదరాబాదుకు ఎందుకు మళ్లించారు? వందల టి·యం·సి·లు సముద్రంలో కలిసిపోతోంది కదా? క్రింద ఉన్నటువంటి ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తే ఈ రోజున ఈ సమయంలో ఉత్పన్నం కాదా అని అడుగుతా ఉన్నాను· ఉన్న 20 టి·యం·సీ·లో 4 టి·యం·సీ·లు నిర్దాక్షిణ్యంగా తీసే సందర్భాలలో 100 టి·యం·సీ·ల నీళ్లను ముట్టుకుంటే ప్రాంతీయ అభిప్రాయాలు వస్తాయని చాలామంది చెబుతున్నారు· మనము ఇటువంటి సమస్యలను ఇటువంటి వారిని ఎంకరేజ్ చేస్తే రాబోయే రోజులలో మంచిది కాదు· కనుక మీరు అందరూ కూడా ఈ విషయంలో ప్రత్యేకించి ఆలోచించాల్సిన అవసరం ఉంది· కృష్ణా నుంచి ఖచ్చితంగా నీళ్లను ఇక్కడకు తీసుకోవాలంటే సత్వర కార్యక్రమాలు తీసుకోవాలి· దానికి అవసరమయితే గోదావరి నుంచి సప్లిమెంట్ చేయాలని దానిలో అభ్యంతరం పెట్టకూడదని ఈ విషయంలో టి·యం·సీ·ల లెక్క ఎలొకేటెడ్ వాటర్ లెక్క మాత్రం దీనిలో ఆలోచించవద్దని స్పష్టంగా తెలియజేస్తున్నాను· అలాగే కౌలాశన ప్రాజెక్టుకి గతంలో నిధులు ఇవ్వడం జరిగింది· ఇప్పుడు నిధులు కూడా కొంచెం తక్కువైనాయి· రాడికల్స్ పేరుమీద అక్కడ పనులు ఆపివేశారు· ఇది కూడా వాస్తవంకాదని మరి వాళ్లు ఏదయినా సిమెంటు దొంగతనాలు చేసినా ఇంకోదానిమీద మందలించారే తప్ప, ప్రాజెక్ట్ కట్టడంలో ఏ రాడికల్స్‌గానీ అక్కడ ఏవరూ కూడా అడ్డు పెట్టలేదు కనుక మినిష్టర్‌గారు సహృదయంతో ఈ విషయం తీసుకొని ప్రత్యేకించి పనులు చేయాలని తెలియజేసుకుంటున్నాను· ఇక ప్రత్యేకించి పశువుల ఆస్పత్రులు విషయం వచ్చినప్పుడు, ఇక్కడ

చాలా తక్కువగా ఉన్నాయి. వాటిని ప్రత్యేకించి తీసుకోవాలి. అంతేకాకుండా ఈ సందర్భంగా ఇంకొక విషయాన్ని మీ దృష్టికి తేదలచుకొన్నాను, ప్రభుత్వం ఏదయితే ఇచ్చిన వివరాలు చూస్తే, ఈవేళ మేమేకాదు సమస్త జనులు అనుమానపడే పరిస్థితి ఉంది. ఎందుకంటే, ఈవేళ ఆంధ్రలో దాదాపు 36 శాతం లిటరసీ హై స్కూల్స్ ఉన్నాయి. తెలంగాణాలోనూ 47 ఉన్నాయి అని మీరు రిపోర్టు ఇచ్చారు. నాకు కాదు అందరికీ అనుమానం వస్తుంది. అందరూ అనుకొంటున్నారు అక్కడ లిటరసీ బాగుంది. అంతేకాదు డెవలప్డ్ ఏరియా అని చెప్పుకుంటూ ఈ ఫిగర్స్ ఎవరు ఇచ్చారో ఎలా పెట్టారోనని చాలా అనుమానాలు కలుగుతున్నాయి. ప్రత్యేకించి ఎలక్ట్రిసిటీ తీసుకున్నప్పుడు 22 గ్రామాలకే 1956వ సం.లో ఎలక్ట్రిసిటీ ఉంది అని చెప్పడం జరిగింది. ఇవన్నీ చూస్తూవుంటే, మీరు ఇచ్చిన దానిలో మాకు ఏ విధమయిన నమ్మకంలేదు. మరి అనుమానాలు కలుగుతూ ఉన్నాయి కనుక ఇప్పటికయినా సరే, స్పష్టమయిన వైట్ పేపర్‌ని ప్రకటించాలని, ఈ సందర్భంగా మరొక విషయంలో మీ దృష్టికి తెస్తూ ఉన్నాను. ఈ రోజున ఏడవ ప్లాన్‌లో ఈ తెలంగాణా ఏరియా పవర్ జనరేషన్ తీసుకోడానికి చాలా తక్కువ నిదులు ఖర్చు పెట్టారు. ఏనిమిదవ ప్లాన్ తీసుకుంటే 20 శాతం కూడా తెలంగాణాలో పవర్‌కు ఎకోకేషన్‌లో ఈ ప్రాంతంలో ఖర్చు పెట్టడానికి కేటాయించలేదు. కనుక ప్రత్యేకించి అవన్నీ సరిచేయాలని తెలియచేసుకుంటున్నాను. ప్రత్యేకించి ఈ రోజున విజయవాడ థర్మల్‌లో 420 మెగావాట్స్ విజ్జేశ్వరం గ్యాస్ ప్లాంట్‌లో 132 మెగావాట్స్, ముద్దనూరులో 420 మెగావాట్స్, కాకినాడలో 300 మెగావాట్స్, కృష్ణపట్టణంలో 1000 మెగావాట్స్, రేణిగుంటలో 100 మెగావాట్స్, రాజమండ్రి దగ్గర పెన్నా, అహోబిలం దగ్గర మీద అన్నీ పవర్ స్టేషన్స్ కడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని పవర్ స్టేషన్స్ ఇస్తూవుంటే మాకు అయ్యింది లేదని, కాని మీరు ప్రత్యేకించి పదివేలకోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్టులు పెట్టేటప్పుడు కనీసం తెలంగాణా ప్రాంతము కూడా డెవలప్‌కాకపోతే చాలా అనుమానాలు వస్తాయి. వచ్చే రోజుల్లో కూడా చాలా అభిప్రాయభేదాలు వస్తాయి కాబట్టి కనీసం ఈ ప్రాంతంలో మేము ఇవన్నీ కూడా బాలెన్స్‌చేసి మణుగూరు దగ్గర థర్మల్ యూనిట్స్ దాదాపు 1000 మెగావాట్స్ కట్టడానికి చెన్నూరు వెల్లంపల్లి దగ్గర 630 మెగావాట్స్ కట్టడానికి మరి హైదరాబాదు దగ్గర వీలైతే బాంబే హైవే నుంచి కనీసం 1000 మెగావాట్స్ తెప్పించి కొత్తగూడెం, రామగుండం థర్మల్ స్టేషన్ ఇంప్రూవ్‌మెంట్ రీమోడలింగ్ చేయాల్సిన అవసరాలు ఉన్నాయి. ప్రత్యేకించి ఈవేళ తెలంగాణాలో 220 కె.వి. లైన్స్ చాలా తక్కువగా ఉన్నాయి. సబ్ స్టేషన్‌లు తక్కువ ఉన్నాయి. నిజామాబాద్ నుంచి కూడా పరిగి, వైద్యనాద్ వెళ్లేటటువంటి 220 లైన్‌ని కూడా డెవలప్‌మెంట్‌చేసి ఇంటర్ స్టేట్ గ్రిడ్ కాబట్టి అది కూడా టేల్ ఎండ్‌లో ఉంది కాబట్టి మీరు ఆ గవర్నమెంట్‌తో మాట్లాడి తొందరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి ఈ రోజు తెలంగాణాలో ఉన్నటువంటి కరెంట్ కోత గురించి మీకు చెప్పాల్సిన అవసరంలేదు. పూర్తిగా తెలుసు. ఇంకొంచెంపోతే మా కరెంటూ పోతుంది. మీరు కూడా కరెంటు తీసేట్టు ఉన్నారు. ఈ సందర్భంగా లో వోల్టేజ్ ఉంది, మరి మోటార్స్ కాలిపోయే పరిస్థితిలో ఉంది. లోవోల్టేజి సమస్యను సరి చేయాల్సిన అవసరం ఉంది. ఈ విధంగా ఈ సందర్భంలో చెప్పేది ఏమంటే, గతంలో కూడా మేము అంతా అప్పటి ముఖ్యమంత్రి రామారావుగారి దగ్గరకి నిజామ్‌సాగర్ ఇష్యూ ఎత్తిపోతల సందర్భంలో మేమంతా వెళ్లి ఆరోజున రిక్వెస్టు చేయడం జరిగింది. మరి తెలంగాణాలో పవర్ విషయంలో కరెంటు మోటార్స్ విషయంలో మీరు మాకు సహాయం చేయాలని అడిగితే కనెక్షన్స్ ఇవ్వడం

జరిగింది· మేమంతా ఆ రోజున చెప్పడం జరిగింది· ఒక్క ప్రాజెక్టు క్రింద ఒక ఎకరం
సాగు చేయాలంటే, 50,000 రూపాయలదాకా ఖర్చు అవుతుంది· ఎలక్ట్రిసిటీ కనెక్షన్‌కి ఆ
రోజు ఒప్పుకోవడం జరిగింది· కానీ ఈ రోజున మళ్లీ చూస్తావుంటే, కరెంట్ కనెక్షన్‌లకు
పదివేల రూపాయలనుంచి చేస్తూ ఉన్నారు· ఇది మాత్రం మేము భరించరాని విషయం·
దానివల్ల చాలా ఇబ్బందులు జరిగేటట్లు ఉన్నాయి· ఒక ప్రక్క కమాండ్ ఏరియాలో ఫ్రీగా
వాటర్ తీసుకొనే సందర్భంలో మేము 30,000 పెట్టి, 40,000 పెట్టి మోటార్‌లు
తీసుకుంటే ఈవేళ మీరు 10,000 కట్టమనడంలో న్యాయంలేదు· కనుక ఈ విషయంలో
మీరు డ్రాప్ చేసుకోవాలి· ప్రత్యేకించి ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్ ఎక్కువ ఇచ్చి కనీసం
ఇరిగేషన్‌లో ఉన్నదానికి కాంపెన్‌సేట్ చేయడానికి 10,000 రూ·లు కూడా మాఫీ చేసితీరాలని
ప్రత్యేకించి ఎలక్ట్రిసిటీ బోర్డ్‌నికూడా మీరు డివిజన్ చేయాలనే అభిప్రాయం ఇంతకు
ముందు జరిగింది· తెలంగాణా ప్రాంతంలో ఎలక్ట్రిసిటీ బోర్డు డివిజన్ స్థాపించవలసిందిగా 5·10
కోరుతున్నాను· అంతేకాకుండా యన్·యస్·ఐ· యూనిట్ కుంటుపడింది· 50 శాతం సా·
కూడా రావడంలేదు· తెలంగాణాలోని భాన్స్వాడ ఏరియాలో ఫ్యాక్టరీలను నెలకొల్పవలసిందిగా
కోరుతున్నాను· గతంలో ముఖ్యమంత్రిగారు రిమోట్ ఏరియా ప్రోగ్రామ్ క్రింద
వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి అన్ని జిల్లాలకు కొంత డబ్బు కేటాయించారు· మా
జిల్లాకు రూ· 12 కోట్లు కేటాయించడం జరిగింది· రూ· 4 కోట్ల పని జరిగింది·
పేమెంట్ రూ· 3 కోట్లు మాత్రమే చేశారు· విమర్శించకపోతే ఏమి చేయాలో చెప్పండి·
ప్రత్యేకంగా తెలంగాణా జిల్లాలలో పని ఆగిపోవడం జరిగింది· ఈ విధానం మంచిదికాదు·
తెలంగాణా ఏరియాలో రిమోట్ ఏరియాలకై కేటాయించిన నిధులను ఖర్చు చేయవలసిందిగా
కోరుతున్నాను· మేము తెలంగాణా డెవలప్‌మెంట్ ఫోరం అన్నప్పుడు ముందుకు వచ్చాము·
సవ్యంగా, సక్రమంగా నడపవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వుంది· ఇది మంచి
వాతావరణంలో కంటిన్యూ చేయాలనే ఆశతో పెట్టాము దీన్ని కంటిన్యూ చేయడానికి
ప్రభుత్వం, అందరూ కలిసి పనిచేయాలి· సంతోషంతో సహకరించాలని కోరుతున్నాను·
తెలంగాణాలోని డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ అన్నీ సక్రమంగా అమలుజరగాలి· ఈ
అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలను తెలుపుతూ, తెలంగాణా అభివృద్ధికి ప్రభుత్వం
సత్వరచర్యలు గైకొనాలని మరొకసారి కోరుతూ శలవు తీసుకుంటున్నాను·

శ్రీ టి· జీవన్‌రెడ్డి (జగిత్యాల):– అధ్యక్షా, ఈనాడు ప్రత్యేకంగా ప్రాంతాలవారీగా శాసనసభ్యులు చర్చకు పూనుకోవలసిరావడం దురదృష్టకరంగా భావిస్తున్నాను· ఆనాడు భాషాపాలిత రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా తెలుగు మాట్లాడే వారందరికీ ఒక రాష్ట్రం కావాలనే భావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది· ఈనాడు, ప్రత్యేకంగా తెలుగు మాట్లాడే వారందరికీ ఒక రాష్ట్రం ఏర్పాటుకావడం అనేది దురదృష్టకరంగా, బాధాకరంగా తెలంగాణా ప్రాంతంవారు భావిస్తున్నారంటే, అందులో ఏమాత్రం అతిశయోక్తిలేదని మనవి చేస్తున్నాను· అధ్యక్షా, మీకు తెలియనిదికాదు· మొట్టమొదటిసారిగా మన తెలంగాణా ప్రాంతానికి చెందిన శాసనసభ్యులందరూ, రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా తెలంగాణా ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని గురించి, అసమానతలను గురించి, వాటిని తొలగించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కానివ్వండి, కేంద్రప్రభుత్వం కానివ్వండి తగు చర్యలను తీసుకోవాలని కోరుతూ, ఐకమత్యంతో ముందుకు రావడం జరిగింది· ఇతర ప్రాంతాలవారు కూడా తమతమ ప్రాంతాలకు అన్యాయం జరిగిందంటూ

తమ సమస్యలను గురించి కూడా చర్చించడానికి అనుమతించవలసిందిగా కోరడం జరిగింది. రాష్ట్రంలోని ఏ ప్రాంతం అయినా వెనుకబడివుంటే ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో వున్నప్పటికీ అభివృద్ధికొరకు పాటుపడవలసి వుంటుంది. తెలంగాణా ప్రాంతానికి ఎప్పుడయితే అన్యాయం జరిగిందో, అసమానత ఏర్పడిందో, దాన్ని తొలగించవలసిందిగా కోరుతూ తెలంగాణా ప్రాంత శాసనసభ్యులంతా ఐకమత్యంతో ముందుకు వచ్చారు. ఈ ఆలోచన యితర ప్రాంతాలవారికి కూడా ఎందుకు వచ్చిందో నాకు తెలియదు. ప్రతి ప్రాంతంవారు తమ ప్రాంతానికి అన్యాయం జరిగినట్లుగా భావించడంవల్ల, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక శ్వేతపత్రం ప్రకటించి 1969 నుండి ఈనాటివరకు యావదాంధ్రరాష్ట్రంలో ప్రాంతలవారీగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి ప్రకటించవలసిందిగా కోరుతున్నాను ఆంధ్రరాష్ట్రంలో తెలంగాణాకు అన్యాయం జరిగిందని మేము భావిస్తున్నాము ఏ ప్రాంతానికి అన్యాయం జరిగితే ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయండి. మా మాటల్లో నిజంవుందో, అబద్ధం వుందో తెలుసుకునే బాధ్యత ప్రభుత్వానికి వుంది కాబట్టి 1969 నుండి ఈనాటివరకు తెలంగాణా ప్రాంతపు ఆదాయం ఎంత, అందులో అభివృద్ధి కార్యక్రమాలకొరకు ఖర్చు చేసింది ఎంత అనే విషయం తెలియజేయవలసిన ఆవశ్యకత ప్రభుత్వంపైన వుందనేది తమద్వారా తెలియజేస్తున్నాను.

ప్రజల అభివృద్ధికి కానివ్వండి, ప్రాంతపు అభివృద్ధికి కానివ్వండి, అక్షరాశ్యత అనేది అత్యావశ్యకం. అక్షరాశ్యత పెంపొందకపోతే, ప్రజలు తమకు కావలసిన హక్కులకోసం పోరాడే అవకాశంలేకుండా పోతుందనేది చెప్పకతప్పదు. 1969నాటి తెలంగాణా యాజిటేషన్‌ను దృష్టిలో వుంచుకుంటూ, సమైక్య ఆంధ్రలో తెలంగాణాకు న్యాయం జరగలేదనే విషయం ప్రభుత్వం గుర్తించాలి సమైక్య ఆంధ్రలో తెలంగాణాకు న్యాయం జరుగదు అనే భావనతో ప్రత్యేక తెలంగాణాకొరకు పోరాటం జరిగింది. ఆనాటి నుండి ఈనాటివరకు వ్యత్యాసం పెరిగిందే తప్ప, తగ్గలేదని మనవి చేస్తున్నాను. 1974 కంటే ముందు ఏవైతే హక్కులు, ముల్కీ రూల్స్ తెలంగాణా ప్రొటెక్షన్‌కొరకు వున్నాయో, ఆనాడు ఆంధ్రరాష్ట్రం 1956లో ఏర్పాటు చేసినప్పుడు, తెలంగాణా వెనుకబడిన ప్రాంతం కనుక ఆ ప్రత్యేక రూల్స్ వుంచాలని అన్నాము. ఆ ప్రత్యేక హక్కులను తదుపరికాలంలో తొలగించడం జరిగింది. ఈ పరిస్థితుల్లో తెలంగాణాకు ఏవిధంగా న్యాయం జరుగుతుందనేది ఆలోచన చేయవలసిందిగా మనవిచేస్తున్నాను. విద్యా విషయానికి వచ్చినప్పుడు ఈనాడు ఆంధ్రప్రాంతంలో 39.8 శాతం లిటరసీ వుంది. తెలంగాణా విషయంలో హైదరాబాదు సిటీని కలుపుకుంటే 34.45 శాతం మాత్రమే వుంది. హైదరాబాదు సిటీని మినహాయించినట్లయితే తెలంగాణాలో లిటరసీ శాతం 20 మాత్రమే వుంది. హైదరాబాదు నగరం రాష్ట్ర రాజధాని అనే పేరుతో తెలంగాణా ప్రాంతంలో భాగం అయినప్పటికీ, ఆనాడు హక్కులను కోల్పోవడమేకాకుండా, ఈనాడు హైదరాబాదు నగరంలో తెలంగాణా ప్రాంతంవారు సెకండ్ గ్రేడ్ సిటిజెన్స్ స్థాయికి దిగజారిపోవడం, బాధాకరం అని చెప్పకతప్పదు. లిటరసీని పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది? If you take the position of primary education, existing schools in Telangana 16,220 where as in Andhra the figure is 22,000 and in Rayalaseema it is 6,120. Like that if you compare the position of High Schools, they are 16,085 in Telangana. We must take into consideration

the Government Schools and aided Schools. ఎయిడెడ్ స్కూల్స్ విషయంలో ప్రభుత్వ పాఠశాలలను నెలకొల్పే అవకాశం లేనప్పుడు, ప్రైవేట్ మేనేజ్‌మెంట్ ముందుకు వచ్చినప్పుడు, వారికి ప్రభుత్వపరంగా ఉద్యోగుల జీతభత్యాలు యిస్తూ, మేనేజ్‌మెంట్‌కు సౌకర్యాలను కల్పించడం ఎయిడెడ్ పాఠశాలల ముఖ్యోద్దేశం. ఆంధ్రలో 2,380 ఎయిడెడ్ పాఠశాలలు వుంటే, తెలంగాణాలో కేవలం 239 వున్నాయి, అదీ హైదరాబాదు సిటీని కలుపుకుంటే. ఒక్క హైదరాబాదు సిటీలో 170 వున్నాయి. అదర్ రేజియన్స్‌తో పోలిస్తే, కేవలం 10 శాతం మాత్రమే తెలంగాణా ఏరియాలో వున్నట్లు తెలుస్తుంది. డిస్పారిటీని తెలియజేయడానికి స్టాటిస్టికల్ యిన్‌ఫర్మేషన్ చెబుతున్నానే తప్ప వేరే వుద్దేశంలేదు. జూనియర్ కాలేజెస్ విషయానికి వచ్చినప్పుడు తెలంగాణాలో 160 జూనియర్ కళాశాలలు వుంటే, ఆంధ్ర రాయలసీమలకు కలిసి 268 జూనియర్ కళాశాలలు వున్నాయి. ఎయిడెడ్ కాలేజెస్ తెలంగాణాలో, హైదరాబాదును కూడా కలుపుకొని 49 వున్నాయి. హైదరాబాదును మినహాయిస్తే మిగతా తెలంగాణాలో కేవలం 22 ఎయిడెడ్ కళాశాలలు మాత్రమే వున్నాయి. ఆంధ్ర, రాయలసీమలను కలిపితే 146 ఎయిడెడ్ కళాశాలలు వున్నాయి. ఇంత వ్యత్యాసం ఒకవైపున కనబడుతూవుంటే అసమానతలులేవని, యావదాంధ్రరాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకపోతున్నామంటే, ఏ విధంగా తెలంగాణాకు న్యాయం జరుగుతుంది? గవర్నమెంట్‌వారు వనరులులేవనే సాకుతో, ప్రభుత్వపరంగా కళాశాలలను నెలకొల్పలేమని, ప్రైవేటు కళాశాలల స్థాపనకు అనుమతిస్తామని అంటున్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ప్రాంతంలో ప్రైవేటుపరంగా ఏవిధంగా కళాశాలలు పెట్టగలం? ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. టీచింగ్ స్టాఫ్‌ను ప్రొడ్యూస్ చేసేటటువంటి బిఇడి కళాశాలల విషయంలో తెలంగాణాలో హైదరాబాదును కలుపుకొని 19 బిఇడి కళాశాలలు వున్నాయి. హైదరాబాదును మినహాయిస్తే మొత్తం తెలంగాణాలో కేవలం 9 బియిడి కళాశాలలు మాత్రమే వున్నాయి. ఆంధ్రప్రాంతంలో 21, రాయలసీమలో 9 మొత్తం 30 బిఇడి కళాశాలలు వున్నాయి. అధ్యక్షా, జిల్లాలవారీ వివరాలు కూడా తెలియజేస్తాను. అధ్యక్షా తెలంగాణాలో, there is no B.Ed. College in Medak District and there are no B.Ed. Colleges in Nizamabad, Khammam, Kareemnagar and Adilabad districts. If you go to Andhra area, except Srikakulam district, there are number of colleges, i.e. B.Ed. Colleges in all the district. అధ్యక్షా, ఈ సమస్య విషయంలో మీరు మా రెస్క్యూకి రావాలి.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, శ్రీకాకుళంలో కూడా బిఇడి కళాశాలవుంది.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, చాలా సంతోషం. కోస్తా ఆంధ్రలో శ్రీకాకుళం వెనుకబడి వుందనుకున్నాను. మాకంటే అడ్వాన్సుగా వున్నందుకు చాలా సంతోషం. మా కొలీగ్ శ్రీమతి గీతారెడ్డిగారు ఇప్పుడు మాట్లాడారు మెడికల్ కాలేజీలగురించి. In 5.20
Telangana area, one medical college is there at Warangal and సా
2 Medical Colleges are at Hyderabad. There are 4 Medical Colleges in Andhra and 2 in Rayalaseema. రాయలసీమ ప్రాంతంలో ఉన్నటువంటి 4 జిల్లాలలో 2 మెడికల్ కళాశాలలు ఉన్నాయి. ఆంధ్ర ప్రాంతంలో 4 మెడికల్ కళాశాలలు ఉన్నాయి. తెలంగాణా ప్రాంతానికి వస్తే ఇన్‌క్లూడింగ్ హైదరాబాద్ 3 మెడికల్ కళాశాలలు ఉన్నాయి. ఎక్స్‌క్లూడింగు హైదరాబాద్ ఒక్క మెడికల్ కాలేజీ ఉంది.

మా దురదృష్టం. ఇప్పుడు వివాదాస్పదంగా ఉన్న ప్రయివేటు మెడికల్ కళాశాలలలో కూడా మా తెలంగాణాకు అన్యాయం జరిగిందని చెప్పకతప్పదు. మొన్నటి మెడికల్ కళాశాలలు తీసుకుంటే except Srikakulam district all the other districts were given medical colleges. తెలంగాణాలోని 5 జిల్లాలలో మెడికల్ కళాశాలలు లేవు. మీరు కరీంనగర్ తీసుకోండి, అదిలాబాద్ తీసుకోండి, నల్గొండ తీసుకోండి, మెదక్ తీసుకోండి, మహబూబ్‌నగర్ తీసుకోండి. అక్కడ మెడికల్ కాలేజీలు లేవు. ఇంత వ్యత్యాసం ఎందుకు? 1988లో శ్రీ ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వాస్తవంగా తెలంగాణా ప్రాంతానికి ఎడ్యుకేషన్ ఫెసలిటీస్ కల్పించడంలో అన్యాయం జరిగింది, ఈ అన్యాయాన్ని రెక్టిఫై చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంమీద ఉందనే ఆలోచనతో then, after careful consideration the Government have decided to give educational facilities in Telangana districts, i.e. (1) Rural University; (2) Agricultural College and (3) Medical College.

They wanted to start these institutions from the next academic year. What happened? Nothing. But the Government is continuous. Let it be T.D.P. Government or past Congress Government. అధ్యక్షా, రాష్ట్రంలో ప్రభుత్వాలు మారవచ్చు కాని ప్రభుత్వం అనేది మాత్రం కంటిన్యుయిటీ ఉంటుంది. 1988లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మీరు ఎందుకు అమలు చేయలేదని అడుగుతున్నాను. ఈ రోజున తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరగడంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పకుండా భాగం పంచుకున్నాయని అంటున్నాను. Let it be Telugu Desam Party Government or Congress Governments. తెలంగాణాకు అన్యాయం జరిగిందని గుర్తించడం వారి కాలంలో కూడా జరిగింది. I do not want to go into details. I do not want to hurt anybody. With regard to past Governments....... వారి కాలంలో కూడా అన్యాయం జరిగింది. Then, with regard to Agricultural Colleges, Sir......అగ్రికల్చర్ కళాశాలలకు వస్తే ఆనాడు తెలంగాణా జిల్లాలలో జగిత్యాలలో అగ్రికల్చర్ కళాశాల నెలకొల్పడానికి కావలసినటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ అన్నీ ఉన్నాయి, అక్కడ నెలకొల్పాలని అందరూ రికమెండుచేస్తే మీరు తీసుకొనిపోయి అశ్వారావుపేటలో పెట్టారు. In what way, the Aswaraopet Agricultural College benefit Telangana people? మీరు చెప్పండి. అందుకోసం ఇక్కడ అగ్రికల్చర్ కళాశాల పెట్టమని చెప్పాము. దాని సంగతి ఏమి అయింది? ఈ విధంగా ఈ అసమానతలను ఎంతవరకు కొనసాగించుకుంటాము. సమైక్య ఆంధ్ర రాష్ట్రం ఉండాలంటే – ఎంతవరకు అయితే ఈ అసమానతలు తొలగించడం జరగదో అంతవరకు ఈ విభేదాలు పెరిగిపోవడం జరుగుతుంది కాని తగ్గే అవకాశం ఉండదు. ఆనాడు తెలంగాణా, ఆంధ్ర యాజిటేషన్సు తరువాత 1974లో అంతకుముందు ఉన్నటువంటి ముల్కీ రూల్సు అన్నీ ప్రక్కకుపెట్టి సిక్సు పాయింట్సు ఫార్ములా ప్రకారంగా సెంట్రల్ యూనివర్శిటీలు, మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగు కాలేజీలు ఎక్కడైనా కాని ఉస్మానియా యూనివర్శిటీకి 36 శాతం, ఆంధ్రా యూనివర్శిటీకి 42 శాతం, శ్రీ వెంకటేశ్వరా యూనివర్శిటీకి 22 దామాషా ప్రకారంగా సీట్లు కేటాయించడం జరిగింది. అది ఏ

ఉద్దేశంతో? 1974లో ఉన్నటువంటి జనాభా ప్రాతిపదికమీద అది ఇంట్రొడ్యూస్ చేయడం జరిగింది. సిక్సు పాయింటు ఫారుములాలో మెన్షన్ చేసారు. This has to be reviewed from time to time.. అని అన్నారు. If you take population census figures from 81 to 91, there is increase in percentages. నేను ఏమి అంటాను అంటే – సిక్సు పాయింటు ఫారుములా ప్రకారంగా ఈ ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఉన్నటువంటి విద్యార్థులకు 36 నుంచి 39 శాతంవరకు సీట్లు హెచ్చించవలసిన అవశ్యకత ఉంది నిజంగా మీరు న్యాయం చేయదలచుకుంటే. ఈ విషయం చాలామంది శాసనసభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడం జరిగింది. కాని ఇంతవరకు దానిమీద ఎటువంటి నిర్ణయం తీసుకోవడం జరగలేదు. ఈ ఇన్‌క్రీజ్ ఎందుకు జరిగిందో ఆలోచించండి. మీరు స్టేట్ పాపులేషను ఇన్‌క్రీజు పర్సంటేజ్ తీసుకుంటే 23%. అది మీరు హైదరాబాద్ డిస్ట్రిక్టు తీసుకుంటే 59%, రంగారెడ్డి డిస్ట్రిక్టు తీసుకుంటే 39%. మీరు ఒకసారి, if so look at the figure of average, it is increased in population by 23% and whereas the increase of percentage in Hyderabad is 59%; and in R.R. district it is 39%, because of migration, migration of other people to Hyderabad City. Hyderabad is the Capital and everybody has got a right to come; but what I say is that at the same time, facilities have to be increased for them, whoever are residing here. ఈ ప్రాంతంలోకి మైగ్రేట్ కావడం చాలా సంతోషము కాని మీరు మైగ్రేట్ అయి వచ్చిన తరువాత పాపులేషను ఇంత పెరిగిన తరువాత కూడా మాకు కావలసిన వసతి సౌకర్యాలు పెంచకుండా ఆ ఉన్న వసతి సౌకర్యాలతో మీరు చదువుకోవాలి, మీరు అభివృద్ధి కావాలి అంటే ఏవిధంగా సాధ్యం అవుతుందో మీరు ఒకసారి ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఈ రిపోర్టులో చూస్తే పారిశ్రామికపరంగా తెలంగాణా ప్రాంతం అత్యధిక అభివృద్ధి చెందిందని వ్రాసి పెట్టారు; చాలా సంతోషం. మీరు స్టాటిస్టిక్సు తీయండి. గౌరవనీయులైన లేబర్ మినిష్టరుగారు ఇక్కడ ఉండి ఆ స్టాటిస్టిక్సు ఇవ్వగలిగితే, ఈ పరిశ్రమలలో ఎంతమంది తెలంగాణా ప్రాంతంవారు ఉద్యోగాలు చేస్తున్నారో చెబితే బాగుంటుంది. It is not even 10%. 90% of employment in these industries are from outside. For the statistics purpose, the Telangana region was developed అని అంటున్నారు. కాని who are benefitting out of it? అది ఎందుకు ఆలోచన చేయరు అని అడుగుతున్నాను. తెలంగాణా ప్రాంతంలో అత్యధికంగా విద్యుచ్ఛక్తిని ఉపయోగించుకొంటున్నారని మీరు అంటున్నారు. మీరు ఒకసారి స్టాటిస్టిక్సు తీయండి. నిజంగా తెలంగాణా ప్రాంతంలో విద్యుచ్ఛక్తి అభివృద్ధి జరిగిందంటే అది 1962 నుంచి 1974 వరకు with the funds of Telangana Regional Committee, it was done. ఆనాడు తెలంగాణా రీజనల్ కమిటీకి ప్రత్యేకమైన అధికారాలు ఇచ్చి, ప్రత్యేకమైన నిధులు కేటాయించి ఈ రూరల్ ఏరియాను డెవలప్ చేయాలని ఏదైతే చెప్పడం జరిగిందో అందులో భాగంగా ఈ తెలంగాణా ప్రాంతంలో విద్యుచ్ఛక్తి సౌకర్యాలు మెరుగుపరచడం జరిగింది కాని తరువాత కాదని మనవిచేస్తున్నాను. If you look into the census figures, you will be knowing the difference, Sir. 1988 సెన్సెస్ ప్రకారం తెలంగాణా

ప్రాంతంలో ని ఫారమ్సు అప్లయిచేసి లక్షా 66 వేల బావులకు విద్యుచ్ఛక్తి కనెక్షన్సు కావాలని దరఖాస్తులు పెట్టుకొని క్యూలో ఉంటే మొత్తం ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో 88 వేలు దరఖాస్తులు ఉన్నాయి. మీరు చెప్పండి, ఎక్కడ న్యాయం ఉంది? అధ్యక్షా, రామగుండం మీ ప్రాంతం. రామగుండంలో నైజాం కాలంలో ఎస్టాబ్లిష్ చేసినటువంటి ఎ పవర్ స్టేషను క్లోజ్‌డౌన్ చేయడమేకాదు ఈ రోజున బి పవర్ స్టేషను కూడా క్లోజ్ చేయాలనే ఆలోచన చేస్తున్నారు. విద్యుచ్ఛక్తి జనరేషను ఎక్కడ చేయాలో ఒకసారి ఆలోచించండి. రామగుండం ఏరియాలో కావలసిన బొగ్గు సౌకర్యం ఉందనే ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ఎన్.టి.పి.సి. ప్రోజకును తీసుకొని వచ్చి రామగుండంలోపెడితే, రామగుండంలో ఉన్నటువంటి బొగ్గును తీసుకొని వెళ్ళి విజయవాడలో పవర్ జనరేషను ఇంక్రీజు చేస్తున్నారు. We are not against the increase of power generation in Vijayawada. మీరు రామగుండం పవర్ స్టేషను గురించి కాని కొత్తగూడెంలోని పవర్‌స్టేషను గురించి కాని స్టాటిస్టిక్సు తీయండి. కొత్తగూడెంలో 618 మెగావాట్ల పవర్ జనరేటింగు కెపాసిటీ ఉంటే, the generation is only 50% రామగుండం ఎ పవర్ స్టేషను క్లోజ్ అయిపోయింది. బి పవర్ స్టేషనులో 62.5 ఉంటే
5.30 the power generation is only 50%. I will give an example of
సా. partial attitude of the A.P.S.E.B. యింతకుముందు గౌరవనీయులైన శాసనసభ్యులు చెప్పారు. ఎలక్ట్రిసిటీ బోర్డు 7 మెంబర్సులో ఒకే ఒక మెంబరు ఈ రీజియన్‌కు సంబంధించిన వారు ఉన్నారు. యిక ఎవరూ కూడా అర్హులు లేరా? If you take the Chief Engineers, not even one person is from this region. నేను ఒక సంగతి ఖచ్చితంగా చెబుతాను. తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరగడానికి పాలనా యంత్రాంగంకన్నా అధికార యంత్రాంగానికి బాధ్యత ఎక్కువ ఉందని చెప్పక తప్పదని మనవిచేస్తున్నాను. అధికారంలో ఏ రాజకీయపార్టీ ఉన్నప్పటికి out of political will to develop this State balancely, they are trying to do something. But trese officers are not allowing. తమరు బడ్జెట్ కేటాయింపులు చూడండి. ఏ సంవత్సరము బడ్జెటు కేటాయింపులు తెలంగాణాకు సంబంధించినవి చూసినప్పటికి ఏ సంవత్సరమయినా పూర్తిగా ఖర్చు పెట్టడం జరిగిందా? యస్.ఆర్.యస్.పి. పరిస్థితి మీకు తెలియనిదికాదు. మధ్యలో ఆగిపోయింది. For Sriramsagar Project, we have got Central Water Commission clearance. It is an approved project which is lying there. Some projects for which there is no Central Water Commission Clearance, are going on. యిది ఎక్కడ న్యాయం. యింత అన్యాయం జరిగితే ఎట్లాగ చెప్పండి. శ్వేతపత్రము ప్రకటించవలసిందిగా కోరాము అందరము. వైట్ పేపరు ప్రకటించిన తరువాత ఏ ప్రాంతానికి అన్యాయం జరిగితే ఆ ప్రాంతము అభివృద్ధి పరచడానికి చర్యలు తీసుకోండి. తెలంగాణాకు జరిగితే తెలంగాణా అభివృద్ధికి చర్యలు తీసుకోండి. శ్రీకాకుళం జిల్లాకు అన్యాయం జరిగితే శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి పరచండి. ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ డెవలప్‌మెంట్ చర్యలు తీసుకోండి. భార్గవ కమీషను రిపోర్టులో – ఎక్కడైతే సమైక్య రాష్ట్రములో ఏ ప్రాంతము అయితే అభివృద్ధి చెందకుండా వెనుకబడి ఉందో ఆ ప్రాంతాన్ని అభివృద్ధిపరచేందుకు చర్యలు తీసుకోండి. మీరు ఈ విధంగా ఆలోచన చేయండి. As the Government is in the defence

we are in the offence. నేను చెప్పినటువంటి తప్పులు - మీరు సరిచేస్తామని చెప్పాలి. అది ఏమీ లేదు. Try to rectify the things. యిదివరలో తప్పులు జరిగినవి. ఆ తప్పులు సరిదిద్దండి. సమైక్యంగా రాష్ట్రము నిలబడేందుకు కాపాడండి. Don't compel the Telangana people again to demand for separate Telangana, I am telling. If the situation continues the Telangana will be compelled to go again for separation. నేను చెబుతున్నాను. ఈ రోజు నాయకత్వం మీద సామాన్యుడు నమ్మకం లేక నోరు మూసుకుని ఉంటున్నారు. They have seen two agitations. In the first agitation some of the political parties have not come out. దీనిమీద కొన్ని రాజకీయ పార్టీలు పక్షపాతంతో పని చేస్తున్నాయి. యిప్పుడు అన్ని రాజకీయ పార్టీలు తెలుగుదేశం పార్టీతో సహా.... Though the T.D.P. is in the main opposition, they have come and joined hands with the Congress Party. It is not the question of any political party. It is the question of Telangana region. Let us fight together and try to do justice for the Telangana area. చెబుతున్నారు. హైదరాబాదు రాజధాని నగరం వాస్తవంగా తెలంగాణా ప్రాంతానికి చెందినది. దాంట్లో అనుమానంలేదు. That stage has gone. కాని ఈ రోజున యిది తెలంగాణా ప్రాంతానికి చెందినది లేకుండా చేసింది. Today that stage has come. హైదరాబాదు నగరం గురించి మాట్లాడినప్పుడు యిక్కడ ఉంటూ యిక్కడ మంచినీరు త్రాగుతూ డ్రైనేజ్ సౌకర్యాలు గురించి, రోడ్లు గురించి ఒక్కరూ మాట్లాడలేరు. హైదరాబాదు నగరానికి మంచినీటిసౌకర్యము కల్పించే నిమిత్తం 10 సంవత్సరముల నుంచి చెబుతున్నారు. మాటలు చెబుతున్నారు తప్ప అమలు చేయడంలేదు. It is not the question of Krishna or Godavari waters which is feasible. That report is there in your presence. The Krishna and Godavari rivers' catchment area to the extent of 70% is in Telangana. ఎక్కడ అయినది సార్. నాగార్జునసాగరు నుంచి నీరు తెచ్చుకునే ఫెసిలిటీ ఉంది. ఖర్చు తక్కువ అవుతుందని చెప్పినారు. Why you are delaying it? మద్రాసు నగరానికి నీళ్లు యివ్వడానికి ప్రయత్నం చేస్తూ హైదరాబాదు నగరానికి నీళ్లు యివ్వడానికి ఎందుకు ప్రయత్నం చేయరు? దీని గురించి ఎందుకు ఆలోచించరు అని అడుగుతున్నాను. ఈ రోజున తెలంగాణా ప్రాంతములో జరిగినటువంటి అన్యాయంవలన మేలుకొలుపు కలిగింది. తెలంగాణా ప్రాంతానికి జరిగినటువంటి అన్యాయాలను, అసమానతలను తొలగించండి. సమైక్య ఆంధ్రప్రదేశ్‌ను కాపాడండి. లేకుంటే We will be compelled to go for separate State. శ్వేతపత్రాన్ని ప్రకటించండి. తెలంగాణా ప్రాంతానికి జరిగినటువంటి అన్యాయాన్ని సరిదిద్దండి. అవకాశం యిచ్చినందులకు ధన్యవాదాలర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

సి.హెచ్. విఠల్‌రెడ్డి:- మహోన్నతమైన, పవిత్రమైన స్వాతంత్ర్య పోరాటములో భాషా ప్రయుక్త రాష్ట్రము ఏర్పడినది. దేశ వ్యాప్తంగా భాషా ప్రయుక్త రాష్ట్రం కావాలని ఎన్నో త్యాగాలు చేసిన మహానేయులు ఉన్నారు. దాని పర్యవసానంగానే ఆంధ్రప్రదేశ్ సమైక్య రాష్ట్రంగా ఏర్పడడం జరిగింది. ఈ సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కావాలని

-భారత కమ్యూనిస్టు పార్టీ వీరోచితమైన పోరాటాలు జరిపింది· కామ్రేడ్ శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు "విశాలాంధ్రలో ప్రజారాజ్యం" అనే పుస్తకాన్ని వ్రాశారు· అందులో సూచనలు ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడ్డ ప్రాంతాలు అభివృద్ధి చెంది ఉంటే – ఈనాడు ఈ నినాదము వచ్చేదికాదు· ఈ చర్చ వచ్చేదికాదు· ఈ విషయాలు వచ్చేవికావు· యివి పరిశీలన చేయవలసిన అవసరం ఎంతో ఉంది· తెలంగాణాలో మేజరు ప్రాజెక్టులు అయిదు ఉన్నాయి· అవి నాగార్జునసాగరు, శ్రీరాంసాగరు ప్రాజెక్టు, జూరాల ప్రాజెక్టు, శ్రీశైలం లెఫ్ట్ బ్రాంచి కేనాల్, సింగూరు ప్రాజెక్టు – ఈ అయిదు ప్రాజెక్టులు తెలంగాణా లిస్టులో ఉన్నవి· ఈ ప్రాజెక్టులు వెనుకబడ్డ ప్రాంతమైన తెలంగాణాకు చెందినటువంటి శ్రీరాంసాగరు ప్రాజెక్టుకు సంబంధించి హైదరాబాదు స్టేటుకు పూర్వమే 330 టి·యం·సి· వాటరు ప్రాజెక్టుగా ఎస్టిమేట్ తయారు చేయడం జరిగింది· మద్రాసు, బొంబాయి, మధ్యప్రదేశ్ రాష్ట్రాలతో ఒక ఒప్పందానికి 330 టి·యం·సి· ప్రాజెక్టుగా రావడం జరిగింది· ఆ విధముగా నిర్ణయం చేయడం జరిగింది· అందులో 40 లక్షల యకరాల సాగు అని అందులో వ్రాసినారు· కరీంనగర్, ఖమ్మం, వరంగల్లు, అదిలాబాదు, నల్గొండ
5·3 సా· జిల్లాలు ఇరిగేట్ అవుతాయని వ్రాసినారు· కరువు ప్రాంతాలకు ఆ నీరు తీసుకుని పోబడుతుందని అందులో చెప్పడం జరిగింది· కాని దురదృష్టమేమోగాని – సమగ్రమైన ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత 250 టి·యం·సి·కి తగ్గించారో అర్థము చేసుకోవలసిన అవసరం ఉంది· తరువాత 200 టి·యం·సి·లకు, తరువాత 150 టి·యం·సి·లకు, ఆ తరువాత 112 టి·యం·సి·లకు కుదించారు· కరువుకు గురయ్యే ప్రాంతాలకు నీరు తీసుకుని పోవాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు నల్గొండ మెట్ట ప్రాంతాలకు, కరీంనగరు మెట్ట ప్రాంతాలకు నీరు తీసుకుని పోవాలనే ఉద్దేశింపబడిన ఈ ప్రాజెక్టు ఎందుకు 112 టి·యం·సి· వాటరుకు తగ్గించవలసి వచ్చిందో మీ ద్వారా మంత్రిగారిని
5·40 సా· తెలియచేయాలని కోరుతున్నాను· ఇది గుర్తించవలసిన అవసరం ఉన్నది· అదే విధంగా లోయర్ మానేరు అని క్రింద కట్టారు అధ్యక్షా· దాని పర్యవసానంగా ఎక్కడైతే మెట్ట ప్రాంతం ఉన్నదో ఆ మెట్ట ప్రాంతానికి నీరు పోవడంలేదు· అందుకే ఇప్పుడు ఒక నినాదం చేపట్టారు అధ్యక్షా· ఏమిటంటే అప్పర్ మానేరు ప్రాజెక్టు కడతాము అని, రిజర్వాయరు కడతాము అని· అది ఎస్టిమేట్లు తయారు చేస్తున్నారు· దానికి ఒక వెయ్యి కోట్లు కావాలట· ఆ వెయ్యి కోట్లు అయినట్లయితే అప్పర్ మానేరు ఏదైతే ఉన్నదో అది నిర్మాణం చేస్తాము అని అంటున్నారు· ఇది ఇప్పుడు సాధ్యమయ్యేది కాదని నేను స్పష్టంగా చెప్ప దలచుకున్నాను· అదే శ్రీరామసాగర్ లెఫ్ట్ బ్యాంకు కెనాల్ మనం చూస్తున్నాము ఈనాడు 112 టి·ఎం·సి·లు చూసినట్లయితే అది కూడ 50 శాతము కార్యక్రమమే జరిగింది· సుమారు 50 టి·ఎం·సి·లనే మనం ఉపయోగించుకుంటున్నాము· మిగతా టి·ఎం·సి·లను ఉపయోగించుకోవడం జరగడంలేదు· అందుకే ఈ శ్రీరామసాగరు ప్రాజెక్టు పూర్తిగా నిర్మాణం జరగాలంటే 600 కోట్ల రూపాయలు కావలసిన అవసరం ఉన్నది· అదిగాక ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయము కూడ మనకు చేయడం జరిగింది· దానిని కూడ మనం ఉపయోగించుకోవడంలేదు· అది కూడ మనం గమనించవలసిన విషయం· అట్లనే జూరాల ప్రాజెక్టు అధ్యక్షా, మహబూబ్‌నగర్‌లో చాల కరువు కాటకాలకు గురి అవుతున్న మహబూబ్ నగర్ ప్రాజెక్టు ఉన్నది· ఈ ప్రాజెక్టులో మనం చూసినట్లయితే 1956లో ఇంతకన్న ప్రధానం 17·84 టి·ఎం·సి· ఉండగా ఎస్టిమేట్ చేయగల దానిని 10 టి·ఎం·సి·లకు తగ్గించడం జరిగింది· అదే విధంగా అప్పుడు ఆ ప్రాజెక్టు నిర్మాణం చేసినట్లయితే

200 కోట్లకే పూర్తి అయ్యేది. కాని ఈనాడు 200 కోట్లకు పూర్తి అయ్యే పరిస్థితిలేదు. ఆ ప్రాజెక్టుకు నిస్సబ్దతలో పడింది. దానిని పూర్తి చేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉన్నది అనేది గమనించవలసి ఉన్నది. ఈనాడు మన ఆంధ్రప్రదేశ్‌లో 6 కోట్ల ప్రజలయొక్క సమస్య ఈనాడు ముఖ్యంగా ఉన్నది అని నేను మనవి చేస్తున్నాను. కర్నాటకలో అప్పర్ కృష్ణా ప్రాజెక్టు నిర్మాణము జరుగుతున్నది. ఒకవేళ అది నిర్మాణము జరిగినట్లయితే మనకు టి.ఎం.సి.లు ఎక్కడనుంచి వస్తాయి? నేను అడగదలచుకున్నాను. కాబట్టి ఈ రాష్ట్రప్రభుత్వం యొక్క బాధ్యత, మన బాధ్యత ఇందులో రాజకీయ భేధాలులేకుండా సమైక్యంగా ఉండి ఈ అప్పర్ కృష్ణా ప్రాజెక్టు కర్నాటక నిర్మిస్తున్నారు అది ఆపవలసి ఉన్నది; ఆందోళన చేయవలసిన బాధ్యత ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 6 కోట్ల ప్రజలయొక్క ధ్యేయము, ఆశయము. ఆ ప్రాజెక్టు కట్టినట్లయితే మనకు తెలుగు గంగకి నీరు రావాలి, తరువాత జూరాల ప్రాజెక్టుకి నీరు తగ్గిపోతాయి, ఇంకా ప్రాజెక్టులు అన్నిటికి తగ్గిపోతాయి, ఇది ప్రధానమైన సమస్య అని మనం గుర్తించవలసిన అవసరం ఉన్నది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో నివశిస్తున్న 6 కోట్ల ప్రజలయొక్క సమస్య గనుక మనందరము కూడ ఆందోళనకరంగాచేసి తీవ్రమైన పోరాటాలుచేసి కేంద్రప్రభుత్వ దృష్టికి తెచ్చి, ఈనాడు కేంద్రంలో కూడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది, కర్నాటకలో కూడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది కాబట్టి వెంటనే ఈ అప్పర్ కృష్ణా ప్రాజెక్టుని, అనుమతిలేకుండా ఏ నిర్మాణం చేస్తున్నారో దానిని ఆపేందుకు మనం ఆందోళన చేయవలసిన అవసరంకూడ ఉన్నదని నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను. అదే విధంగా నాగార్జునసాగర్ నిర్మాణం అధ్యక్షా, నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం చేయకుండా మొదలే జూరాల ప్రాజెక్టు నిర్మాణం చేసినట్లయితే ఏ విధంగా ఉండేది. పూర్వం దీనిని విడిచిపెట్టి క్రింద నాగార్జున సాగర్ ప్రాజెక్టు కట్టారు, నేను భేదించడంలేదు, కాని ఫస్టు జూరాల ప్రాజెక్టు నిర్మాణము తరువాత మనం నాగార్జునసాగర్ నిర్మాణం చేసినట్లయితే ఈనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సమగ్రంగా వ్యవసాయికంగా అన్నివిధాల అభివృద్ధి అయ్యేది. అట్లాకాకుండా అసలు నాగార్జునసాగర్ కట్టి జూరాల ప్రాజెక్టు వెనుకకు పెట్టి ఎక్కడ నుంచి కెనాల్ వస్తున్నదో, ఎక్కడ నుంచి నీళ్ళు వస్తాయో ఆ నీళ్ళని ఆపకుండా క్రింద ఆపి, ఈనాడు జూరాల ప్రాజెక్టు నిర్మాణంలో చాల వెనుకబడి ఉన్నది కాబట్టి, మీరు ఈ విధంగా గమనించాలని నేను మనవిచేస్తున్నాను. ఇట్లానే మధ్యతరహా ప్రాజెక్టులు అధ్యక్షా. మీరు చూసినట్లయితే మధ్యతరహా ప్రాజెక్టులు మనకు 13 ఉన్నాయి. ఈ 13కి మనం చూసినట్లయితే ఎన్నిమేట్లు వివరాల చదవదలచుకోలేదు, ఇవి అన్నీ చూసినట్లయితే 20 టి.ఎం.సి. నీరు అవసరం. దీనికి 150 కోట్లు రూపాయలు ఖర్చు అయ్యేటట్లయితే ఈనాడు 13 మీడియం ప్రాజెక్టులు పూర్తి అయ్యేవి. కాని ఇప్పుడు చూసినట్లయితే 6 టి.ఎం.సి.లనే వాడుకుంటున్నాము. అదేవిధంగా 76 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టాము. ఆ ప్రాజెక్టులు కూడ పెండింగులో ఉన్నాయి. అదేవిధంగా మేజర్ ప్రాజెక్టులు కూడ చూడండి. మేజరు ప్రాజెక్టులు ఈనాడు చూసినట్లయితే మల్టీపర్పస్ ప్రాజెక్టులు అధ్యక్షా. మల్టీపర్పస్ భీమా లిఫ్టు ఇరిగేషన్ ఉన్నది. మల్టీపర్పస్ ప్రాణహిత లిఫ్టు ఇరిగేషను ఉన్నది. ఎస్.ఆర్.ఎస్.ఎఫ్. ఇరిగేషన్లు ఉన్నాయి. ఈ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టులు కూడ మనం పూర్తి చేయడంలేదు. దానికి 400 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి. కాని ఇప్పుడు చూసినట్లయితే దాని ద్వారా 300 టి.ఎం.సి. వాడుకునే

అవకాశం ఉన్నది. కాని దానిని 400 వెయ్యిల కోట్లు ఖర్చు పెట్టినట్లయితే ఈ 9 మేజర్ లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి అయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి దీనిని కూడ మీరు గమనించడంలేదని మనవి చేస్తున్నాను. అదేవిధంగా 37 ఇరిగేషన్ ప్రాజెక్టులు ఉన్నాయి. చాల విచారకరం నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను, అది 85 టి.ఎం.సి.లు మనకు ఉన్నాయి. అదేవిధంగా 500 కోట్లు ఖర్చు పెట్టినట్లయితే 37 మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు మనకు వచ్చే అవకాశం ఉన్నది. కాబట్టి దీనివలన ఎంత ఉత్పత్తి పెరుగుతాది ఎంత మనకి దానివల్ల లాభపడతామో మనం అర్థం చేసుకోవలసిన అవసరం ఉన్నది. నేను చాల విచారపడుతున్నాను. నాలుగవ పంచవర్ష ప్రణాళికలోగాని, ఐదవ పంచవర్ష ప్రణాళికలోగాని, ఆరవ పంచవర్షప్రణాళికలోగాని, ఈ వర్కున్ను టేకప్ చేయడం జరగలేదు. దానివలన మనం గమనించవలసిన అవసరం కూడ ఉన్నదని నేను మీతో ప్రార్థిస్తున్నాను. అట్లనే నాగార్జునసాగర్ ప్రాజెక్టు జాయింటు ప్రాజెక్టు. తెలంగాణా, ఆంధ్ర విభేదాలు లేకుండా ఈ జాయింటు ప్రాజెక్టు. దీనిని 1956 ఎగ్రిమెంటు ప్రకారంగా తెలంగాణా ప్రాంతంలో 50 శాతము నీళ్లు ఇవ్వవలసిన అవసరం ఉన్నది. అది లిఫ్టు ఇరిగేషను ద్వారా మనము చూస్తున్నాము. తెలంగాణాకి 87.5 టి.ఎం.సి.లు ఇవ్వవలసి ఉన్నది, గాని అది కూడ ఇవ్వడంలేదు. అదేగాక శ్రీశైలము లిఫ్టు ఇరిగేషన్ కెనాల్ ఉన్నది. మనము కరువుకాటకాలకు గురి అవుతున్న నల్గొండలో ఈ లిఫ్టు కెనాల్సుద్వారా మనం నీరు లిఫ్టు చేయవలసిన అవసరం ఉన్నది. అది కూడ పని జరుగుతున్నది. అది జాప్యముగా జరుగు తున్నదని నేను మనవి చేస్తున్నాను. ఇచ్చంపల్లి ప్రాజెక్టు ఉన్నది. అది ప్రధానమైన ప్రాజెక్టు. అది ఇప్పటికి నిర్మాణంలేదు, పూర్తికావడంలేదు, చర్యలులేవు, అది పెండింగులో ఉన్నది. దానిని కూడ మనం టేకప్ చేయవలసిన అవసరం ఎంతో ఉన్నది. విద్యుత్‌రంగం విషయంలో నేను చెప్పవలసి వస్తుంది. విద్యుత్‌రంగం చూసినట్లయితే రామగుండం అధునాతన విద్యుత్ కేంద్రం అప్‌గ్రేడ్ చేసేందుకు కొత్తగూడెం కూడ అప్‌గ్రేడ్ చేసేందుకు ముద్దునూరులో ఒక థర్మల్ కేంద్రం నిర్మాణం చేసేందుకు ఎస్టిమేట్ చేసినారు. వెయ్యి కోట్ల రూపాయలు ఎస్టిమేట్ చేశారు. ఆ వెయ్యి కోట్లు ఖర్చు కావడంలేదు. బొగ్గు సమీపంలో ఉన్నది, మంచి విద్యుచ్ఛక్తి లభించే అవకాశం ఉన్నది. కాని మనం చూసినట్లయితే వెయ్యి కోట్లు ఎస్టిమేట్‌చేసి దానిని మూలపడబెట్టారు. సంపూర్ణంగా విఫలంకావడం జరిగింది. ఆ థర్మల్ విద్యుత్ కేంద్రాలను కూడ తీసుకోవడంలేదు. అదే విధంగా మనం చూసినట్లయితే జూరాల ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్నది. కాని ఇక్కడ విద్యుచ్ఛక్తియొక్క కేంద్రం ఇప్పుడు ప్రారంభించారు, అధ్యక్షా. అట్లనే కాకతీయ కెనాల్‌కి జల విద్యుత్ కేంద్రం కట్టే అవకాశం ఉంటుంది. సరస్వతీ కెనాల్‌కి ఉంటుంది. అట్లనే మధ్య తరగతి ప్రాజెక్టులకు కూడ మనం జల విద్యుత్ పెట్టినట్లయితే విద్యుచ్ఛక్తి ప్రొడ్యూసు అవుతుంది. అదేవిధంగా ప్రధానమైనది నాగార్జునసాగర్ కొండ ఉన్నది అధ్యక్షా, అందులో అణు విద్యుచ్ఛక్తి నిర్మాణంచేసే అవకాశం కూడ ఉన్నది. ఇక్కడ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము ఉన్నది, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది. దీనిని వేరే ప్రాంతానికి తరలించేందుకు వేరే ఆలోచన ఉన్నది. అధ్యక్షా, అది కూడ దృష్టిలో ఉంచుకుని నాగార్జునకొండలో ఆటమిక్ విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని స్థాపించవలసిన అవసరం ఉన్నది. దీనిని గురించి కూడ మనం అందరము కూడ ఆందోళన చేయవలసిన బాధ్యత, పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది. రాజకీయ విభేదాలులేకుండా దీనిని సాధించుకునేందుకు మనందరము కూడ కృషి చేయాలని నేను మీతో మనవి చేస్తున్నాను.

అదేవిధంగా తెలంగాణా జిల్లాల్లో 220 కె.వి. స్టేషనుల నిర్మాణం చాల జిల్లాలలో ఇంకా
చేయలేదు, దానిని కూడ దృష్టిలో ఉంచుకోవలసిన అవసరం ఉన్నది. ఇక మూడవది నేను 5.50
మీతో ప్రార్థిస్తున్నాను. నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఉన్నది. అది బోధన్‌లో ఉన్నది, నా
జహీరాబాదులో ఉన్నది, మంబోజిపల్లిలో ఉన్నది. ఈ ప్రాంతములో ఎకరానికి 30, 40
టన్నుల చెరకు ఉత్పత్తి అవుతుంది. కాని దీనిమీద వచ్చే లాభాలు మనము చూసినట్లయితే
హిందూపురం, బొబ్బిలికి తరలించారు. తెలంగాణాలో ఎకరానికి 30, 40 టన్నుల చెరకు
ఉత్పత్తి అయ్యే భూములు, సారవంతమైన భూములు ఉన్నాయి. కాని ఈ లాభాలు వేరే
ప్రాంతాలకు తీసుకుపోవలసిన అవసరంలేదు. ఆ ప్రాంతాలు అభివృద్ధి కావద్దని నా
ఉద్దేశంకాదు. అక్కడ పెట్టుబడి పెట్టి అక్కడ కూడా పరిశ్రమలు స్థాపించడంలో నాకు
అభ్యంతరంలేదు. కాని ఇక్కడ వచ్చిన లాభాలు వేరే ప్రాంతాలకు తరలించకుండా మన
తెలంగాణాలో ఇంకా వేరే ప్రాంతము మిగిలి ఉన్నది కాబట్టి పరిశ్రమలు స్థాపించాలని
నాయొక్క ఉద్దేశం. ఇక్కడ ఒకటే పరిశ్రమ ఉన్నది. మనము చూసినట్లయితే
అల్యూమినియం ఫ్యాక్టరీ. ఇప్పుడు ఈ మధ్యలో అమ్మదలుచుకొన్నారు. నేను చాలా విచారి
పడుతున్నాను. ఇక్కడ చూసినట్లయితే పేపర్ ఫ్యాక్టరీ ఉన్నది కాని మనము చూసినట్లయితే
ఇక్కడి నుంచి తీసుకొని పోయి పెట్టారు, కడపలలో దీని బ్రాంచీలు పెట్టారు దాని
పర్యవసానంగా ఏమి జరుగుతున్నదంటే కోట్ల రూపాయల నష్టం జరుగుతున్నది. మనము
చూసినట్లయితే ఈ ఫ్యాక్టరీ వేరే వారికి, ప్రైవేటువారికి పోతున్నది. ఇది
మేనేజ్‌మెంటుయొక్క తప్పు, తరువాత ప్రభుత్వంయొక్క నిర్లక్ష్య భావమే దీనికి ప్రధానంగా
నష్టాలకు కారణమని నేను భావిస్తున్నాను. అందుకే నేను రెండు మూడు సూచనలుచేసి
ముగించేదానికి ప్రయత్నం చేస్తాను.

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ఒకటి చట్టబద్ధమైన రీజినల్ కమిటీ ఏర్పాటు చేయాలి. రెండవది, వైట్ పేపర్ ప్రకటించాలి. ప్రభుత్వానికి వైట్ పేపర్ ప్రకటించవలసిన బాధ్యత ఉన్నది. అట్లానే ఎక్కడయితే కరువు ఏరియాస్ ఉన్నాయో మీరు అంతా సెలక్షన్ చేయండి, వాటిని అభివృద్ధి చేసేటందుకు ప్రయత్నం చేయండి. నేను మీ ద్వారా సభ్యులందరిని ప్రత్యేకంగా ప్రార్థిస్తున్నాను. ఈనాడు మనకు సమైక్య ఆంధ్రప్రదేశ్ ఉండాలి. అంటే మనమందరం కూడా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసేటందుకు మనము త్యాగాలు చేయవలసిన బాధ్యత మనందరిపైన ఉన్నది. కాబట్టి, నేను ప్రత్యేకంగా అన్ని ప్రాంతాల శాసనసభ్యులను కోరుతున్నాను, ప్రజలను కోరుతున్నాను. ఈనాడు సమైక్య ఆంధ్రప్రదేశ్ ఉంటేనే మనము అభివృద్ధిని సాధిస్తామని సంపూర్ణంగా విశ్వాసం ఉంది. కాని దానిని ప్రభుత్వం కూడా ఈనాడు ఆలోచించవలసిన అవసరం ఉన్నది. నేను మీద్వారా ఒకటి మనవి చేస్తున్నాను. ఈనాడు తెలంగాణా సమస్యకాని, రాయలసీమ సమస్యకాని, ఈనాడు వీటిపై ప్రభుత్వం ఏవిధంగా చర్య తీసుకొనబోతున్నది స్పష్టముగా చెప్పవలసిన బాధ్యత ఉన్నది. కాని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ముఖ్యమైనవారు ఇక్కడ లేరు. ఎవరూ నోట్ చేసుకోవడంలేదు. మంత్రులు కూడా నోట్ చేసుకోవడంలేదు. వారు ఏవిధంగా రిప్లయి ఇస్తారు అంటే అధికారులు వ్రాసిన దానిపైనే ఆధారపడి వారు రిప్లయి ఇస్తారు కాని ఏక్చువల్‌గా శాసనసభ్యులు చెప్పే విషయాలు కాని, తెలంగాణా ఎమ్.ఎల్.ఏస్. చెప్పే

విషయాలు కాని నోట్ చేసుకొని మీరు ఆలోచించి రిప్లయి ఇచ్చేటట్లయితే ఎంతో బాగా ఉండేది. కాని ఈనాడు ముఖ్యమంత్రి హౌవుస్‌లో లేడు. ఈనాడు ఈ సమస్యలను పరిష్కారం చేసేటందుకు ఏఏ చర్యలు తీసుకుంటారో వారు స్పష్టముగా చెప్పవలసిన బాధ్యత ఉన్నది. అందుకే నేను ఎక్కువగా చెప్పకుండా ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదు గురించి చెప్తున్నాను. ఈ రాజధానికి ఏ నిధులు ఉపయోగించినా, ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే నిధులు అన్నీ కూడా ఇక్కడ ఉపయోగించి ఈ రాజధానిని డెవలప్ చేయవలసిన అవసరం ఉంటుంది. ఇది రాజధాని కాబట్టి ఒక ప్రాంతానికి చెందినది కాదు. రాయలసీమ ప్రాంతానికి గాని, తెలంగాణా ప్రాంతానికిగాని, ఆంధ్ర ప్రాంతానికిగాని కాదు. ఇది స్పష్టముగా మన ఆంధ్రప్రదేశ్‌యొక్క ముఖ్య పట్టణం. రాజధానికి అన్ని ప్రాంతాల నిధులు ఉపయోగించి దీనిని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. మంచినీళ్ల సమస్య ఒకటి ఉంది. ఈనాడు సింగూరు ప్రాజెక్టు నుంచి మంచినీళ్లు తెస్తున్నారు. నేను కాదనడంలేదు. కాని ఈనాడు జనం పెరుగుతూ ఉన్నారు, సంఖ్య పెరుగుతూ ఉన్నది. ఆ ప్రాజెక్టు నుంచి వచ్చే నీళ్లు సరిపోవు. ఈనాడు కృష్ణా నుంచి నీళ్లు తీసుకువచ్చి ఈ రాజధానికి ఇవ్వవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైన ఉంది. ఇంతకన్నా పూర్వం కూడా ఎన్.టి.రామారావుగారి ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా వాగ్దానం చేశారు. ఇప్పుడు కూడా వాగ్దానం చేయడం జరిగింది. కాని అది కాగితాలపైనే ఉంది. కాబట్టి దీనిని అమలుచేసే దానికి వారు స్పష్టముగా ప్రకటన చేయాలని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

—

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):– అధ్యక్షా, అన్ని పార్టీలకు చెందిన సభ్యులం ముఖ్యమంత్రిగారికి ఒక మెమరాండము ఇచ్చాము. దానిమీద వారు ఆ రోజు చెప్పినారు ఒక వైట్ పేపర్ సభముందు పెడతామని. మొన్న కాని, ఈ రోజు కాని మాట్లాడిన అన్ని పార్టీలకు చెందిన శాసనసభ్యులు కూడా ఈ రిపోర్టు గురించి అందరూ అనుమానం వ్యక్తపరిచారు. కాని మాకు అర్థం కావడంలేదు, ఈరోజు సభలో చూస్తే పొద్దుటినుంచి ముఖ్యమంత్రిగారు లేరు. మాకు అనుమానముగా ఉంది ఇది విత్‌డ్రా చేసుకుంటారా అని. అన్ని పార్టీలకు చెందిన శాసనసభ్యులు ముఖ్యమంత్రిగారికి మెమరాండము ఇచ్చిన తరువాత కూడా అందరు కూడా, ప్రతి శాసనసభ్యుడు కూడా లెక్కలు తప్పుగా ఉన్నాయి, మేము అడిగింది ఇది కాదు, మాకు కావలసింది అభివృద్ధి కార్యక్రమాల గురించి లెక్కలు కావాలి అంటే ఇప్పటివరకు ప్రభుత్వం తరఫునుంచి లెక్కలు ఇవ్వలేదు. అందువల్ల దీనిని విత్‌డ్రా చేసుకొని ముఖ్యమంత్రిగారు రిప్లయి ఇవ్వడానికి ముందు ఏమయినా సరయిన లెక్కలు మాకు ఇస్తారా లేకపోతే దీనిమీద రెండు రోజులు కాదు, ఇంకో నాలుగు రోజులు చర్చ జరిగినా దానివల్ల ఫలితం ఉండదు. ఇక్కడ ఉన్న మంత్రులు ఎవరైనా కూడా చెపుతారా.....

ఛైర్మన్:– కోదండరెడ్డిగారు మీరు చెప్పినది.....

శ్రీ ఎం. కోదండరెడ్డి:– మీరు ఇంకో రెండు రోజులు ఇచ్చినా కూడా మీరు కూడా కోస్టల్ ఆంధ్ర వెనుకబడిన ప్రాంతానికి చెందినవారు. మీ బాధను కూడా మేము అర్థం చేసుకున్నాము. అందువల్ల వెనుకబడ్డ ప్రాంతాలు రాయలసీమలో కాని, తెలంగాణాలో కాని, శాసనసభ్యుల ఆవేదనను అర్థంచేసుకొని ప్రభుత్వం స్పందించడంలేదు. అందువల్ల

సరయిన లెక్కలు శాసనసభ ముందు ఉంచుతారా ముఖ్యమంత్రిగారు రిప్లయి ఇవ్వకముందు· అది ఇవ్వనట్లయితే దీనివల్ల ప్రయోజనం లేదు· ఇంక ఎంత మాట్లాడినా, ఎన్ని చేసినా·······

ఛైర్మన్:– మీరు ఇచ్చిన అభిప్రాయం సరే, చాలా మంది సభ్యులు ఉన్నారు మాట్లాడ నివ్వండి·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– మంత్రులు ఉన్నారు, ఎవరినయినా చెప్పమనండి·

శ్రీ కె· విద్యాధరరావు:– ఆయన చెప్పినది యధార్థము·····

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:– సీతారామ్‌గారు దయచేసి కూర్చోండి· సజ్జాద్···· తరువాత ఆన్సర్ చేస్తారు· 6·00 సా·

శ్రీ టి· సీతారాం:– క్లారిఫికేషన్‌కు అవకాశం ఇవ్వండి····

శ్రీ కె· ప్రభాకరరావు (అమలాపురం):– అధ్యక్షా, సీనియర్ లెజిస్లేటర్‌గా నేను ఒక మనవి చేస్తున్నాను· పొరపాటు ఏమైనా జరిగితే జరిగివుండవచ్చు· After all, we are human beings. To err is human. అందువల్ల అన్‌బయాస్డ్‌గా, ఓపెన్ మైండ్‌తో ఆలోచించండి· అసెంబ్లీలో స్టేట్‌మెంట్ పెట్టారు· Suppose if one line is wrong, you can prove it.... ఫలానా పేరగ్రాఫ్ తప్పు, ఇది మిస్‌లీడింగ్‌గా వుంది అని ప్రూవ్ చేయవచ్చు·

(అంతరాయము)

శ్రీ ఎం· కోదండరెడ్డి:– మేము ప్రూవ్‌చేయడానికి సిద్ధంగా ఉన్నాము, మేము కష్టపడి సమాచారాన్ని సేకరించాం, వట్టిగా మాట్లాడడంలేదు·

శ్రీ కె· ప్రభాకరరావు:– నేను ఎవరినీ విమర్శించడంలేదు· ఇక్కడ సభ్యులుగా మనకు హక్కు ఉంది· గవర్నమెంట్ టేబుల్‌పై పెట్టిన డాక్యుమెంట్‌లో ఏమైనా తప్పువుంటే come on, this is wrong, you have misled the House, so it is a breach of privilege of the House. అనిచెప్పి immediately we can move breach of privilege against the Chief Minister or concerned Minister or anybody. అందువల్ల తప్పుడు సమాచారం ఇచ్చివుంటే ప్రివిలేజ్ మోషన్ మూవ్‌చేయండి, ఇలాంటి తప్పుడు డాక్యుమెంట్ ఇచ్చే పద్ధతి మారి పోతుంది· It is my humble submission to the House. I am not at all criticising anybody. It is my humble submission. It is our privileged right. We have to condemn the Government. I will be one with you all, provided if you can rebut what all this Government has submitted to the House is wrong information.

శ్రీ టి. సీతారాం (అముదాలవలస):- అధ్యక్షా, "తెలంగాణా ప్రాంతంలో అభివృద్ధి కార్యకలాపాలగురించి చర్చ" అని ఒక శ్వేతపత్రాన్ని ఇచ్చారు. "రాయలసీమలో అభివృద్ధి కార్యకలాపాలపై చర్చ" అని రేపు రాబోయేదానిపై నోట్ ఇచ్చారు. అయితే ఈ రెండూ గనక చూస్తే కేవలం పై కవర్‌ను మాత్రమే మార్చి ముద్రించారు తప్ప లోపల స్టాటిస్టిక్స్ చూస్తే డిఫరెన్స్‌లేదు, యాజిటీజ్‌గా, వర్బాటిమ్ మాదిరి ఉంది. రేపు కోస్తా ఆంధ్ర ప్రాంతంపై చర్చ జరిగేటప్పుడు కూడా ఇవ్వబోయేది ఇదే అని మనవిచేస్తున్నాను. పరిశ్రమల గురించిగాని, ఇతర విషయాలగురించిగానీ ఏమీలేదు.....

ఛైర్మన్:- మీరు డిస్కషన్‌లో పాల్గొన్నప్పుడు ఆర్గ్యూ చేయ్యలేదుగాని, ఇప్పుడెందు కండీ ఇవన్నీ? టైం వేస్ట్ వద్దు.....

శ్రీ టి. సీతారం: దీనిపై చర్చకు మూడు, నాలుగు రోజులుగా మీరు టైం ఇస్తున్నారు......

ఛైర్మన్:- మీకు కాజ్ ఆఫ్ యాక్షన్ లేదు, కాజ్ ఆఫ్ యాక్షన్ వచ్చినప్పుడు మాట్లాడండి.

శ్రీ టి. సీతారాం:- నేను ఈ సభలో సభ్యుడిని, ఇక్కడ మాట్లాడే హక్కుంది. Please allow me to speak.

Chairman:- I am not allowing any further discussion. I am giving chance to Sri Sajjad.

شری سید سجاد :- سب سے پہلے افسوس کی بات ہے کہ ایوان میں چیف منسٹر نہیں ہیں۔ جو تلنگانہ کے مسائل
کو سنتے اور تلنگانہ کے عوام کے ساتھ انصاف کرنے کیلئے ایوان میں چیف منسٹر صاحب کی موجودگی لازمی ہے ....

(అంతరాయము)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, వెనుకబడిన ప్రాంతాలగురించి సభ్యులు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. ఆ ఆవేదనతో మీరు రెండురోజులుగా చర్చకోసం అమూల్యమైన సమయాన్ని కేటాయించారు. ఇక్కడ ఇచ్చినవి గారడీ లెక్కలని మేము రుజువుచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఒక ప్రక్క గౌరవ సభ్యులు చెపుతున్నారు. రెండోవైపున అసలు పారిశ్రామికాభివృద్ధిని గురించి ఎక్కడా ఒక్క అక్షరంలేదు. ఇక్కడ మాట్లాడిన సభ్యులలో 80 శాతంమంది అంకెల విషయంలో కంటెస్టు చేశారు. వాటిగురించి ప్రభుత్వం క్లారిఫికేషన్ ఇవ్వకుండా మాట్లాడండి అంటే ఏమిటిది?

ఛైర్మన్:- మీరు సీనియర్ సభ్యులు, ప్రభుత్వం టేబుల్‌పై సమాచారాన్ని పెట్టింది, అందులోని అంశాలతో మీరు ఏకీభవించకపోతే దానికి ఒక ప్రొసీజర్ ఉంది. ప్రభుత్వం రిప్లయి ఇస్తుంది, ప్రభుత్వం ఇచ్చిన సమాచారం కరెక్టుకాదని మీరు చెప్పవచ్చు.

శ్రీ కె. విద్యాధరరావు:- బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ నోటీసు ఇస్తామనుకోండి, అది వేరే విషయం. కాని క్లారిఫికేషన్ అడుగుతున్నాం, ఇండస్ట్రీస్‌గురించి ఒక్క మాటకూడా మెన్షన్ చేయలేదు. ఆ సమాచారాన్ని కూడా ఇవ్వమని ఒక డైరెక్షన్ ఇవ్వండి.

ఛైర్మన్:- క్లారిఫికేషన్ అడిగితే ఆన్సర్ ఇస్తారు, కాని ఉపన్యాసాలు జరుగుతున్నాయి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- ప్రభాకర్‌రావుగారు చాలా సీనియర్ సభ్యులు. గతంలో తెలంగాణా ఉద్యమం, ఆంధ్ర ఉద్యమం వచ్చింది. ప్రభాకరరావుగారు ఏమన్నారంటే ప్రభుత్వం ఇచ్చిన సమాచారాన్ని బాగా చదివి ఏమైనా డిఫరెన్స్ ఉంటే చెప్పండి కాని ఈవిధంగా వట్టిగా మాట్లాడితే బాగుండదనే పద్ధతిలో మాట్లాడారు. విద్యాధర్‌రావుగారేమో బ్రీచ్ ఆఫ్ బ్రివిలేజ్ మోషన్ పెడతామంటున్నారు. బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్‌కాదు, 1962లో కూడా ఈవిధంగానే ప్రభుత్వం ఫిగర్స్ ఇస్తే అప్పుడువున్న రీజనల్ కమిటీ ఈ ఫిగర్స్ అన్నీ తప్పని చూపించడం జరిగింది. మీరు తెలంగాణా లెజిస్లేటర్స్‌తో హౌస్ కమిటీనివేసి విచారణ జరిపించడంగాని లేక జుడిషియల్ ఎంక్వయిరీ జరిపిస్తే తప్ప సరైన ఫిగర్స్ బయటకురావు. 6 పాయింట్ ఫార్ములా ఉంటే - the Six Point Formula has become like a slow poisoning formula.6 పాయింట్ ఫార్ములా స్లోపాయిజనింగ్ ఫార్ములాగా ఏవిధంగా అయిందో - you cannot differenciate, unless judicial enquiry is constituted.తెలంగాణా ప్రాంతంలోని ఉద్యోగాలలో ఇతరులు పని చేస్తున్నట్టయితే వెంటనే వారికి ఉద్వాసనచెప్పి క్వాలిఫైడ్‌అయిన స్థానికులను నియమించాలని చెప్పడం జరిగింది. కాని స్థానికులను ఎవరినీ నియమించకపోవడం చాలా డేరింగ్‌గా కనపడుతుంది, నేకెడ్ ఐతో చూస్తే కనపడుతుంది. ఇక్కడి వాళ్ళకు రాలేదు, వందలు కాదు, వేలు కాదు, అసలు ఏదీలేదు. కీలకమైన ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లలో చూస్తే ఈ రీజన్‌వారు ఎవరూ లేరు. ఇందాకా ఓంకార్‌గారు స్పష్టంగా చెప్పారు.

ఛైర్మన్:- సభ్యులందరూ చెప్పారు......

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- నేను మిమ్మల్ని రిక్వెస్టు చేస్తున్నాను. ఆంధ్ర ప్రాంతంవారుగానీ, రాయలసీమ ప్రాంతంవారుగానీ - అక్కడవున్న ప్రజలు ఇక్కడి ప్రజలకు అన్యాయం చేయలేదు. కేవలం రాజకీయనాయకులు, అధికారులు దుర్బుద్ధితో సర్వనాశనం చేశారు. వీరు పాపులేషన్ ఫిగర్స్‌ను ఇవ్వడం జరిగింది. ఒక్కసారి 1991 సెన్సెస్‌చూస్తే చాలా క్లియర్‌గా కనపడుతుంది. రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ నగరంలో పాపులేషన్ పెరుగుదల ఏవిధంగా ఉందో చూడండి. మొత్తం రాష్ట్రంలో జనాభా పెరుగుదల 23 శాతం ఉంటే ఇక్కడ మాత్రం 59 శాతం ఇంక్రీజ్ అయింది. ఇది ఒక్కటే కరక్టు 6.10 ఫిగర్. గౌరవనీయులైన రోశయ్యగారు ఆలోచించాలి. తెలంగాణాలో ఫ్యామిలీ ప్లానింగు సా. లేనట్లు యీ మూడు రీజియన్‌లలో ఎక్కువగా తెలంగాణాలో పాపులేషన్ ఎక్కువ అవుతూ వచ్చిందని, ఆంధ్ర, రాయలసీమలో పాపులేషన్ తక్కువ వచ్చిందని అన్నారు. దీనికి కారణం ఏమిటి అర్థంకావా? మీరు చెప్పండి కారణం ఏమిటో? కాబట్టి, ఇక్కడ తప్పుల తడకగా వున్నదాన్ని బ్రహ్మాండంగా వున్నదని మాట్లాడతారు. శ్రీ కె. విద్యాధరరావుగారు బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ పెట్టమని అనడం అది జరగని పని.

(ఇంటరప్షన్)

వెంటనే ముఖ్యమంత్రిగారిని, సంబంధిత మంత్రిగారిని వైట్ పేపర్ పబ్లిష్ చేయమనండి? చేసిన తరువాత న్యాయం జరుగుతుంది. మేము రెండు రోజులనుంచి చూస్తున్నాము. వైట్ పేపర్‌లేనిదే ఏమి చర్చచేయాలి? శ్రీమతి గీతారెడ్డిగారు మెడికల్ విషయంలో చాలా స్పష్టంగా చెప్పారు. అందులో డిస్‌ప్యూట్‌లేదు. దానికి ఆన్సర్ చెప్పమనండి? తెలంగాణా పోరాటంలో 350 మంది చనిపోయారని ఎన్నోసార్లు చాటుతూ వచ్చింది. భారతదేశంలో యిటువంటి ఆందోళన ఎక్కడా జరగదు; ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యత వుంది. మళ్ళీ అదే హక్కులతో పోరాటం జరపడం చాలా ప్రమాదకరమైన విషయం. తెలంగాణావారు అయ్యో, మాకు హాస్పిటల్స్‌లేవు, డాక్టర్లు లేరు, నిధులు లేవు అని బిక్షమెత్తేవరకు చూడవద్దు. వైట్ పేపర్ ప్రకటించమనండి? తరువాత చర్చ ప్రారంభించమనండి? Let them give a white paper and then we will start discussion. You have already mis-guided the entire House and the entire Telangana! 1968లో జరిగిన పోరాటం మళ్ళీ చేస్తారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- శ్రీ ప్రభాకరరావుగారు చాలా సమంజసమైన మాటచెప్పారు. యీ ఫిగర్సు తప్పుగా వుంటే నిరూపించండి? తరువాత ప్రివిలెజ్ మోషన్ పెట్టాలని చాలా చక్కగా చెప్పారు. అది న్యాయమే. ప్రభాకరరావుగారు ఏమి అంటున్నారంటే, ఇక్కడ వారికి వ్యతిరేకం మేము; మాకు వ్యతిరేకంవారు అనే బాధ కలిగితే అది తప్పు. మేము ఎవరికి కూడా వ్యతిరేకంకాదు. మేము కేవలం మాకు జరిగిన అన్యాయాన్ని మాత్రం సభలో చెప్పడం జరుగుతున్నది. ఆ ఫిగర్సు తప్పు అని ఎట్లా ప్రూవ్ చేయాలంటె, ఆ ఫిగర్సు లైబ్రరిలో లేవు. కనీసం యీ తెలంగాణా రీజినల్ కమిటీ వున్న కాలంలో ఫిగర్సు అన్నిటిని కూడా చెప్పడం జరిగింది. ఫిగర్సు గురించి చర్చించి అందించడం జరిగింది ఆ ఫిగర్స్ లైబ్రరిలో యీరోజు అందుబాటులో లేకుండా చేశారు. ఒక్క కాగితంలేదు – ఏమీలేదు. టాలీ చేసుకుందామంటే అందుబాటులో లేకుండా చేశారు. దీనికి ఎట్లా నిరూపించాలి. మీరు, గవర్నమెంటు యిచ్చిన ఫిగర్స్ ఖచ్చితమైనవని, నిరూపించడానికి ఇంకేమైనా మార్గాలు వున్నాయా? ఆ మినిట్స్ ఎక్కడైనా వున్నాయా?

ఛైర్మన్:- నోట్ ఎప్పుడు యిచ్చారండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- మొన్న యిచ్చారండి.

ఛైర్మన్:- ఇది రెండు రోజులపాటు చర్చ జరుగుతున్నది. చాలామంది సభ్యులు మాట్లాడారు. ఇంకా కొంతమంది మాట్లాడాలి. స్పష్టంగా చెప్పుతున్నారు కాబట్టి, మిగతా సభ్యులు కూడా ఆర్డర్‌లో వున్నారు – చర్చలు కొనసాగించండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- వారికి అవకాశం యివ్వడంవద్దు అనడంలేదు. కాని, మీరు నోటు యిచ్చిన పద్ధతి దయచేసి అర్థం చేసుకోండి. యిది సర్యైందికాదు అని నిరూపించాలి. అది తప్పు అయితే ప్రత్యేకంగా మనం ప్రివిలేజ్ మోషన్ పెట్టాలని అన్నారు. చాలా సమంజసమే కాని, తప్పా రైటా అని నిరూపించడానికి దీనికి సంబంధించిన కాగితాలు, రీజినల్ కమిటీకాలంలో కమిటీ కూర్చుని యివన్ని చర్చించిన మినిట్స్ వున్నాయి అవి అందుబాటులో లేకుండా చేశారు. లైబ్రరిలో లేవు. ఎట్లా వీటిని రుజువు చేయాలి?

శ్రీ వి· జగపతిరావు (కరీంనగర్):– ఒక సభ్యుడు ఉపన్యాసం స్టార్టు చేసిన తరువాత అంకెల విషయం డిస్ప్యూట్ చేయడం బాగాలేదు· ఎవరో సభ్యుడు ఏకీభవించక పోయినా కూడా అవకాశం యిచ్చారు కాబట్టి, మేము అందరం మాట్లాడే అవకాశం వున్నది· ప్రభుత్వం యిచ్చిన అంకెలు తప్పు అనే విషయంలో ఎలాంటి వివాదంలేదు అనుకుంటాను· ఎందుకంటే, ప్రతిపక్షపార్టీలు అందరు కూడా ఏకీభావంతో వున్నారు· స్పీకర్సు అంతా చెప్పారు· It has been condemned. It is a thrash paper. Because, it is a Government Paper, we are discussing over it. సుధీర్ఘమైన చర్చలు రెండు మూడు రోజులుగా జరుగుతున్నది· ప్రభుత్వం యిచ్చిన వివరాలు తెలంగాణా యొక్క ప్రాంతం అభివృద్ధికి సంబంధించిన వివరాలుగా ప్రజలు నమ్మే అవకాశం వున్నది· ఆ వివరాలనుబట్టి మూడు ప్రాంతాలవారు కలహాలు పెంచే అవకాశం వున్నది· ఈరోజు జరిగిన అన్యాయం విషయం; ఏ సభ్యుడైనా తెలిపితే సంబంధంలేనివారు ఆన్సర్ చెప్పడం బాగాలేదు· He has got every right to dispute it.

ఛైర్మన్:– కోదండరెడ్డిగారూ మీకు అవకాశం యిస్తాను· పేపర్ పెట్టడం అయింది – డిస్కషన్ అయింది· ప్రొసీజర్ ప్రకారం మీతో అంగీకరించడంలేదు· ప్రభుత్వాన్ని అడగండి· ఇంకా ఏదైనా వుంటే, క్లారిఫికేషన్‌కు అవకాశం యిస్తాను, అడగండి? సభ్యులు చేసిన ఉపన్యాసంలో మధ్యలో డిస్ప్యూట్ చేయవద్దు·

(ఇంటరప్షన్స్)

شری سید سجاد :۔ جناب اسپیکر صاحب سب سے پہلے افسوس کی بات ہے کہ ایوان میں چیف منسٹر صاحب موجود نہیں ہیں ۔ اس سے صاف ظاہر ہوتا ہے کہ تلنگانہ کے مسائل کے تعلق سے چیف منسٹر اور حکومت کو کتنی دلچسپی ہے ۔ میں آپ سے اپیل کرتا ہوں کہ سب سے پہلے چیف منسٹر کو ایوان میں موجود رہنا ضروری ہے ۔ تلنگانہ کے تعلق سے جو مسائل ہیں اس وقت ہم ایوان میں پیش کر رہے ہیں تلنگانہ کے اندر تلنگانہ میں اب کچھ باقی نہیں رہا ۔ اس سے پہلے یہ بات چلوں کہ تلنگانہ کے اندر جو سکریٹریٹ ہے اس کے اندر ۵ ہزار ملازمین کام کرتے ہیں جس میں سے تلنگانہ کے ۷۰۰ ملازمین ہیں ۔ ایسے کئی واقعات ہیں آندھرا پردیش کے ۲۳ اضلاع میں ۲۱ کلکٹرس آندھرا کے ہیں ۲ کلکٹرس تلنگانہ کے ہیں ۔ ۱۶۲ سینیئر آئی اے ایس آفیسرس ہیں ان میں دوسری ریاستوں سے تعلق رکھنے والے بھی شامل ہیں ۔ ان میں سے تلنگانہ سے تعلق رکھنے والے ۵ آئی اے ایس آفیسرس ہیں ۔ جنرل آئی اے ایس کا حوالہ دیتے چلوں ۱۶۳ جنرل آئی اے ایس آفیسرس میں ۱۴۷ آندھرا کے ہیں تو ۱۶ تلنگانہ کے ہیں ۔ آندھرا پردیش ہائی کورٹ کے اندر ۲۱ ججس ہیں ان میں سے صرف تلنگانہ سے تعلق رکھنے والے ۳ ججس ہیں ۔ ہر محکمہ میں تلنگانہ کے ساتھ ناانصافی کی جا رہی ہے ۔ ۴۳ سال گذرنے کے بعد بھی آج تلنگانہ کے مسائل جیسے کے ویسے ہی ہیں ۔ سب سے پہلے ہمارے قائد جناب الحاج سلطان صلاح الدین اویسی صاحب جو ایک سال پہلے ہی سے تلنگانہ کے عوام کیلئے تلنگانہ سٹی کنونشن کا انعقاد عمل میں لائے تھے ۔ وہ تمام اضلاع کا دورہ کئے اور تلنگانہ کے عوام کو بیدار کئے ۔ سب سے پہلے کل ہند مجلس اتحاد المسلمین نے تلنگانہ سنگھرش سماج کے نام پر پورے عوام کو بیدار کیا ۔ آج تمام تلنگانہ کے لوگ حکمران مسائل کو اٹھا رہے ہیں ۔ میں ایک بات بتاتے چلوں ۲۳ ڈسٹرکٹ ججس کے اندر ۱۲

آندھرا کے ہیں اور صرف ۲ ڈسٹرکٹ ججس تلنگانہ کے ہیں۔ آندھرا پردیش میں ۱۲۰ اسسٹنٹ پلیڈر کے اندر ۹۴ آندھرا کے ہیں ۲۶ تلنگانہ کے ہیں۔ ایڈوکیٹ جنرل ہائی کورٹ کا ایک بھی تلنگانہ کا نہیں بنایا گیا۔ سب کے سب آندھرا کے بنائے گئے۔ آندھرا پردیش میں حیدرآباد کو فری زون قرار دیا گیا۔ ۸ تا ۱۰ ہزار ملازمین آندھرا کے ہیں جنھوں نے تبادلہ کرلیکر حیدرآباد سٹی آئے ہیں۔ تلنگانہ سے تعلق رکھنے والے ملازمین حیدرآباد کا رخ نہیں کرسکتے۔ ۶ نکاتی فارمولہ میں حیدرآباد کو فری زون بنا دیا گیا۔ آندھرا کے ملازمین حیدرآباد کا رخ کرسکتے ہیں لیکن بدقسمتی سے تلنگانہ کا ایک بھی ملازم حیدرآباد کا رخ نہیں کرسکتا۔ یہ ہمارے سیاستدانوں کی غلطی کا نتیجہ ہے جو نئی نسل کو اٹھانا پڑرہا ہے۔ ایک بھی ڈی جی تلنگانہ کا نہیں ہے۔ پولیس محکمہ کے اندر میں بتاتے چلیں۔ حیدرآباد کو فری زون بنا دیا گیا شہر حیدرآباد کا کمشنر آف پولیس ایک بھی تلنگانہ کا نہیں بنایا گیا اسکا فائدہ صرف آندھرا والے اٹھائے ہیں۔ جتنے بھی حیدرآباد کے کمشنر بنے ہیں وہ سب کے سب آندھرا کے ہیں۔ آندھرا پردیش کے اندر تلنگانہ کے مسائل ایک دھاکو بن گئے ہیں۔ حیدرآباد سٹی سے ایک ہزار کروڑ روپئے کی آمدنی ہوتی ہے۔ لیکن حیدرآباد کی ترقی کیلئے کچھ کرنا نہیں چاہتے۔ یہاں پر ڈرینیج کے مسائل ہیں الکٹریسٹی کے مسائل ہیں حکومت کو فرصت ہی نہیں ہے یہاں کے مسائل کو حل کرنے کے لئے۔ ہم کو الکٹریسٹی بورڈ پر بھروسہ نہیں ہے اریگیشن پر بھروسہ نہیں ہے۔ تلنگانہ کے اندر الکٹریسٹی بورڈ قائم کیا جائے۔ ہندوستان کے کیپٹل سٹی کے اندر پاور جنریشن یونٹ ہوتا ہے۔ ہر کیپٹل سٹی کے لئے ایک علیحدہ پاور جنریشن یونٹ ہوتا ہے۔ شہر حیدرآباد میں ایک پاور جنریشن یونٹ قائم کیا جائے۔ حیدرآباد اسٹیٹ میں ایک پاور جنریشن یونٹ تھا۔ ۱۹۵۶ء میں آندھرا پردیش بننے کے بعد اسکو ختم کردیا گیا۔ ۴۰۰ کروڑ روپئے کی لاگت سے آندھرا میں ۱۰ پاور یونٹ قائم کئے گئے لیکن تلنگانہ میں ایک یونٹ بھی قائم نہیں کیا گیا۔ شہر حیدرآباد کو پینے کا پانی کرشنا سے لانے کا مسئلہ ہے۔ آندھرا والے یہاں پانی پی رہے ہیں یہاں پر آکر بس رہے ہیں۔ ان کے کالونیاں آباد ہو رہی ہیں۔ ان لوگوں کی وجہ سے ہم کو ڈرینیج کی تکلیف ہو رہی ہے۔ ہمارے مسائل پیدا ہو رہے ہیں۔ اسکے باوجود شہر حیدرآباد کیلئے کوئی مدد کرنے کیلئے تیار نہیں ہے۔ کارپوریشن کو کوئی گرانٹ نہیں دیتے۔ الکٹریسٹی کا حال بالکل خراب ہے۔ شہر حیدرآباد میں پاور جنریشن یونٹ نہیں ہونے کی وجہ سے اولڈ سٹی میں بار بار لائیٹ میں خلل پڑتا ہے۔ ۲۵۰ کیلومیٹر کے اندر لائیٹ سپلائی ہونے کی وجہ سے ہمارے پاس لائیٹ پر بار پڑنے کی وجہ سے لو او لیج ہو رہا ہے۔ بار بار لائیٹ بند ہوتی جارہی ہے۔ تلنگانہ کے لئے ایک علیحدہ الکٹریسٹی بورڈ قائم کیا جائے۔ شہر حیدرآباد کیلئے پاور جنریشن یونٹ قائم کیا جائے۔ شہر حیدرآباد سے ایک ہزار کروڑ روپئے ٹیکس آپ کو وصول ہوتا ہے۔ پرانا شہر کی ترقی کیلئے ۲۵۰ کروڑ روپئے گرانٹ دیں تاکہ اولڈ سٹی کی ترقی ہوسکے۔ سرکاری مدارس اور ایجوکیشن ڈپارٹمنٹ کے اندر کوئی بھی تلنگانہ میں سینئر آفیسرس نہیں ملتے۔ یونیورسٹی کے اندر تقریباً ڈیڑھ سال سے عثمانیہ یونیورسٹی کے اندر کوئی بھی وائس چانسلر نہیں ہے۔ کیا تلنگانہ میں کوئی قابل آدمی نہیں ہے۔ جلد سے جلد وائس چانسلر کا تقرر کریں۔ آپ کو میں ایک بات بتاتے چلیں...

مسٹر چیرمن :۔ دو منٹ میں بات کیجئے۔

شری سید سجاد :۔ عثمانیہ یونیورسٹی میں کوئی وائس چانسلر کو معمور نہیں کیا گیا۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ کوئی بھی اقلیت کو وائس چانسلر کے عہدہ پر معمور کریں۔ سکریٹریٹ میں اردو جاننے والے کوئی آفیسرس نہیں ملتے۔ ہم وہاں پر جاکر اردو میں بات نہیں کرسکتے۔ ہر محکمہ میں تلنگانہ والوں کے ساتھ ناانصافی ہو رہی ہے۔ تلنگانہ والوں کو ۱۹۹۱ء میں سب سے

پہلے بیدار کرنے میں کل ہند مجلس اتحاد المسلمین الحاج سلطان صلاح الدین اویسی صاحب ہے۔ تلنگانہ کے پورے اضلاع کا دورہ کرکے عوام کو بیدار کیا ہے۔ بلا لحاظ مذہب و ملت تمام کو بیدار کیا ہے۔ تلنگانہ کے میرے ساتھی ایم ایل ایز اگر تلنگانہ کو صحیح انصاف دلانے کی کوشش کر رہے ہیں تو ہماری جماعت کیلئے ساتھ ہے اگر آپ اقتدار کے لئے کوشش کر رہے ہیں تو ہماری جماعت آپکا ساتھ نہیں دیگی۔ ہم تلنگانہ کے عوام کے ساتھ انصاف چاہتے ہیں۔ ہماری جماعت ہر طریقہ سے ہمارے قائد ساتھ دینے کیلئے تیار ہے۔

శ్రీ జి. ముకుందరెడ్డి:- అధ్యక్షా! గత 36 సంవత్సరాల క్రితం భారత ప్రభుత్వం భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పరచాలని నిర్ణయం తీసుకొని ఎరెష్టువైల్ నిజాం ప్రాంతంలోపల ఉన్నటువంటి తెలుగు భాష మాట్లాడే ప్రాంతాన్ని సమగ్రంగా ఆంధ్రలో విలీనం చేయాలని కేంద్ర ప్రభుత్వం భావించినప్పుడు తెలంగాణా ప్రాంతంలోపల ఉన్నటువంటి ప్రజానీకం యావత్తూ అనేక భయాందోళనలను, సందేహాలను వెలిబుచ్చడం జరిగింది. ఆ రోజుల్లో ఒక అభివృద్ధి చెందినటువంటి ప్రాంతంలో అభివృద్ధి చెందనటువంటి ప్రాంతం కలవడం అనర్థాలు, దుష్పరిమాణాలను ఆనాడే ఊహించి చెప్పడం కూడా జరిగింది. అదే విధంగా నైజాం పరిపాలనకాలంలో నిరంకుశ పాలనవల్ల తరువాత వచ్చినటువంటి ప్రజా ప్రభుత్వాలు నిర్లక్ష్యంవల్ల ఈనాడు తెలంగాణా ప్రాంతంలో ప్రత్యేకంగా ఏర్పడినటువంటి అసాధారణ పరిస్థితి ఈనాడు ఉంది. కాని ఆనాడు ప్రజలు వెలి బుచ్చినటువంటి అనేక సందేహాలకు, ఆందోళనలకు కేంద్రప్రభుత్వంలో ఉన్నటువంటి పెద్దలు లేకపోతే ఆంధ్రప్రాంతంలోపల ఉండే పెద్దలు కాని ఇచ్చినటువంటి అనేక హామీలవల్ల చేసినటువంటి నిబంధనలవల్ల సమైక్య ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన మాట నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా ప్రకృతిపరంగా ఉన్నటువంటి వ్యత్యాసాలు, గత 36 సంవత్సరాలలో వచ్చినటువంటి అనేక ప్రభుత్వాలు ఈ ప్రాంతంలోపల ప్రజలపట్ల నిర్లిప్త భావంతో నిరాదరణతో ప్రవర్తించడంవల్ల ఈనాడు తెలంగాణా ప్రాంతంలో ఒక ప్రధాన మైనటువంటి పరిస్థితి ఏర్పడడం మీ అందరికి తెలిసినదే. ఈనాడు తెలంగాణా ప్రాంతంలో ముఖ్యంగా నిరుద్యోగులలో యువకులు ఈనాడు ఎక్కడ సరైనటువంటి అభివృద్ధి జరగకపోవడంవల్ల సరైన నీటిపారుదల సౌకర్యాలు ప్రకృతి వనరులు ఉన్నాప్పటికి కూడ మనం వినియోగించుకోపోవడంవల్ల, విద్యారంగంలోపల సరైనటువంటి కళాశాలలు నెలకొల్పకపోవడంవల్ల, నిరుద్యోగంవల్ల గ్రామాల్లో చదువుకొనే యువకులు తెలంగాణా లోపల హింసావాదంవైపు మొగ్గడమేకాకుండా ఈనాడు ఆ ప్రాంతంలోపల ఏర్పడేటటువంటి అసాధారణమైనటువంటి పరిస్థితి గత 36 సంవత్సరాలుగా ఇక్కడ జరిగినటువంటి నైరాస్యంవల్ల ఏర్పడినటువంటి పరిస్థితులను మీద్వారా మనవిచేస్తున్నాను. అదే విధంగా దురదృష్టకరమైన విషయం ఏమిటి అంటే ఇక్కడ తెలంగాణా ప్రాంత ప్రజల సమస్యలను, ఉన్న అసమానతలను మాత్రం ఇప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి చేస్తున్నటువంటి శాసనసభ కృషిని కొంతమంది సభ్యులు కాని ఇతరత్రా కొంత తప్పు పట్టడం కూడ నేను మీ ద్వారా మనవిచేస్తున్నాను. మేము ఈనాడు ఏప్రాంతం అయితే అభివృద్ధిచెందిందో ఆ ప్రాంతంపై ఎలాంటి ద్వేషంకాని ఈర్ష్యకాని, అసూయకాని లేనిమాట నేను మీద్వారా మనవిచేస్తున్నాను. నాకన్నా ముందు మాట్లాడిన చాలామంది శాసన సభ్యులు ఈ సభలో చెప్పడం జరిగింది. మేము సమైక్య ఆంధ్రప్రదేశ్‌లోపటనే గతంలో తెలంగాణా ప్రాంతానికి జరిగినటువంటి అన్యాయాన్ని సవరించాలని విజ్ఞప్తితో నేను మనవిచేస్తున్నాను. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు జరిగేటటువంటి అన్యాయాలను తారతమ్యాలను ఇక్కడ ఫిగర్స్ ద్వారా, ఆనాడు తెలంగాణా ప్రాంతంనుంచి వచ్చినటువంటి

ముఖ్యమంత్రులు కాని ఏమీ చేశారని కొంతమంది మిత్రులు ఇక్కడ ప్రశ్నించడం జరుగుతుంది. సమైక్య ఆంధ్రప్రదేశ్ ఉండాలంటే మనం అందరం సమైక్యంగా ఉండాలంటే ఆ ప్రాంతం అభివృద్ధి జరిగిన దానికి మాకు ఎలాంటి ఈర్ష్యలేదని స్పష్టంగా మనవిచేస్తున్నాను. ఈ ప్రాంతంలోపట గత 36 సంవత్సరాలుగా ఏ ఉపేక్ష భావంపట్ల ఈ యొక్క ప్రభుత్వాలు ప్రజల సమస్యలు అర్థం చేసుకోవాలని ఈనాడు ఈ ప్రాంతంలోపట ఉన్నటువంటి పరిస్థితిని విశ్లేషించినట్లైతే సామాజికంగా, ఆర్థికంగా రాజకీయపరమైనటువంటి ఈ ప్రాంతంలోపట వచ్చి గమనంలోపటికి తీసుకొన్నట్లైతే ఈనాడు మీరు ఎలాంటి ఆలోచన చేయరనేమాట ఈ సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. మీరు సానుభూతితో తెలంగాణా ప్రాంతంలోపట ఉన్నటువంటి సమస్యలు అర్థం చేసుకొనే ప్రయత్నం చేయాలని నేను మనవి చేస్తున్నాను. అదేవిధంగా ఇంకో బాధాకరమైన విషయం ఏమిటంటే అనేక రంగాలలో తారతమ్యాలు ఉన్నటువంటి, మీరు తీసుకోవాలని అనుకొన్నప్పుడు మీరు దయతో అంగీకరించనప్పుడు ఇక్కడ 8వ తారీఖున చర్చలకు నిర్ణయించినపుడు అదేవిధంగా ఈరోజు చర్చకు అంగీకరించినపుడు ఈ సమస్య డైల్యూట్ చేయడానికా లేదా వేరే విధంగా ఆలోచన చేయడానికా మాకు తెలియదు. అంతకన్నా సున్నితమయిన సమస్యలు సభ

6·30 ముందుకు తీసుకు వచ్చి గంటలతరబడి ఈ శాసనసభ సమయం వృధా చేయడం, మా
సా. శాసనసభ్యులకు చాలా బాధ కలిగించిన విషయం అని మనవి చేస్తున్నాను.

అదేవిధంగా ఈ ప్రాంతీయ అసమానతలపై వాస్తవికతతో చర్చించడానికి ఎవరూ ఈనాడు సాహసించడంలేదని మనవిచేస్తున్నాను. ఎందుకంటే, దురదృష్టవశాత్తు, ఇటువంటి చర్చలు ప్రత్యేక రాష్ట్రంతోటి; ప్రాంతీయ దురభిమానంతో విడగొట్టడానికి ప్రయత్నం జరుగుతున్న మాట మీకు మనవి చేస్తున్నాను. అధ్యక్షా, అనేక సందర్భాలలో గతంలో తెలంగాణా సమస్య గురించి చర్చించడంగానీ, సమావేశాలు, బహిరంగ సభలు, ఉద్యమాలుగానీ అనేకవిధాలుగా ఈ ప్రాంతంలో జరిగిన విషయం మీకు తెలియందికాదు. ఈ సమస్య ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పడల్లా, నిష్పక్షంమీద నీళ్ళు చల్లినట్లు ఆనాటి ఆ ప్రభుత్వాలు ఏదో కొంత చర్య తీసుకొని సమస్యను ఉపశమింపజేయడం జరిగింది. తెలంగాణా సమస్యల గురించి వాస్తవ దృక్పథంతో ఆలోచించవలసిన అవసరం, ఆవశ్యకత ఈనాడు ఉన్నదనే విషయాన్ని మీద్వారా ప్రభుత్వానికి తెస్తున్నాను. రాష్ట్రంలో ఉత్పత్తి, ప్రణాళిక వనరులుగానీ, పంపిణీగానీ సక్రమంగా జరగాలనే మా తెలంగాణాకు చెందిన శాసనసభ్యులు వాంఛిస్తున్నారు, కోరుకుంటున్నారు కానీ ప్రణాళికలో రూపొందించిన అనేక ఆర్థిక, సామాజిక కార్యక్రమాలు ఏవయితే ఉన్నాయో అవి న్యాయబద్ధంగా జరగడంలేదు. బడ్జెట్ ప్రతిపాదన రాజకీయ, ప్రాంతీయ దురభిమానానికి దారితీసి ఒక ప్రాంతానికి అన్యాయం చెయవచ్చునని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. చట్టబద్ధంగా తెలంగాణా రీజనల్ కమిటీ ఈ ప్రాంతానికి గతంలో జరిగిన అన్యాయాలను కొంతవరకు తీర్చడం, సంపూర్ణంగా పరిరక్షించడంకాదని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. అనేక తెలంగాణా ప్రాంతాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలతోపాటు వైద్య, ఆరోగ్య అభివృద్ధి కార్యక్రమాలు, తెలంగాణా ప్రాంతంలో తీరని అన్యాయం జరిగిందనే మాట మనవిచేస్తున్నాను. మరోసారి వేరే ప్రాంతంలో అభివృద్ధి చెందిందని కాదు. ఆ దామాషా లోపల అభివృద్ధి రావాలనే మా ఆకాంక్ష. ఈ విషయంలో ఫిగర్స్‌తో సహా మనవి చేస్తాను. నాకన్నా ముందు మాట్లాడిన స్పీకర్స్ కొన్ని విషయాలు అసంపూర్తిగా చెప్పడం జరిగింది. మెడికల్ అండ్ హెల్త్ గురించి మన రాష్ట్రంలో 9 మెడికల్ కాలేజీలు ఉండగా, ఆంధ్రప్రాంతంలోని 6 మెడికల్ కాలేజీలలో ఎం.బి.బి.ఎస్.లో 670. సీట్లు ఉన్నాయి. పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులలో 380 సీట్లు ఉన్నాయి. కాలేజీలకు ఎటాచ్ అయి ఉన్న టీచింగ్ హాస్పిటల్స్‌లో 6276 పడకల సౌకర్యం ఆంధ్ర

ప్రాంతంలోవున్న విషయం మీ దృష్టికి తెస్తున్నాను. తెలంగాణా ప్రాంతంలో ఏకైక కాకతీయ మెడికల్ కాలేజి 100 సీట్లు, పి.జి. కోర్సులో 72 మందికి ప్రవేశార్హత ఉండి, 916 బెడ్ సౌకర్యంగల విషయాన్ని తమ దృష్టికి తెస్తున్నాను.

ట్విన్‌సిటీస్ గురించి ప్రత్యేకంగా మనవి చేస్తాను. ఎందుకంటే జంటనగరాల గురించి మీకు ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం ఉంది. జంటనగరాల జనాభా 1961 లో సుమారు 12 లక్షలు మాత్రమే. కాని ఈనాడు సుమారు 48 లక్షలు అన్నమాట మీ దృష్టికి తెస్తున్నాను. ఎందుకంటే ఆనాడు ఎరస్ట్‌వైల్ నైజాంతో విడిపోయిన కొన్ని ప్రాంతాలు, కొన్ని జిల్లాలు మహారాష్ట్రలో, కర్నాటకలో విలీనం చెయబడ్డాయి. హైదరాబాద్ పట్టణానికి వున్న సంబంధ బాంధవ్యాలకు అనుకూలంగా తెలంగాణా ప్రాంతం, ఆంధ్రప్రాంతంలో విలీనం అయిన తరువాత, క్యాపిటల్ సిటీ చేయబడిన తరువాత ఈ ప్రాంతానికి అనేక ప్రాంతాల ప్రజలు ఉద్యోగార్థం, స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్న విషయం మీకు తెలియంది కాదు. అందువలన హైదరాబాద్ పట్టణాన్ని తెలంగాణాకు జమ చేయడం సముచితం కాదు. హైదరాబాద్ ఇనిస్టిట్యూషన్స్‌లో వున్న సౌలభ్యాలను, సౌకర్యాలను వినియోగించుకోడానికి రాష్ట్ర వ్యాప్తంగానే కాక ఇతర ప్రాంతాల నుండి విద్యార్థులు గానీ, ప్రజలు గానీ వినియోగించుకునే విషయం, క్యాపిటల్ సిటీలో వున్న 2 కాలేజీలలో 250 ఎం.బి.బి.ఎస్ సీట్లు, 236 పి.జి కోర్సు సీట్లు ఉండడం, 5569 పడకల సౌకర్యం ట్విన్‌సిటీలో ఉందని మనవిచేస్తున్నాను.

తెలంగాణా ప్రాంతంలో జనాభా మరి 1981 లో 38 శాతం ఉంటే 1991 లో 39 శాతం. మరి ఈ దామాషాలో కాలేజీలు వారికి యివ్వని మాట మీ దృష్టికి తెస్తున్నాను. 36 శాతం మాత్రమే తెలంగాణా ప్రాంతపు విద్యార్థులకు యివ్వడం జరిగింది. ఈ అన్యాయాలు జరగడానికి కారణాలు లేకపోలేదు. 5వ జోన్. 6వ జోన్, 7వ జోన్ కలిపి ఉండడం వలన మెడికల్ కాలేజీలలో, ఇక ప్రొఫెషనల్ కోర్సులలో ఈ విధంగా తెలంగాణా విద్యార్థులకు అన్యాయం జరిగింది. దీనివలన ఉత్పన్నమయిన పరిస్థితులలో టీచింగ్ హాస్పిటల్స్ కూడా తెలంగాణాలో హైదరాబాద్ మినహా వరంగల్‌లో ఒక్కటే ఉన్న విషయం తమ దృష్టికి తెస్తున్నాను. ఆంధ్రప్రాంతంలో విశాఖపట్టణం, కాకినాడ, గుంటూరు, తిరుపతి, కర్నూలు, విజయవాడలలో టీచింగ్ హాస్పిటల్స్ ఉండడం మూలంగా సూపర్ స్పెషాలిటీలు ఉండి అక్కడి ప్రజానీకానికి వైద్య సదుపాయాలు మెరుగుపడడమే కాకుండా, అందుబాటులో వున్న విషయం మీకు తెలుసు. ఈ స్పెషల్ టీచింగ్ హాస్పిటల్స్ ఈనాడు రాష్ట్రంలో 28 ఉంటే తెలంగాణా ప్రాంతంలో ఉన్నవి 4 మాత్రమే. కాని ఆంధ్రప్రాంతంలో 8 ఉన్నాయి. హైదరాబాద్ ప్రాంతంలో 10 ఉన్నమాట కూడా మనవిచేస్తున్నాను. తెలంగాణా ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలున్నాయంటే ఈ నర్సింగ్ సబ్ సెంటర్స్ ఉన్నందువలననే అని మనవిచేస్తాను. అయినప్పటికీ తెలంగాణా ప్రాంతంలో.....

ఛైర్మన్:— మీరు చెప్పిన పాయింట్స్ చాలావరకు జీవన్‌రెడ్డిగారు కవర్ చేశారు. త్వరగా ముగించి, మిగిలిన వారికి కూడా అవకాశం యివ్వండి.

శ్రీ జి. ముకుందరెడ్డి:— ఈ నర్సింగ్ స్కూల్స్ ఈనాడు ఆంధ్ర ప్రాంతంలో 2 ఉండి 52 సీట్లు ఉండి, నర్సింగ్ కాలేజీలు 2 ఉండి 246 సీట్లు ఉండగా తెలంగాణా ప్రాంతంలో ఒక్క నర్సింగ్ కాలేజ్ లేదు. హైదరాబాద్ సిటీలో మాత్రం 2 నర్సింగ్ స్కూల్స్ ఉన్నాయనేమాట మీ దృష్టికి తెస్తున్నాను.

మెడికల్ ఇనిస్టిట్యూషన్స్ డైరెక్టరుగారి కంట్రోల్‌లో ఉన్నాయి. ఈనాడు మరి కోస్తా ఆంధ్రప్రాంతంలో 71,. 1145 బెడ్ సౌకర్యంతో, రాయలసీమ ప్రాంతంలో

23,347 బెడ్ సౌకర్యంతో తెలంగాణా ప్రాంతంలో 78 మాత్రమే 1572 బెడ్ సౌకర్యంతో, హైదరాబాద్ పట్టణంతో కలిపి ఉన్నమాట మీ దృష్టికి తెస్తున్నాను. ప్రైమరీ హెల్త్ సెంటర్స్ డిస్పారిటీ కూడా బాగా వుందని మనవిచేస్తున్నాను. ప్రైమరీ హెల్త్ సెంటర్స్ కోస్తా జిల్లాలో 520, రాయలసీమలో 261 వున్నాయి. అదే విధంగా పడకల సౌకర్యం కోస్తా జిల్లాలో 2614, రాయలసీమలో 1217, తెలంగాణా, హైద్రాబాద్ పట్టణం కలుపుకుని 2508. వైద్య విధాన పరిషత్‌లో వున్న ఉద్యోగాలను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో కోస్తా ఆంధ్రలో 55 ఆసుపత్రులు, 3971 పడకల సౌకర్యం, రాయలసీమ ప్రాంతంలో 33 ఆసుపత్రులు, 2080 పడకల సౌకర్యం, కేవలం తెలంగాణా ప్రాంతంలో 46 ఆసుపత్రులు, 2968 పడకల సౌకర్యం వున్నది. హైద్రాబాద్ పట్టణంలో 6 ఆసుపత్రులు 465 పడకల సంఖ్య వున్నది. పబ్లిక్ హెల్త్ సెంటర్స్ తరువాత సబ్ సెంటర్స్, కోస్తా ప్రాంతంలో 453 పబ్లిక్‌హెల్త్ సెంటర్స్ సబ్‌సెంటర్స్ 4662, పడకల సంఖ్య 2614, రాయలసీమప్రాంతంలో పబ్లిక్‌హెల్త్ సెంటర్స్ 225, సబ్‌సెంటర్స్ 1868, పడకల సంఖ్య 1217. తెలంగానా ప్రాంతంలో కేవలం 432 పబ్లిక్ హెల్త్ సెంటర్స్, 3978 సబ్ సెంటర్స్ వున్నాయి. పడకల సంఖ్య 2508. అదే విధంగా డాక్టర్స్, నర్సుల సంఖ్యలో కూడా వ్యత్యాసాలు వున్నాయి. వైద్య విధాన పరిషత్‌లో కోస్తా ఆంధ్ర ప్రాంతంలో 380 మంది డాక్టర్స్ వుంటే నర్సులు 923 మంది వున్నారు. రాయలసీమ ప్రాంతంలో 204 మంది డాక్టర్స్ వుంటే 612 మంది నర్సులు వున్నారు. తెలంగాణా ప్రాంతంలో 363 మంది డాక్టర్స్ వుంటే 765 మంది నర్సులు వున్నారు. క్యాపిటల్ సిటీలో 135 మంది డాక్టర్స్, 131 మంది నర్సులు వున్నారు. ఇదే గాకుండా కేవలం అంబులెన్సు, ఎక్స్‌రే సౌకర్యాలలో కూడా విచక్షణ పాటించబడుతున్నది. కోస్తా ఆంధ్రలో 56 అంబులెన్స్‌లు వుంటే, రాయలసీమ ప్రాంతంలో 23, తెలంగానా ప్రాంతంలో 43 వున్నాయి. ఇక ఎక్స్‌రే ప్లాంట్స్ కూడా ఆంధ్రలో 67, రాయలసీమలో 37, తెలంగాణా ప్రాంతంలో 52, హైద్రాబాద్ సిటీలో 8 ఈ విధంగా వైద్య, ఆరోగ్య రంగంలో ఏకక్షత పాటించబడుతున్నది. ఫ్యామిలీ ప్లానింగ్ గ్రాంట్స్ కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చినా తెలంగాణా ప్రాంతంలోపల జనాభా రేటు పెరుగుదల ఎక్కువగా వున్నప్పటికి కూడా ఇండియా పాపులేషన్ ప్రాజెక్టుకు ప్రపంచ బ్యాంక్ సహాయంతో ఈ రాష్ట్రానికి 60 కోట్ల రూపాయలు కేటాయించబడినప్పటికి కూడా కోస్తా ప్రాంతంలో ఈ కార్యక్రమం చేపట్టి తెలంగాణా ప్రాంతంలో ఈ కార్యక్రమం తీసుకోబడలేదు. తెలంగాణా వెనుకబడ్డ ప్రాంతంలో ఆ విద్య మూలంగా ఈనాడు జనాభా విపరీతంగా పెరిగిపోతున్న చోట ఇలాంటి ప్రాజెక్టులు చేపట్టవలసిన అవసరం వున్నప్పటికి కూడా అక్కడ విచక్షణ చూపించడం జరిగింది. అదే విధంగా కేంద్ర సహాయంతో ఇతర 10 ప్రాజెక్టులు చేపట్టబడ్డాయి. రీజనల్ ఫ్యామిలీ వెల్‌ఫేర్ ట్రైనింగ్ సెంటర్స్ కేవలం ఒక్క తెలంగాణా ప్రాంతంలో హైద్రాబాద్ మినహా ఎక్కడా లేవు. కానీ ఆంధ్రలో వైజాగ్, గుంటూరు, కర్నూల్, తిరుపతులలో నెలకొల్పి ప్రతి సెంటర్‌లో 100 మంది విద్యార్థులకు ట్రైయినింగ్ ఇచ్చే సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.

330 టి.ఎం.సి.ల నీరు వినియోగించుకోవాలని, 20 లక్షల ఎకరాల భూమిని సేద్యం క్రిందకు తేవాలనే లక్ష్యంతో 33 సంవత్సరాల క్రితం ఈ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టబడింది. కానీ ఈనాడు కేవలం 3 1/2 లక్షల ఎకరాలు మాత్రమే ఈ ప్రాజెక్టు క్రింద సేద్యం అవుతున్నది. ఇందులో ప్రపంచ బ్యాంక్ సహాయంతో జరుగుతున్న కార్యక్రమాల గురించి గౌరవ సభ్యులు చాలా మంది చెప్పడం జరిగింది. కానీ నేను

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతం నుంచి వచ్చిన శాసనసభ్యుడిగా ఈ ప్రాజెక్టు ఏ విధంగా అలక్ష్యానికి, అలసత్వానికి గురి అవుతున్న విషయాలు ఒకటి, రెండు మాత్రం ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎ.పి.టి ఇరిగేషన్ ప్రాజెక్టు కాంపొనెంట్ ప్రాజెక్టు క్రింద ప్రపంచ బ్యాంక్ సహాయంతో చేపట్టబడిన సమగ్రమైన రు. 360 కోట్ల ప్రణాళికలో ఇక్కడ ఆయకట్టు రోడ్డు నిర్మాణం చేపట్టబడింది. దీనిలో 36 ప్యాకేజీలకు రు. 30 కోట్లు కేటాయించడం జరిగింది. అందులో 20 ప్యాకేజీలకు టెండర్లు పిలవడం జరిగింది. కానీ డబ్బు మాత్రం కేటాయించలేదు. ప్రభుత్వం మొదట ఇచ్చిన ప్రపంచ బ్యాంక్ నిబంధన ప్రకారం కాంట్రాక్టర్లకు యివ్వవలసిన అవసరం వున్నది. కావున ఈ అలస్యానికి కారనం ఇవాళ ప్రభుత్వమే బాధ్యత వహించవలసిన అవసరం వున్నది. ఈ వరల్డ్ బ్యాంక్ ప్యాకేజ్ పనుల విషయంలో గతంలో ఇదే శాసనసభలో సుదీర్ఘమైన చర్చ జరిగింది. ప్రభుత్వం తరఫునుంచి స్పష్టమైన హామీ కూడా ఇవ్వడం జరిగింది. ఆనాడు ప్రపంచ బ్యాంక్ సహాయంతో చేపట్టబడిన పనులు సరైన సమయంలో, సరైన పద్ధతిలో పూర్తి చేస్తామనే మాట ఆనాడు ఇవ్వబడింది. కానీ దురదృష్టవశాత్తు పనులు చేపట్టబడలేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో స్టేట్ ప్లాన్ ఆయకట్టు రోడ్డు తీసుకోబడింది. కానీ 374 కిలో మీటర్ల రోడ్డు సౌకర్యం వున్నప్పటికి కేవలం 1 కోటి 20 లక్షల రూపాయలతో కల్వర్ట్ల నిర్మాణం చేయకుండా వుండడంతో రెవిన్యూ సౌకర్యాలు పూర్తిగా స్తంభించిపోయాయి.

తెలంగాణా ప్రాంతంలో అపారమైన ఖనిజ సంపద వున్న విషయం ప్రభుత్వానికి తెలియనిది కాదు. గోదావరీ తీర ప్రాంతంలో వున్న మందమర్రి, బెల్లంపల్లి మొదలుకుని గోదావరిఖని, భూపాలపల్లి, కొత్తగూడెం వరకు విస్తరించిన అపారమైన ఖనిజ సంపదను ఉపయోగించుకోడానికి ఇన్ఫ్రాస్ట్రక్చర్ వున్నప్పటికి కూడా ఈ ప్రాంతంలో అనేకమైన ప్రాజెక్టులు వచ్చే అవకాశం వున్నప్పటికి కూడా కనీసం 8వ పంచవర్ష ప్రణాళికలో ఒక విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు కూడా వెలుగుచూడకపోవడం చాలా విచారించదగ్గ విషయం. రామగుండం ప్రాంతంలో అపారమైన ఖనిజ సంపద, సహజ వనరులు, నీటి సంపద వున్నప్పటికి కూడా అక్కడ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మొత్తం భూమి కూడా స్వాధీనం చేసుకునే అవకాశం ప్రభుత్వానికి వున్నప్పటికి కూడా అక్కడ కనీసం 200 మెగావాట్ల విద్యుచ్ఛక్తి తయారు చేసి ప్రతిపాదనలు 8వ పంచవర్షప్రణాళికలో చేయకపోవడం చాలా దురదృష్టకరం. ఈ పవర్ జనరేషన్లో ఈ విధంగా వ్యత్యాసాలు వున్నాయి. విజయవాడ పవర్ స్టేషన్లో 840 మెగావాట్లు, కొత్తగూడెంలో 680 మెగావాట్లు, రామగుండం బి. పవర్ స్టేషన్లో 62.5 మెగావాట్లు, నెల్లూరులో 30 మెగావాట్లు ఈనాడు ఉత్పత్తి అవుతున్నది. ఇక్కడ సహజ వనరులు, నీటి సంపద వున్నప్పటికి కూడా మనం సరైన పద్ధతిలో అభివృద్ధి చేసుకునే అవకాశం లేదు. అదే విధంగా పారిశ్రామిక ప్రాంతం అయిన గోదావరిఖనిలో అనేకమైన సమస్యలు వున్నప్పటికి కూడా గత 20 సంవత్సరాల నుంచీ కూడా అనేకమైన ప్రభుత్వాలు మినరల్సెస్సు, మినరల్ రైట్స్ టాక్స్ వసూలు చేస్తున్నప్పటికీ కూడా ఆ ప్రాంత అభివృద్ధికి, ఆ ప్రాంత ప్రజల సంక్షేమానికి ఖర్చు పెట్టాలనే నియమం వున్నప్పటికి కూడా ఒక్క రూపాయి కూడా ఈనాటి వరకు ఏ ప్రభుత్వాలు ఖర్చుపెట్టని విషయం సభ దృష్టికి తెస్తున్నాను. అదే విధంగా క్యాజువల్ లేబర్ కానీ, ఇతరత్రా ఉద్యోగాలలో కానీ ప్రభుత్వం న్యాయం చేయడం లేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆధునికీకరణ పేరుతో అక్కడ కెనాల్స్ అన్నీ పాడైపోయిన పరిస్థితులలో వుంటే కూడా ఒక్క రూపాయి కూడా ఈనాడు ప్రభుత్వం కేటాయించక

కాలయాపన చేస్తూ, రైతులకు ఎంతో ఇబ్బంది కలుగజేస్తున్నది· కావున ఈ కెనాల్స్ రిపేరికి రు· 5 కోట్లు వెంటనే కేటాయించాలని కోరుతూ తెలంగాణా సమస్యలపైన ప్రభుత్వం శ్వేత పత్రం ప్రకటించాలని, చట్టబద్ధమైన హక్కులతో, అధికారులతో తెలంగాణా ప్రాంతీయ కమిటీని తిరిగి పునరుద్ధరించాలని కోరుతున్నాను· తెలంగాణా లోపల వున్న అసమానతలను దూరం చేసే విధంగా గౌరవసభ్యులందరు సహకరించాలని కోరుతూ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్ (డోర్నకల్):– అధ్యక్షా, భాషాప్రయుక్త రాష్ట్రాలుగా ఏర్పాటు అయ్యేప్పుడు నైజాం పాలనలో వున్న తెలంగాణా ప్రాంతాన్ని, ఆంధ్రప్రాంతాన్ని తెలుగు మాట్లాడే వాళ్ళందరిని కూడా ఒకే రాష్ట్రంగా ఏర్పాటు చేయాలనే ప్రయత్నం పెద్దల సమక్షంలో జరిగినప్పుడు ఏ ప్రాంతం వెనుకబడి వున్నదో ఆ ప్రాంతం అభివృద్ధి జరగాలనే నిర్ణయం తీసుకున్న సంగతి అందరికి తెలుసు· కానీ 16 సంవత్సరాలు గడిచినా అభివృద్ధి కాలేదన్న ఉద్దేశ్యంతో 1969–70వ సంవత్సరంలో తెలంగాణా ఉద్యమం జరిగిన సంగతి అందరికి తెలుసు· ఈ తెలంగాణా ఉద్యమంలో పిల్లలు చదువులు పాడై, ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు· ఆ తరువాత సిక్స్ పాయింట్ ఫార్ములా ఏర్పాటు అయి తద్వారా రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో పెద్దలు అంగీకారానికి వచ్చారు· కానీ ఈ రోజు తెలంగాణా ప్రాంతపు ప్రజల ఆవేదన చూసినట్లయితే 36 సంవత్సరాలు గడచినప్పటికి కూడా తెలంగాణా అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు ఎవ్వరు పాటుపడలేదు· తెలంగాణా ప్రాంతపు అభివృద్ధికి ఏ మాత్రం నిధులు కేటాయించలేదన్న విషయం తద్వారా అర్థం అవుతున్నది· చాలామంది సభ్యులు ఎన్నో విషయాలు చెప్పారు·

·50' అధ్యక్షా, చాలా మంది ఈ సభలో విద్యుత్, నీటిపారుదల రంగాల గురించి
ా· మాట్లాడారు· నేను సోషల్ వెల్ఫేర్ అందులో ముఖ్యంగా ట్రైబల్ వెల్ఫేర్ గురించి మాట్లాడుతాను· గిరిజనుల సంక్షేమ కార్యక్రమాల్లో ఆంధ్రప్రాంతానికి, తెలంగానా ప్రాంతానికి మధ్య ఉన్న తేడాను మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను, తద్వారా ఆ తేడాని భర్తీ చేయడానికి అవకాశం ఉంటుంది· తెలంగాణా ప్రాంతంలో గిరిజనులకు, హరిజనులకు తగిన అభివృద్ధి జరుగలేదు· ప్రభుత్వం గిరిజనుల కొరకు ఎన్నో కార్యక్రమాలు తీసుకొంటున్నది గిరిజనులకు చెందిన ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలు, వీటి అన్నిటిని ఒకసారి చూసినప్పుడు మనకు తారతమ్యం కనపడుతుంది· 1991 జనాభా లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 63 లక్షల మంది గిరిజనులు ఉన్నారు· అందులో తెలంగాణా ప్రాంతంలో 35 లక్షల మంది ఉన్నారనే విషయాన్ని ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయం· యస్·టి· హాస్టల్స్, స్కూల్స్ తీసుకొన్నట్లయితే ఇప్పటివరకు మొత్తం 443 స్థాపించడం జరిగింది· అందులో తెలంగాణా ప్రాంతంలో 193 మాత్రమే స్థాపించగా, ఆంధ్ర ప్రాంతంలో 250 స్థాపించడం జరిగింది· కాని ఇక్కడ జనాభా 35 లక్షలు కాగా, ఆంధ్రలో 28 లక్షల గిరిజనులు మాత్రమే· అదేవిధంగా యస్·టి· హాస్టల్స్ విషయంలోకి వస్తే, రాష్ట్రం మొత్తం మీద 516 హాస్టల్స్ ఉంటే, అందులో ఆంధ్ర ప్రాంతంలో 264 ఇస్తే, హైదరాబాద్ పట్టణాన్ని కలుపుకొని తెలంగాణా ప్రాంతంలో 252 మాత్రమే ఇవ్వడం జరిగింది· అదేవిధంగా యస్·టి· రెసిడెన్షియల్ స్కూల్స్ మొత్తం 36 ఉంటే, ఆంధ్ర ప్రాంతానికి 21 ఇస్తే, తెలంగాణా ప్రాంతానికి 15 మాత్రమే· కాని ఇక్కడ జనాభా ఎక్కువని మీకూ తెలుసు· అదేవిధంగా యస్·టి· జూనియర్ కళాశాలల విషయానికి వస్తే,

ఇక్కడ జనాభా ఎక్కువగా ఉండి, ఆంధ్ర ప్రాంతంలో తక్కువగా ఉన్నప్పటికీ అక్కడ, ఇక్కడ రెండేసి ఇచ్చారు. అదేవిధంగా యస్.టి. రెసిడెన్షియల్ స్కూల్స్‌ను గనుక తీసుకొన్నట్లయితే, జనాభాను దృష్టిలో పెట్టుకోకుండా, అక్కడ, ఇక్కడ సమానంగా ఇచ్చారు. అదేవిధంగా పాలిటెక్నిక్ కాలేజీలు అక్కడ రెండు ఇస్తే, ఇక్కడ ఒక్కటి మాత్రమే ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు అక్కడ అయిదు, ఇక్కడ అయిదు ఇచ్చారు. అదేవిధంగా డిగ్రీ కాలేజీల విషయానికి వస్తే, ఆంధ్ర డియస్‌పి ఏరియాలో రెండు డిగ్రీ కాలేజీలు ఇస్తే, తెలంగాణాలో ఒక డిగ్రీ కాలేజీ మాత్రమే ఇచ్చారు. అదేవిధంగా బెస్ట్ అవేలబుల్ స్టూడెంట్స్ స్కీమ్ క్రింద ఆంధ్ర ప్రాంతానికి చెందిన 2500 మంది పిల్లలను ఎంపికచేస్తే, తెలంగాణా ప్రాంతానికి చెందినవారిని 2200 మందిని మాత్రమే ఎంపిక చేయడం జరిగింది. అదేవిధంగా పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల విషయంలో కూడా ఈ తారతమ్యము స్పష్టంగా కనపడుతున్నది. మొత్తం 18,630 మంది విద్యార్థులలో, ఆంధ్ర ప్రాంతానికి 9657, తెలంగాణా ప్రాంతానికి 8500 మంది విద్యార్థులకు ఇవ్వడం జరిగింది.

ఇక స్టేట్ ప్లాన్ ఫండ్స్ విషయం మీ దృష్టికి తీసుకొనివస్తాను. 1991-92వ సంవత్సరములో స్టేట్ ఫండ్స్ క్రింద ఆంధ్ర ప్రాంతానికి 259 లక్షలు, తెలంగాణా ప్రాంతానికి 238 లక్షల రూపాయిలు మాత్రమే ఇచ్చారు. 1991-93వ సంవత్సరంలో ఆంధ్రప్రాంతానికి 644 లక్షల 79 వేలు ఇస్తే, తెలంగాణా ప్రాంతానికి 579 లక్షలు 58 వేల రూ.లు మాత్రమే ఇచ్చారు. నాన్ ప్లాన్ ఫండ్స్ క్రింద 1991-92లో ఆంధ్ర ప్రాంతానికి దాదాపు 20 కోట్ల రూ.లు ఇస్తే, తెలంగాణా ప్రాంతానికి 17 కోట్ల రూ.లు మాత్రమే ఇచ్చారు. అదే విధంగా 1992-93వ సంవత్సరానికి గాను ఆంధ్ర ప్రాంతానికి దాదాపు 30 కోట్ల రూ.లు, తెలంగాణా ప్రాంతానికి 27 కోట్ల రూపాయిలు మాత్రమే ఇచ్చారు. కాని ఇక్కడ జనాభా 57 శాతం ఉంటే, ఆంధ్రప్రాంతాలో జనాభా శాతం 43 శాతం మాత్రమే. ఈ విధంగా ఏ విషయంలో తీసుకొన్న గిరిజనుల విషయంలో చాలా అన్యాయం చేయడం జరిగింది. వీరి అభివృద్ధికి డబ్బులు కేటాయించివలసిన అవసరం ఉంది. తెలంగాణాలో జనాభా అధికంగా ఉన్నప్పటికీ ఇక్కడ తీసుకొనే అభివృద్ధి కార్యక్రమాలు ఆంధ్రప్రాంతంలో తీసుకొన్న కార్యక్రమాల కన్నా తక్కువగా ఉన్నాయి. ఈ సంవత్సరం 1764 సీట్ల గిరిజనులకు కేటాయిస్తూ 23 రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేసింది. అందులో ఆంధ్రప్రాంతానికి 1056 సీట్లు కేటాయించగా, తెలంగాణా ప్రాంతానికి 708 సీట్లు మాత్రమే గిరిజనులకు కేటాయించారు. కాని జనాభా దృష్ట్యా తెలంగాణా 57 శాతం ఉంటే ఆంధ్ర ప్రాంతం 43 శాతం మాత్రమే కలిగి ఉంది. ఈ అంకెలన్నీ కూడ ట్రైబల్ వెల్ఫేర్ కమీషనరేట్ వాళ్ళు ఇచ్చినవి. నేను ఏదో చెప్పడం కాదు. పై అంకెలను, తారతమ్యాన్ని చూసినట్లయితే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే తలంపు ప్రభుత్వానికి లేదని స్పష్టమవుతున్నది.

అదే విధంగా, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌లో పనిచేసే సిబ్బంది సంఖ్యను తీసుకొన్నట్లయితే, రాష్ట్రంలో డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్లు మొత్తం 22 మంది ఉంటే, అందులో తెలంగాణా ప్రాంతానికి చెందిన వారు ఏ ముగ్గురో, నల్గురో మాత్రమే ఉన్నారు. జాయింట్ డైరక్టరు, డిప్యూటీ డైరెక్టరు, ఏ పదవి తీసుకొన్నా అందరూ ఆంధ్రప్రాంతానికి చెందిన వారే. కనీసం 20 శాతం సిబ్బంది అయినా లేరు. తద్వారా తెలంగాణా ప్రాంతానికి ఎంతో అన్యాయం జరుగుతున్నది.

పాల శీతలీకరణ కేంద్రాలను గనుక తీసుకొన్నట్లయితే, ఆంధ్ర ప్రాంతంలో 90 శాతం ఉంటే, తెలంగాణా ప్రాంతంలో 10 శాతం మాత్రమే ఉన్నాయి.

రక్షిత మం.నీటి సరఫరాకు పెట్టిన ఖర్చు మొత్తాన్ని లెక్కల్లోకి తీసుకొంటే, ఆంధ్ర ప్రాంతంలో 80 నుండి 85 నిధులను ఖర్చు పెడితే, తెలంగాణా ప్రాంతంలో కేవలం 10 నుండి 15 శాతం మాత్రమే ఖర్చు చేయడం జరిగింది.

రాష్ట్రంలోగల మొత్తం చెక్కర ఫ్యాక్టరీలు 40 వరకు ఉంటే, తెలంగాణా ప్రాంతంలో 4,5 చక్కర ఫ్యాక్టరీలు ఉన్నాయి. ప్రభుత్వం దీనిని వెంటనే దృష్టిలోకి తీసుకొని, ఈ తారతమ్యాన్ని సరిదిద్దవలసి ఉంది. తెలుగుభాష మాట్లాడే ప్రజల్లో ప్రాంతీయ భేదాభిప్రాయాలు రాకుండా చూడవలసిన అవసరం ఉంది. ఈ గురుతర బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. వెనుకబడ్డ ప్రాంతమైన ఈ తెలంగాణా ప్రాంతాన్ని ముందుకు తీసుకొనివెళ్ళవలసిన బాధ్యత – ఏ విధంగా కుటుంబంలో తండ్రి తన చెడిపోయిన కొడుకు మీద శ్రద్ధ వహిస్తాడో – అటువంటి బాధ్యత తెలంగాణా ప్రాంత అభివృద్ధి కొరకు ప్రభుత్వం తీసుకోవాలి. గత 36 సంవత్సరాల నుండి ఈ ప్రాంతం మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారు. దీనిని సరిదిద్దవలసిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియ జేస్తున్నాను.

గిరిజనులందు చూపుతున్న ఈ తారతమ్యాన్ని సరిదిద్దడానికి నేను కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. వాటిని తప్పనిసరిగా దృష్టిలోకి తీసుకొని, ప్రభుత్వం మంజూరు చేయవలసిన అవసరంఉంది.

జిల్లాలవారీగా వెంటనే 50 ఆశ్రమ పాఠశాలలను తెలంగాణా ప్రాంతానికి ఇస్తే, ఆంధ్రతో సమానం కాగలము. 20 యస్.టి. రెసిడెన్షియల్ స్కూల్స్‌ను వెంటనే తెలంగాణా ప్రాంతంలో ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా రెండు పాలిటెక్నిక్ కళాశాలలను తెలంగాణా ప్రాంతంలో గిరిజనులకు ఏర్పాటు చేయాలి. అదే విధంగా డి.యస్.పి., ఏరియాలో ఒక డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం వెంటనే పై కర్యాక్రమాలన్నీ తీసుకోవాలి.

మరొక ముఖ్య విషయం మీకు చెబుతున్నాను – ప్లేన్ ఏరియాలో ఉండే ట్రైబల్స్‌కు ఒక్క ఆశ్రమ పాఠశాల లేదు. ఏదైనా ఒకటి రెండు పాఠశాలలు ఉన్నాయంటే, అది ఆంధ్ర ప్రాంతంలో ఉన్నాయి కాని, తెలంగాణా ప్రాంతంలోని 9 జిల్లాల్లో ఒక రెసిడెన్షియల్ పాఠశాల లేదు. ఐ.టి.ఐ.లు లేవు. ప్రభుత్వం వెంటనే వీటిని సరిదిద్దవలసిన అవసరం ఉంది. గిరిజనులయందు కూడ ఈ వివక్షత పాటించడం సమంజసంగా లేదు. ప్రాంతీయ అభిప్రాయభేదాలతో నేను మాట్లాడటం లేదు. 36 సంవత్సరాలుగా అన్యాయం జరిగింది. దానిని సరిదిద్దండి, న్యాయం చేయండి, వెనుకబడ్డ ప్రాంతాన్ని ముందుకు తీసుకురండి అని మాత్రమే చెబుతున్నాను.

జనాభా పెరుగుదల గుమనించినట్లయితే, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో కన్నా, తెలంగాణా ప్రాంతంలోనే జనాభా ఎక్కువగా పెరుగుతుంది. తెలంగాణా ప్రాంత ప్రజలు

పేదరికంలో మగ్గడం వల్ల కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు సరిగా అమలుకాక, ఈ ప్రాంతంలో జనాభా పెరిగింది. దీనిని బట్టి మనం అర్థం చేసుకోవాలి ఇక్కడ ఎంత పేదరికం ఉన్నది. ఈ రోజు శాంతిభద్రతలు రాష్ట్రానికి పెద్ద సమస్యగా తయారయింది. దీనిని సరిదిద్దలేని పరిస్థితిలో ఉన్నాయి. ఇది ఎందుకు జరుగుతున్నది? ఆంధ్రలోలేని నక్సలైట్‌లు తెలంగాణాలో ఎందుకు ఉన్నారు? దీనికి కారణం తెలంగాణాలో ఉన్న గిరిజనులు పేదరికంలో మగ్గడం వల్ల వారు ఈ నక్సలైట్స్, రాడికల్స్ యొక్క కార్యకలాపాలకు ఆకర్షితులవుతున్నారు. తగినంత అభివృద్ధి చేసినపుడే ఈ యొక్క గిరిజనులు తీవ్రవాద కార్యకలాపాలకు దూరమవుతారు. రిమోట్ ఏరియా డెవలప్‌మెంట్ ప్లేన్ ఏరియాలో ఉండే ట్రైబల్స్‌కు ఉద్దేశించిన జీవనాధర కార్యక్రమాలు, మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలు, ఏజెన్సీ ఏరియాలో ఉండే ట్రైబల్స్‌కు మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలు, మొదలైన కార్యక్రమాలు కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేస్తే, ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు భాష మాట్లాడే ప్రజలందరూ సమైక్యంగా ఉండే అవకాశం ఉంది. ఈ కార్యక్రమం ?-౦౦ వెంటనే టేకప్ చేయావలెనని కోరుతూ, ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ నా సెలవు తీసుకుంటున్నాను.

Sri M. Sashidhar Reddy:- (Sanathnagar, Speaker Sir, I thank you for giving me this opportunity to make my maiden speech in the August House. అధ్యక్షా, నేను మొదటిసారిగా మాట్లాడుతున్నప్పుడు సభకు తలవంచి నమస్కరిస్తున్నాను. గతములో ఎంతో మంది నాయకులు ఈ సభలో వాల్గొన్నారు. ఇప్పుడు ఎంతో మంది ఇరుపక్కాలలో వుండే నాయకులున్నారు. వారందరి ముందు నేను చాలా చిన్న వాడినిగా భావిస్తున్నాను. ఈ రోజు తెలంగాణా గురించి చర్చిస్తున్నాము. 22 సంవత్సరాల క్రిందట నేను విద్యార్థిగా వున్నప్పుడు తెలంగాణా ఉధ్యమంలో పాల్గొంటూ జైలుకు వెళ్లిన సంఘటనలు గుర్తుకు వస్తున్నాయి. తెలంగాణా ఉధ్యమానికి దారితీసిన విషయాల గురించి, విశాలాంధ్ర ఏర్పడిన తరువాత, 1992 వరకు జరిగిన విషయాల గురించి గౌరవ సభ్యులు చాలా మంది ప్రస్తావించడం జరిగింది. ముందు జంటిల్‌మెన్ అగ్రిమెంటు, ఇరుప్రాంతాలకు చెందిన పెద్దలు కొన్ని విషయాలపై అంగీకారానికి వచ్చినా, అవి అచరించడానికి ప్రయత్నము చేసినా సరియైన పద్ధతిలో ఆచరణలో జరగకపోవడంవల్ల, ఆ రోజు ఉద్యమానికి దారి తీసిందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. ఉద్యమం మొదలయిన తరువాత, అప్పుడుండే ప్రభుత్వము ఒక ఆల్ పార్టీ ఎకార్డ్ – 1969 లో ఆల్ పార్టీ మీటింగు పెట్టి ఒక కార్యక్రమాన్ని రూపొందించారు. దాన్ని జి.ఓ. రూపంలో తీసుకొని వచ్చినప్పుడు, దురదృష్టవశాత్తు, కొందరు దీనిపై సుప్రీంకోర్టుకు వెళ్లి, కేసు ఫయిల్ వేయడం, సుప్రీం కోర్టు దాన్ని కొట్టి వేయడం జరిగింది. అటువంటి సంఘటన జరగకపోతే ఈ రోజు చరిత్ర బహుశా వేరుగా వుండేదని నేను భావిస్తున్నాను. ఆ రోజు ఆల్ పార్టీ అకార్డులో ప్రస్తావించడం, – Utilisation of Telangana surpluses, creation of employment opportunities and redressal of grievances of Government employees.ప్రధానాంశాలు ఈ రోజు తెలంగాణా ప్రాంతములో వుండే వారికి ఆందోళన పరచిన విషయం నేను గుర్తుకు తీసుకొని వస్తున్నాను. ఏది ఏమైనప్పటికీ, ఆ రోజు తెలంగాణా ఉద్యమం సాగింది. దాని తరువాత, సుప్రీం కోర్టులో ముల్కీ రూల్సు మరొకసారి ప్రవేశపెట్టి, కాన్‌స్టిట్యూషనల్ బెంచ్ అవార్డు ముందుకు తీసుకొని పోవడం, అప్పుడు ఆంధ్ర ప్రాంతములో సెపరేట్ ఆంధ్రకు ఆజిటేషన్ జరిగిన విషయం మరొకసారి గుర్తు చేస్తున్నాను. ఇవన్నీ తరువాత,

1973 లో సిక్స్ పాయింట్ ఫార్ములా క్రింద ఒక నిర్ణయం తీసుకోబడింది. ఇది 1973లో ఆచరణలో వచ్చింది. తరువాత అది ప్రభుత్వములో అన్ని విషయాలలో విజయవంతంగా జరుగుచున్నదా లేదా అనే విషయం మనము చర్చించుకొంటున్నాము. సర్ప్లస్ గురించి, డిఫరెన్సెస్ గురించి భార్గవా కమీషన్లో చెప్పారు. దాని తరువాత, ఎన్నోసారులు ప్రస్తావించడం జరిగింది. నేను ప్రత్యేకించి దాని వివరాల్లోకి పోదలచుకోలేదు. చాలా మంది గౌరవ సభ్యులు ఈ విషయాన్ని ప్రస్తావించారు. వివిధ అంశాలపై అంకెలను చెప్పడం జరిగింది. ప్రభుత్వ పక్షాన కూడా డిస్కషన్సుకు సంబంధించి, కొన్ని వివరాలను తెలిపారు. అయితే బడ్జెటు గురించి చాలా మంది సభ్యులు ఆవేదనను వ్యక్తము చేసిన విషయం ఏదయితే వుందో దాన్ని సరిదిద్దవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఏది ఏమైనప్పటికీ, తెలంగాణా ప్రాంతము వెనకబడిందనేది 1956 లోనే గుర్తించారు. దాని మీద ఎన్నియో పర్యాయాలు దీన్ని గురించి ప్రస్తావించడం జరిగింది. ప్రస్తుతం – There is a feeling of discomfort in Telangana. There is also a sort of unrest. ప్రత్యేకించి విద్యార్థులలో అన్రెస్టుకు మిగతా కారణాలను చూస్తూ వున్నప్పుడు, సంవత్సరం పైగా ఉస్మానియా యూనివర్శిటీ వైస్ఛాన్సెలర్ను కూడా నియమించడం లేదని విద్యార్థులకు ఎంతో బాధగా వుంది. ఇక్కడ ముఖ్యమంత్రి గారికి ఆగస్టు మూడవ తేదీన తెలంగాణా శాసన సభ్యులు ఒక మెమొరాండమును సమర్పించారు. దానిపైన ఒక నెల రోజుల్లో వారు మరొక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ఆ రోజు చెప్పడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ, కనీసం ఈ చర్చలు సభలో జరగడం ఈ సమస్యల గురించి చర్చించుకోవడానికి ఒక అవకాశం దొరికింది.

ప్రభుత్వము సర్కులేట్ చేసిన ఫిగర్స్ ఏవయితే వున్నాయో దానికి బదులుగా సమగ్రంగా వైట్ పేపర్ను పబ్లిష్ చేస్తే What is the status of the problem అనేది అందరికీ అర్థమయ్యేదిగా వుండేది. దీన్ని ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఏర్పడినప్పుడు, మొదట స్టేట్స్ రీఆర్గనైజేషన్ కమీషన్ ఆ రోజు ఇచ్చిన నివేదికలో చెప్పిన ఒక పేరా మీ ముందు వుంచుతున్నాను.

"One of the principal causes of opposition of Visalandhra also seems to be the apprehension felt by the educationally backward people of Telangana that they may be swarmed and exploited by the more advanced people of Coastal area. The real fear of the people of Telangana is that if they join Andhra they will be unequally placed in relation to the people of Andhra and in this partnership the major partner will derive all the advantages immediately, while Telangana itself may be converted into a colony by the enterprising Coastal Andhras. ఇదే స్టేట్ రీఆర్గనైజేషన్ కమీషన్ వారు ఆ రోజు వారి
7·10 నివేదికలో పేర్కొన్నది. దీనిని దృష్టిలో పెట్టుకొని అసలు ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు ముందే,
రా. ఆంధ్ర గవర్నమెంట్, ఆంధ్ర అసెంబ్లీకి బెజవాడ గోపాల రెడ్డిగారు ముఖ్యమంత్రిగా

వున్నప్పుడు ఆంధ్ర అసెంబ్లీ తీర్మానం చేస్తూ, This Assembly would further like to assure the people in Telangana that the development of that area would be deemed to be a special charge and that certain priorities and special protection would be given to the improvement of this area such as reservations in services and educational institutions on the basis of population. ఈ రోజు 36 సంవత్సరాలు అయిన తరువాత కూడా దీని గురించి, తెలంగాణా నుండి, తెలంగాణా ప్రాంతానికి చెందిన, అన్నిపార్టీలకు సంబంధించిన శాసనసభ్యులు ఈ పద్ధతిగా ఆవేదన చెందుతున్నారంటే, ప్రజలలో ఇటువంటి ఆవేదన ఉందనే విషయాన్ని మనం గుర్తించి We should remember that even now it is not late and we have to make an attempt. The integration of the State should not remain notional but also emotional in all respects. ఆరోజు రాష్ట్రం ఏర్పడకముందు ఏవిధంగా అయితే ఇరు ప్రాంతాలకు చెందిన నాయకులు ఇప్పుడు జరిగే విషయాల గురించి ఎటువంటి సేఫ్‌గార్డ్స్ తీసుకోవాలనుకున్నాం ఏవిధంగా ఈ సమస్యలు వస్తాయని ఊహించారో వాటిని గుర్తుచేకొని దీనిని సరి చేసుకోవలసిన విషయం ఎంతైనా ఉందని ఈరోజు నేను మనవి చేస్తున్నాను. ఈ సారి చేసే ప్రయత్నానికి తప్పని సరిగా There should be tangible results.లేకపోతే Backwardness in Telangana is going to breed unrest and this is already manifest in many ways. ఈ విషయాన్ని ప్రత్యేకించి, ఈ సభలో ఉండే సభ్యులందరూ కూడా దీనిని గురించి ఆలోచించి ఈ రాష్ట్రం ఒకటిగా ఉండాలంటే, తెలంగాణా ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి అన్ని విధాల అందరూ కలిసి సహకరించాల్సిన అవసరం ఎంతయినా ఉందని మీద్వారా సభకు మనవి చేస్తున్నాను. వైట్‌పేపర్ పబ్లిష్ చేయడం మంచి పద్ధతే, మనకు అన్ని రకాల ఎక్స్‌పర్ట్స్ ఉంది. అనుభవం ఉన్నవారు సభలో వున్నారు. ప్లానింగ్ కమీషన్ మిగతా వాటిలో అనుభవం ఉన్న చాలా మంది ఉన్నారు. వారందరితో ఒక కమిటీ ఏర్పాటుచేసి ఒకసారి వాస్తవాలు ఏమిటో తెలుసుకోవాలని, ఆ అవసరమును ఏప్పుడూ లేనంత ఇప్పుడు ఉందని విషయం నేను మనవి చేస్తున్నాను. ఈ కమిటీని ఏర్పాటుచేసి వాస్తవాలను సరైన రీతిగా సమాన అభివృద్ధి, సమాన పద్ధతిగా రాష్ట్రం అంతటా, ప్రత్యేకించి తెలంగాణా ప్రాంతంలో ఉండే వెనుకబడిన తనాన్ని పోగొట్టడానికి తీసుకోవలసిన కార్యక్రమాలను రూపొందించి గతంలో జరిగిన వాటిని విశ్లేషించి వాటి అనుభవం మీద ముందు చేసుకోవలసిన ప్రణాళికలను కార్యక్రమాలను రూపొందించాల్సిన అవసరం ఉందని ఇటువంటి కార్యక్రమాన్ని చేయడానికి తెలంగాణా రీజనల్ కమిటీనే మరొకసారి స్థాపించాల్సిన అవసరం కూడా ఉందని మనవి చేస్తూ, ఇకముందు ఇరు ప్రాంతాల మధ్య విబేధాలు రాకుండా సమైకంగా ఈ రాష్ట్రంలో అందరూ కలిసిఉండే విధంగా ఇరుప్రాంతాల ప్రజలకు సుఖసౌఖ్యాలతో ఉండే విధంగా ఈ తెలంగాణా ప్రాంతాన్ని అభివృద్ధిచేసే బాధ్యత ఇప్పటి ప్రభుత్వంపై ఎంతైనా ఉందని మనవి చేస్తూ, నాకు ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):- నేను మీకు ప్రత్యేకించి విజ్ఞప్తి చేస్తున్నాను నేను సర్కారుజిల్లాలో పుట్టిపెరిగి, మాపార్టీ నిర్ణయం ప్రకారం తెలంగాణాలో పనిచేస్తూ, తెలంగాణా నుండి ఎన్నికయి వచ్చాను కాబట్టి, ఈరోజు వాళ్ళు చెప్పిన విషయాల జోలికి

పోకుండా కొన్ని ప్రత్యేకమయిన విషయాలను సభాదృష్టికి తీసుకువస్తున్నాను. అధ్యక్షా, నాకు ముందు మాట్లాడిన మిత్రులు అంతా కూడా తెలంగాణా అన్ని రంగాలలో వెనుకబడిన విషయాన్ని గురించి చాలా సమగ్రంగా, అంకెలతో ఇంకా అనేకమయిన విషయాలతో మీ దృష్టికి, మీ ద్వారా ప్రభుత్వదృష్టికి తెచ్చారు. ఈనాడు ప్రధానంగా మనం ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే, ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుతో సమస్యలు పరిష్కారం అవుతాయా? ఈ సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో మన సమస్యలు పరిష్కారం అవుతాయా అనే విషయానికి నిజంగా, వాస్తవంగా కొద్దిమంది మాత్రమే మాట్లాడారు గానీ మిగిలిన వాళ్ళు సమైక్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో మాట్లాడారని నేను గ్రహించిన విషయం. అయితే ఈ సభలో ఉన్న గౌరవనీయ సభ్యులందరూ కూడా తెలంగాణాకు సంబంధించిన వాళ్ళే మాట్లాడారు. మిగిలిన వాళ్ళు మిగిలిన వారు కొందరయినా వాస్తవ విషయాలను ప్రభుత్వదృష్టికి తెస్తే మంచిగా ఉంటుందనే అభిప్రాయం నాకుంది. ఈనాడు ఈ తెలంగాణా ప్రాంతం 10 జిల్లాలలో ఒకసారి చూస్తే, ఇటీవల మనకు ఏమి కనిపిస్తుంది. ఈ హైదరాబాద్‌లో సహా స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అనేవి ఉన్నాయా ఈనాడు. పట్టపగలు ఇక్కడ ఒక గులాం రసూల్‌హత్య సంఘటన చూస్తే తెలంగాణా ప్రాంతంలో అసలు చట్టబద్ధంగా పరిపాలన ఉందా అంతరించిందా? ఈ రోజు తెలంగాణా ప్రాంతంలో ఇక్కడ మిలటరీ పోలీసు కదం తొక్కుతుంటే మొత్తం జీవితం అంతా కూడా దుర్భరమయిన పరిస్థితిలో తెలంగాణా ప్రాంతం ఉంది. దీనికి ఎవరు కారణం అని ఆలోచించాలి. ఏది కారణం అని ఆలోచించాలి? ఎందుకని? అధ్యక్షా, ఈ తెలంగాణా ప్రాంతం ఒకనాడు నిరంకుశ నైజామ్ నవాబు పరిపాలన సాగుతున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా వీరోచిత తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం జరిగిన విషయాన్ని ప్రత్యేకించి చెప్పవలసిన అవసరం లేదు. ఆకాలంలో వీరోచిత, తెలంగాణా గడ్డమీద వీరులు నాలుగు వేల మంది ప్రాణాలొడ్డారు. నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఆ పాలనను అంతం చేశారు. తరువాత వచ్చిన పాలక వర్గాలు కాంగ్రెస్ పార్టీ అయితేనేమి, మరో పార్టీ అయితేనేమి ఏ పార్టీ అయినా ఆ ముందు తీసుకున్న నిర్ణయాలను అమలు జరిపారా? చిత్తశుద్ధి ఉన్నదా? లేదా? ఈ దోపిడీ పాలక వర్గానికి చిత్తశుద్ధి వున్నదా లేదా అని అడుగుతున్నాను. దున్నేవాడిదే భూమి అని, దున్నేవాడికే భూమి కావాలని, విముక్తి కొరకు ఆనాడు జమీందారులకు వ్యతిరేకంగా, జాగీర్దారులకు వ్యతిరేకంగా, ముఖాసాదారులకు వ్యతిరేకంగా, గ్రామాలలో పటేల్, పట్వారీలకు వ్యతిరేకంగా మహత్తరమయిన తెలంగాణా పోరాటం సాగింది. ఆ పోరాటం ముందు శాంతి యుతంగానే, ఆంధ్ర మహాసభ అది కొన్ని సంస్కరణలు తీసుకురావాలని ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రారంభం అయినా, దానికి సాయుధ రూపం తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

అయితే అధ్యక్షా, ఆనాడు దున్నేవాడికే భూమి కావాలనే ఉద్దేశ్యం ఈనాటికీ అమలు జరిగిందా? దున్నేవాడికి భూమి వచ్చిందా? అని నేను ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. అందువలన, ఆ తరువాత ఇంకా చాలా పోరాటాలు వచ్చాయి. ఒకవేళ, ఈ రోజు కమ్యూనిస్టు ఉద్యమం వచ్చినా, మితవాద ధోరణి దీనికి సహాయపడిందని నా ఉద్దేశ్యం. అయితే, ఈ తరువాత వచ్చిన, మళ్ళీ తిరిగి దేశంలో బ్రహ్మాండమయిన నక్సలైట్ పోరాటం బెంగాల్‌లో ప్రారంభమయిన తరువాత ఈ భూసంస్కరణలు ఉన్నాయి, ఈ భూమిని పంచాలనే ఆలోచన పాలకవర్గానికి వచ్చింది. అధ్యక్షా, నేను అడుగుతున్నాను. ఈ శాసనసభలో 1973లో ఈనాడు ప్రధానమంత్రిగా వున్న శ్రీ పి.వి. నరసింహారావుగారి అధ్యక్షతన

భూసంస్కరణల చట్టం ఆమోదింపబడింది. ఈ చట్టప్రకారం మిగులు భూములు పంచారా? తెలంగాణా ప్రాంతంలో ఎన్ని భూములు వున్నాయి? మన బంగారు ముఖ్యమంత్రిగారు చెబుతాను అంటారు. ఆయన లక్ష ఎకరాలు పంచామన్నారు 91-92 సంవత్సరంలో, మళ్లీ ఈ 92-93 లో ఇంకా లక్ష ఎకరాలు పంచుతామంటున్నారు. ఎక్కడ పంచారు? ఎవరికి 7·2
పంచారు? ఏ వూరిలో పంచారు? సర్వే నెంబర్లు ఏవి? పట్టా నెంబర్లు ఏవీ కనిపించడం రా·
లేదు. తరువాత, గిరిజనులలో, ప్రజలలో వచ్చిన అసంతృప్తిని దృష్టిలో పెట్టుకొని, శ్రీమతి ఇందిరా గాంధీగారు 1970లో ఒక చట్టాన్ని తీసుకొని వచ్చారు. దాన్నే మనము రెగులేషన్ నెం. 1 ఆఫ్ 1970 అని అంటాము. ఆంధ్రదేశములో వున్న షెడ్యూల్డు ప్రాంతములో వున్న గిరిజనులకు అందరికి ఆ రెగ్యులేషన్ ప్రకారం భూములిచ్చారా? అరణ్యములో వుండే. ఆ గిరిజనుల నుండి భూస్వాములు మొత్తం మైదానం ప్రాంతము నుండి వచ్చి, దోపిడీ చేసినటువంటి భూములను తిరిగి వాళ్లకు ఇవ్వాలి కదా రెగులేషన్ నెం. 1 ఆఫ్ 1970. గిరిజనులలో అసంతృప్తి వచ్చిందంటే ఎవరు దీనికి కారణం? అందువల్ల ఈ రోజు ఆలోచన చేయవలసింది – పాలక వర్గాల వారు ఈ రకంగా తమ దివాలాకోరు తన్నాన్ని అడుగడుగునా చాటుకొంటూ, ఈ రోజు తప్పుడు తడికెలతో కూడుకున్న ఒక నివేదికను మనకిచ్చారు. వాస్తవంగా ఈ నివేదిక 'మిస్చివస్‌లీ మిస్‌లీడింగ్' నివేదికని చెప్పవచ్చు. ఏ మహానుభావులు, ఏ ఆర్థిక శాస్త్రవేత్తలు తయారు చేశారో కానీ, ఆర్థిక శాస్త్రవేత్తలు తయారు చేసిన తరువాత, మంత్రులు కానీ ముఖ్యమంత్రి గానీ రాజకీయంగా దీన్ని పరిశీలన చేశారా? పరిశీలన చేసి వుంటే, ఈ రోజు అన్ని పక్షాల నుండి ఈ తప్పుడుతడికెల నివేదికను గురించి మాట్లాడుతూ వుంటే దీనిని గురించి మంత్రుల వైపు నుండి సరియైన సమాధానము చెప్పే నైతిక ధైర్యము, రాజకీయ ధైర్యము ఈ మంత్రి వర్గానికి లేదు. ఎవరు ఎవరిని మోసము చేస్తున్నారు? ఈ రోజు మన శాసనసభనే మోసము చేస్తున్నారా? లేక రాష్ట్రములో వుండే జనాన్ని మోసము చేస్తున్నారా? అందువల్ల దీన్ని 'మిస్చివస్‌లీ మిస్‌లీడింగ్' నివేదికయని నేను వర్ణిస్తున్నాను. లోపలకు వెళ్లితే గ్రంథము చాలా వుంది. ఒక గ్రంథము కాదు. ఈ స్టేట్స్ రీఆర్గనైజేషనప్పుడు, 1956లో జెంటిల్‌మెన్ అగ్రిమెంటు అనే బ్రహ్మాండంగా ముద్దు పేరు పెట్టాము. అది అమలు జరిగిందా? అమలు జరిగిందని ఎవరు చెప్పగలరు? అమలు జరగలేదు. తెలంగాణా రీజినల్ కమిటీ 1959లో ఏర్పడింది. 1970 మార్చి 7వ తేదీన అమెండ్ చేశారు. అసలు యిది అమలు జరిగిందా? అమెండ్ చేసిన రీజినల్ కమిటీ అది సక్రమంగా ఫంక్షన్ అవుతున్నదా? దానికి కావలసిన, అనుకొన్న రిపోర్టు పంపిస్తున్నారా? వాటి నివేదికలు అమలు కాలేదు. 1973 సెప్టెంబరు 21వ తేదీన సిక్స్ పాయింట్ ఫార్ములా ఒకటి వచ్చింది. 1969లో ప్రత్యేక తెలంగాణా ఉద్యమం వచ్చినా, తరువాత ఉద్యమ నాయకులు కానీ, ప్రజలు కానీ, మోసము చేయడానికి సిక్స్‌పాయింట్స్ పెట్టారు? ప్రజలను బుజ్జగించడానికి, స్లో పాయిజన్ ఇవ్వడానికి. ఇది కూడా అమలు అయినట్లు దాఖలాలు ఎక్కడా లేవు. తెలంగాణా ప్రజలలో కానీ, నాయకులలో కానీ, ఏ ఏ అనుమానాలు, సందేహాలు వచ్చాయో, ఏ కారణాల వల్ల రీజినల్ కమిటీ ఏర్పడిందో, ఆ సందేహాలు, కారణాలు రీజినల్ కమిటీద్వారా పరిపూర్తి కాలేదు. అందువల్ల......

శ్రీ ఏ. మాధవరెడ్డి:– అధ్యక్షా, సభలో ముఖ్యమంత్రిగారు లేరు. ఎవరయినా నోట్ చేసుకుంటున్నట్లు లేదు. ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత, మాట్లాడితే బాగుంటుంది. వారు లేనప్పుడు, ఎవరూ నోట్స్ చేసుకోనప్పుడు, మాట్లాడి లాభమేమి అధ్యక్షా? లేకపోతే అడ్జర్న్ చేయండి.

ఛైర్మన్:- బాపిరాజుగారు, రోశయ్యగారు, రామచంద్రారెడ్డిగారు తదితర మంత్రులున్నారు· వారు నోట్ చేసుకొంటున్నారుకదా?

(ఇంటరప్షన్స్)

శ్రీ పి· రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, ఇంతసేపూ ఎంత చక్కటి నోట్ బుక్కులో వ్రాసుకున్నానో చూడండి· ఇప్పుడే ఒక అర నిముషం అక్కడకు వెళ్ళి వచ్చాను· అందరు మంత్రులు నోట్ చేసుకొంటున్నారు· మా మైండులో కంప్యూటర్లైజ్ అయిపోతుంది· ఆ తరువాత ముఖ్యమంత్రిగారికి చెబుతాము·

శ్రీ ఎం· రఘుమారెడ్డి:- తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన ముఖ్యమైన సమస్యల గురించి మాట్లాడుతున్నప్పుడు, ముఖ్యమంత్రిగారు లేరు· మంత్రులు నోట్ చేసుకోవడం లేదు· ముఖ్యమైన చర్చ జరుగుతూ వుంటే ముఖ్యమంత్రిగారికి ఈ ప్రాంతము మీద, ఈ ప్రాంత సమస్యల మీద ఎంత మలకనగా వుంటే ఎట్లా అధ్యక్షా? సభ్యులు ·····

శ్రీ పి· రామచంద్రారెడ్డి:- ముఖ్యమంత్రిగారు ఉదయం తన రూములో నుండే వింటూ నోట్ చేసుకొన్నారు· He cannot sit due to some medical problem. This is not disrespect to the House.

శ్రీ ఎం· రఘుమారెడ్డి:- రిప్లయి ఈ రోజు వుంటుందా?

చైర్మన్:- రిప్లయి ఈ రోజుండదు·

(ఇంటరప్షన్స్)

శ్రీ వి· జగపతిరావు:- సభను అడ్జర్న్ చేసి, మరల చర్చను కొనసాగించండి·

శ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి (యాకుత్‌పురా):- ముఖ్యమంత్రిగారు రిప్లయి ఇస్తే మంచిది· ఆయన వుంటే ఇస్తారు· మా రామచంద్రారెడ్డి సాబ్ ·····

శ్రీ పి· రామచంద్రారెడ్డి:- పది మంది మెంబర్సు ఇంకా మాట్లాడే వారున్నారు· వారయిన తరువాత, నేను ముఖ్యమంత్రిగారికి చెబుతాను, వారు వచ్చి రిప్లయి ఇస్తారు··

(ఇంటరప్షన్స్)

Sri P. Ashoka Gajapathi Raju:- Let the discussion on Telangana go on today. Let the discussion on Demands and on the other regions come up tomorrow. We will sit late in the night.

Sri V. Jagapathi Rao:- It is not inter-related. It is an independent subject.

Sri P. Ashoka Gajapathi Raju:- Everything is inter-related.

శ్రీ కె. జానారెడ్డి:- దీనికి సమయం సరియైనదిగా లేదనేది చాలా బాధాకరమైన విషయం. అశోక గజపతిరాజుగారు చాలా చిన్న చిన్న విషయాల మీద సభలో .....

(ఇంటరప్షన్స్)

Sri P. Ashoka Gajapathi Raju:- I am not against the time allotted for the discussion on Telangana region. I am not against development of Telangana region. I am very happy if they have been able to develop properly. I pray the Chair let the discussion on other regions also come up. Let them also come up.

శ్రీ కె. జానారెడ్డి:- ఉదయం రెండు గంటలసేపు వాయిదా వేయకుంటే సరిగ్గా జరిగేది అధ్యక్షా. 7·30 రా

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- అసలే ప్రభుత్వాలు ఈనాటికైనా రాష్ట్రంలో బాగా వెనుకబడిన ప్రాంతాలకు ఎంత శ్రద్ధ యిస్తున్నాయో అర్థం అవుతుంది. ఈ శాసనసభలోనే యిది పరిష్కారం అవుతుందని గుడ్డిగా విశ్వాసంతో నేను లేను. బైటి ప్రజలు గమనిస్తున్నారు. ప్రజలే తీర్పు చెబుతారు. ఉద్యోగాలలోను, ఉపాధ్యాయుల విషయంలోను అన్నిటిలోనూ వైలేషన్సు జరిగాయి. పెద్దమనుషుల ఒప్పందం మొదలుకొని రేడినల్ కమిటీ నుంచి, తర్వాత యిచ్చిన సుప్రీం కోర్టు తీర్పు నుంచి 6 సూత్రాల పథకంలోగానీ, 8 సూత్రాల కార్యక్రమంలో గాని తీసుకున్న నిర్ణయాలు ఈనాటికీ కూడ అమలు జరగలేదు. దుర్బుద్ధితో తప్పుదోవ పట్టించారు. అందుకనే తప్పుల తడక ఒక పేపరు వచ్చింది. ప్రభుత్వం బాధ్యత గలది అయితే వైట్ పేపరు పెట్టి గతంలో ముఖ్యమంత్రులు తప్పుదారి పట్టించారంటే మేము తప్పనిసరిగా అమలు చేస్తామనీ, రెట్రోస్పెక్టివ్ ఎఫెక్టుతో తెలంగాణాకు న్యాయం జరుపుతామనీ హామీ యిస్తున్నామనీ చెప్పాలి. మనకు రావలసిన వాటిలో అలసత్వం ఉందంటే ఈ ముల్కీ రూల్సు ఈ రోజు ఎక్కడ అమలు జరుగుతున్నాయి? అంతేకాదు, 1956 నుంచి యిప్పటివరకూ బడ్జెట్ చూస్తే తెలంగాణా ఫండ్సు ఉద్దేశపూర్వకంగానే డైవర్టు చేయడం జరిగిందని తెలుస్తోంది. నాకు టైము యిస్తే అన్ని వివరాలూ ఉన్నాయి. చిన్న తరహా నీటి పారుదల సాగు నుంచి ఈ మొత్తం తుఫాను నిధులు, డామేజి కింద జరిగిన నిధులు, కరీంనగర్ జిల్లా సరిసిల్లా ప్రాంతంలో 1987 మొదలుకొని చెరువు, గుట్టలు అన్ని పోసి నానా తంటాలు పడి అక్కడి కాంట్రాక్టర్లు చిన్న చిన్న పనులు చేసుకుంటూ వుంటే అక్కడ మాత్రం ఎఫ్.డి.ఆర్. క్రింద డామేజి రిపేర్సుకు నిధులు లేవు కాని నెల్లూరులో తట్టమట్టి తీయరు గాని అక్కడ మాత్రం కోటానుకోట్ల రూపాయలు డైవర్టు చేస్తున్నారు ఈ తెలంగాణా ఫండ్సు. అవునా కాదా? మంత్రివర్గం వారికి తెలుసు. ఈ తెలంగాణా మంత్రులు బైటకు చెప్పలేక ఈనాడు లోలోపలే కుమిలిపోతున్నారని నేను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఇక

జలవనరుల విషయంలో ఎంత అన్యాయం జరిగింది? శ్రీరాంసాగర్ అవుట్‌లే లో 300 కోట్ల రూపాయలు వుంటే ఖర్చు 200 కోట్ల 74 లక్షలు. తెలుగుగంగ ప్రాజెక్టుకు 115 కోట్ల అవుట్‌లే అయితే ఖర్చు పెట్టింది 275.71 కోట్లు అంటే అధ్యక్షా, పైన శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు మాత్రం ఖర్చు 100 కోట్లు తగ్గించారు. తెలుగుగంగలో 161 కోట్లు అదనంగా ఖర్చు పెట్టారంటే తెలంగాణా ప్రజలు మండిపోతున్నారు ప్రభుత్వం మీద. దీనిని బట్టి అర్థం కావడం లేదా అధ్యక్షా? తర్వాత, గోదావరి బ్యారేజీ ఆంధ్రలో 15.24 కోట్ల అవుట్‌లే అయితే దానికి 64.19 కోట్లు ఖర్చు చూపించారు. అంటే దాదాపు 4 రెట్లు పెంచారు. తర్వాత, శ్రీరాంసాగరు ప్రాజెక్టుకు 1990-91లో దాదాపు 24 కోట్లు తగ్గించారు. అదే తెలుగుగంగ ప్రాజెక్టుకు 58 కోట్ల 40 లక్షల బడ్జెటు ఎస్టిమేట్ అయితే 62 కోట్ల 63 లక్షల ఖర్చు పెట్టారు. అధ్యక్షా, సోమశిల ప్రాజెక్టుకు 8 కోట్ల 13 లక్షల ఎస్టిమేట్ అయితే 13 కోట్ల 10 లక్షలు ఖర్చు పెట్టారు. నేను అడుగుతున్నాను సమైక్యతా ఆలోచన అనేది మంత్రివర్గంలో ఉందా? మీకు సెపరేట్ ఆలోచన ఉందా? మీకు ఆ ఆలోచనే వచ్చి వుంటే దాని బీజాలు ఎక్కడివి? ఇంకా విద్యారంగంలోగాని,పరిశ్రమలరంగంలోగాని తెలంగాణా ప్రజలకు అన్యాయం జరిగిందని ప్రజలు అనుకుంటున్నారు. విద్యుత్ విషయంలో విశాఖపట్నం, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, నెల్లూరు, కడపలలో పవర్‌స్టేషన్లు ఏర్పడ్డాయి. అభివృద్ధి అయ్యాయి. కాని క్రొత్తగా వస్తున్న వాటిలో తెలంగాణాకు ఏమీ లేవు. మళ్లీ విజయవాడ, విశాఖపట్నం, ముద్దనూరు, విజ్జేశ్వరం ఇవే. ఇది ఎక్కడి అన్యాయం? ఈ ప్రభుత్వాలు ఏ రకంగా నచ్చజెబుతాయి? వైట్‌పేపర్ యివ్వడంలో విఫలం అవుతున్నాయి అధ్యక్షా. వాస్తవంగా ఈనాడు శాసనసభలో పార్టీ రహితంగా భేదాభిప్రాయాలు లేకుండా తెలంగాణా వెనుకబడినతనం గురించి మాట్లాడుతున్నారు. అంటే తెలంగాణా ప్రాంతంలో ఎవరైనా, ఏ శాసనసభ్యుడైనా, ఎంపీ అయినా వారికి ప్రొటెక్షన్ కావాలి. గ్రామాలకు వేళ్లే పరిస్థితి లేదు. అందరికీ గన్‌మేన్లు కావాలి. మంత్రులకైతే యిద్దరో ముగ్గురో బాడీ గార్డులు. ఎంత దౌర్భాగ్య పరిస్థితి? శాంతిభద్రతల పరిస్థితి ఏ రకంగా వచ్చిందో ఆలోచించండి అధ్యక్షా.

(సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ఈనాడు ఈ పరిస్థితి ఉంది. మొత్తం మిలిటరీని, మొత్తం పోలీసుల్ని దించవలసిన అవసరం వచ్చింది. తెలంగాణాలో ఎవరైనా స్వేచ్ఛగా బ్రతకగలుగుతున్నారా?

7.40 రా. విద్యుచ్ఛక్తి గురించి మీకు తెలుసు. 1990 మే నెలలో సి.ఎం. వ్యవసాయశాఖ మంత్రిగా వున్నప్పుడు కరీంనగర్ జిల్లా ప్రాంతీయ సమావేశానికి వచ్చారు. ఆ రోజు కరీంనగర్ జిల్లాలో వ్యవసాయ సభ జరిగింది. ఆ సభకు వారు వచ్చారు. అప్పుడు మేమందరం మాకు 220 కె.వి. లైను ఇమ్మని అడిగాము. మూడు నెలల్లో ఇస్తామని అన్నారు. అప్పుడు ఆయన చేతుల్లో పవర్ వుంది.

(బెల్)

ఆ రోజు ముఖ్యమంత్రిగారు మొత్తం ఎం.ఎల్.ఏ. లకు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం 2-3 నెలల్లో 220 కె.వి.లైను ఇస్తామని అన్నారు. కానీ ఇచ్చారా? ఎందుకు

ఇవ్వలేదు? ఈ రోజు శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ఎత్తిపోతల పథకాలవసరమని అడిగితే మంత్రిగారు ఏమన్నారంటే.

(ఇంటరప్షన్స్)

ఆ రోజు విద్యుచ్ఛక్తి గురించి అడిగినప్పుడు ఆ మాట అన్నారు. ఎత్తిపోతల పథకాల గురించి మాట్లాడితే, ఎత్తిపోతల పథకాలు రావని అన్నారు. ఈ రకంగా మంత్రులు ప్రాంతీయ తత్వాలు తొలగించడానికి బదులు, వాటిని రెచ్చగొడుతున్నారు. కేవలం ఈ రకంగా సమస్యలు పరిష్కారము కావు. ఈ వ్యవస్థ సమూలంగా మారకుండా, దుర్మార్గమైన దోపిడీ వ్యవస్థ మారకుండా, వుండడం వల్ల, ప్రజలే దాన్ని మార్చడానికి ఉద్యమిస్తారు, ఉద్యమిస్తున్నారు కూడా.

శ్రీ పి. నరశింహారెడ్డి (జహీరాబాద్):- అధ్యక్షా, నాకీ అవకాశమిచ్చినందుకు తమరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, జానారెడ్డిగారికి ధన్యవాదాలు తెలుపుతూ, కొన్ని ముఖ్య విషయాలు చెప్పదలచుకొన్నాను. ఈ రోజు చాలా మంది పెద్దలు తెలంగాణా ఇష్యూ మీద మాట్లాడారు. సర్ఫేసెస్ ఇరిగేషన్ గురించి ఇతర సమస్యల మీద చెప్పారు. కరువు గురించి ఇతర సమస్యల గురించి అన్నీ చెప్పారు. దానికి కొంత యాడ్ చేస్తూ మరి కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. Unspent balance in Telangana region for the last 35 years were nearly Rs. 3,800 crores and they were spent in Andhra Region. దానిలో ఎన్నో డెవలప్‌మెంట్ వర్క్సు ఇక్కడ కావలసినవి ఆగిపోయాయి డ్యూటు ఫయినాన్షియల్ డిస్టర్‌బెన్స్. ఆ రీజియన్‌కు సంబంధించిన అధికారులున్నారు కనుక, వారి పర్సనల్ ఇంటరెస్టు కాకుండా, అన్‌స్పెంట్ బ్యాలెన్సెస్ తొందరగా అక్కడ ఖర్చు పెట్టే మార్గం వారు చూపినందువల్ల, మాకు అన్యాయం జరిగింది. దానిలో ఈ బ్యాలెన్సెస్ ఈ తెలంగాణాలో మరల ఖర్చు పెట్టేటట్లు, ఇప్పుడు వచ్చే కమీషన్‌కు నేను కొన్ని సలహాలిస్తున్నాను. తెలంగాణా రీజియన్‌లో 3,800 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలసి వుంటే, అది ఖర్చు కాలేదు. తప్పకుండా, ఆ బ్యాలెన్స్ లెక్కలు చూపాలని కోరుతున్నాను. తెలంగాణా రీజినల్ కమిటీలో సపరేట్‌గా బ్యాలెన్స్ ఎకౌంట్స్ చూపే వారు. ఇంతవరకు నరసింహారెడ్డిగారు చెప్పినట్లుగా అప్పుడున్న ఫిగర్స్, ఇప్పుడున్న ఫిగర్స్ టాలీ చేసుకొనడానికి ఆ ఫిగర్స్ ఇప్పుడు లేవు. లైబ్రరీలో గాని, లేవు. దయచేసి ఆ ఫిగర్స్ ఇవ్వాలి. అప్పుడుఎంత అన్‌స్పెంట్ బ్యాలెన్సెస్ ఖర్చు అయ్యాయో తెలుతుంది. అప్పుడు తెలంగాణా రీజిన్‌లో ఖర్చు చేయడానికి వీలుంటుంది. ఉదాహరణకు – ఆర్.టి.సి. అనేది హైదరాబాదు స్టేట్‌లో నిజాం కాలం నాటి నుండి వుండేది. నేషనలైజుడు బస్సులుండేవి. చాలా డబ్బు తెలంగాణా నుంచి ఆర్.టి.సి.కి వచ్చేది. జరిగిందేమిటంటే, 6–7 సంవత్సరాలలో బ్రహ్మాండమైన కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, విజయవాడ బస్సు స్టేషన్ కట్టారు. కట్టకూడదని మా ఉద్దేశము కాదు. ఏసియాలోనే అది పెద్దదయిన మాడర్నైజుడు ఆటోమెటిక్ బస్సు స్టేషన్ అక్కడ నిర్మించారు. ఆ ప్రాంతం చూస్తూ వుంటే, ప్రతిచోట చిన్న బస్సు స్టేషన్, బస్సు షెల్టర్స్ వున్నాయి. కాని తరువాత, నేషనలైజుడు అయిన ప్లేసెస్‌లో ఇంత తొందరగా అభివృద్ధి జరిగిందనే అంటే, అప్పుడు కంటిన్యూవస్‌గా ఆర్.టి.సి. చైర్మన్ ఆరేటి కోటయ్యగారు, ప్రభుత్వ ఫండ్సునన్నిటిని అక్కడికి డైవర్టు చేశారు. అందువల్ల ఈక్వల్ అమౌంట్ ఇప్పుడు తెలంగాణా ఏరియాలో ఖర్చు చేయాలి. దానికి ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఎడ్యుకేషన్ విషయం వచ్చినప్పుడు, ఆంధ్రలో 5 యూనివర్సిటీలు వుంటే, కేవలం ఇక్కడ 2 మాత్రమే వున్నాయి. ఆ రెండు యూనివర్సిటీలు కూడా ఏ విధంగా పని చేస్తున్నాయో చెప్పక్కర లేదు. అందరికి తెలుసు. ఇటువంటి ఇంబ్యాలెన్సెస్ వున్నప్పుడు, ఈ మధ్యకాలంలో కొన్ని కాలేజీలను శాంక్షన్ చేశారు. అందులో ప్రత్యేకంగా రూరల్ తెలంగాణాలో ఏ ఒక్క మెడికల్ కాలేజీ కానీ, ఇతర కాలేజీలు కానీ రాలేదు. కనుక ఈ ఇంబ్యాలెన్సెస్‌ను సరిదిద్దాలని కోరుతున్నాను.

ఇర్రిగేషన్ గురించి చాలా మంది పెద్దలు చెప్పారు. కానీ మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో మా జిల్లా పొజిషన్ చూస్తే, ఇర్రిగేషన్‌లో గోదావరి బేసిన్‌లో మా జిల్లా వుంది. దీనిలో సిటీకి నీరు అక్కడ నుంచి ఇస్తున్నారు. అప్పటి అగ్రిమెంటు ప్రకారం, 4 టి.ఎం.సి. వాటరు మాత్రమే సిటీకి కేటాయించారు. వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, 5 రాష్ట్రాల ముఖ్యమంత్రులతో అగ్రిమెంటులు జరిగాయి. ఆ అవార్డు ప్రకారం, 4 టి.ఎం.సి. వాటరు మాత్రమే సిటీకి ఇవ్వవలసి వుంది. ఈ రోజు డిమాండ్సును బట్టి, సిటీలో పాపులేషన్ పెరుగుతూ వుంది కాబట్టి, ఇప్పుడు సింగూరు ప్రాజెక్టు రిపోర్టు ఏదయితే వుందో అందులో 10 టి.ఎం.సి. వాటర్ వారు కావలెనని వాడుతున్నారు. 4 టి.ఎం.సి. వాటర్ ఎవాపొరేట్ అవుతుంది. 2 టి.ఎం.సి. వాటర్ వేస్ట్ అవుతుంది. మాకు మెదక్ రైపేరియన్ రైట్స్ ఏవయితే వున్నాయో, సింగూరు ప్రాజెక్టు తరువాత, ఏదయితే భాగముందో, మెదక్ జిల్లా కానీ, నిజాంసాగర్ కానీ, ఈ తరువాత ప్రాంతాలు ఏవయితే వున్నాయో, అక్కడ 30 టి.ఎం.సి.వాటర్ గోదావరి బేసిన్ నుండి వాడుకొనే హక్కు ఆ అగ్రిమెంటు ప్రకారం వుంది. 1975లో ఐదు ముఖ్యమంత్రుల మధ్యన అగ్రిమెంటు ఏదయితే జరిగిందో దాని ప్రకారం వెంగళరావుగారి ప్రభుత్వం వున్నప్పుడు, వైట్ పేపరు ఒకదానిని ఇష్యూ చేశారు. దాని ప్రకారం, 30 టి.ఎం.సి. వాటరు మెదక్ ప్రాంతానికి రైపేరియన్ రైట్సుగా వారికి రావలసి వుంది. కానీ ఇక్కడ జరుగుచున్నది ఏమంటే, సింగూరు డ్యామ్ ఫిలప్ కాకపోతే, సింగూరు డ్యామ్ పూర్తి సర్‌ప్లస్ వాటర్ లేకపోతే నాట్లకు కూడా ఈ సంవత్సరం కానీ, ఇంతకు ముందు సంవత్సరం కానీ నీరు విడుదల కాలేదు. గత 4-5 సంవత్సరాల క్రిందట మా జిల్లా నుండి పంచాయతీ రాజ్ మంత్రిగా రామచంద్రరావుగారు వుండిరి. ఆ రైతులను తీసుకొని వచ్చి, ముఖ్య మంత్రిగారికి చెబితే, వారు ఒప్పుకోలేదు. ఒప్పుకొని వుంటే మొత్తం 30 వేల ఎకరాల ప్యాడీ బచాయిస్తూ వుండె. ముఖ్యమంత్రిగారు దాన్ని రిజెక్టు చేయడం జరిగింది. నీరు ఇవ్వలేదు. 30 వేల ఎకరాలలోని వరి ఎండి పోయింది. వారికి కూడా కారణాలుండవచ్చు. కానీ జరిగిందేమిటంటే, మొత్తం రైతులు అక్కడ నష్టపడ్డారు. చాలా పాత కాలం నుండి ఘనాపూర్ ఆనకట్ట మా జిల్లాలో వుంది. 1905లో దాన్ని నిర్మించారు. నిజాం ప్రభుత్వం ద్వారా దాని క్రింద 30 వేల ఎకరాలు సాగయ్యేది వుండె. కానీ, ఇప్పుడు నీరులేక సింగూరు ప్రాజెక్టు నుండి మొత్తం నీరు ఏదయితే వస్తుందో అది ఫిలప్ కాకముందు, సిటీకే నీరు సప్లయి చేస్తూ వుంటారు. 4 టి.ఎం.సి. వాటరు వారు తీసుకునే మొదట, 4 టి.ఎం.సి.లు లేక అంతకన్నా తక్కువ. మెదక్ కానీ, నిజాంసాగర్ కానీ, ఘనాపూర్ ఆనకట్ట సిమెంటు లైనింగ్ సరిగ్గాలేక అది కంప్లీటుగా ఫెయిల్ అయింది. రైతులు ఇబ్బందిలో వున్నారు. సిటీకి వాటర్ ఇచ్చుడు ఈ గోదావరి బేసిన్ అగ్రిమెంటు ప్రకారం 4 టి.ఎం.సి.ల కన్నా ఎక్కువ సిటీకి ఇచ్చే అవసరం లేదు. అందులో ఎక్కడా కూడా ఎటువంటి ప్రతిబంధకం లేదు.

ఇంకో విచిత్రం కేసు ఏమి జరిగిందని అంటే అప్పుడు కాంగ్రెసు ప్రభుత్వము 1983 కన్నా ముందే వాళ్ళు ఒక ఆర్డర్ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఇస్యూ చేశారు. అక్కడ సింగూరు ప్రాజెక్టు నుండి 2 టి.ఎం.సి. ఇరిగేషన్ కొరకు మెదక్ ప్రాంతములో ఇవ్వాలి. దాని క్రింద అర్డర్సు సుప్రీం కోర్టుకు పోయాయి. ఎగ్జిక్యూషన్ కొరకు స్టార్టు చేశారు. కానీ, ఆ తరువాత టి.డి.పి. ప్రభుత్వము వచ్చింది. టెలిగ్రాం ఆర్డర్సు ద్వారా ఎగ్జిక్యూషన్ ఆఫ్ వర్క్సు ఆగిపోయింది. ఆ తరువాత 2 టి.ఎం.సి. వాటరు ఎక్కడ కూడా ఏ అగ్రిమెంటులో కూడా మెన్షన్ చేయలేదు. ఏ రికార్డ్సులో కూడా లేదు. ఇప్పుడు మా రైట్స్ పోతున్నాయి. ముఖ్యంగా మెదక్‌లో వున్న ప్రజల కొరకు మేము త్యాగం చేస్తున్నాము. నీటిపై మాకు వచ్చే హక్కు ఏదయితే వుందో అది మెదక్ జిల్లా ప్రజలు ట్విన్ సిటీస్ కొరకు ఇస్తున్నారు. కానీ అందరికంటే ఎక్కువగా అన్యాయం మెదక్ జిల్లా ప్రజలకు జరిగింది. ఎన్ని సోర్సెస్ వున్నాకూడా మేము యూజ్ చేసుకోలేక పోతున్నాము. కనుక ప్రత్యేకమైన బడ్జెటు కేటాయించి, ప్రత్యేకంగా శ్రద్ధ వహించి, 7.5C
మరి కణుపూరు ఆయకట్టు డెవలప్ చేసే కొరకు, కెనాల్స్ డెవలప్ చేసే కొరకు, నల్లవాగు రా.
ప్రాజెక్టు డెవలప్ చేసే కొరకు, కెనాల్స్‌కు లైనింగ్ చేసే కొరకు, మరి అన్నింటికంటె ముఖ్యమైనది, ఎందుకంటె, మేము సర్ఫేస్ వాటర్ యుటిలైజ్ చేయలేదు అర్థమ్కా, దానికి బదులు అండర్ గ్రౌండ్ వాటర్ యుటిలైజ్ చేసే కొరకు, ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్, ఎ.పి.ఐ.డి. స్కీము ద్వారా అండర్ గ్రౌండు వాటర్ ఎక్స్‌ప్లాయిటేషను కొరకు ప్రత్యేకంగా బడ్జెటు కేటాయించి, బోర్‌వెల్సు ద్వారా అండర్ గ్రౌండు వాటర్ యుటిలైజ్ చేసే కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మీరు అప్పుడే బెల్ కొడుతున్నారు అర్థమ్కా – ఎంతో సమయం వృథా అవుతుంటుంది మీ ప్రతిపక్ష మిత్రులతోను, కాని ప్రజల సమస్యలు మాట్లాడుతూంటే మరి సమయం దొరకదు, అయినా సమయం మీరు ఇచ్చారు, ప్రత్యేకంగా మీకు ధన్యవాదాలు, జానారెడ్డిగారికి కృతజ్ఞతలు తెలుపుతూ, ముగిస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– మీలో మీరే తెలంగాణా ఇష్యూ మాట్లాడితే మీరు అడ్డు పడకుండా, నేను ఈవాళ ఎవరైనా అడ్డు పడితే, చెబుతున్నాను, ఇంతటితో క్లోజ్ చేసి, రిప్లై ఎప్పుడు వస్తే అప్పుడు చెబుతాను. మీరు మళ్ళా ఈ సబ్జెక్టు కాకుండా ఉంటే ఎట్లా? దినం అంతా తీసుకోవాలి, మనం నాలుగున్నర నుండి కూర్చుంటే, రాత్రి 8.00, 9.00 గంటలు వరకు కూర్చోకుంటే, శాసన సభ్యులము ఎలా? లెటజ్ సే, లెటజ్ కంప్లీట్ ఇట్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సర్, ఇప్పుడు, 12.00 గంటలకు కానీ, ఎప్పుడైనా కానీ, ముఖ్యమంత్రిగారితో సమాధానం చెప్పిస్తామంటే వెళ్ళిపోము సర్, కూర్చుంటాము.

మిస్టర్ స్పీకర్:– రామచంద్రారెడ్డిగారు ఏదో చెప్పారు కదా.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సర్, మాకు కావలసింది ఈనాడు ఉన్న ముఖ్యమంత్రిగారు. కాబోయే ముఖ్యమంత్రిగారో, కావాలనుకుంటున్న ముఖ్యమంత్రిగారో గాదు సర్, సరియైన సమాధానం కొరకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు....

(అంతరాయం)

సర్, మీరు అనవసరంగా మాట్లాడించి చాలా సమయం .. తరువాత, మేము ఇంకా ఎన్నో విషయాలు అడిగేది వుంది.

మిస్టర్ స్పీకర్:— యు వాంట్ ఇట్ షుడ్ కంటిన్యూ టుమారో?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— సర్, మాకు వాళ్లకు తగువు పెట్టకండి సర్, మాది, అందరిది ఒకటే సర్, తెలంగాణా సమస్య. సర్, క్లారిఫికేషన్ కోసం ప్రయత్నం అయినా సర్ .....

మిస్టర్ స్పీకర్:— క్లారిఫికేషన్సు రిప్లై అయినాక ఉంటుంది కనుక .....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— సర్, రిప్లై ఎక్కడ ఉంది సర్, మీరు ... సి.యం.గారితో రిప్లై ఇప్పిస్తామని చెప్పండి సర్.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:— అధ్యక్షా, విద్యాసాగరరావుగారు తక్కిన ఉపన్యాసకులు విత్‌డ్రా అవుతున్నారని చెప్పమనండి సర్, మాకు అభ్యంతరం లేదు. తక్కిన ఉపన్యాసకులు మాట్లాడరా చెప్పండి?

మిస్టర్ స్పీకర్:— అది ఏదో జరుగుతుంది. ముందు వాళ్లను మాట్లాడమనండి, వాళ్లది రైటే, ఓపిక పట్టండి. ఈవాళ రాత్రి 12.00 గంటలు అయినా నడుస్తుంది.

శ్రీ సి. నర్సింరెడ్డి:— అధ్యక్షా, మీరు టెస్ట్ చేస్తే, ఓపిక లేదని కాదు సర్. మేము ఎంతైనా ఓపిక సిద్ధంగా ఉన్నాము. దానికి ఏమీ బాధ లేదు, కాని మా ఎఫర్ట్సు, మేము, మా ప్రయత్నం ఏదైతే ఉందో, దానికి ప్రతిఫలం కూడా ఉండాలి గదా? ఏమీ లేకుండా కూడా ... సర్, రామచంద్రారెడ్డిగారు కాదు సర్, మాకు రిప్లై చేప్పేది, మా మాటలు వింటే సరిగా అర్థం చేసుకునేది వారు కాదు సర్. మేము చెప్పేది వాళ్ళు సొంతంగా విని రిప్లై చెప్పేదానికి. లేకపోతే రేపు క్లారిఫికేషన్సు ఎన్నో వస్తాయి సర్. అప్పుడు మీరు మళ్లీ అనుమతి చేయరు; మాకు. ఎందుకంటె, ఇప్పుడు మేము చెప్పే మాటలు వింటే, దానికి రిప్లై ఇవ్వడంలో, అధ్యక్షా, అదే కాక, మీరు ఇంకొకటి ఏమంటున్నారు అధ్యక్షా, మేము అంతా ఒకటే, మాకు భేదాభిప్రాయాలు లేవు. మేము కోరేది ఏమిటంటే, వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చెయ్యాలి. దీని కోసం సి.యం.గారు వినకుండా, ఏదో విధి, మొక్కు జరపాలి అని .....

మిస్టర్ స్పీకర్:— మీరు మాట్లాడేది రికార్డు అయిపోయింది, కూర్చోండి.

శ్రీ కె. గంగాధర్ (బాన్సువాడ):— అధ్యక్షా, ఈ రోజు శాసనసభలో తెలంగాణా ప్రాంతం అభివృద్ధి కొరకు ప్రత్యేకంగా చర్చ జరపాలని, మరి, ముఖ్యమంత్రిగారు ఈ చర్చకు అనుమతించడం, తెలంగాణా శాసన సభ్యులందరం కలిసి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి, మన ప్రధానమంత్రికి, తెలంగాణా సమస్యల పట్ల ఒక సమగ్రమైనటువంటి నివేదికను సమర్పించడం జరిగింది అధ్యక్షా. ఇది సమర్పించిన తరువాత మరి

చర్చకు అనుమతిస్తూ, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఒక నివేదికను శాసనసభ్యులందరికి ఇవ్వడం జరిగింది అధ్యక్షా.

దీంట్లో మరి ఏ విధంగా అయితే ఇరిగేషన్‌లోగాని, పవర్‌లోగాని, ఎడ్యుకేషన్‌లోగాని, ఏ ఫిగర్స్ అయితే ఇక్కడ చూపించడం జరిగిందో అసలు మాట్లాడే ముందు ఈ రిపోర్టు గురించే మేము ఆక్షేపణ తెలియచేస్తున్నాము అధ్యక్షా. ఇటువంటి తప్పుడు రిపోర్టును శాసనసభ్యుల ముందుపెట్టి, మరి రేపు, మరి ఇక్కడ ఉన్నటువంటి సమాజం, ఆంధ్రరాష్ట్రంలో ఉన్నటువంటి, రాయలసీమ ప్రాంతం, ఆంధ్రప్రాంతం – మరి వీళ్ళు అందరికి కూడా ఒక అభూతకల్పన కల్పించడానికి, తెలంగాణా ప్రజలను, తెలంగాణా శాసనసభ్యులను తప్పుదోవ పట్టించడంకొరకు ఈ ప్రయత్నాన్ని తీవ్రంగా నిరశిస్తున్నాము అధ్యక్షా. అంతేకాకుండా, తెలంగాణా ప్రాంతం అభివృద్ధికొరకు గతంలో మీకు తెలుసు, నేను సెపరేట్ తెలంగాణా ఉద్యమం జరిగినప్పుడు, నేను అరెస్టు చేయబడి, ఆరోజు ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులలో నేను కూడా పోయినాను. ఆ రోజున ఈ రాష్ట్రంలో తెలంగాణాకు అన్యాయం జరిగిందనే ఉద్దేశ్యంతో ఏదైతే ఉద్యమం జరిగిందో, మరి దాని తరువాత పర్యవసానాలు మరి ఈ శాసనసభ్యులు తెలంగాణా ఫోరం మేము ఏర్పాటుచేసి, తెలంగాణాకు ఏ నిధులనైతే సవ్యంగా ఖర్చుపెట్టలేదో, మరి ఏ ప్రాంతం అయితే నిరక్ష్యానికి గురి చేయబడిందో, ఆ ప్రాంతానికి మరి నిధులు ఖర్చు చేయడంకొరకు ఈ ప్రభుత్వాన్ని, మాకు నివేదిక అందించే ముందు ఏ వైద్యశాలగాని, విద్యాశాలగాని, వైద్య కళాశాలకాని, వెటర్నరీ ఆసుపత్రిగాని, మరి పవర్ విషయంలో కూడా అనేకమైనటువంటి తప్పుడు వివరాలు మాకు అందించడం జరిగింది అధ్యక్షా. ఈరోజు పవర్ విషయానికి వచ్చినప్పుడు, తెలంగాణాలో లోవోల్టేజ్ సమస్యతో అనేక జిల్లాలలో రైతాంగం తీవ్రమైనటు వంటి లో వోల్టేజ్ సమస్యను ఎదుర్కొని, ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లోగాని, ఇతర రాష్ట్ర ప్రాంతాలలో ఈ వ్యత్యాసాలను సవివరంగా చూపెట్టి, ఈ రోజు సమాజం, రాష్ట్రం ఏర్పడిన తరువాత వివిధ ప్రాంతాలవారీగా, ఈ రాష్ట్రప్రభుత్వం ఖర్చుచేసిన నిధులను మరి వైట్ పేపర్ ద్వారా పబ్లిష్‌చేసి, తెలంగాణా ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఆపవలసిందిగా తెలంగాణా ప్రజలకు న్యాయం జరుపవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, ఇదేకాకుండా, మరి మా జిల్లాలో 1932లో నిర్మించిన నిజాంసాగర్ ప్రాజెక్టు – దానికి పూడిక తీయకపోవడంవలన, కాలువల మరమ్మతు చేయకపోవడంవలన, మరి ఈరోజు, నిజాంసాగర్ ప్రాజెక్టుయొక్క కెపాసిటీ 14.5 టి.యం.సి.లకు ఉంది. మరి దీనిపైన, మరి ఈరోజు, సింగూరులో ప్రాజెక్టు నిర్మించేటప్పుడు మరి రైతాంగానికి ఇది నిజాంసాగర్ రిజర్వాయర్‌కు రేపు రాబోయే రోజుల్లో మరి ఈ ప్రాజెక్టు పూడిపోయింది కాబట్టి, దనికి రైతులకు నీరు అందించే విధంగా ఇస్తామని చెప్పి, ఈరోజు, సింగూరు నుండి ఈ రాష్ట్ర రాజధానికి త్రాగునీటికొరకు మంచి నీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యమిస్తూ, మరి నిజామాబాదు జిల్లా రైతాంగాన్ని ఈరోజు అనేకమైన తీవ్రమైనటువంటి కరువు కాటకాలతో ఉన్నటువంటి పరిస్థితి ఉంది అధ్యక్షా. ఈరోజు సింగూరు ప్రాజెక్టే కాకుండా, కర్నాటకలో కూడా మరి ఎన్నో ప్రాజెక్టులు, మంజీరా నదిమీద నిర్మించడం జరిగింది. అధ్యక్షా, మరి దీని గురించి ప్రభుత్వం ఏ విధమైనటు వంటి చర్య తీసుకోకుండా, ఇక్కడ నిజామాబాదు జిల్లా రైతాంగాన్ని, మెదక్ జిల్లా రైతాంగాన్ని, హైదరాబాదు పట్టణవాసులను కూడా, మరి కరెంట్ ప్రాజెక్టుకూడా, కేంద్ర ప్రభుత్వం అనుమతించింది అని చెప్పి, బడ్జెటులో వచ్చింది అధ్యక్షా. మరి ఈ ప్రభుత్వం

ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదు. ఇదేకాదు, తెలంగాణా ప్రాంతం అభివృద్ధికొరకు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు తెలంగాణా జిల్లాలలో రిమోట్ ఇంటీరియర్ ఏరియా డెవలప్‌మెంటు పథకం క్రింద అనేక నిధులు మంజూరు చేశారు. దాంట్లో నిజామాబాదు జిల్లాకు 13 కోట్ల రూ.లు మంజూరు చేశారు. దీంట్లో కేవలం ఇప్పటివరకు 6 కోట్ల రూ. మాత్రమే రిలీజ్‌చేసి, ఇంకా మిగతా రూపాయలు ఈ బడ్జెట్‌లో కూడా కేటాయించలేదు; అని ఈ ప్రభుత్వాన్ని మీద్వారా అడుగుతున్నాను. మరి తెలంగాణా ప్రాంతం నిర్లక్ష్యం చెయ్యకుండా, ఆ మిగిలిన నిధులు కూడా 7 కోట్ల రూపాయలు రిలీజ్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఇదే కాకుండా, ఆంధ్రరాష్ట్ర పట్టణ కేంద్రం అయినటువంటి హైదరాబాదులో మంచినీటి సమస్య గురించి తరతరాలుగా మరి హైదరాబాదు ప్రజానీకం ఈ నీటి సమస్యను ఎదుర్కొంటున్న విషయం, మరి ఈ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిచ్చి నాగార్జునసాగర్ నుండి కృష్ణానీటిని ప్రత్యేకంగా తెలంగాణా, ఆంధ్ర రాష్ట్ర కేంద్రం అయినటువంటి పట్టణానికి మంచినీటి సరఫరా చేయాలని మీద్వారా కోరుతున్నాను. మరి ఇప్పుడు ఉన్నటువంటి ముఖ్యమంత్రిగారు తెలంగాణా జిల్లాలలో, మీ జిల్లాకు 5-6 సార్లు వస్తామని చెప్పి, ఒకసారి కూడా రాలేదు అధ్యక్షా, మరి ఈ తెలంగాణా జిల్లాలో వారు -ఎన్ని జిల్లాలు ఇప్పటివరకు పర్యటించారో? మరి ఏవిధమైన అభిప్రాయం తెలంగాణామీద ఆయనకు ఉందో? ఇది, వారియొక్క పర్యటనవల్లగాని, మాకు ఇచ్చినడేట్స్ కూడా పోస్ట్‌ఫోన్ చేసుకోవడం, ఈ ప్రాంత అభివృద్ధి నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను అధ్యక్షా. అంతేకాకుండా, ఈరోజు, ఏ రిపోర్టు అయితే ఇవ్వడం జరిగిందో, దీనిని ప్రభుత్వం సరిచేసుకుని, మరి అపోహాలకు తావులేకుండా సమగ్ర అభివృద్ధికి ఈ తెలంగాణాలో ఖర్చుపెట్టినటువంటి నిధులు ఆంధ్రలో
..00 ఖర్చు పెట్టినటువంటి నిధులు తెలియ చెప్పాలని మీద్వారా కోరుతున్నాను అధ్యక్షా. సమగ్ర
ా. అభివృద్ధికి స్పష్టమయినటువంటి ఈ తెలంగాణాలో ఖర్చుపెట్టిన నిధులు ఆంధ్రవాళ్లకు ఖర్చు పెట్టిన నిధులు తెలియచెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ప్రెస్‌లేదు సార్—.

(అంతరాయం)

Mr. Speaker:- Now you are doing a wrong thing. There cannot be a discussion. మీరు ఇవాళ చేస్తే వారు మాట్లాడితే మాట్లాడతారు. నేనయితే సబ్జెక్టు తీసుకొన్నాను. ఐ వాంట్ టు కంప్లీట్ ఇట్

(అంతరాయం)

దేర్ కెనాట్ బీ డిస్‌కషన్ అంటే రిప్లయ్ దేర్. ఎవరు ఎందుకు ఉండాలి. మీరు ప్రెస్‌కొరకు కాదు, తెలంగాణాకు దానికొరకు, తెలంగాణాకు అన్యాయం జరిగిన దానికి మాట్లాడడానికి ఉన్నారు. మళ్లీ జరిగింది చూడాలి. మళ్లీ నేను మీకు ఏ సబ్జెక్టు అయినా డిస్‌కషన్‌లేదు. నేను ఒక్కటే చెబుతున్నాను, రేపు డిస్‌కషన్ లేదని చెప్పండి, రిప్లయికి రేపు చెబుతాను. ప్రెస్ ఎందుకు అంటున్నాను. ప్రెస్ ఉన్నంతసేపూ ఉంది. వ్రాసే వారు వ్రాసుకున్నారు, వాళ్లు నోట్ చేసుకొని సమాధానాలు చెబుతారు. టుమారో దేర్ ఈజ్ ఏ డిస్‌కషన్. డే ఆఫ్టర్ టుమారో దేర్ ఈజ్ ఏ డిస్‌కషన్, మీరు దాని గురించి రేపూ, ఎల్లుండి కంటిన్యూ

అంటే ఐ హోప్ నో అబ్జక్షన్. మీరు కోట్నాటనే కంటిన్యూ చేయండి. ఆల్ పార్టీస్ ఆర్ అగ్రీయింగ్, నేను మళ్ళీ, మీ మీద పెడుతున్నాను. ఫ్లోర్ లీడర్స్ మీరు అగ్రీ అవుతున్నారు. వీళ్ళ నలుగురికొరకు. డిస్కైడ్ యువర్‌సెల్ఫ్. నతింగ్ విల్ హాపెన్. మీరు వద్దంటే నేనేమీ చేస్తాను. అంత ఇంటరెస్ట్ ఉంది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– సార్ ఒకరి తరువాత ఒకరు మాట్లాడితే చెబుతామండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– వీ ఆర్ గోయింగ్ టు టేక్ ఏ డెసిషన్. ఒకరు మాట్లాడితే బాగుంటుంది. ఇంతమంది మాట్లాడితే ఎలా?

శ్రీ కె. జానారెడ్డి:– అధ్యక్షా, రేపటికి ఇది కొనసాగించి, ఇంకా ముగ్గురు, నలుగురిని ముఖ్యమంత్రిగారి సమక్షంలో చర్చించి ఈ విషయాలన్నింటికీ తగినటువంటి సమాధానలు ఇస్తే సమంజసంగా ఉంటుంది. దానిమీద మీకు ఏమీ ఇబ్బంది లేకుండా ఒక నలుగురు స్పీకర్స్‌ని మాత్రమే మిగిల్చి ఇప్పుడున్న స్పీకర్స్‌ని పూర్తిగా చేయండి....

మిస్టర్ స్పీకర్:– జానారెడ్డిగారు మీరు చెప్పినది అర్థం అయ్యింది. కానీ రేపు మళ్ళీ ఫ్లోర్ లీడర్స్ మళ్ళీ ఎందుకు డిస్కషన్ రాకుండా వాళ్ళందరూ ఒప్పుకుంటే మీది ఏమి పోతుంది. మీరు కూర్చోండి.

శ్రీ కె. జానారెడ్డి:– సభ్యులకు మనవి ఏమంటే, ఉన్నటువంటి ముగ్గురు, నలుగురిది పూర్తిచేసేవరకూ అరగంట పడుతుంది.

మిస్టర్ స్పీకర్:– రేపు, ఎల్లుండి వరకూ ఇస్తాను. తెలంగాణావరకూ ఆ ఫ్లోర్ లీడర్స్ ఇవ్వమనండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఒకటి ఐ అష్యూర్ యూ. ప్రతి సభ్యుడు మాట్లాడినది అంతా రికార్డుచేసి వారికి సరిఅయిన సమాధానాలు ప్రతి గంటకోసారి ప్రిపేర్ అవుతున్నాయి. ముఖ్యమంత్రిగారు చెప్పేటప్పుడు ప్రతి శాసనసభ్యుని పాయింట్‌లమీద వారు తప్పకుండా సమాధానం చెబుతారు. ఇప్పుడు చర్చలు పూర్తిచేసి వారి రిప్లయికొరకే ఉండడం భావ్యం కాదు, మనం కొత్త ట్రెడిషన్స్ క్రియేట్ చేయడం బదులు రెండు గంటలకు బదులు, రెండు రోజులు చర్చించడం దానికి ఏమి తప్పులేదు. అన్ని విషయాలు తెలిసినాయి. దానికి సమంజసమయిన సమాధానాలు ఇచ్చేది ప్రభుత్వం బాధ్యత. అవకతవకలు ఉంటే రెక్టిఫై చేస్తాము. చేసినవి ఏమాన్న ఉంటే చెప్పుకుంటాము, ఏమైనా ఫిగర్స్ డిస్‌ప్యూట్ ఉంటే టాలీ చేసుకుంటాము కానీ చర్చ ఈ రోజు జరగడం భావ్యం. రేపు వారి రిప్లయి ఉంటుందని చెబుతున్నాను. I am assuring you on the entire information all replies will be given.

మిస్టర్ స్పీకర్:– మీరు రేపు డిస్కషన్ కావాలని అంటున్నారు కనుక I am now asking the floor leaders. Let them say. I am ready.

శ్రీ యం. రఘుమారెడ్డి:- ఇప్పుడు నేనేమి అంటున్నాను అంటే, జానారెడ్డిగారు చెప్పినట్లు ముగ్గురినో, నలుగురినో రేపు అయిదు, అయిదు నిమిషాలు మాట్లాడమంటే, వైండింగ్-అప్ పది నిమిషాలు, ఇస్తే.....

మిస్టర్ స్పీకర్:- దీనికి వైండింగ్-అప్ ఏమిటి? డిస్కషన్ ఏమిటి? దాని ప్రకారం రేపు అర గంటలో డిస్కషన్ కంప్లీట్‌చేసి ముఖ్యమంత్రిగారికి చెబుతాము. ఇప్పుడు అరగంట కోసం ఎందుకని?

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, మేము అనుకొన్నాము, మేము చెప్పే మాటలు ప్రభుత్వం విని, ముఖ్యమంత్రిగారు విన్న మాకు జరిగిన అన్యాయాలను, తెలుసుకొని అవి న్యాయం చేస్తారనుకొన్నాము. కానీ రామచంద్రారెడ్డిగారు లేచి చెబుతున్నారు, మాకు ఏమనిపిస్తున్నదంటే, ఇది అప్పగించిన పెద్దరికము చేస్తున్నారని మాకు అనిపిస్తుంది. ముఖ్యమంత్రిగారు మాకు చెప్పలేదు. మేము కనీసం రామచంద్రారెడ్డిగారిని కూర్చో పెట్టామనండి, మా తరఫున వారు నోట్ చేసుకుంటారండి. అని ముఖ్యమంత్రిగారు వెళ్లేటప్పుడు ఎప్పుడూ మాకు చెప్పలేదు. వీరు ముఖ్యమంత్రిగారు ఏమనుకుంటారోఅని ఒకరిని ఒకరు పోటీపడి మేము నోట్ చేసుకుంటామన్ని చెబుతున్నారు. కాన్నీ వాస్తవంగా ముఖ్యమంత్రివీరికి చెప్పినట్లుగా మాకు సమాచారం ఏమీలేదు. అయినా కూడా చాలా కాలాతీతము జరిగిపోయింది. ఎవరూ వినే మూడ్‌లో లేరు. ప్రెస్‌లేదు, సభ్యులు లేరు. ఈ తెలంగాణాకు న్యాయం చేస్తే ఉద్దేశ్యం ఎవరికి ఉన్నట్లు కనబడడంలేదు, ఏదో మాట్లాడేది మాట్లాడుతూ ఉండండి, మేమేదో చెప్పేది చెప్పమంటారు. అది జరగకూడదు. న్యాయం చేయాలంటే దీనిని రేపు కొనసాగించాలి. రేపు జవాబు చెప్పించాలి. మాట్లాడేవారిని మాట్లాడించాలి.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్):- అధ్యక్షా, అసలు స్పీకర్స్ ఇంకా ఎంత మంది ఉన్నారు? అనే నిర్ధారణకు వచ్చారా? లిస్టు చాలా లెంతీగా, చాలా పొడుగ్గా ఉంది కదా.

మిస్టర్ స్పీకర్:- యు వాంట్ టుమారో——

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:- కాదండీ, నేను అనేది కాస్త మీరు నిర్ధారణకు వస్తే సులభతరం అవుతుంది, తొందరగా అయిపోతుంది. మీరు అన్నట్లుగా మీ రిక్వెస్ట్‌కి కాదనము. కాబట్టి స్పీకర్స్ ఎంతమంది ఉన్నారు?

మిస్టర్ స్పీకర్:- ఎనమండుగురు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:- హనుమంతుని తోకలాగా దీనికి ముగింపు లేకపోతే ఎలా?

మిస్టర్ స్పీకర్:- మీరు అనుకొంటున్నారు, 8 మంది రేపు మాట్లాడితే, నలుగురు, ఐదుగురు ఇప్పుడు మాట్లాడితే సరే అంటున్నారు.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):- ఇప్పుడు వారు కోరినట్లు రేపు ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు ఒక నలుగురు వచ్చేటట్లు.

శ్రీ కె. సాయిరెడ్డి:- పొద్దున ఒక గంట తెలంగాణా సారా కాదు, నెల్లూరు సారా గురించి ఒక గంట సమయం వృధా అయ్యింది. ఒకరిద్దరిని ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడు మాట్లాడించి, ముఖ్యమంత్రి సభలో ఉన్నప్పుడు మీరు నిర్ణయించండి.

శ్రీ డి. కిరన్‌కుమార్ (అచ్చంపేట):- అధ్యక్షా! తెలంగాణా ప్రాంతానికి ఇప్పటి పరిస్థితులలో అన్ని రంగాలలో కొంత అన్యాయం జరిగింది. దాదాపు రెండు రోజులనుంచి చర్చించుకోవడం జరుగుతున్నది. అనేక చారిత్రక కారణాలవల్ల తెలంగాణా ప్రజలు విడిపోయిన తరువాత మళ్ళీ 1956 సంవత్సరంలో ఒకే సంస్కృతి ఒకే భాష కలవాళ్ళు కలుసుకొంటారు అన్నప్పుడు చాలా సంతోషించాము. ఒక విధంగా విడిపోవడం చారిత్రిక కారణాలవల్ల అంతేకాకుండా ఒక దిక్కు ఈ తెలంగాణాలో మరి భూస్వాములయొక్క దోపిడికి గురి అయిన ఈ తెలంగాణాలో ఉండే అనేకమంది ప్రజలు మరి చాలా ఇబ్బందులు పడ్డ తరువాత అంతేకాకుండా భాషాప్రయుక్త రాష్ట్రాలు మంచిదంటూ పేని ఆలోచనతోటి అప్పటి పెద్దలు నిర్ణయించినప్పుడు కలసిపోవాలని ఆలోచన చేశాము. అయితే అప్పుడు తెలంగాణా ప్రజలకు ఒక విధమైన అనుమానం ఉంది. మనకంటే కాస్త ముందు ఉన్న వాళ్ళు లేకపోయినట్లైతే మనకంటే అభివృద్ధిలో ఉన్నవాళ్ళు మనకు ఏమైనా అన్యాయం జరుగుతుంది అని ఇంతకంటే ముందు ఏదైతే అన్యాయం జరిగిందో మనం అందరం కలసి పోయినట్లైతే తెలంగాణా వెనుకపడ్డది కాబట్టి అనేక సంవత్సరాలు దోపిడికి గురి అయింది అనేక. సంవత్సరాలుగా దానిని పట్టించుకొనే నాధుడులేడు కాబట్టి ఈ రాష్ట్రంలో తెలంగాణాలో ఉండే హరిజన, గిరిజన, వెనుకబడిన జాతులు అంతేకాదు చిన్నకారు, సన్నకారు రైతులు దోపిడికి గురి అయ్యారు కాబట్టి ఇవాళ కూడ ఒక విధమైన రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతో 1956 సంవత్సరంలో పెద్దమనుష్యుల ఒప్పందం చేసుకోవడం కూడా జరిగింది. అది జరిగిన తరువాత ఏదైతే కొద్ది సంవత్సరాలవరకు అమలు జరిగినట్లు, అమలు జరగకుండా అప్పటికంటే ముందు డిస్‌పారిటీస్ అన్ని రంగాలలో కూడా అయితే ఉన్నాయో, అన్యాయం జరిగిందని 1969లో ఉధృతమైన తెలంగాణా ఉద్యమం రావడం జరిగింది. అప్పుడు వచ్చినప్పుడు అనేకమంది కూర్చొని ఆంధ్రప్రదేశ్ సమైక్యతను రాష్ట్రం కలిసి ఉండాలనే ఉద్దేశ్యంతో అనేక కార్యక్రమాలు చేయడంతోబాటు అప్పుడు ఒక 8 పాయింట్సు ప్రోగ్రామ్ అనేది పెట్టబడింది. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణాకి ఏది అయితే అన్యాయం జరిగిందో ఆ అన్యాయాన్ని సరిదిద్దడానికి ప్రయత్నం జరిగింది. దీనికి వ్యతిరేకంగా ఆంధ్ర ఉద్యమం రావడం, 6 పాయింట్సు ఫారములా రావడం, 8 పాయింట్ ఫారములా అన్యాయం జరిగిందనే ఉద్దేశ్యంతో అన్యాయాన్ని రూపుమాపడానికి 8 పాయింట్సు ఫారములా, తరువాత 6 పాయింట్ ఫారములా ఏర్పాటు చేయడం జరిగింది. ఏమి జరిగింది అంటే కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయిందని చెప్పే పరిస్థితి ఇది. అయితే మాకు రక్షణ ఇచ్చారు. ఈ తెలంగాణా అభివృద్ధి కావడానికి కార్యక్రమాలు ఏవైతే యిచ్చినారో అది మొత్తం దీని ద్వారా ఊడిపోవడం జరిగింది. ఆంధ్ర ప్రాంతంవారు ముఖ్యమంత్రిగా ఉన్నట్లైతే తెలంగాణా ప్రాంతంవాళ్ళు ఉప ముఖ్యమంత్రిగా ఉండాలని ఆలోచన ఉంది. దీనికి తోడు ఒకరు తెలంగాణా వాళ్ళు పాలనలో ఉంటే ఇంకో

ఆయన ఇంకోవిధంగా ఉండాలని అనేక రాయితీలు ఉన్నాయి. సద్దుబాటులో అయితేనేమీ, భూముల అన్యాక్రాంతం విషయంలో అయితేనేమీ ఇవి అన్ని సరిదిద్దే ఆలోచన ఉంది కూడా, అవి అన్నీ గాలిలోకలసిపోయినాయి. పెద్ద మనుష్యుల ఒప్పందం పూర్తిగా అమలు జరగలేదు. అందుకే ఇవాళ 36 సంవత్సరాల తరువాతకూడా ఇక్కడలేచి నిలబడి తెలంగాణాకు అన్యాయం జరిగింది అని చెప్పడానికి మాట్లాడే టైము తీసుకొని మాట్లాడడం చాలా విచారకరంగా ఉంది. అందుకే ఇప్పుడు జరిగిన డిస్‌పారిటీస్ తెలంగాణాలో జరిగినటువంటి అన్యాయాన్ని తెల్పుతూ ఈ విషయం ముఖ్యమంత్రిగారికి మెమొరాండం, ప్రధానమంత్రికి మెమొరాండం ఇవ్వడం జరిగింది. దాంట్లో కూలంకషంగా చేర్చడం జరిగినాయి. ఈ విషయాన్ని బట్టి చూసినట్లైతే తెలంగాణా ప్రాంతంలో అప్పుడు పాలనపరంగా అన్ని రంగాలలో అన్యాయం జరిగింది అన్న విషయం నేను ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. అందుకే ఇక్కడ ఎక్స్ట్రిమిట్స్ ఉద్యమం అయితేనేమి అన్యాయాన్ని జరుగుతూ ఉంటే భూమితోబాటు వీళ్ళ కూడా కొంతమంది భూములు ఇచ్చిన తరువాత ఈరోజు కూడా భూములు అన్యాక్రాంతం జరగడం. అంతేకాదు భూస్వాములుయొక్క దౌర్జన్యానికి సామాన్యుడు గురికావడం ఇలాంటివి అన్ని చూస్తూఉంటే నక్సలైటు మూమెంటుకూడా ఇక్కడ రావడానికి అసలు కారణం అని చెప్పి ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. అన్ని రంగాలలో విద్యారంగంలో అయితేనేమి సర్వీసులలో అయితేనేమి, మెడికల్‌లో అయితేనేమి ఈ ప్రాంతానికి అన్యాయం జరిగింది. ఎస్.సి.లకు, ఎస్.టి.లకు రాజ్యాంగ రీత్యా ఏవయితే రక్షణలు కల్పించబడ్డాయో అది కూడా దురదృష్టవశాత్తు తెలంగాణాలో సక్రమంగా అమలు జరగలేదని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. పాపులేషన్‌లో 42 శాతం ఎస్.సి.లు ఉంటే 30 శాతం ఖర్చు అని చెప్పి నేను మీకు ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. ఎస్.సి.లు ఏది అయితే 52 శాతం ఉన్నారో బడ్జెట్టు ఎలకేషన్ 42 శాతం ఖర్చు పెడుతున్నారు. తక్కినది ఆంధ్రప్రాంతంలో ఖర్చుపెడుతున్నారు. ఆంధ్ర ప్రాంతం అభివృద్ధి కావడనికి వ్యతిరేకంకాను. అదే పద్ధతిలో స్మైమల్‌టేనియస్‌గా తెలంగాణా ప్రాంతం కూడా అభివృద్ధి కావాలని ప్రగాఢంగా వాంఛించే వాళ్ళలో నేను ఒకడని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇకపోతే పోస్టులు విషయంచూస్తే చాలా ఇదిగా... తెలంగాణాలో ఏ ప్రాజెక్టు చూసిన చాలా దుర్భరంగా ఉన్నది. అంతకుముందు తెలంగాణా రాష్ట్రం వేరుగా ఉన్నప్పుడు ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాలో 2, 3 ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉన్నది. మహబూబ్‌నగర్ జిల్లా వైశాల్యంలో పెద్దది. దారిద్ర్యంలో పెద్దది. ఆకలిచావులు ఈ రోజుకూడ ఆకలిచావులతో ఉన్నారు. జూరాల ప్రాజెక్టు 1981 నుంచి ఈరోజువరకు కూడా దాన్ని సంపూర్ణ స్థితిలో చూడలేని దుర్భరమైన పరిస్థితులు ఉన్నాయి. ఎందుకని ప్రాజెక్టులు ఎక్కడ గాలికి వదలిపోయాయో ఇవాళ మరి తక్కిన ప్రాజెక్టులు చూసినా సంవత్సరంలో 10 లక్షల రూపాయలు మంజూరు చేసినారని బడ్జెట్టులో చూపిస్తున్నారు. అట్లాగే మరి ఇప్పుడు ఎత్తిపోతల పథకం కల్వకుర్తి అంతా చూసినారు. మొత్తం కల్వకుర్తి ఎత్తిపోతల పథకం అయితేనేమి లేకపోతే మెలచింతపల్లి ఎత్తిపోతల పథకం అయితేనేమి ఇవి అన్ని కూడా ఇవాళ మనం బడ్జెట్టులో పెట్టుకొన్నాము. బడ్జెట్టు పరిస్థితి ఎట్లా ఉంది అంటే కన్‌సీవుడ్ త్రైస్ బట్ నాట్ డెలివర్డు ఎన్నిసార్లు పెట్టినా కూడా బడ్జెట్టులో సర్వేకు పంపిస్తున్నామన్నారు. పంపించి కూడా మనం అప్పుడప్పుడు వాళ్ళకు ఉద్యోగాలు యివ్వడం సరిపోతుంది. ఈరోజు సర్వే

పూర్తికాలేదు. బడ్జెట్కు ఎలకేషన్ మనం మొదలుపెడితే ఈ కార్యక్రమం చేస్తామా. నిర్దిష్టమైన కార్యక్రమం ఎక్కడా లేదనిచెప్పి నేను ఈ సందర్భంగా మీద్వారా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, అట్లాగే మనం సర్వీసెస్ విషయం చూస్తే ఇక్కడ కొన్ని అన్యాయాలు అనేకం జరిగాయి. సచివాలయంలోని కొన్ని శాఖలనుంచి అందిన సమాచారాన్నిబట్టి చూస్తే న్యాయశాఖలో 72 మంది ఆంధ్ర ప్రాంతంవారు ఉంటే 10 మంది తెలంగాణా ప్రాంతంవారు ఉన్నారు. రూరల్ డెవలప్‌మెంటులో 167 మంది ఆంధ్రప్రాంతంవారు ఉంటే 47 మంది తెలంగాణా ప్రాంతంవారు ఉన్నారు. సాంఘిక సంక్షేమశాఖలో 100 మంది ఆంధ్రప్రాంతం వారు ఉంటే 26 మంది తెలంగాణా ప్రాంతంవారు ఉన్నారు. పి.డబ్ల్యు.డి శాఖలో 60 మంది ఆంధ్ర ప్రాంతంవారు ఉంటే 21 మంది తెలంగాణా ప్రాంతంవారు ఉన్నారు. హోంశాఖలో 133 మంది ఆంధ్ర ప్రాంతంవారు ఉంటే 42 మంది తెలంగాణా ప్రాంతంవారు ఉన్నారు. ఆహార, వ్యవసాయ శాఖలో 118 మంది ఆంధ్రప్రాంతంవారు ఉంటే 24 మంది తెలంగాణా ప్రాంతంవారు ఉన్నారు. ఇరిగేషనుశాఖలో 84 మంది ఆంధ్రప్రాంతంవారు ఉంటే 15 మంది తెలంగాణా ప్రాంతంవారు ఉన్నారు. ఇరిగేషన్, కమాండు ఏరియా డెవలప్‌మెంట్ శాఖలో 70 మంది ఆంధ్ర ప్రాంతంవారు ఉంటే 18 మంది తెలంగాణా ప్రాంతంవారు ఉన్నారు. ఈ విధంగా అనేకమైన అన్యాయాలు జరిగాయి. ఏ పద్ధతిప్రైన ఇది జరిగిందో ఒకసారి ఆలోచించండి. ఇరిగేషనుకు అయితేనేమి, వైద్య,ఆరోగ్య రంగానికి అయితేనేమి, సాంఘికసంక్షేమానికి అయితేనేమి ట్రయిబల్ వెల్ఫేరుకు అయితేనేమి—అనేకరంగాలలో బడ్జెటు కేటాయించడంలో సక్రమంగా, న్యాయంగాలేదు. పాపులేషను ప్రకారం చేసినా, ఏరియా ప్రకారం చేసినా ఈ కేటాయింపులలో అన్యాయం జరుగుతున్నది. మనకు ఇప్పుడు ఏదైతే ఇన్‌కం ఉందో దానిలో 44 శాతం తెలంగాణా జిల్లాలనుంచి వస్తున్నది. దాని ప్రకారంగా తెలంగాణా ప్రాంతానికి సరైన స్థితిలో న్యాయం జరగడంలేదు. ఈ ప్రభుత్వానికి మీద్వారా మనవిచేస్తున్నాను. మాకు కొన్ని వివరాలు కూడా ఇచ్చారు. మేము కూడా కొన్ని వివరాలు సేకరించాము. మేము సేకరించిన వివరాలను, ప్రభుత్వంవారు ఇచ్చిన వివరాలను పోల్చి చేస్తే అందులో అంకెలగారడి లేకపోలేదు. ఆ వివరాలు ప్రభుత్వం ఎట్లాగ సిద్ధం చేసిందో తెలియదు. అందుచేత ఎక్స్‌పర్ట్సు కమిటీనివేసి ఆ కమిటీద్వారా ఈ కార్యక్రమం చూడడానికి ఏర్పాటుచేసి ప్రభుత్వం శ్వేతపత్రాన్ని ఈ సభకు అందించాలని, తెలంగాణా వారికి అన్యాయం జరగకుండా చూడాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అంతేగాకుండా పెద్ద మనుష్యుల ఒప్పందంలో రీజనల్ కమిటీ ఏదైతే ఉందో దానికి ఇంకా కొన్ని అదనంగా అధికారాలు ఇచ్చి, అందులో ఎక్స్‌పర్ట్సును పెట్టి – రీజనల్ కమిటీని కూడా పునరుద్ధ రించవలసిన అవసరం ఉంది. సమైక్యత ఉండాలి, సౌభ్రాతృత్వం ఉండాలి అని మనం ఆలోచన చేస్తున్నాము. ఆంధ్ర, తెలంగాణావారు కలిసి విశాలాంధ్రలో సౌఖ్యంగా ఉండాలి, సోదరులులాగా మెలగాలి, సౌభ్రాతృత్వం ఉండాలి. సౌభ్రాతృత్వం ఎప్పుడు వస్తుందంటే సమానత్వం ఉన్నప్పుడు, మనకు కూడా సమానత్వ అవకాశాలు ఉన్నాయి, అని తెలంగాణా పౌరుడు అనుకున్నప్పుడు సౌభ్రాతృత్వం రావడానికి అవకాశం ఉంటుంది. మనకు అన్యాయం జరిగిందని అనుకుంటే, మానసికంగా బాధపడితే సౌభ్రాతృత్వం ఎక్కడినుంచి వస్తుంది. అందువల్ల జరిగిన అన్యాయాలను పూర్తిగా రెక్టిఫై చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను. అధ్యక్షా, మీరు ఈ అవకాశం ఇచ్చినందుకు అభివందనములు

8.20 రా

తెలియజేస్తూ మళ్ళీ ఒకసారి ప్రభుత్వం ఈ విషయాలను రెక్టిఫై చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జె.కె.రెడ్డి:- అధ్యక్షా, తెలంగాణా విషయం గురించి చాలామంది సభ్యులు మాట్లాడారు. చెప్పిందే ఎక్కువమంది చెబుతున్నారు. అందువల్ల సమయం చాలా జరిగి పోయింది. రేపు రాయలసీమ విషయం టేకప్ చేస్తామని మీరు ఎనౌన్సు చేసారు. అందువల్ల రేపు తెలంగాణా గురించి ఇద్దరు, ముగ్గురు క్లుప్తంగా మాట్లాడి రిప్లయి తీసుకున్న తరువాత రాయలసీమ గురించి మొదలు పెట్టించాలని కోరుతున్నాను. రేపు సమయం చాలదు కనుక క్వశ్చన్ ఆవర్ తరువాత 304 కాని జీరో అవర్‌కాని - ఈ రెండు కాన్సిలుచేసి రాయలసీమ విషయం చర్చకు తీసుకోవాలని మిమ్ముల్ను రిక్వెస్టు చేస్తున్నాను. దానిని గురించి ఆలోచన చేయండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- మాకు అభ్యంతరంలేదు.

Sri P. Ashoka Gajapathi Raju:- There are many important issues that have to be brought to the notice of the Government in the Zero Hour and also under Rule 304. If these are removed, the forms of expression come down.

Mr. Speaker:- Now the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjourned at 8-25 p.m. to meet again at 8.30 a.m. on Wednesday, the 16th September, 1992.)